www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

నిజామాబాద్ సిటీ*

గురువారం | 3-8-2017 | పేజీలు: 16 + 20 | వెల: రూ.5.00 | సంపుటి: 14 సంచిక: 25 | శ్రీహేవళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షరుతువు, శ్రావణమాసం, శుక్లపక్షం; తిథి: ఏకాదశి సా. 4.37 తదుపరి ద్వాదశి; నక్షత్రం: జ్యేష్ఠ సా. 6.13 తదుపరి మూల; వర్జ్యం: రా. 3.09-4.56; దుర్ముహూర్తం: ఉ. 10.14-11.05, మ. 3.20-4.11; అమృతఘడియలు: ఉ. 8.21-10.08; రాహుకాలం: మ. 1.30-3.00; సూర్యోదయం: 5.59; సూర్యాస్తమయం: 6.44

Nizamabad | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tanuku | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Bangalore and Chennai



"పిల్ కాంగ్రెస్.. పిల్లి కాంగ్రెస్! చిల్లరమల్లర, దగాకోరు, దగుల్బాజీ, థర్డ్‌రేట్ రాజకీయాలు చేసే కాంగ్రెస్! విషపూరిత ఆలోచనలు చేసే కాంగ్రెస్ పిశాచి.. భూతం... తెలంగాణ పాలిటి మొదటి విలన్! ఏం కేసులివి? ప్రాజెక్టులపై కేసులు.. ఉద్యోగాలపై కేసులు.. కాంట్రాక్టు సిబ్బంది క్రమబద్ధీకరణపై కేసులు.. సింగరేణి వారసత్వ ఉద్యోగాలపై కేసులు.. సచివాలయంపై కేసులు.. భగీరథపై కేసులు... చివరికి అమరుల స్థూపంపై కేసు.. హుస్సేన్‌సాగర్ ప్రక్షాళనపై కేసు! అదే కంపులో బతకాలి మనం!! కొన్ని వందల కేసులు. సాగునీటి ప్రాజెక్టులపై 160 కేసులా? ఏ రాష్ట్రంలోనైన ఉంటయా? గవర్నమెంట్ ఆర్డర్ తీయాలె.. కాంగ్రెస్ పార్టీ కేసులు వేయాలె! ఏ పని చేసినా కేసు వేస్తరు. స్టే తెస్తరు. అంత గొప్పోళ్లు వీళ్లు! ఏ పథకాన్నీ ముందుకు పోనివ్వడం లేదు. కేసులు వేసి తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటారా? తెలంగాణ బిడ్డలేనా వీళ్లు! కాంగ్రెస్ పని ఎట్లున్నదంటే మేం ముండమోపి పని చేసినం. మీరు కూడా అట్లనే ఉండాలన్నట్టుంది. వారిది నోరా తాటిమట్టా? మకిలి వెకిలి పని చేసి మా ఉక్కు సంకల్పాన్ని దెబ్బతీయలేరు" అంటూ కాంగ్రెస్‌పై ముఖ్యమంత్రి కేసీఆర్ విరుచుకుపడ్డారు. బుధవారం రెండు గంటల పాటు విలేకరుల సమావేశంలో.. తనదైన శైలిలో ఘాటు పదజాలంతో కాంగ్రెస్ వ్యవహార శైలిని ఎండగట్టారు. కాంగ్రెస్ వ్యవహార శైలివల్ల రైతులు మొదలుకుని కాంట్రాక్ట్ ఉద్యోగుల వరకు లక్షలాది మంది ఇబ్బంది పడుతున్నారని, ప్రజలు ఆ పార్టీని నిలదీయాలని పిలుపునిచ్చారు.

-వివరాలు 14,15 పేజీల్లో..

కేసుల పిశాచి కాంగ్రెస్

తెలంగాణకు మొదటి విలన్ ఆ పార్టీయే

వ్యాజ్యాలేసి అభివృద్ధిని అడ్డుకుంటారా?

తెలంగాణ బిడ్డలేనా వీళ్లు.. కేసీఆర్ ధ్వజం

మొత్తం వాళ్లు వేసిన కేసులు 196.. ప్రాజెక్టుల మీదే 160.. కాళేశ్వరం మీద 20 రోజుల్లో 6 కేసులు

హైకోర్టు సింగిల్ బెంచ్ నుంచి సుప్రీంకోర్టు దాకా!.. అన్ని చోట్ల భంగపాటుతో గ్రీన్ ట్రైబ్యునల్‌కు!

ఎక్కడన్నా.. ఏ రాష్ట్రంలోనైనా ఉంటయా?.. నాడు నెహ్రూ తెలంగాణ ప్రజల గోస పోసుకున్నడు

ఇందిరాగాంధీ 400 మందిని కాల్చిచంపిచ్చింది.. ముల్కీ రద్దుతో ప్రజల నోట్లో మట్టి కొట్టింది కాంగ్రెస్

ఇక చచ్చిపోత అనుకుని తెలంగాణ ఇచ్చింది.. కాళేశ్వరంతో దాని కాళ్ల కింద భూమి కదిలింది

ప్రజల ఆశీస్సులు మాకు దండిగా ఉన్నాయి.. మీరెన్ని కేసులు పెట్టినా అధిగమిస్తాం: సీఎం కేసీఆర్



నేను సీఎంను.. అందుకే హుందాగా ఉంటున్న.. మా ఓపికకు కూడా హద్దుంటుంది

శ్రీరాంసాగర్ ఎత్తిపోతలకు శంకుస్థాపన తర్వాత తెలంగాణ అంతా పర్యటిస్తా

ప్రజాక్షేత్రంలో.. ప్రతి చౌరస్తాలో.. నిలబడి కాంగ్రెస్ వాళ్ల బతుకు ఎండగడతా

కమ్యూనిస్టులది ముగిసిన చరిత్ర.. ఆ 15 ఏళ్లు నా కొడుకులు ఎక్కడున్నరు: కేసీఆర్

● కాంగ్రెస్ వాళ్లు ఉన్మాదులైపోయిండ్రు

రాష్ట్రంలో ఎన్నో అద్భుతాలు జరుగుతుంటే కాంగ్రెస్ వాళ్లు కళ్లు బైర్లు కమ్మి ఏదేదో మాట్లాడుతున్నారు. దివాలాకోరు రాజకీయాలు చేస్తున్నారు. అధికారం దక్కలేదని ఆశోపహతులైండ్రు. ఉన్మాదులైపోయిండ్రు. పిచ్చితనంతో ప్రవర్తిస్తున్నారు. వారు చేస్తున్నది రాజకీయం కాదు. అడ్డగోలు వ్యవహారం. ప్రగతి నిరోధకంగా వ్యవహరిస్తూ కేసులు వేస్తే కొంచెం ఆలస్యం అవుతుందేమో గానీ మా ప్రయత్నాల్ని ఆపలేరు. ప్రజలు అభివృద్ధి పథకాల పట్ల సంతోషంగా ఉన్నారు.

● చీఫ్ జస్టిస్‌కు నా ధన్యవాదాలు

"విద్యుత్ కార్మికుల విషయంలో చీఫ్ జస్టిస్‌కి ధన్యవాదాలు తెలుపుతున్నాం. మానవతా కోణంలో న్యాయస్థానం ఉన్నతంగా వ్యవహరించింది. వారు చెప్పిదానికన్నా ఇంకో వెయ్యి ఎక్కువనే ఇస్తాం. ఇదే తరహాలో సింగరేణి డిపెండెంట్ల సమస్యను కూడా పరిష్కరిస్తం. ఒక దురవస్థ నుంచి ప్రజలను బయటపడేద్దామని ప్రయత్నం చేస్తున్నాం.


● దళితుల్ని కొట్టాలని ఏ సర్కారైనా చెప్తదా

"దళితులను కొట్టాలని ఏ ప్రభుత్వమైనా పోలీసులకు చెబుతుందా. 9, 10 లారీలను కాల్చి గుండాయిజం చేస్తే పోలీసులు 10 మందిని పట్టుకుపోయారు. అందులో నలుగురే దళితులు. దళితవాడ మీదకు పోయి కొట్టలేదు. అయినా అలా జరగాల్సింది కాదు. అనుకోకుండా జరిగిన సంఘటన అది. దురదృష్టకరం. మీరా కుమార్ వచ్చింది. అయితేంది. ఆమెకు ఓట్లు వస్తే బంగారు తెలంగాణ, లేకుంటే బొగ్గు తెలంగాణ."

● ఫామ్ హౌజ్ నా సొంత ఇల్లు..

"ఫామ్ హౌజ్‌కు వెళ్లి జల్సాలు చేస్తున్నాడని అంటారు. ఇది నా ఇల్లు. కష్టపడి కట్టుకున్నా. జల్సాలు చేయడానికి ముఖ్యమంత్రికి ఎన్ని అవకాశాలు లేవు. ఎన్ని గెస్ట్ హౌజ్‌లు లేవు. 15 ఏళ్లు కష్టపడి తినీ తినక పోరాడినం. కేంద్ర మంత్రి పదవులు చెప్పుల కాలి నుంచి తీసేశాం. పోరాడి తెలంగాణ సాధిస్తే ఏది పడితే అది మాట్లాడితే ఏమనిపిస్తది. కడుపు కాలదా?"

విద్యుత్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ సరికాదు.. ప్రక్రియపై హైకోర్టు స్టే



5

గురుకుల నియామకాలకు హైకోర్టు సరే

తెలంగాణ ఉద్దానం!

లొద్దిగూడను పట్టిపీడిస్తున్న కిడ్నీ వ్యాధులు

పదిహేనేళ్లలో 60 మంది మృత్యువాత.. అందరూ మగవాళ్లే.. మిగిలింది 20మంది పురుషులే

వారిలోనూ ఇద్దరికి వ్యాధి

పత్తా లేని వైద్య సాయం

పట్టించుకోని అధికార్లు

సగం ఊరు ఖాళీ

జనం బిక్కుబిక్కు

ఫ్లోరైడ్ నీరే కారణమా



కిడ్నీ వ్యాధితో భర్తలను కోల్పోయిన మహిళలు

లింగాపూర్, ఆగస్టు 2: సొంతూరు కన్నతల్లిలాంటిది అంటారు! అక్కడి జనాలకు మాత్రం ఊరే ఉరితాడవుతోంది. ఏ ఇంట్లో చూసినా ఎవరో ఒకరు మంచం పట్టినవారే కనిపిస్తారు. అందరిలోనూ.. ఏ రోజు ఏ ఇంట్లోంచి చావువార్త వినాల్సి వస్తోందోనన్న భయం! వరుస చావులతో కొందరు ఆందోళన చెంది ఊరువిడిచి పారిపోతే మరికొందరు ఇల్లూ భూమిని వదల్లేక దేవుడిపైనే

మిగతా 2వ పేజీలో...



కొంచెం హుందాగా విచారించరూ!

కేసీఆర్‌కు బహిరంగ లేఖలో తెలుగు సినీ పరిశ్రమ విజ్ఞప్తి

మాదక ద్రవ్యాల కేసు ఓ గ్రహణం

60 ఏళ్లుగా 'మంచి' కథే చెబుతున్నాం

మానవీయ విలువలను వీడలేదు

ఆ తీవ్ర స్పందన బాధ కలిగించింది

కొందరి వల్ల పరిశ్రమకు తలవంపులు

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): సినీ పరిశ్రమ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మాదక ద్రవ్యాల కేసు పరిశోధన కొంచెం హుందాగా కొనసాగించాలని తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ప్రతినిధులు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావుకు విజ్ఞప్తి చేశారు. సినిమాను పరిశ్రమగా పరిగణిస్తే ఆదాయం పరిమితమే కాని ప్రభావం చాలా పెద్దదని, పని చేసేది కొన్ని వేల మంది అయినా కోట్ల మందిపై ప్రభావం చూపుతున్నందున ఈ వ్యవహారాన్ని సున్నితంగా

మిగతా 2వ పేజీలో...

విదేశీ పార్శిళ్లపై డేగ కన్ను

- అనుమానం వస్తే ప్రత్యక్ష తనిఖీ
- ఇప్పటిదాకా 4 పార్శిళ్లు తనిఖీ
- పోస్టల్‌శాఖ, ప్రైవేటు కొరియర్లను అప్రమత్తం చేసిన ఈడీ
- బొకేలు, పాస్టిక్ వస్తువులు, గిఫ్ట్ ఆర్టికల్స్ వస్తే స్కానింగ్ పక్కా!

హైదరాబాద్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): ఓ సినీ ప్రముఖుడికి విదేశీ కొరియర్ ద్వారా పార్శిల్ వచ్చింది. కొరియర్ బాయ్ దాన్ని అందిస్తూ.. 'సార్.. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వస్తారు. దీన్ని చెక్ చేస్తారు. అప్పటి దాకా తెరవకండి' అని చెప్పారు. అంతే.. ఆ సినీ పెద్ద షాక్. 'అదేంటి? మాకు కొరియర్ వచ్చే విషయం వాళ్లకు ఎలా తెలుసు?' విస్మయంతో ప్రశ్నిస్తున్నాడు. అంతలోనే.. ఈడీ అధికారులు తనిఖీ యంత్రాలతో ప్రత్యక్షమయ్యారు. పార్శిల్‌ను శాస్త్రీయపద్ధతిలో తెరచి..తరచి...తరచి పరీక్షించారు. అవి రోగ నియంత్రణకు వాడే మందులని తేలింది. డ్రగ్స్ కేసు విచారణకు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎంచుకున్న సరికొత్త మార్గమిది. డార్క్‌నెట్, విదేశీ కొరియర్ల ద్వారా నగరానికి డ్రగ్స్ చేరుతున్నాయని నిర్ధారణ కావడంతో ఈడీ అధికారులు వాటిపై పక్కా నిఘా పెట్టారు. పోస్టల్, ప్రైవేటు కొరియర్స్‌ను అప్రమత్తం చేశారు. విదేశాల నుంచి వస్తున్న కొరియర్స్‌ను ఎప్పటికప్పుడు స్కానింగ్ చేస్తున్నారు. ఎక్కడి నుంచి.. ఎవరెవరు.. ఏం తెప్పించుకుంటున్నారు? అందులో డ్రగ్స్ ఆనవాళ్లున్నాయా? అన్న కోణంలోస్కానింగ్ చేస్తున్నారు. విదేశీ కొరియర్స్‌పై కెల్విన్ సమాచారం ఇచ్చిన మరుసటి రోజు నుంచే నిఘా పెట్టినట్లు సమాచారం. కాగా, ఇప్పటిదాకా నలుగురు సినీ ప్రముఖులకు వచ్చిన కొరియర్స్‌ను స్కాన్ చేశారు. అందులో ఒకరు విదేశాల నుంచి వెన్నునొప్పి మందులు తెప్పించుకోగా, మిగతా ముగ్గురికి గ్రీటింగ్స్, గిఫ్టులు వచ్చాయి. వీటిని కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ స్కాన్ చేసింది. నేరుగా కొరియర్ అందుకున్న ఆ ముగ్గురి ప్రముఖుల నివాసాలకు వెళ్లి వాటిని క్షుణ్ణంగా తనిఖీ చేశాకే.. వాటిని ఆ ప్రముఖులకు అందించినట్లు తెలిసింది. దీనిపై ఓ సినీ పెద్ద తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. 'ఏంటిది? నేను డ్రగ్స్ వాడను. కనీసం నాకు నోటీసులు కూడా ఇవ్వలేదు. నా పార్శిల్‌ను అనుమానిస్తారా?' అంటూ అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, కొందరేమో డార్క్‌నెట్‌లో డ్రగ్స్ తెప్పించుకుంటుండగా.. మరికొందరు డ్రగ్స్ తయారీకి అవసరమైన ముడి సరుకులు వివిధ రూపాల్లో తెప్పించుకుంటున్నారని కెల్విన్ పోలీసుల విచారణలో కక్కేశాడు. దీంతో అధికారులు విదేశీ కొరియర్లపై నిఘాపెట్టారు. పోస్టల్ శాఖను అప్రమత్తం చేసిన ఈడీ అనుమానం ఉన్న కొరియర్లను తమ దృష్టికి తీసుకురావాలని కోరింది. దీంతో 15రోజుల్లో 15 పార్శిళ్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. ఇక, విదేశాల నుంచి పార్శిళ్లు మోసుకొచ్చే డీహెచ్ఎల్, యూపీఎస్, ఫస్ట్‌ఫ్లైట్ వంటి కొరియర్ కంపెనీలపై ం నిఘా పెట్టారు. దీనిలో భాగంగానే ఓ సినీ ప్రముఖుడికి వచ్చిన కొరియర్‌ను మంగళవారం అధికారులు తనిఖీ చేశారు. మరోవైపు సిట్ అధికారులు డార్క్‌నెట్‌పై దృష్టిసారించారు. ఏయే సైట్లతో డ్రగ్స్‌ను ఆర్డర్ చేస్తున్నారు? సహకరిస్తున్న వ్యక్తులెవరు? కనిపెట్టేందుకు కసరత్తు చేస్తున్నారు. దాని కోసం అత్యాధునిక పరిజ్ఞానాన్ని, స్కానర్లను సమకూర్చుకున్నట్లు సమాచారం. 32 సైట్లను జల్లెడ పడుతున్నట్లు తెలిసింది. 'కేసు ముగియలేదు. ఇంతకంటే ఉత్తమ ఫలితాలు అందిస్తామ'ని ఇటీవల సీఎంకు ఇచ్చిన నివేదికలో ఎన్‌ఫోర్స్‌మెంట్ భరోసా ఇచ్చినట్లు తెలిసింది.

కొంచెం హుందాగా విచారించరూ!

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కరించాలని కోరారు. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పి.కిరణ్, తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కె.మురళీమోహన్, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు శివాజీరాజా, తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి అధ్యక్షుడు బూరుగుపల్లి శివరామ కృష్ణ బుధవారం ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాశారు. సదా ప్రజా శ్రేయస్సు కోసం శ్రమించే మనసున్న ముఖ్యమంత్రి గారికి వినమ్రతతో అంటూ రాసిన ఈ లేఖను తెలుగు సినీ రంగ ప్రముఖులు విడుదల చేశారు. తెలుగు సినిమా రూ.2,000 కోట్లు మార్కు దాటిన సంతోషం, ఒక దర్శకుడికి దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు వచ్చిన ఆనందంలో పరిశ్రమ వెలిగిపోతున్న సమయంలో మాదకద్రవ్యాల కేసు గ్రహణం వలె కమ్మిందని ఆ లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. విలన్లు నెగ్గిన సినిమాలు తీయడం పరిశ్రమకు అలవాటు లేదని, చెడు మీద మంచి గెలవడమనే కథనే 60 ఏళ్లుగా చెబుతూ బయటి సమాజంలో కుటుంబ విలువలు ఎలా ఉన్నా కనీసం సినిమాల్లో అయినా అవి బలంగా ఉండాలని నమ్మే పరిశ్రమలో పని చేస్తున్నట్టు వివరించారు. సమాజం పట్ల ఎంత గౌరవం లేకపోతే తగ్గిపోతున్న మానవీయ విలువల్ని ఇంకా పట్టుకుని ముందుకు తీసుకెళుతున్నాం.. ఎందుకంటే అవి కాలాతీతమని పేర్కొన్నారు. 'మాదక ద్రవ్యాలు వినియోగించే వాళ్లు ఎప్పటికీ హీరోలు కారు. కొద్ది మంది చేసిన పొరపాట్లకు పరిశ్రమ తలవంచుకోవలసిన పరిస్థితి రావడం బాధాకరమ'ని అన్నారు. క్రమశిక్షణ లేని వారిని పరిశ్రమ భరించినట్టు ఒక్క మచ్చుతునక లేదని, శారీరకంగా, మానసికంగా దృఢత్వం గల వ్యక్తులే ఇక్కడ నిలదొక్కుకుని మనగలరని తెలిపారు. ఇలాంటి అలవాట్లున్న వాళ్ల వాళ్లంతట వాళ్లే తెరమరుగవుతారని, అయినప్పటికీ తమ వంతుగా వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వానికి, పోలీసులకు పూర్తిగా సహకరిస్తున్నట్టు పేర్కొన్నారు. ఏ వర్గం, కులం, మతం మీద, ప్రభుత్వం మీద ఒక్క చెడు మాట లేకుండా సినిమా తీసే ప్రయత్నం చేస్తాం, కానీ ప్రతివాళ్లు సినిమా వాళ్ల మీద ఇంత తీవ్రంగా స్పందించడం బాధ కలిగించిందని తెలిపారు. ఎవరికో కష్టమొస్తే జోలె పట్టుకుని విరాళాలు సేకరించిన కథానాయకులు ఉన్న పరిశ్రమ ఇదని, మాకు కష్టం వచ్చినపుడు సమాజం నుంచి, మీడియా నుంచి కొంచెం సానుభూతి కోరుకుంటున్నట్టు చెప్పారు. 'ఈ సంఘటన మా అందరికీ ఒక కుదుపు. అలసత్వంతో ఉండకూడదనే ఒక హెచ్చరికగా భావిస్తున్నామ'ని అంటూ దీన్ని వెలుగులోకి తెచ్చిన ప్రభుత్వ వ్యవస్థకు కృతజ్ఞతలు తెలిపారు. కాని మొత్తం సినీ పరిశ్రమ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఈ పరిశోధనను కొంత హుందాగా ముందుకు తీసుకువెళ్లమని మాత్రమే కోరుతున్నట్టు వారు విజ్ఞప్తి చేశారు. మొత్తం మాదక ద్రవ్యాల కేసును ఎంతో ధైర్యంగా వెలుగులోకి తేవడాన్ని సినీ పరిశ్రమ తరపున మనస్పూర్తిగా అభినందిస్తున్నట్టు తెలిపారు. ఈ బృహత్కార్యంలో తమవంతు సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. 'సినీ పరిశ్రమకు ఈ పది రోజులు చీకటి రోజులు. అయినా గ్రహణం గంటసేపే ఉంటుంది. ప్రయాణం నిరంతరం సాగుతూనే ఉంటుంద'ని ఆ లేఖలో పేర్కొన్నారు.



ఆ ఊర్లో మద్యం, జూదం బంద్



కాదంటే 50వేల జరిమానా.. దామస్తాపూర్ తీర్మానం

మర్పల్లి, ఆగస్టు 2: ఆ ఊర్లో తాగుడుకు బానిస అయ్యి భార్య తాళిబొట్టు అమ్ముకున్న ప్రబుద్ధులున్నారు. పేకాటకు బందీ అయ్యి ఇల్లును గుల్లచేసిన భోగరాయుళ్లున్నారు. జులాయిల్లా తిరుగుతూ జీవితాలను నాశనం చేసుకోవడమే కాదు.. కుటుంబాలను రోడ్డు మీదికి లాగిన వాళ్లూ ఉన్నారు. అందులో యువకులే అధికులు. యువత పెడదోవ పట్టడం ఆ ఊరి పెద్దలను ఆలోచింపజేసింది. రోడ్డున పడ్డ కుటుంబాల దీనగాథలు వారిని చైతన్యం చేశాయి. అంతే.. మద్యం, జూదం రక్కసిని ఊరు నుంచి తరిమికొట్టాలని ఏకమయ్యారు వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం దామస్తాపూర్ వాసులు. గ్రామ సర్పంచ్ స్వరూప యాదవ రెడ్డి అధ్యక్షతన బుధవారం గ్రామసభ నిర్వహించి గ్రామస్థులంతా ఒక్కచోట పోగై మద్యం అమ్మినా.. జూదం ఆడినా.. రూ.50వేలు జరిమానా విధించాలని తీర్మానం చేశారు. అందరూ కలిసి తాము గ్రామంలో మద్యం సేవించబోమని, విక్రయించబోమని, పేకాటను నిషేధిస్తున్నామని ప్రతిజ్ఞ చేశారు.

కవిత 'సిస్టర్స్4చేంజ్' కు అందరి మద్దతు



హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ఎంపీ కవిత చేపట్టిన 'సిస్టర్స్4 చేంజ్'కు అన్నివర్గాల మద్దతు లభిస్తోంది. సామాజిక మాధ్యమాల ద్వారా ప్రముఖులు మద్దతు ప్రకటిస్తున్నారు. ఒడిసా సీఎం నవీన్ పట్నాయక్ ఆమెను ప్రత్యేకంగా ట్వీట్‌లో అభినందించారు. బ్యాడ్మింటన్ క్రీడాకారిణిలు సైనా నెహ్వాల్, గుత్తా జ్వాల, మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ మిథాలీరాజ్, అసోం ఎంపీ గౌరవ్‌గోగోయ్, ఉత్తరాఖండ్ మాజీ సీఎం, ఎంపీ రమేశ్ పోక్రియల్.. ట్విటర్‌లో బుధవారం మద్దతు తెలిపారు. బైక్ నడిపేటపుడు హెల్మెట్ పెట్టుకోవాలని, తమ సోదరులకు రాఖీ కట్టిన తర్వాత ప్రతి సోదరి కోరాలని.. అలాగే సోదరులకు హెల్మెట్ బహూకరించాలన్న ఉద్దేశంతో 'సిస్టర్స్4చేంజ్' పేరిట కవిత వినూత్న కార్యక్రమం చేపట్టారు.

మరో చరిత్ర సృష్టిస్తాం



సభా స్థలిని పరిశీలిస్తున్న మంత్రులు హరీశ్, ఇంద్రకరణ్ తదితరులు

- ఎడాదిలోగా శ్రీరాంసాగర్ పునరుజ్జీవం పనులు
- 2 పంటలకు పుష్కలంగా: హరీశ్‌రావు

ఆర్మూర్, ఆగస్టు 2: ఎడాదిలోగా శ్రీరాంసాగర్ పునరుజ్జీవం పనులు పూర్తి చేస్తామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్ రావు తెలిపారు. ఈ నెల 10న పునరుజ్జీవం పనులకు సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేయనున్న సందర్భంగా.. నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం పోచంపాడ్‌లో నిర్వహించే సభా స్థలిని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. ఎస్సారెస్పీ పునరుజ్జీవం పనులు ఏడాదిలోగా పూర్తి చేసి రైతులకు సాగునీరందించాలనేది సీఎం కేసీఆర్ కల అని చెప్పారు. 1964లో శ్రీరాంసాగర్‌కు శంకుస్థాపన చేసి ఎలా చరిత్ర సృష్టించారో.. పునరుజ్జీవం పూర్తి చేసి మరో చరిత్ర సృష్టిస్తామని తెలిపారు. పునరుజ్జీవం సీఎం కేసీఆర్ ఆలోచనలో నుంచే వచ్చిందని, దీనిని ప్రజలు కోరలేదని చెప్పారు. సమైక్య రాష్ట్రంలో ఆంధ్ర పాలకులు అక్కడి ప్రాజెక్టులను బాగు చేసుకున్నారని, తెలంగాణ ప్రాజెక్టులను పట్టించుకోలేదని ఆరోపించారు. పునరుజ్జీవం వల్ల వరద కాల్వ, కాకతీయ కాల్వ మధ్య 80 వేల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరందుతుందని వివరించారు. ఎస్సారెస్పీ నుంచి 102 కిలోమీటర్ల వరకు వరద కాల్వలో ఒకటిన్నర టీఎంసీల నీరుంటుందని చెప్పారు. 1వ స్టేజి కింద 9.68 లక్షల ఎకరాలకు, 2వ స్టేజి కింద 4 లక్షల ఎకరాలకు 2 పంటలకు పుష్కలంగా నీరందుతుందని పేర్కొన్నారు. బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, ఈ పథకంపై ఎంతో తాపత్రాయపడ్డారని, బాల్కొండ నియోజకవర్గంలో 34 కిలోమీటర్ల వరద కాల్వవ ఉండటం వల్ల తొందరగా పనులు పూర్తి చేయించుకోవాలనే ఉద్దేశంతో తరచూ ముఖ్యమంత్రిని, తనను కలిశాడని చెప్పారు. 10న నిర్వహించే సభకులఆయకట్టు రైతులు పెద్ద సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

జూరాలకు తీరనున్న నీటి కష్టాలు



జూరాలకు నీటి కరువు తీరనుంది.నారాయణపూర్ విద్యుత్ ప్లాంట్ నుంచి 6వేల క్యూసెక్కుల నీరు వస్తోంది. ఇందులో నుంచి జూరాలకు బుధవారం 4500 క్యూసెక్కులు చేరుకున్నాయి. నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి గురువారం 12 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. నారాయణపూర్ నుంచి వదిలేనీరంతా జూరాలకు వస్తుంది. – ఆంధ్రజ్యోతి,గద్వాల

పంటలు ఎండుతున్నయ్

- 198 మండలాల్లో వర్షాభావం
- మరో 4 రోజులూ భారీ వర్షాల్లేవు

హైదరాబాద్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): వానమ్మ చిందేయగానే రైతన్న మోములో నవ్వు చిగురించింది. కోటి ఆశలతో పొలంలో విత్తులు నాటిండు. కాలం మంచిగున్నదని మురిసిపోయిండు. అంతలోనే వాన ముఖం తిప్పుకుంది.కొన్ని రోజులుగా సరైన వర్షాలు లేక పంటలు ఎండుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం మినహా మిగిలిన ప్రాంతాల్లో అనేక చోట్ల పంటలు వాడిపోతున్నట్లుగా వ్యవసాయశాఖకు నివేదికలు అందుతున్నాయి. జూలైలో సాధారణం కంటే 40 శాతం తక్కువగా వర్షపాతం నమోదైంది. ప్రస్తుత వర్షాభావ పరిస్థితి మరికొన్ని రోజులు ఇలాగే పంటలకు తీవ్రంగా నష్టం జరిగే అవకాశం ఉందని వ్యవసాయ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కాగా, రాష్ట్రంలో మరో నాలుగు రోజులు భారీ వర్షాలు లేవని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలో 584 మండలాలు ఉండగా బుధవారం నాటికి 198 మండలాలు వర్షాభావం ఎదుర్కొంటున్నట్లుగా డీఈఎస్ నివేదకలు చెబుతున్నాయి. మంచిర్యాల, సంగారెడ్డి, జనగామ జిల్లాల్లో ఒక్కో మండలం చొప్పున మూడు మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితి కొనసాగుతోంది. ఇదిలాఉండగా, వ్యవసాయశాఖ బుధవారం ఒక నివేదిక విడుదల చేసింది. నివేదిక ప్రకారం.. రాష్ట్రంలో 17.47 లక్షల హెక్టార్ల మేర పత్తినే రైతులు సాగు చేశారు.

తెలంగాణ ఉద్దానం!

(మొదటి పేజీ తరువాయి)

భారంవేసి బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. వారిని పట్టిపీడిస్తున్న మహమ్మారి ప్రాణాంతకమైన కిడ్నీ వ్యాధి! మూకుమ్మడిగా కిడ్నీ వ్యాధులకు గురవుతుండటానికి ప్రధాన కారణం కలుషిత నీరే!! మంచినీటి సౌకర్యం లేకపోవడంతో ఫ్లోరైడ్ నీటినే తాగుతూ అనారోగ్యం బారిన పడుతున్నారు. గత పదిహేనేళ్లలో ఆ గ్రామంలో 60మందికి పైగా కిడ్నీవ్యాధితోనే చనిపోయారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కిడ్నీ వ్యాధులతో మరో ఉద్దానాన్ని తలపిస్తున్న ఆ గ్రామం.. కుమరం భీం జిల్లాలోని లింగాపూర్ మండలం లొద్దిగూడ!! గ్రామ ప్రజల అవస్థలపై సమాచారం అందడంతో 'ఆంధ్రజ్యోతి' లొద్దిగూడను సందర్శించింది. ఏ ఇంటికి వెళ్లి.. ఎవరిని కదిలించినా తమబాధను చెప్పుకొని బావురుమన్నారు.

పురుషులే బాధితులు

లొద్దిగూడ పూర్తిగా గిరిజనులుండే గ్రామం. ఊర్లో కిడ్నీ వ్యాధి బాధితుల్లో 95 శాతంపైగా పురుషులే ఉండటం గమనార్హం. కుటుంబ భారాన్ని మోయాల్సిన మగవాళ్లు అర్ధంతరంగా తనువుచాలిస్తుండటంతో వారి భార్యాపిల్లలు దిక్కులేనివారవుతున్నారు.లొద్దిగూడకు తమ పిల్లనిచ్చేందుకు మిగతా తండాలవారు జంకుతున్నారు. నలభై ఏళ్ల క్రితం ఏర్పడిన ఈ ఊర్లో 50 దాకా కుటుంబాలు నివసిస్తున్నాయి. జనాభా 200దాకా ఉంటుంది. ఊర్లో వ్యాధి సోకిన 60మంది అంతా మగవాళ్లే. దీంతో గ్రామంలో ప్రస్తుతం 20మంది మగవారు మాత్రమే మిగిలారు. వారిలోనూ ఇద్దరికి కిడ్నీవ్యాధి సోకింది. రోగం నుంచి బయట పడడానికి వారు తమ యావదాస్తిని అమ్ముకొని వైద్యం చేయించుకుంటున్నారు. అయినా ఫలితం లేక ఒక్కొక్కరుగా మృత్యుఒడికి చేరుతున్నారు. గ్రామంలో నెలకొన్న ఈ భయానక పరిస్థితికి ఆందోళన చెంది కొందరు కుటుంబాలతో కలిసి వేరే ప్రాంతాలకు వలసపోయారు. అయితే.. చాలామంది వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తుండటంతో తమ భూములను వదిలివెళ్లలేక ఇక్కడే బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. తమకు సాగు తప్ప మరేపని తెలియదని, కన్నతల్లిలాంటి ఊరును విడిచి ఎక్కడికి వెళ్లేదని అక్కడి బడుగుజనం కన్నీటి పర్యంతమవుతున్నారు. గ్రామంలో కిడ్నీవ్యాధి చావుడప్పు మోగిస్తున్నా.. అధికారుల్లో చలనం రావడం లేదు.



కిడ్నీ వ్యాధితో భర్తలను కోల్పోయిన మహిళలు

గత రెండునెలల్లో ఇద్దరు

గత రెండు నెలల్లోనే రాథోడ్ ఓంకార్, అడె దులాజీ అనే ఇద్దరు యువకులు కిడ్నీలు చెడిపోవడంతో ప్రాణాలుకోల్పోయారు. ఈ ఏడాదిలో ఎనిమిది మంది మృత్యువాత పడ్డారు. దీంతో వారి కుటుంబాల్లో మగ దిక్కు లేకుండాపోయింది. ఇటీవలే ఓ మహిళకూ కిడ్నీలు చెడిపోవడంతో ఆమె డయాలసిస్‌తో నెట్టుకొస్తోంది. ఊర్లో తాగేందుకు ఒకేఒక్క బోర్ ఉందని ప్రజలు చెప్పారు. అదీ కలుషిత నీరు అని తెలిసినా గొంతు తడుపుకోక తప్పడం లేదని గ్రామస్థులు వాపోయారు.

ఆస్తులన్నీ అమ్మి వైద్యం చేయించాం



నా భర్త రెండు నెలల క్రితం కిడ్నీ వ్యాధితో మృతి చెందాడు. ఉన్న ఆస్తులన్నీ అమ్మి వైద్యం చేయించాం. మా మామ సైతం కిడ్నీ వ్యాధితోనే మృతి చెందాడు. ప్రభుత్వం మాపై దయ చూపాలి.

– శీలాబాయి, గ్రామస్థురాలు

అయినా మరణాలు ఆగలేదు



గ్రామంలోని పురుషుల్లో 60మంది చనిపోయారు. గ్రామాన్ని కొద్ది దూరంలోకి మార్చినా అదే పరిస్థితి. నీటి సమస్య అనిని అధికారులు వేరే చోటి నుంచి అందిస్తున్నారు. అయినా మృతుల సంఖ్య పెరుగుతూనే ఉంది.

– మంగులాల్, గ్రామ నాయక్

వేరే చోట ఇళ్లు నిర్మించాలి



ఇక్కడంతా నిరుపేద కుటుంబాలే. వేరే చోటు పోయి బతక లేని పరిస్థితి. ప్రభుత్వం వేరే చోట పక్కా ఇళ్లు నిర్మించేందుకు ఏర్పాట్లు చేయాలి.

– సులోచన, సర్పంచ్, లొద్దిగూడ

లోకం తీరు



ఉష్ణోగ్రతలు

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
అదిలాబాద్	23.6	33.1
సంగారెడ్డి	24.0	32.0
హైదరాబాద్	24.3	33.7
మహబూబ్‌నగర్	24.5	33.5
నిజామాబాద్	24.7	33.6
వరంగల్	25.0	32.0



దేశంపై పట్టు కోసం మోదీ, ఆరెస్సెస్ యత్నం

కాంగ్రెస్, బీజేపీ-ఆరెస్సెస్ మధ్య ఓ ప్రధానమైన తేడా ఉంది. ఇలానే చేయాలి అని వారు చెబుతుంటారు. మనం వింటాం కానీ ప్రజలు చెప్పిందే చేస్తాం. పార్లమెంట్‌లో ఎంత తక్కువ చర్చ జరిగితే మోదీకి అంత ఇష్టం. దేశాన్ని గుప్పిట పెట్టుకొని నియంతృత్వం చెలాయించాలన్నది ఆరెస్సెస్, మోదీ ఆలోచన.

-రాహుల్ గాంధీ



దేవుడు విడిచిపెట్టిన రాష్ట్రంలా కేరళ

కేరళలో గడచిన 17 నెలల్లో 17మంది బీజేపీ, ఆరెస్సెస్ కార్యకర్తలు హత్యకు గురయ్యారు. రాజకీయ ప్రత్యర్థులను తాలిబన్ల తరహాలో హతమారుస్తున్నారు. ఇవన్నీ చూస్తుంటే దేవుడి స్వస్థలంలా ఉండే కేరళ.. దేవుడు విడిచిపెట్టిన రాష్ట్రంలో మారిపోయింది.

- మీనాక్షి లేఖి


నేటి పెట్రో ధరలు (లీ.)

పెట్రోల్	డీజిల్
పాత ధర రూ.69.31	పాత ధర 60.44
కొత్త ధర రూ.69.54	కొత్త ధర 60.67
పెరుగుదల 23 పైసలు	పెరుగుదల 23 పైసలు



న్యుమోనియా, సెప్సిస్ ఇన్ఫెక్షన్లతో గుండెపోటు

లండన్, ఆగస్టు 2: న్యుమోనియా, సెప్సిస్ ఇన్ఫెక్షన్లతో గుండె పోటు సంభవించే అవకాశాలు ఎక్కువని స్వీడన్‌కు చెందిన ఒరెబ్రో యూనివర్సిటీ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ ఇన్ఫెక్షన్లు సోకిన వారిలో రెండో ఏడాది 2.47 రెట్లు హృద్రోగ ముప్పు ఎక్కువ అవుతుందని, మూడో ఏడాది 2.12 రెట్లు మరింత అధికమవుతుందని తేలిందని వెల్లడించారు. 1952 నుంచి 1956 మధ్య జన్మించిన 2,36,739 మందిని అధ్యయనం చేశామని చెప్పారు.



డైటింగ్ చేస్తున్నారా.. కృత్రిమ స్వీట్‌నర్లు వద్దు!

మెల్‌బోర్న్, ఆగస్టు 2: డైటింగ్ పాటించే వాళ్లు కృత్రిమ స్వీట్‌నర్లను వాడొద్దని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. వాటితో ఒంట్లోకి అధిక కేలరీలు చేరతాయనియూనివర్సిటీ ఆఫ్ సిడ్నీ పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. కృత్రిమ తీపినిచ్చే పదార్థాల వల్ల శరీర బరువు ఎక్కువగా పెరిగినట్లు తమ పరిశోధనల్లో వెల్లడైందని తెలిపారు.

నేరెళ్ల ఘటన చాలా చిన్నది

- కాంగ్రెస్‌ది అనవసర రాద్ధాంతం: నాయిని
- అడవులతోనే వర్షాలు: పోచారం



మేడ్చల్/నిజామాబాద్: నేరెళ్ల ఘటన చాలా చిన్నదని, దీన్ని కాంగ్రెస్ పార్టీ రాద్ధాంతం చేస్తోందని హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం మేడ్చల్-మల్కాజ్‌గిరిజిల్లా కీసరలో మహిళా,శిశు సంక్షేమ శాఖ మేడ్చల్-యాదాద్రి జిల్లాల కో ఆర్డినేటర్‌గా నియమితులైన సువర్ణా రెడ్డి ప్రమాణస్వీకార సభలో నాయిని మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలోని నేరెళ్లలో జరిగిన ఘటన చాలా చిన్నదని, కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే ఇలాంటివి కోకొల్లలుగా జరిగాయని తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గం మంత్రి కేటీఆర్‌ది అయినందున.. ప్రచారం బాగా వస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు నాటకాలు ఆడుతున్నారని అన్నారు. ఇందులో భాగంగానే ఢిల్లీ నుంచి మాజీ లోక్‌సభ స్పీకర్ మీరా కుమార్‌ను పిలిపించారని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ప్రతిపక్షాలకు ప్రజల మద్దతులేక గగ్గోలు పెడుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో మరో పదేళ్లుగా ముఖ్యమంత్రిగా కేసీఆరే ఉంటారని తెలిపారు. అడవుల శాతం పెరిగితేనే రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్‌లో బుధవారం జరిగిన హరితహారంలో పోచారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హరితహారంలో విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు అన్ని వర్గాలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.



కరీంనగర్ జైలు నుంచి విడుదలైన నేరెళ్ల బాధితులు

నేరెళ్ల బాధితుల విడుదల

కరీంనగర్ క్రైం: నేరెళ్ల ఘటనలో నిందితులుగా ఉన్న ఎనిమిది మందికి కరీంనగర్ కోర్టు మంగళవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.. వారు బుధవారం రాత్రి కరీంనగర్ జైలు నుంచి విడుదలయ్యారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలై 2న నేరెళ్ల వద్ద లారీల దహనం కేసులో 4వ తేదీ అర్ధరాత్రి సిరిసిల్ల పోలీసులు ఎనిమిది మందిని అదుపులోకి తీసుకొని ఒక కళాశాలలో నిర్బంధించి చిత్రహింసలకు గురి చేశారని ఆరోపించారు. నెల రోజులపాటు వేములవాడ విడిచి బయటకు వెళ్లరాదని కోర్టు షరతులతో కూడిన బెయిల్ ఇవ్వడంతో రాజన్న సిరిసిల్ల బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ వేములవాడలో నెల రోజులపాటు వసతి, భోజనం ఏర్పాటు చేశారు.

టీఆర్ఎస్ కనుసన్నల్లో ఇసుక దందా

- తెలుగు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు



సిద్దిపేట అర్బన్: రాష్ట్రంలో ఇసుక దందాలు టీఆర్ఎస్ కనుసన్నల్లో జరుగుతున్నాయని తెలుగు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం సిద్దిపేటలో మాట్లాడుతూ టీఆర్ఎస్ పాలనలో డ్రగ్స్, ఇసుక, భూమాఫియా జోరుగా సాగుతున్నాయన్నారు. నేరెళ్ల ఘటనలో భూమయ్య కుటుంబాన్ని ఇంతవరకు టీఆర్ఎస్ నాయకులు పరామర్శించకపోవడం సిగ్గు చేటన్నారు. ప్రగతి భవన్‌లో కూర్చొని ఫ్రెండ్లీ పోలీసు అని చెప్పే కేసీఆర్ ఒకసారి ఫ్రెండ్లీ పోలీసుల తీరును గమనించాలన్నారు. పదవులు శాశ్వతం కాదని, పదవులు, అధికారాన్ని అడ్డుపెట్టుకొని కేసుల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే రానున్న కాలంలో నామరూపాలు లేకుండాపోతారన్నారు. దళితులపై ప్రేమ ఒలక బోస్తున్న కేసీఆర్ మూడు సంవత్సరాల కాలంలో దళితుల కోసం ఎంత ఖర్చు పెట్టాడో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. భూకబ్జా దారులను వెంటబెట్టుకొని తిరుగుతూ అమాయకులను కేసుల పేరిట బెదిరిస్తున్నారన్నారు.

డ్రగ్స్ అసలు దోషులను పట్టుకోండి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి



సిద్దిపేట అర్బన్ : అసలు దోషులను పట్టుకునే దమ్ము లేక గంభీర ప్రకటనలు చేస్తూ కేసీఆర్ డ్రగ్స్ పేరుతో సినిమా తారలతో సినిమా చూపిస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి ఆరోపించారు. బుధవారం సిద్దిపేటలో సీపీఐ సిద్దిపేట వెబ్‌సైట్ ప్రారంభించి అనంతరం విలేకరులతో మాట్లాడారు. దోషులను పట్టుకుంటాం. ఎంతటి వారైన వదిలి పెట్టం అని కాలయాపన మాటలు చెప్పె కేసీఆర్ నయిం కేసులో ఎంత మందిని పట్టుకున్నరో చెప్పాలన్నారు. మియాపూర్ భూ కుంభకోణంలో ఎంతమందిని అరెస్టు చేశారో చెప్పాలన్నారు. సిట్ పేరుతో విచారణ చేస్తూ టైం పాస్ చేయడం కాదు. దమ్ముంటే సీబీఐ విచారణ చేయించాలన్నారు. తెలంగాణలో మాఫియా మొత్తం కేసీఆర్ కనుసన్నలతో నడుస్తోందన్నారు.

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా..

ఉత్తమ వార్తా చిత్రాల పోటీలు

బర్కత్‌పుర/హైదరాబాద్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫొటో జర్నలిస్టులకు రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఫొటో జర్నలిస్టు సంఘం అధ్యక్షుడు గంగాధర్, ప్రధాన కార్యదర్శి హరి తెలిపారు. ఆసక్తిగల ఫొటో జర్నలిస్టులు ఈ నెల 15లోగా తమ వార్తా చిత్రాలను బషీర్‌బాగ్‌లోని రాష్ట్ర ఫొటో జర్నలిస్టు సంఘం కార్యాలయానికి పంపాలని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18న న్యాయ నిర్ణేతల పరిశీలన అనంతరం 19న విజేతలను ప్రకటిస్తామని, ఛాయా చిత్రాలను బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ప్రదర్శిస్తామని వెల్లడించారు. 23న బహుమతులు అందజేస్తామని చెప్పారు.

అక్రమ రుణాలపై ప్రభుత్వం సీరియస్

సత్తుపల్లి: ఖమ్మం జిల్లా సత్తుపల్లిలోని పలు బ్యాంకుల్లో నకిలీ, ఫోర్జరీ డాక్యుమెంట్లతో వందల మంది రుణాలు పొందిన విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. సిండికేట్, యూనియన్, ఐవోబీలలో భారీగా నకిలీ, ఫోర్జరీ పాస్‌పుస్తకాలతో రుణాలు పొందినట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో సీబీసీఐడీ విచారణకు ఆదేశించే విషయంపై పరిశీలిస్తున్నట్లు తెలిసింది. రుణాల కోసం నకిలీ పాస్‌పుస్తకాలు, అధికారుల స్టాంపులు, ఫోర్జరీ, అసలు పాస్ పుస్తకాలు విక్రయాలు తదితర అంశాల్లో నిందితులను పోలీసులు విచారిస్తున్నారు.

ఇసుక లారీ ఢీకొని రైతు మృతి

ముస్తాబాద్: రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గన్నెవానిపల్లెలో బుధవారం మధ్యాహ్నం ఇసుక లారీ ఢీకొనడంతో రైతు గన్నె శంకరయ్య (60) మృతి చెందాడు. గన్నెవానిపల్లె గ్రామానికి చెందిన శంకరయ్య కొడుకుతో కలిసి బైక్‌పై ముస్తాబాద్ వెళ్లి వస్తుండగా పోత్గల్ శివారులో ఇసుక లారీ ఢీకొనడంతో శంకరయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. శంకరయ్యను హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించగా సాయంత్రం మృతి చెందాడు. గన్నెవానిపల్లెలో ఓ కాంగ్రెస్ నేతకు చెందిన ఇసుక లారీ ఢీకొనే రైతు శంకరయ్య మృతి చెందాడని సిరిసిల్ల ఇన్‌చార్జిడీఎస్పీ చంద్రశేఖర్ అవధాని తెలిపారు.

అన్నదాతలు విశ్రమిస్తే అన్నం దొరకదు

- రిటైర్డు న్యాయమూర్తి చంద్రకుమార్

మంచాల: అన్నదాత విశ్రమిస్తే మనకు అన్నం కూడా దొరకదని, పాలకులు ఒక్కసారి బాధిత రైతుకుటుంబాలను పరామర్శించాలని.. అప్పుడే అన్నదాతల ఆత్మఘోష ఏంటో తెలుస్తుందని జస్టిస్ బి.చంద్రకుమార్ పేర్కొన్నారు. రైతుసమస్యలు పరిష్కరించాలని, రైతుల ఆత్మహ్యతలు ఆపడానికి అవసరమైన సత్వర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రైతుసంక్షేమసంఘం అధ్యక్షుడు జస్టిస్ చంద్రకుమార్ చేపట్టిన పాదయాత్ర బుధవారం రంగారెడ్డి జిల్లా మంచాల మండలం రంగాపూర్‌లో ప్రారంభమైంది. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న రైతుదంపతులు మోహనాచారి, సరిత వ్యవసాయక్షేత్రం నుంచి ప్రారంభమై ఇబ్రహీంపట్నం వరకు కొనసాగింది. ఈ పాదయాత్రకు టీడీపీ అధ్యక్షుడు ఎల్.రమణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడా వెంకట్‌రెడ్డి, అరుణోదయ కళామండలి అధ్యక్షురాలు విమలక్క, తెలంగాణ ఇంటిపార్టీ అధ్యక్షుడు చెరుకు సుధాకర్ తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బి.చంద్రకుమార్ మాట్లాడుతూ రైతులేనిదే రాజ్యం లేదనేది ప్రభుత్వం గుర్తించాలన్నారు. మూడేళ్లలో మూడువేల మంది అన్నదాతలు ఆత్మబలిదానాలు చేసుకున్నా ప్రభుత్వానికి చలనం లేకుండాపోయిందని ఎల్.రమణ విమర్శించారు. అన్నదాతల ఆత్మహత్యల్లో దేశంలోనే తెలంగాణ రెండోరాష్ట్రం కావడం దురదృష్టకరమని సీపీఐ కార్యదర్శి చాడా వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.

ముగ్గురు రైతుల ఆత్మహత్య

ఆంధ్రజ్యోతినెట్‌వర్క్: అప్పుల బాధతో ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం ఎక్మాయి గ్రామానికి చెందిన పోషమొళ్ల శామప్ప(35) సాగు కోసం రూ.1.50 లక్షలు అపులు చేశాడు. కొన్నేళ్లుగా పంటలు పండక అప్పులు ఎక్కువయ్యాయి. ఈ క్రమంలో బుధవారం ఉదయం ఇంట్లో పురుగు మందు తాగాడు. సూర్యాపేట జిల్లా నడిగూడెం గ్రామానికి చెందిన బడుగుల వీరస్వామి(36) గత ఏడాది ఐదెకరాల నిమ్మతోట కౌలుకు తీసుకున్నాడు. పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో సుమారు రూ.9లక్షల అప్పులు తీర్చలేక ఇంట్లో ఉరేసుకున్నాడు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన కటికం రాంచంద్రయ్య(38) మూడు ఎకరాల్లో పత్తి, మొక్కజొన్న తదితర పంటలు వేశాడు. దిగుబడి రాకపోవడంతో రూ.2లక్షల వరకు అప్పులయ్యాయి. దీంతో సోమవారం పొలం వద్ద పురుగుమందు తాగాడు. చికిత్స పొందుతూ బుధవారం చనిపోయాడు.

నేరెళ్ల ఘటనను పక్కదోవ పట్టించే ప్రయత్నం: వీహెచ్

అడ్డగుట్ట/హైదరాబాద్ : నేరెళ్ల ఘటనను ప్రభుత్వం పక్కదోవ పట్టించే యత్నం చేస్తోందని కాంగ్రెస్ నేత వీహెచ్ ఆరోపించారు. సిరిసిల్లలో ఇసుక లారీ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి పంజాగుట్ట నిమ్స్‌లో చికిత్స పొందుతున్న శంకరయ్య బుధవారం సాయంత్రం మృతిచెందాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీమార్చురీకి తరలించారు. విషయం తెలుసుకున్న వీహెచ్ గాంధీకి చేరుకొని శంకరయ్య మృతదేహానికి నివాళులర్పించారు. ప్రభుత్వం రాత్రికిరాత్రే పోస్టుమార్టం నిర్వహిస్తుందంటూ గాంధీ మార్చురీ బయట ధర్నాకు దిగారు.

బాలికపై అత్యాచారం.. 30వేలకు సెటిల్‌మెంట్..?

నందిపేట్: నిజామాబాద్ జిల్లా నందిపేట మండలంలో బాలికపై అత్యాచారం జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నందిపేట హైస్కూల్‌లో చదువుతున్న బాలికపై అదే గ్రామానికి చెందిన వ్యక్తి అత్యాచారం చేశాడు. గ్రామంలో ఈ వార్త దావానంలా వ్యాపించడంతో అదే గ్రామానికి చెందిన ఒక ప్రజాప్రతినిధి బాధిత కుటుంబంతో మాట్లాడి.. రూ. 30వేలకు సెటిల్‌మెంట్ చేసినట్లు తెలిసింది.

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ (భూసేకరణ) విభాగము
ప్రకటన ఫారం - F
జిల్లా కలెక్టర్ కార్యాలయము - మంచిర్యాల

(భూసేకరణ పునరావాస పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్దమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము 2013 (కేంద్ర చట్టం-30/2013) యొక్క సెక్షన్ 11 మరియు రాష్ట్ర రూల్ 7(C) అనుసరించి)

కలెక్టరు ఫైలు నెం.సి2/1064/2017 తేది.01.08.2017

ఈ కార్యాలయం ప్రకటన నెంబర్ సి2/1064/2017, తేది. 04-07-2017 ప్రకారం అస్నాద్ గ్రామములోని విస్తీర్ణం 3.20 ఎకరాలు మరియు 2.32 ఎకరాలు, దుగ్నేపల్లి గ్రామములో విస్తీర్ణం 7.33 ఎకరాలు మరియు సుద్దాల గ్రామములో 0.16 గుంటలు చెన్నూర్ మండలము మంచిర్యాల జిల్లాలోని పూర్తి విస్తీర్ణం ఎకరాలు 14.21 గుంటలు భూమి ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా గొల్లవాగు ప్రాజెక్ట్ ఆయకట్టు అభివృద్ధిలో భాగంగా అనగా 2R మైనర్ 16L, 2R మైనర్ 18L, 6R మైనర్ 13L, 3R మైనర్ 27R మరియు 6R మైనర్ 13L డిస్ట్రిబ్యూటరీల నిర్మాణము నిమిత్తము. గెజిట్ నెం.36, తేది. 04-07-2017 న ప్రకటించనైనది. అదే విధముగా తెలుగు దిన పత్రిక నవ తెలంగాణ తేది. 07-07-2017 మరియు ఆంగ్ల దిన పత్రిక దక్కన్ క్రానికల్ తేది.07.07.2017 పత్రికల యందు ప్రకటించి ఉండనైనది.

అట్టి ప్రకటనకు అనుగుణముగా క్రింద చూపిన సంబంధిత వ్యక్తులు (భూ యజమానులు మరియు ఇతరులు) వారి యొక్క హక్కులను చర్చల ద్వారా పరిష్కరించడానికి ముందుకు వచ్చినారు. అట్టి వారి వివరములు క్రింద చూపనైనది.

షెడ్యూలు

1. పట్టాదారులు / భూ యజమానులు

గ్రామము: అస్నాద్ 2RM-16L-D మండలము: చెన్నూర్ జిల్లా: మంచిర్యాల

క్రమ సంఖ్య	పట్టాదారు పేరు / తండ్రి / భర్త పేరు	సర్వే నెం.	విస్తీర్ణం ఎ. గుం.	రిమార్కులు
1	[illegible]	904/1	0.20	2 వేప
2	[illegible]	894/1	0.11	-
3	[illegible]	893	0.37	-
4	[illegible]	905/1	0.25	-
5	[illegible]	907/1	0.05	-
6	[illegible]	895/1అ	0.14	-
7	[illegible]	901/2B	0.13	1 వేప
8	[illegible]	901/2	0.01	1 వేప
9	[illegible]	896/2A	0.13	-
10	[illegible]	896/3	0.02	-
11	[illegible]	896/2	0.01	-
		మొత్తం	3.20	

గ్రామము: అస్నాద్ 2RM-18L-D మండలము: చెన్నూర్ జిల్లా: మంచిర్యాల

క్రమ సంఖ్య	పట్టాదారు పేరు / తండ్రి / భర్త పేరు	సర్వే నెం.	విస్తీర్ణం ఎ. గుం.	రిమార్కులు
1	[illegible]	969	0.13	-
2	[illegible]	969/1	0.13	-
3	[illegible]	971/2A	1.02	-
4	[illegible]	971/3	1.04	-
		మొత్తం	2.32	

గ్రామము: దుగ్నేపల్లి 3RM-27R-D మండలము: చెన్నూర్ జిల్లా: మంచిర్యాల

క్రమ సంఖ్య	పట్టాదారు పేరు / తండ్రి / భర్త పేరు	సర్వే నెం.	విస్తీర్ణం ఎ. గుం.	రిమార్కులు
1	[illegible]	673	0.09 1/2	-
2	[illegible]	673/92	0.19	2 వేప
3	[illegible]	673/93	0.07	-
4	[illegible]	673/91	0.08	-
5	[illegible]	673/77	0.08	-
6	[illegible]	673/24	0.08	-
7	[illegible]	673/25	0.08	-
8	[illegible]	673/73	0.10	-
9	[illegible]	673/63	0.10	-
10	[illegible]	673/37	0.03	-
11	[illegible]	673/81	0.25	-
12	[illegible]	673/28	0.13	1 వేప 1 మామిడి
13	[illegible]	673/అ	0.10	-
14	[illegible]	673	0.03	-
15	[illegible]	673/48	0.02 1/2	-
16	[illegible]	673	0.04	-
17	[illegible]	673	0.07	-
18	[illegible]	673/అ	0.14 1/2	-
19	[illegible]	673/48	0.08	-
20	[illegible]	673/43	0.08	-
21	[illegible]	673	0.13	-
22	[illegible]	673/6/అ	0.05	-
23	[illegible]	673/అ	0.18	4 మామిడి
24	[illegible]	673/72	0.12	-
		మొత్తం	5.33 1/2	

గ్రామము: సుద్దాల 6RM-13L-D మండలము: చెన్నూర్ జిల్లా: మంచిర్యాల

క్రమ సంఖ్య	పట్టాదారు పేరు / తండ్రి / భర్త పేరు	సర్వే నెం.	విస్తీర్ణం ఎ. గుం.	రిమార్కులు
1	[illegible]	170	0.08	-
2			0.08	-
		మొత్తం	0.16	
		పూర్తి రకబ	13.16 1/2	

2. అనుభవ దారులు

గ్రామము: అస్నాద్ 2RM-16L-D మండలము: చెన్నూర్ జిల్లా: మంచిర్యాల

క్రమ సంఖ్య	అనుభవదారు పేరు / తండ్రి / భర్త పేరు	సర్వే నెం.	విస్తీర్ణం ఎ. గుం.	రిమార్కులు
1	[illegible]	904/1	0.20	-
		మొత్తం	0.20	

గ్రామము: అస్నాద్ 3RM-27R-D మండలము: చెన్నూర్ జిల్లా: మంచిర్యాల

క్రమ సంఖ్య	అనుభవదారు పేరు / తండ్రి / భర్త పేరు	సర్వే నెం.	విస్తీర్ణం ఎ. గుం.	రిమార్కులు
1	[illegible]	673/81	0.25	-
		మొత్తం	0.25	

గ్రామము: సుద్దాల 6RM-13L-D మండలము: చెన్నూర్ జిల్లా: మంచిర్యాల

క్రమ సంఖ్య	అనుభవదారు పేరు / తండ్రి / భర్త పేరు	సర్వే నెం.	విస్తీర్ణం ఎ. గుం.	రిమార్కులు
1	[illegible]	170	0.08	-
2	[illegible]		0.08	-
		మొత్తం	0.16	
		పూర్తి రకబ	1.21	

[illegible] ఇందు మూలముగా తెలియచేయునది ఏమనగా అట్టి విషయములో ఏమైనా హక్కులు మరియు అభ్యంతరములు ఉన్నచో అట్టి వివరములను అట్టి ప్రకటన తేది నుండి (7) దినములలోపు జిల్లా కలెక్టర్ మంచిర్యాల / భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ యూనిట్-II, మంచిర్యాల గారికి వ్రాత పూర్వకముగా తెలియచేయవలసినదిగా కోరడమైనది.

సం/- భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్, యూనిట్ - II [illegible] ప్రాజెక్ట్, మంచిర్యాల	సం/- సంయుక్త కలెక్టర్, మంచిర్యాల.	సం/- జిల్లా కలెక్టర్, మంచిర్యాల.

తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (LA) శాఖ
ఫారం - C
(10ఎ యొక్క సెక్షన్ 11 క్రింద మినహాయింపు ఇవ్వబడింది)
(రూల్ 6 / 12 చూడగలరు)

నం. Rev G10LAG /74/2017-G సెక్షన్ తేది: 31-07-2017
గజిట్ నం.54 తేది:01-08-2017

ప్రజోపయోగార్థం అనగా పాలమూర్ - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం క్రింద ఉదండాపూర్ బ్యాలెన్సింగ్ రిజార్వాయర్ నిర్మాణం కొరకు మహబూబ్‌నగర్ జిల్లా, మహబూబ్‌నగర్ డివిజన్, జడ్చర్ల మండలంలోని పోలేపల్లి గ్రామం లో మొత్తం ఎ. 129-27 సెంట్ల భూమి అవసరమై ఉన్నదని తెలంగాణ ప్రభుత్వం / కలెక్టర్ గారు భావిస్తున్నారు.

కొంచెం హెచ్చుతగ్గులతో ఎ. 129-27 ఎకరాలు అనగా 52.314 హెక్టార్ల నిర్దిష్ట బూమి విస్తీర్ణం మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మండలం, పోలేపల్లి గ్రామంలో పై సదరు ప్రాజెక్టుకు అవసరమై ఉన్నదని ప్రకటన చేయడమైనది. సేకరణకు ప్రతిపాదించిన సవివర వివరణ దిగువ విధంగా ఉన్నది.

ఉదండాపూర్ బాలెన్సింగ్ రిజర్వాయర్

1. గ్రామం : పోలేపల్లి మండలం : జడ్చర్ల జిల్లా : మహబూబ్‌నగర్

క్ర సం	సర్వే నం.	టైటిల్ రకం	భూమి రకం	సేకరించాల్సింది ఎకారాలలో	ప్రయోజనంగల వ్యక్తిపేరు, & చిరునామా	సరిహద్దులు N	S	E	W	చెట్లు [illegible]	సంఖ్య	కట్టడాలు రకం	[illegible]
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	800/ఎ	పట్టా	మెట్ట	1-02	ఇందుకూరి శ్రీనివాసు వర్మ తండ్రి వెంకటరాజు	814	799	801	ఉదండాపూర్				
2	800/ఎఎ	పట్టా	మెట్ట	6-01	ఆర్.పద్మావతి భర్త రామకృష్ణరాజు								
3	800	భూదన్ పట్టా	మెట్ట	2-20	మదిగట్ల రాములు తండ్రి భీమయ్య భూదన్ అసైన్ (ఇందుకూరి శ్రీనివాస్ తండ్రి వెంకట్‌రాజ్ కొనుగోలుదారు మరియు ప్రస్తుత పట్టాదారు)	801	[illegible]	814	799				
4	800	భూదన్ పట్టా	మెట్ట	2-20	మదిగట్ల కృష్ణయ్య తండ్రి భీమయ్య భూదన్ అసైన్ (ఇందుకూరి శ్రీనివాస్ తండ్రి వెంకట్‌రాజ్ కొనుగోలుదారు మరియు ప్రస్తుత పట్టాదారు)								
5	814	పట్టా	మెట్ట	7-05	ఆర్. పద్మావతి భర్త రామకృష్ణరాజు	815	800	813	ఉదండాపూర్				
6	814/ఎ	పట్టా	మెట్ట	3-22.50	కె.సీతారామరాజు తండ్రి బంగారరాజు								
7	814/ఎఎ	పట్టా	మెట్ట	3-22.50	ఎస్.వెంకట్‌నర్సింహారెడ్డి తండ్రి నర్సింహారెడ్డి								
8	815/ఎ	పట్టా	మెట్ట	4-22	మహ్మద్ ఖాసీమ్ తండ్రి పీర్ మహ్మద్	822	814	812	816	వేప	1		
9	815/ఎ	పట్టా	మెట్ట	1-05.50	ఎస్.వెంకట్‌నర్సింహారెడ్డి తండ్రి నర్సింహారెడ్డి								
10	815/ఎ	పట్టా	మెట్ట	2-12	ఆర్.పద్మావతి భర్త రామకృష్ణరాజు								
11	815/ఎ	పట్టా	మెట్ట	1-05.50	కె.సీతారామరాజు తండ్రి బంగారురాజు								
12	816/ఎ	పట్టా	మెట్ట	3-06	ఆర్.పద్మావతి భర్త రామకృష్ణరాజు	821	814	815	817				
13	816/ఎఎ	పట్టా	మెట్ట	6-12	యండి ఖాసీమ్ తండ్రి ఫకీరయ్య								
14	816/ఇ	పట్టా	మెట్ట	1-13	కె.సీతారామరాజు తండ్రి బంగార్రాజు								
15	816/ఇఇ	పట్టా	మెట్ట	1-13	ఎస్.వెంకట్‌నర్సింహారెడ్డి తండ్రి నర్సింహారెడ్డి								
16	816/యు	పట్టా	మెట్ట	0-20	శ్రీనివాస వర్మ తండ్రి వెంకట్రాజు								
17	817	పట్టా	మెట్ట	1-26	కె.విజయలక్ష్మి భర్త కె.ఎస్.ఆర్. సోమరాజు	825	ఉదండాపూర్	816	818				
18	817	పట్టా	మెట్ట	1-27	ఇందుకూరి శ్రీనివస వర్మ తండ్రి వెంకట్రాజు								
19	817	పట్టా	మెట్ట	2-14	ఆర్.పద్మావతి భర్త రామకృష్ణరాజు								
20	817	పట్టా	మెట్ట	2-14	ఇందుకూరి శ్రీనివస వర్మ తండ్రి వెంకట్రాజు								
21	817	పట్టా	మెట్ట	4-20	యం.శ్రీనివాస్ తండ్రి వెంకటేష్								
22	817	పట్టా	మెట్ట	4-20	రాముర్రెడ్డి తండ్రి ఎస్.సాంబశివరెడ్డి								
23	817	పట్టా	మెట్ట	0-10	అబ్దుల్ హఫీజ్ తండ్రి హమీద్‌సాబ్								
24	817	పట్టా	మెట్ట	0-09	అబ్దుల్ వహీద్ తండ్రి షాహీద్								
25	817	పట్టా	మెట్ట	0-09	అబ్దుల్ ఫరీద్ తండ్రి అబ్దుల్ షాహీద్								
26	817	పట్టా	మెట్ట	1-27	ఆర్.పద్మావతి భర్త రామకృష్ణరాజు								
27	818	పట్టా	మెట్ట	11-04	పెరుమళ్ల సత్యమ్మ భర్త వెంకట్‌రెడ్డి	[illegible]	ఉదండాపూర్	817	ఉదండాపూర్	వేప-6 ఇతరములు	16,1,2		
28	819/ఇ	పట్టా	మెట్ట	4-10	అబ్దుల్ అజీస్ తండ్రి సమద్	820	817	821	ఖానాపూర్				
29	819/ఎ	పట్టా	మెట్ట	0-01	అబ్దుల్ వహీద్ తండ్రి షాహీద్								
30	819/ఎఎ	పట్టా	మెట్ట	0-01	అబ్దుల్ ఫరీద్ తండ్రి అబ్దుల్ షాహీద్								
31	819/యు	పట్టా	మెట్ట	3-20	యం.రామ్‌రెడ్డి తండ్రి సాంబశివరెడ్డి								
32	819/ఇఇ	పట్టా	మెట్ట	3-20	యం.శ్రీనివాసులు తండ్రి వెంకటేష్								
33	820/ఎ1	పట్టా	మెట్ట	4-09	గుండ్ల నర్సింహులు గౌడ్ తండ్రి భీమయ్య గౌడ్	[illegible]	819	821	ఖానాపూర్				
34	820/ఎ2	పట్టా	మెట్ట	3-22	కొక్కల వెంకట్రాములు తండ్రి గోవిందు								
35	820	పట్టా	మెట్ట	2-00	నర్సయ్య తండ్రి శేషయ్య								
36	821/ఎ	పట్టా	మెట్ట	2-00	కొక్కల వెంకటాములు తండ్రి గోవిందు								
37	821/ఎఎ	పట్టా	మెట్ట	6-05	కె.కుమారసోమరాజు తండ్రి వెంకటరామరాజు					[illegible]	1		
38	821/ఇ/1	పట్టా	మెట్ట	1-20	పిట్టల దశరథం తండ్రి సాయన్న								
39	821/ఇ/2	పట్టా	మెట్ట	1-20	పిట్టల నర్సింహులు తండ్రి సాయన్న								
40	821/ఇఇ	పట్టా	మెట్ట	3-20	యం.ఎ.హమీద్ తండ్రి రవూఫ్	[illegible]	816	822	820				
41	821/ఇఇ	పట్టా	మెట్ట	3-03	అబ్దుల్ ఘని తండ్రి మర్దనాలి					[illegible]	1		
42	821/యుయు	పట్టా	మెట్ట	2-20	రహమద్ బి భర్త వహబ్ మియా					వేప	2		
43	822/ఎ	పట్టా	మెట్ట	5-05.50	కె.కుమారసోమరాజు తండ్రి వెంకటరామరాజు								
44	822/బి	పట్టా	మెట్ట	3-00	యండి ఖాసీమ్ పాషా తండ్రి [illegible]	[illegible]	815	812	821	[illegible]			
45	822	పట్టా	మెట్ట	0-13	ఇ.శ్రీనివాస వర్మ తండ్రి వెంకటరాజు								
46	822/సి	పట్టా	మెట్ట	1-15.5	అబ్దుల్ పాషా తండ్రి అబ్దుల్ సలాం					[illegible]	1,6,4,1		
			మొత్తం	129-27									

భూసేకరణ, పునరావాసం అండ్ రీసెటిల్‌మెంట్ (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం నం.21 ఆఫ్ 2017)లో [illegible] అండ్ రీసెటిల్‌మెంట్ చట్టం 2013 (కేంద్ర చట్టం నం. 30/2013)లో [illegible] సెక్షన్-11(1) [illegible]

జిల్లా కలెక్టర్ & స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ LA & R&R యూనిట్ -II ఇరిగేషన్ ప్రాజెక్ట్ మహబూబ్‌నగర్ EE PRLIS డివిజన్-V, [illegible]

[illegible]

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, LA మరియు R&R యూనిట్-II ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, మహబూబ్‌నగర్	సం/- జాయింట్ కలెక్టర్ మహబూబ్‌నగర్	సం/- జిల్లా కలెక్టర్ మహబూబ్‌నగర్
	సం/- జిల్లా రెవెన్యూ అధికారి, మహబూబ్‌నగర్	

ప్రజా శాస్త్రవేత్త

ప్రఖ్యాత శాస్త్రవేత్త, సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులార్ బయోలజీ (సీసీఎంబీ) వ్యవస్థాపక డైరెక్టర్ ప్రొఫెసర్ పుష్పమిత్ర భార్గవ కన్నుమూత సమాజానికి తీరనిలోటు. వృత్తిగతంగానే కాక, ప్రవృత్తిపరంగా విస్తరించిన రంగాలన్నింటా అంతే ఉత్సాహంతో కృషిచేసి తొమ్మిదిపదుల జీవితాన్ని సంపూర్ణంగా సమాజహితం కోసం వెచ్చించిన మహోన్నతుడు ఆయన. సమాజంపట్ల, అది ఎదుర్కొంటున్న సంక్షోభాలపట్ల అంతటి బాధ్యత, బాధ ఉన్న శాస్త్రవేత్తలు బహు అరుదు. తన చుట్టూ ఉన్న ప్రపంచం దారితప్పుతున్నదని అనిపించినప్పుడు, నిస్తేజంగా, నిర్లిప్తంగా, నిర్వేదంగా ఉండటం ఆయన వల్లకాలేదు. కుండబద్దలు కొట్టడం, ఎదురొడ్డి పోరాడటం, ఎదురుదెబ్బలు తినడం ఆయన సహజ స్వభావం. ఆయనలో ఒక సున్నితమైన కళాకారుడు, ప్రకృతి ప్రేమికుడూ ఉన్నాడు, దేశ కోసం, ప్రజల కోసం ఆగ్రహంతో ప్రతిస్పందించే ఉద్యమకారుడూ ఉన్నాడు. దిక్సూచిగా నిలిచిన ఇటువంటి అభ్యుదయ శాస్త్రవేత్తను ఇటువంటి సంక్షుభిత కాలంలో కోల్పోవడం జీర్ణించుకోలేనిది.

ఈ దేశం ప్రపంచపటంలో నిలిచేందుకు ఆధునిక జీవశాస్త్ర పితామహుడిగా ఆయన చేయగలిగినంతా చేశారు. హైదరాబాద్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) భవనంలోని ఓ రెండు గదులనుంచి ప్రపంచస్థాయి జీవశాస్త్ర పరిశోధనలకు వీలుగా సీసీఎంబీ ఏర్పాటుకోసం ప్రభుత్వాన్ని ఒప్పించి, మెప్పించడంలో ఆయన కృషి తెలిసిందే. యూరప్, అమెరికాలకు వలసపోయిన మెరికల్లాంటి భారతీయ శాస్త్రవేత్తలను ఒప్పించి దేశానికి తిరిగి రప్పించిన అసలు సిసలు దేశభక్తుడు ఆయన. ఐదేళ్ళకాలంలో అత్యాధునికమైన లాబరేటరీలను నిర్మించి దేశానికి అందించడం ఒకెత్తు, ఆ నిర్మాణాన్ని అమితంగా ప్రేమించి, తన కళా దృష్టితో దానికి అడుగడుగునా సొబగులు అద్దడం మరొక ఎత్తు. కేంద్రప్రభుత్వ నిబంధనల మేరకు సాగినందున ఈ నిర్మాణంలో తాను అనుకున్నది పూర్తిగా చేయలేకపోయాయని ఆయన బాధపడినప్పటికీ, విశాలమైన సీసీఎంబీ ఆవరణలోకి అడుగుపెట్టినవారికి రూపకల్పనలో ఆయన ముద్రస్పష్టంగా కనిపిస్తూనే ఉంటుంది. ఎం.ఎఫ్.హుస్సేన్ వెంటపడి సంస్థ కోసం ఓ పెయింటింగ్ వేయించారాయన. సుప్రసిద్ధ కళాకారుడు సూర్యప్రకాశ్‌కు ‘ఆర్టిస్ట్ ఇన్ రెసిడెన్స్’ హోదా ఇచ్చి గౌరవించారు. ఏ పరిశోధనా సంస్థల్లోనూ లేనివిధంగా పెయింటింగ్ ఎగ్జిబిషన్లతో సీసీఎంబీ కళకళలాడుతూ, ఎంతో మంది ఆర్టిస్టులకు ఒక వేదికగా ఉపకరించింది. సీసీఎంబీ నుంచి తరువాతి కాలంలో మరికొన్ని కొత్త సంస్థలు పుట్టుకురావడమే కాక, దాని ఏర్పాటుతో హైదరాబాద్ ఒక బయోటెక్నాలజీ కేంద్రంగా విస్తరించడానికి వీలుకలిగింది. బయోటెక్నాలజీ పరిశోధనతో సామాన్యుడికి మేలుచేకూర్చాలన్నది భార్గవ లక్ష్యం. వ్యాపార ప్రయోజనాలకు అనుగుణంగా సాగే పరిశోధనలను ఆయన వ్యతిరేకించేవారు. విధానం పేరిట పారిశ్రామికవేత్తల ప్రయోజనాలను ప్రభుత్వాలు కాపాడబోయినప్పుడు తక్షణమే వ్యతిరేకించడం, అవసరమైతే హోదాలను, పదవులను తృణప్రాయంగా త్యజించడం భార్గవ వృత్తిజీవితంలో అనేకం. ప్రజావ్యతిరేక నిర్ణయాలను ఆయన సహించేవారు కాదు. జన్యుపరివర్తత వంకాయ, ఆవాలకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమాల్లో ఆయన పాత్ర విశేషమైనది. భోపాల్‌గ్యాస్ బాధితుల పక్షాన నోరువిప్పేందుకు కూడా శాస్త్రవేత్తల లోకం సిద్ధంగా లేనప్పుడు, సుదీర్ఘకాలం వారిపక్షాన పోరాడి, ఒక ట్రస్టు ఏర్పాటుతో వైద్యసహాయం అందించిన మనసున్న శాస్త్రవేత్త భార్గవ.

దేశప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచవలసిన బాధ్యత తనమీద ఉన్నదని విశ్వసించి, అందుకు ఒక సంస్థను ఏర్పాటు చేసి సదస్సులు, సమావేశాలతో విశేషమైన కృషిచేసి చేసిన శాస్త్రవేత్త భార్గవ. ఆచారాలు, సంప్రదాయాల పేరిట ఆచరణలో ఉన్న మూఢనమ్మకాలను వ్యతిరేకించారు. హేతువు, తర్కం ఆధారంగా సమాజం నడవాలని అభిలషించారు. మురళీమనోహర్ జోషీ యూనివర్సిటీల్లో జ్యోతిషాన్ని కోర్సుగా ప్రవేశపెట్టబోయినప్పుడు సుప్రీం కోర్టుకు పోయి పోరాడారు. చేపమందు నుంచి హోమియోవైద్యం వరకూ పలు అంశాలపై పోరాడారు. సైంటిస్టుల్లోనే మూఢనమ్మకాలుంటే ఎలా అన్న ఆవేదనతో వారికోసం ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసేవారు. ఇటీవలి బెంగుళూరు, తిరుపతి సైన్సు కాంగ్రెస్ సమావేశాలు ఆయనకు ఎంతో ఆగ్రహాన్నీ, ఆవేదననీ కలిగించాయి. వాటిలో సైన్స్ లేదనీ, సూడో సైన్స్ ప్రచారం చేస్తున్న ఈ శాస్త్రవేత్తల డిగ్రీలు వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు ఆయన. విజ్ఞానశాస్త్రాన్ని ఎగతాళి చేస్తూ, మూఢనమ్మకాలను పెంచడమే సైన్స్ కాంగ్రెస్ లక్ష్యాలుగా మారిపోయాయనీ, ప్రధాని, ప్రభుత్వం వీటిని ప్రోత్సహిస్తూ 1950ల నాటి సమావేశాలకంటే వీటిని దిగజార్చారని విమర్శించారు. మోదీ ప్రభుత్వం ఏలుబడిలో హేతువాదుల మీద దాడులు హెచ్చుడం, హత్యలు జరగడంతో ఈ అసహన వాతావరణానికి ఆయన మనసు ఆవేదన చెందింది. 1986లో భారత ప్రభుత్వం ఇచ్చిన పద్మ విభూషణ్‌ను తిరిగి ఇచ్చేస్తూ, దేశభవిష్యత్తు పట్ల ఆవేదన వెలిబుచ్చుతూ కేంద్ర హోంశాఖకు సుదీర్ఘ లేఖరాశారు. దళితుల్లోనూ, మైనారిటీల్లోనూ అభద్రతాభావాన్ని రేకెత్తిస్తున్న ఆరెస్సెస్‌ను నిషేధించాలని డిమాండ్ చేశారు. అవార్డు తిరిగి ఇచ్చేయడంతో తన మనసు ఎంతో తేలికపడిందని వ్యాఖ్యానించారాయన. ప్రజాస్వామ్యాన్ని కాపాడేది శాస్త్రీయ దృక్పథమేనని ఆయన విశ్వాసం. అధికారం కోసమో, పదవుల కోసమో కాక ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా పనిచేసినవారు భార్గవ. దేశంలో పలుమార్పులు చోటుచేసుకుంటున్న తరుణంలో అటువంటి ప్రజాపక్షపాతి, ధీశాలి నిష్క్రమించడం పెద్దలోటు. అటువంటి వ్యక్తులు అరుదైపోతున్న కాలం ఇది.

యువతను ముంచెత్తుతున్న మత్తు

గత కొన్ని రోజుల నుంచి జరుగుతున్న పరిణామాలు యువత మాదకద్రవ్యాలకు ఎలా బానిసలయ్యారో చూస్తున్నాం. ఈ పరిణామాలు ఒక ధోరణిని వెల్లడిస్తున్నాయి. పతనమవుతున్న విలువలు విశృంఖలమైన అనైతిక ఆనందాలతో గత కొన్నేళ్ళుగా మానవ సంబంధాలు ముఖ్యంగా యువతలో నైతిక విలువలు క్షీణించడం చూస్తున్నాం. దీని ఫలితంగా పెరుగుతున్న ఆత్మహత్యలు, మానభంగాలు, దోపిడీలు, దిగజారుడు సంబంధాలు పెట్రేగిపోతున్నాయి. మన సమాజంలో ఎప్పటి నుంచో వేళ్ళూనుకున్న సాంప్రదాయిక విలువలకు తిలోదకాలిచ్చి నూతన ధోరణులను, విలువలను ప్రజలు పాటిస్తున్నారు. పెట్రేగిపోతున్న అసాంఘిక కార్యక్రమాలను నిరోధించలేని, నిస్సహాయ స్థితిలోకి ప్రజలు నెట్టబడుతున్నారు. అయితే ఈ నూతన ధోరణులను మనం విస్మరించలేం. వాటిని అలాగే వదిలేస్తే జరగబోయే పరిణామాలకు ఎవరు బాధ్యులు? మాదకద్రవ్యాలకు అలవాటుపడ్డ యువత గురించి ప్రస్తావించినప్పుడల్లా యువత అలా మారడానికి కారణం తల్లిదండ్రులని, సమాజమని ఎత్తిచూపడంతో సరిపెట్టుకుంటున్నాం. ఇలాంటి సంఘటనలు వెలుగులోకొచ్చినప్పుడు ప్రతిఒక్కరూ ఇంకొకరిని నిందించడం పరిపాటి. ఇలాంటి సంస్కృతి నుంచి బయటపడి నివారణ, పరిష్కరణ మార్గాలు గురించి చర్చించాలన్న వివేకం అవసరం. ఎందుకంటే ఈ రుగ్మతను అశ్రద్ధ చేయడం సమాజానికి పెద్ద ముప్పును తెచ్చిపెట్టడమే అవుతుంది.

ప్రప్రథమంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులకు వీటి మీద అవగాహన కల్పించాలి. మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్న పిల్లలు/యువతలో స్థూలంగాను, సూక్ష్మంగానూ మనం కొన్ని లక్షణాలను గుర్తించవచ్చు. ముఖ్యంగా మాదకద్రవ్యాల ప్రభావం వలన వీళ్ళ నిద్రలో తేడా కనబడుతుంది. ఆ సమయంలో నిద్రపోవడం, మొద్దు నిద్రపోవడం, నిద్రలేచిన తర్వాత కూడా మత్తుగా లేక మందకొడిగా ఉండడం గమనించగలం. వాళ్ళ ప్రవర్తనలో కనబడే మార్పుని సాధారణంగా తల్లిదండ్రులు, ఇతరులు ఏదేదో అనుకొని అశ్రద్ధ చేసే ప్రమాదాలు ఎక్కువ. ఎందుకంటే ఇలాంటి మార్పులు నెమ్మదిగా తక్కువ ప్రమాణాలతో మొదలై పురోగతి చెంది చాపకింద నీరులా ఉధృతమయ్యే అవకాశాలెక్కువ.

విచ్ఛిన్నమవుతున్న కుటుంబ వ్యవస్థ, పతనమవుతున్న మానవీయ విలువలు నేపథ్యంలో యువతకు మనం ఎలాంటి భవిష్యత్తును ఇవ్వగలుగుతున్నామన్నది మనల్ని మనం ప్రశ్నించుకోవాలి. అత్యాశ వలన అందిందల్లా హద్దుల్లేకుండా ఆస్వాదించాలన్న ప్రగాఢమైన కోరిక, చివరకు మనల్ని మనమే అంతం చేసుకుంటున్నామన్న స్పృహ కూడా లేకుండా చేస్తోంది.

మాదకద్రవ్యాల అలవాటుకు నెమ్మదిగా మరుగుతున్నప్పుడు వీళ్ళలో నెమ్మదిగా అసహనం, చిరాకు, నిద్రలేమి చోటుచేసుకుంటాయి. వాళ్ళకి కావలసిన ద్రవ్యాలని సేకరించడం, సేవించడం కోసం కుటుంబ సభ్యులు, గురువర్యుల నుంచి దూరం వెళ్ళడం పరిపాటి. హఠాత్తుగాను ఎవరికీ చెప్పకుండా బయటికి వెళ్ళడం, ఆ సమయంలో బయటికి వెళ్ళడం, ఇంటికి రావడం వంటివి చేస్తుంటారు. తల్లిదండ్రులను తరచుగా ఒప్పించి/మెప్పించి, అవి కుదరకపోతే తప్పించి, అదీ కాకపోతే ఇంట్లో గొడవపడి, మానసికక్షోభకి గురిచేసి, ఏదోవిధంగా కావలసిన డబ్బు రాబట్టుకొంటారు. ఖర్చు దేని కోసం అనే ప్రశ్నకి రకరకాల అవసరాలు ప్రస్తావించడం కూడా గమనించవచ్చు. అసాధారణమైన బిడియం, ఫోన్‌లో ఏకాంతంగా మాట్లాడుతున్నప్పుడు ఇతరుల ప్రవేశంతో కాస్త కలవరపాటు, ఆహారం విషయంలో నిరాసక్తి, వ్యక్తిగత పరిశుభ్రత విషయంలో అశ్రద్ధ వంటి లక్షణాలు కూడా గమనించగలం. పని/చదువు పట్ల ఇదివరకు కంటే తగ్గిన ఏకాగ్రత, పనిలో చురుకుదనం లోపించడం మెల్లగా చోటుచేసుకొంటుంది. అయితే మాదకద్రవ్యాలకు అలవాటు పడిన/పడుతున్న ప్రతివారిలో పైన చెప్పిన ప్రతి లక్షణాలు కనబడకపోవచ్చు. పై వాటిలో కొన్నింటిని గమనించినా అశ్రద్ధ చేయడం భావ్యం కాదు. పైన చెప్పిన లక్షణాలు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు కేవలం సూచనలే. ఇందులో ఏకొన్ని లక్షణాలు గమనించినప్పటికీ పిల్లలు/విద్యార్థులలో సన్నిహితంగా మాట్లాడి సమస్యని మరింత దగ్గరగా పరిశీలించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, గురువులదే. విద్యార్థులను కేవలం వినియోగదారులుగానే పరిగణించిన గురువుల కాస్త చొరవతీసుకొని క్రింది లక్షణాలలో ఏ కొన్ని గమనించినా ఆ విద్యార్థులపై నిశితంగా దృష్టిసారించాలి. (1) క్రమంగా విద్యార్థి నీరసించిపోవడం. (2) బాగా, సరాసరిగా మార్కులొచ్చే విద్యార్థికి క్రమేపీ మార్కులు తక్కువ రావడం. (3) తరగతులకు రాకపోవడం / ఆలస్యంగా రావడం. (4) వ్యక్తిగత దుస్తులు / శుభ్రత పట్ల అశ్రద్ధ. (5) చురుకుదనం తగ్గడం – నిద్రపోవడం (6) తరగతిలో అన్యమనస్కంగా ఉండటం. (7) ఇతరులకు దూరంగా ఉండడం. (8) జ్ఞాపకశక్తి తగ్గడం. (9) ప్రతి విషయంలోనూ నిరాశక్తత/ నిస్సహాయత. (10) పెరిగే నిర్లక్ష్యం.

ఈ విపరీత పోకడలకు ప్రధాన కారణాలు ఆధునిక సమాజం విశ్లేషించుకోవాల్సిన అవసరం ఉంది. విచ్ఛిన్నమవుతున్న కుటుంబ వ్యవస్థ, పతనమవుతున్న మానవీయ విలువలు యువతకు మనం ఎలాంటి భవిష్యత్తును ఇవ్వగలుగుతున్నామన్నది మనల్ని మనం ప్రతి ఒక్కరం ప్రశ్నించుకోవాలి. ఈ ధోరణులు కేవలం అత్యాశ వలన అందిందల్లా హద్దుల్లేకుండా ఆస్వాదించాలన్న ప్రగాఢమైన కోరిక, చివరకు మనల్ని మనమే అంతం చేసుకుంటున్నామన్న స్పృహ కూడా లేకుండా చేస్తోంది. యువతలోని కొన్ని బలహీనతల్ని ఆసరాగా చేసుకుని ఆ బలహీనతల్ని సొమ్ము చేసుకోవాలన్న కొందరి దురాశ మొత్తం సమాజాన్నే వినాశనం చేస్తుంది. కొన్ని దేశాల్లో మత్తుమందుల వాడకం వలన ప్రపంచం మొత్తం వారిని దూరం పెట్టిన మాట మనకు కనువిప్పు కావాలి. మెక్సికో లాంటి కొన్ని దేశాలు, ఆఫ్రికన్ దేశాల్లో కేవలం గంజాయి, హెరాయిన్, కొకైన్ లాంటి మత్తుమందుల సరఫరా ద్వారానే ఉపాధి పొందుతున్న వారు అధికంగా ఉన్నారు. భారతదేశం లాంటి జనాభా అధికంగా ఉన్న దేశాలపై ఇలాంటి మాదకద్రవ్యాల ప్రభావం పడితే భవిష్యత్ పరిణామాలు ఊహించడానికే కష్టం. హైదరాబాద్ లాంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో యువత ఆధునిక పోకడలను అత్యంత వేగంగా వంటబట్టించుకుంటుంది. దాన్ని నిరోధించాల్సిన బాధ్యత విద్యావ్యవస్థపైనే ఎక్కువగా ఉంది. ఇప్పటికైనా మేల్కొని నిజాయితీగా, నిబద్ధతగా మాదక ద్రవ్యాల వాడకం, సరఫరాలను అరికట్టాల్సిన సామాజిక బాధ్యతను మనం తీసుకోవాలి.

■ **ప్రొఫెసర్ మీనా హరిహరన్**

హెడ్, హెల్త్ సైకాలజీ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ

కన్నీళ్లు తుడిచేది కాళేశ్వరమే!

గోదావరి, ప్రాణహిత, సరస్వతి కలవడం వల్ల “త్రివేణి సంగమం”గా పిలుచుకునే “కాళేశ్వరం” తెలంగాణ భవిష్యత్తు చిత్రపటాన్ని సమూలంగా మార్చివేసే ప్రధాన కేంద్ర బిందువుగా మారుతున్న దృశ్యం స్పష్టంగానే కనిపిస్తున్నది. త్రివేణి సంగమ తీరంలో నిర్మితమైన కాళేశ్వర, ముక్తేశ్వర దేవాలయంలో ఒకే పానవట్టంపైన పరమశివుని ప్రతిరూపాలుగా కాళేశ్వరుడు, ముక్తేశ్వరుడు కొలువై ఉన్నట్లు అనాదిగా ప్రజలు వ్యక్తం చేస్తున్న ప్రగాఢ విశ్వాసం. సరస్వతీ నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని ఇక్కడి ప్రజలు చెబుతారు. దక్షిణ గంగా నదిగా కూడా పిలుచుకునే గోదావరి నది వరద ఉధృతితో సముద్రం వైపునకు సాగిపోతున్న ఈ త్రివేణి సంగమంలో అస్తికలను కలిపేందుకు ప్రతిరోజూ అనేకమంది వస్తుంటారు. భౌతికంగా గతించిన తమ ఆత్మీయులకు స్వర్గలోకం సంప్రాప్తించే శక్తి ఇక్కడి త్రివేణి సంగమ ప్రాంతంలో ప్రవహించే నీటికి ఉంటుందని ప్రజల నమ్మకం. అయితే మేమిద్దరం మాత్రం తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రసాధన ఉద్యమ ఆకాంక్షలను సాకారం చేసే పనిలో భాగంగా, అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్మిస్తున్న ప్రాణహిత–చేవెళ్ల రిడిజైనింగ్ (కాళేశ్వరం) ప్రాజెక్టు పనులను, పర్యవసానాలను అర్థం చేసుకోవడానికి మాత్రమే మూడు రోజులు తిరిగాం. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న అనేక ఎత్తిపోతల జలాశయాలు, పంపింగ్ స్టేషన్లు, భూగర్భ టన్నెల్లు, ఉపరితల కాలువల నిర్మాణంలో భాగం పంచుకుంటున్న వివిధ రాష్ట్రాలకు చెందిన వేలాది కార్మికులు, కాంట్రాక్టు కంపెనీలకు సంబంధించిన వందలాది ఉద్యోగులు, సాంకేతిక నిపుణులు, ప్రభుత్వ సాగునీటి శాఖకు చెందిన అనేకమంది అధికారులు, ఇంజనీర్లు వారిమధ్యన అబ్బురపరిచే పద్ధతిలో కనిపిస్తున్న సమన్వయం, వినియోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం... అన్నింటినీ పరిశీలిస్తే కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ భవిష్యత్తుకు ‘జీవనాడి’గా మారబోతున్న వాస్తవం మన కళ్లముందు సాక్షాత్కరిస్తున్నది. ఉమ్మడి రాష్ట్ర ఉనికిలో అభాసుపాలైన ‘జలయజ్ఞం’ అనే విశేషణం, కాళేశ్వరం ప్రాజెక్టు పనులు జరుగుతున్న ప్రస్తుత తీరును గమనించినప్పుడు మాత్రం నిజంగా జలయజ్ఞంగానే కనిపిస్తున్నది. ఈ ప్రాజెక్టు పనుల్లో భాగస్వాములుగా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ప్రభుత్వ ఇంజనీర్లు, కాంట్రాక్టు సంస్థలకు సంబంధించిన సాంకేతిక నిపుణులు భారీ నీటిపారుదల శాఖా మంత్రిని, ఒక మంత్రిగా కాకుండా తమ బృందం నాయకునిగానే చూస్తున్న తీరును ప్రత్యేకంగా ప్రస్తావించక తప్పదు. అందుకు రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రత్యేకంగా అభినందనీయులు.

గోదావరి నది నుంచి తెలంగాణ రాష్ట్ర వాటాగా దక్కాల్సిన నీటిని పూర్తిస్థాయిలో ఒడిసి పట్టుకునే ప్రయత్నంలో భాగంగానే కాళేశ్వరం ప్రాజెక్టును గమనించవలసి ఉన్నది. ఈ నీటిని వీలున్న మార్గాలలో తరలించుకుని జలాశయాలలో నిలువ చేసుకోవడం, ఆ తర్వాత ఆయకట్టు భూములకు అందే విధంగా చూసుకోవడం కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రధానమైన అంశాలు. గోదావరి జలాలను తెలంగాణ ప్రాంతానికి వినియోగంలోకి తీసుకురావడంలో కొత్త రాష్ట్రంలోని కొత్త ప్రభుత్వం ఆలోచించిన ‘రీడిజైనింగ్’ చాలా కీలకమైన అంశంగా క్షేత్రస్థాయి సాంకేతిక సిబ్బంది నుంచి జాతీయ స్థాయి సాగునీటి రంగ నిపుణుల దాకా ఆమోదిస్తున్నారు. ఈ నిర్ణయమే అత్యంత కీలకమైనదిగా, సాహసోపేతమైనదిగా వీరు చెబుతున్నారు. సంవత్సర కాలంలో కనిష్ఠంగా 120 రోజుల నీటి లభ్యత మీద ఆధారపడి, రోజుకు రెండు టీఎంసీల చొప్పున మొత్తం 160 టీఎంసీల నీటిని ప్రాణహిత– గోదావరి నదుల గర్భం నుంచి తరలించడమే కాళేశ్వరం ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. ఇట్లా తరలించిన నీటిని ఆయకట్టుకు అందించాలంటే కీలకమైన ప్రాంతాలలో జలాశయాలను నిర్మించుకుని నిలువ చేసుకోవడం మరొక ప్రధానమైన అంశం. ఇందుకు ఈ ప్రాజెక్టు రీ–డిజైనింగ్‌లో మూడు ముఖ్యమైన పద్ధతులను అనుసరిస్తున్నారు. నదీ గర్భాన్ని జలాశయంగా వాడుకోవడం, ఇప్పటికే నిర్మాణం పూర్తయి ఉనికిలో ఉన్న జలాశయాలను నింపుకోవడం, అవసరమైన ప్రాంతాలలో కొత్తగా రిజర్వాయర్లు నిర్మించుకుని నీటిని నిలువ చేసుకోవడం... ఇందులో ముఖ్యమైనవి. ఈ మూడు అంశాలకు సంబంధించిన ఆచరణలో బ్యారేజీల నిర్మాణం, పంపింగ్ హౌజ్‌ల నిర్మాణం, ఉపరితలంలో నీటి కాలువలు, భూగర్భ టన్నెల్స్, రిజర్వాయర్ల నిర్మాణం, ఇప్పటికే ఉనికిలో ఉన్న జలాశయాలతో అనుసంధానం, ఎత్తిపోతల పథకాలకు అవసరమైన విద్యుత్తును సమకూర్చుకోవడం, విద్యుత్ సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌మిషన్ లైన్‌ల నిర్మాణం లాంటి పనులన్నీ సమాంతర పద్ధతిలో దివారాత్రులు శరవేగంగా జరుగుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాలను పూర్తిచేయడంలో భూసేకరణ అనే అంశమే ప్రధాన అడ్డంకిగా పరిణమించిందని ఈ పనిలో నిమగ్నమైన అధికారులు తమ ఆందోళనలను వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇటీవలి కాలంలో ప్రభుత్వం ప్రదర్శిస్తున్న ఔదార్యత, రైతుల్లో పెరిగిన అవగాహన తదితర కారణాల వల్ల ఈ సమస్యలను ఇప్పుడిప్పుడే అధిగమిస్తున్నట్లు కనిపిస్తున్నది.



ప్రాణహిత గోదావరి నదిలో కలిసే కాళేశ్వర ప్రాంతానికి దిగువన మేడిగడ్డ వద్ద గోదావరి నదికి అడ్డంగా నిర్మిస్తున్న బ్యారేజీ అత్యంత కీలకమైనది. ఈ ప్రదేశాన్ని ఎంపిక చేయడంలో తెలంగాణ, మహారాష్ట్రల మధ్యన కుదిరిన ద్వైపాక్షిక ఒప్పందాలు చరిత్రాత్మకమైనవి. ఒక అంతర్‌రాష్ట్ర ప్రాజెక్టు నిర్మాణం విషయంలో రెండు రాష్ట్రాల మధ్యన సమన్వయం సాధించడం అంత సులువైన విషయమేమీ కాదు. మేడిగడ్డ బ్యారేజీ నుంచి ఎల్లంపల్లి ప్రాజెక్టు వరకు నీటిని తరలించడానికి అనువుగా మధ్యలో అన్నారం, సుందిళ్ల వద్ద కూడా గోదావరి నదిపై మరో రెండు ఆనకట్టలను నిర్మించి నది గర్భాన్నే జలాశయాలుగా ఉపయోగించుకోవడం ఈ ప్రాజెక్టు ‘రీ–డిజైనింగ్’లో మరొక వినూత్నమైన విశిష్ట ఆలోచన. ఈ పద్ధతిని అమలుపరచడం వల్ల కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభమయ్యే మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లి బ్యాక్‌వాటర్ నిలువప్రాంతం (ధర్మపురి) వరకు సుమారు 141 కిలోమీటర్ల పొడవునా ఎల్లకాలం నీరు నిలువ ఉంటుంది. ఫలితంగా గోదావరి ‘జీవనది’గా మారిపోతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రాణహిత, గోదావరి నదుల్లో లభ్యమయ్యే నీటివరద నుంచి యేటా 160 టీఎంసీల నీటిని వివిధ జలాశయాలలో నిలువ చేసుకునేందుకు వీలు కలుగుతుంది. తద్వారా సుమారు 16 లక్షల ఎకరాలకు రెండు పంటలకు సాగునీరును అందించవచ్చు. గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో భూగర్భ జలాలు పుష్కలంగా పెరుగుతాయి. పరిశ్రమల ఏర్పాటుకు వెసులుబాటు కలుగుతుంది. ‘జీవనది’గా మారే గోదావరి నది గర్భాన్ని జలరవాణాకు ఉపయోగించుకునేందుకు అవకాశాలు కలుగుతాయి. మత్స్య సంపదను పెంపొందించుకునేందుకు వీలు కలుగుతుంది. ఈ పరిణామాలన్నీ పర్యాటక అభివృద్ధికి, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక వికాసానికి దారితీస్తాయి. అందువల్ల తలాపున పారుతున్న గోదావరి నదిని చూస్తూ, చేనుచెలకలను తరతరాలుగా పడావు పెట్టుకుని ఎడారి బతుకులతో కన్నీటి పర్యంతమవుతున్న ఇక్కడి ప్రజల కన్నీళ్లను తుడిచేది కాళేశ్వరమే అనడంలో అతిశయోక్తి లేదు!

అయితే తెలంగాణ రాష్ట్రంలో గోదావరి నదీ జలాల వినియోగానికి ఎత్తిపోతల విధానం మినహా మరే అవకాశాలు లేవు. ఇందులో నీటి లభ్యత పరిమాణం, కాలం ప్రధానమైనవి. నదిలో నీటి లభ్యత కాలంలోనే మనకు అవసరమైన నీటిని, సాధ్యమైనంత ఎక్కువ పరిమాణంలో ఎత్తిపోసుకోవాలి. వీలున్న చోట నిలువ చేసుకోవాలి. ఇదంతా భూమి మీదనే జరగాలి. అంటే బీడు భూములకు సాగునీటిని తరలించాలంటే అందుకు కూడా కొంత భూమి అవసరం ఉంటుంది. భారతదేశంలోని దక్షిణాది రాష్ట్రాలన్నింటికీ వంద సంవత్సరాలుగా ఏకైక ఇంధన ఆధారమైన సింగరేణి బొగ్గు గనులకు లక్షలాది ఎకరాల భూములను వదులుకున్న దళిత, బహుజన, ఆదివాసీల త్యాగాలు లేకుండా ఇవాళ మనకు కనిపిస్తున్న విద్యుత్ ఆధారిత అభివృద్ధి కంటికి కనిపించి ఉండేది కాదు. అందువల్ల అభివృద్ధికి సంబంధించిన ‘వెలుగు – నీడలు’ రెండింటినీ అర్థం చేసుకోకుండా ప్రజలను అభివృద్ధి క్రమంలో భాగస్వాములను చేయడం కుదరదు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను గురించి ప్రతిక్షణం పలవరిస్తున్న వాళ్లు ఈ కీలకమైన అంశాన్ని విస్మరిస్తే కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధికి ఆటంకాలు ఎదురయ్యే ప్రమాదం ఉన్నది. ప్రజల ఆకాంక్షలను తమ వ్యక్తిగత, వర్తమాన, భవిష్యత్తు రాజకీయ అవసరాల నేపథ్యం నుండి మాత్రమే చూసినప్పుడు ఇక్కడ ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధిని అర్థం చేసుకోలేరు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ఆయువుపట్టుగా ఉపయోగించిన ‘నీళ్లు, నిధులు, నియామకాలు’ నినాదం వాస్తవ రూపం దాల్చాలంటే అందుకు అవసరమైన కాలమాన పరిస్థితులను మనమే తయారు చేసుకోవాలి. ప్రజలు ఏరికోరి ఎన్నుకున్న నాయకత్వాన్ని ఎన్ని వ్యక్తిగతమైన అభ్యంతరాలున్నా ప్రతిఒక్కరూ ఆమోదించాలి. ఆశావహ దృక్పథంతో ఆలోచించాలి. భవిష్యత్తుపట్ల ప్రజల్లో విశ్వాసం కల్పించాలి. ఈ క్రమంలో తెలంగాణ సమాజ అభివృద్ధికి, భవిష్యత్తు నిర్మాణానికి అవసరమైన అంశాలను నిజాయితీగా ఎవ్వరు ప్రస్తావించినా అభ్యంతర పెట్టాల్సిన అవసరం లేదు. అయితే స్వార్థపూరితమైన రహస్య ఎజెండాను మోసుకుని ఎవరు ఎన్నిరకాల యాత్రలను నిర్వహించినా ఈ సమాజం మొత్తాన్ని గంపగుత్తగా వ్యక్తి భావదాస్యంలోకి తీసుకువెళ్లడానికి చేస్తున్న ప్రయత్నాలు ఫలించవు! రానున్న రెండేళ్ల కాలంలో పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానున్న జీవనది గోదావరి జలాల వినియోగంతో... ఉద్యమ ఆకాంక్షల ముసుగు ధరించి ఊరేగుతున్న స్వార్థపర అభివృద్ధి నిరోధక శక్తుల కుయుక్తులు కాళేశ్వరం ‘జలరాశి’లో నిమజ్జనం కాక తప్పదు.

■ **పిట్టల రవీందర్, నల్లపు ప్రహ్లాద్**

టీజేయేసీ వ్యవస్థాపక సభ్యులు

జనవాక్యం

వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన మెయిల్: editpage@andhrajyothy.com

‘మూఢ నమ్మకాల’ చట్టం ఎప్పుడు?

మూఢ నమ్మకాల నిర్మూలనా చట్టం అంటూ కేంద్ర ప్రకటించడం సంతోషం. ఆ వెంటనే మేమూ రడీ అంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం చకాచకా జరిగిపోయింది. కానీ, నెలలు గుడుస్తున్నా మళ్లీ ఆ ఊసు ఎత్తకపోవడంతో అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. ఎందుకంటే మతతత్వ ముద్ర పడిన బీజేపీ ప్రభుత్వం, యజ్ఞ యాగాదులతోనే అన్ని విజయాలు సాధించాలని భావిస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వాల గతాన్ని పరిశీలిస్తే ఇవి వట్టి ప్రకటనలుగానే మిగిలిపోతాయన్న అనుమానాలు బలపడుతున్నాయి.

ఒక వైపు అంతరిక్షానికి రాకెట్ ప్రయోగాలు చేస్తూ ప్రపంచంలోనే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో ముందుకువెళుతూనే, ఆ ప్రయోగాలు విజయవంతం కావాలని దేవుళ్ళు, దేవతలకు మన శాస్త్రవేత్తలు, పరిశోధన సంస్థలు అధికారికంగా మొక్కులు చెల్లిస్తుండడం దురదృష్టకరం. ఎలా చేస్తే ఏమి? ప్రయోగాలు విజయవంతమయ్యాయి కదా అని వాదించే వారికి కొదవలేదు. కానీ దీనివల్ల మూఢనమ్మకాలు సమాజంలో రెండింతలై ప్రగతి కుంటుపడడమే కాక, మూఢ భక్తి, నమ్మకాల పేరున అనేక అన్యాయాలు, అక్రమాలు, అకృత్యాలు నిత్యకృత్యంగా మారుతున్నాయి. గుప్తనిధుల కోసం అక్కడక్కడా నరబలులు చోటుచేసుకుంటున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో వెనుకబడిన వర్గాలు చేతబడి, బాణామతి పేరున అమాయకులెంతోమంది బలైపోతున్నారు. మూఢనమ్మకాలు, ఆచారాలు, క్షుద్రపూజలను నమ్మవద్దన్నందుకు మహారాష్ట్రలో నరేంద్ర దభోల్కర్‌ను, గోవింద పన్సారేను హత మార్చారు. మూఢనమ్మకాలు, మత మూఢత్వం పెరిగిపోతున్న నేపథ్యంలో మూఢ నమ్మకాల నిర్మూలనా చట్టం ఎంతో అవసరమని కేంద్రం, రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలి. ఆస్తికవాద, హేతువాద, నాస్తిక, భౌతికవాద సంఘాలు, వ్యక్తులతో జిల్లాస్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలి.

– కన్నెబోయిన అంజయ్య
హేతువాద సంఘం, ఖమ్మం జిల్లా

ఉద్యమం ఏ ఒక్కని సొత్తో కాదు

తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రజాస్వామ్య సంప్రదాయాలను మంటగలిపి, సచివాలయానికి రాకుండా, కోట్లాది రూపాయల ప్రజాధనంతో నివాస గృహాన్ని ఏర్పాటు చేసి, దానికి ప్రగతి భవనమని పేరుపెట్టి, దాని చుట్టూ పోలీసులను మోహరించి, ప్రజానాయకునిగా కాకుండా ఒక నియంతలా తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను విశ్లేషిస్తే కేసీఆర్ ఉద్యమం చేయటం సత్యదూరం. తెలంగాణ ఉద్యమం తెలంగాణ ప్రజలతో నిర్మితమైంది. ‘తెలంగాణ వచ్చుటో కేసీఆర్ చచ్చుటో’ అనీ, ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేస్తే ‘సోనియా గాంధీ ముందు కాపలాదారుగా వుంటా’ననీ, ‘తెలంగాణ ప్రజలకు కాపలా కుక్కగా వుంటా’ననీ విస్తారంగా ప్రచారం చేసి, ప్రజల సెంటిమెంటును ఆసరాగా తీసుకొని కావలసిన రీతిలో మాటలు చెప్పి తెలంగాణ ఉద్యమ నాయకునిగా ముసుగువేసుకొని తెరపైకి వచ్చారు. కానీ ఏనాడూ ఉద్యమం చేయలేదు. తెలంగాణ ఉద్యమ చరిత్రను విశ్లేషిస్తే ఇలాంటి వాస్తవాలు ఎన్నో కనిపిస్తవి. ఆ వాస్తవాలను తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకూ, ఆస్తులు కోల్పోయిన వారికీ, అహోరాత్రాలూ ఉద్యమం చేసిన ప్రజలకూ తెలియచెప్పాల్సిన బాధ్యత తెలంగాణ మేధావులపైన, ప్రజాస్వామ్య వాదులపైనా ఉన్నది.

1956లో భాషా ప్రాతిపదికన ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు అయినది. ఆనాడే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఉద్యమాలు మొగ్గ తొడిగినవి. 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో 369 మంది ఉద్యమకారులు పోలీసు తూటాలకు బలై, ఆ ఉద్యమం దేశంలోనే ఒక గొప్ప ఉద్యమంగా చరిత్రలో నిలిచింది. ఆనాటి తెలంగాణ ఉద్యమానికి సారథ్యం వహించిన రాజకీయ నాయకులు వారి స్వార్థ రాజకీయాలకు తెలంగాణ ఉద్యమాన్ని బలి చేశారు. 1987లో విప్లవ సంస్థలు, అభ్యుదయ ఉద్యమకారులు, 1969 ఉద్యమకారులు, ఎంఐఎం నాయకులు అనేక ఉద్యమ సంస్థలు నెలకొలిపి మలి తెలంగాణ రాష్ట్రసాధన లక్ష్యంగా తెలంగాణ



సకల జనుల సమ్మె, రైలురోకో, రాస్తారోకో తదితర ఉద్యమాలలో కేసీఆర్ ఏనాడూ పాల్గొనలేదు. తెలంగాణ ప్రజలు, ఉద్యోగులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలే అనేక ఉద్యమ వేదికలతో ఉద్యమాలు చేశారు. ప్రతి గ్రామంలో కులాల జేఏసీలు, మేధావుల జేఏసీ, ఉద్యోగులు డిపార్టుమెంట్ల వారీగా జేఏసీలు ఏర్పాటు చేసుకొని తెలంగాణ ప్రజలలో చైతన్యం తీసుకువచ్చారు.

అన్ని జిల్లాల్లో సదస్సులు నిర్వహించి, శిక్షణా తరగతులు పెట్టి వందలాది సుశిక్షితులైన ఉద్యమకారులను తయారు చేసినారు. కనీవినీ ఎరుగని రీతిలో ఉద్యమానికి పునాదిని ఏర్పాటు చేసారు.

తెలంగాణ ఉద్యమాల తీరుతెన్నులను, ఉద్యమకారుల రచనలను కేసీఆర్ క్షుణ్ణంగా చదివినారు. ఉద్యమాలు విఫలమగుటకు కారణాలనూ, ఉద్యమం ద్వారా అత్యున్నత స్థానాలను అధిష్టించిన నాయకుల రాజకీయ ఎత్తుగడలను, వారు నిర్వహించిన పాత్రను అవగాహన చేసుకొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనే పిచ్చిగా ఉన్న తెలంగాణ ఉద్యమకారులకు గాలం వేయటం, వారందరి ద్వారా తెలంగాణ ఆవశ్యకతను విశ్లేషించి తెలుసుకోవటం వలన, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావాలన్న భావన ప్రజలలో ప్రబలంగా ఉన్నదని భావించారు. వారి భాషలో మాట్లాడి, వారి సెంటిమెంటును రెచ్చగొట్టి, వారికి నాయకత్వం వహించి, తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావటానికి కావాల్సిన రాజకీయ వ్యవస్థను నిర్మించాలని పావులు కదపటం మొదలుపెట్టారు.

తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు వెనక స్వార్థ రాజకీయం దాగున్నది. అందుకే స్థానిక ఎన్నికలు వస్తున్నవని తెలుసుకొని టీఆర్ఎస్ స్థాపించడం జరిగినది. తెలంగాణ ఉద్యమాన్ని ఉధృత పరిచే ఉద్యమకారులచే అన్ని జిల్లాలు పర్యటించి ఉద్యమ ఆవశ్యకతను తెలంగాణ భాషలో వివరించారు. స్థానిక ఎన్నికలు ప్రకటించగానే ఏకపక్ష నిర్ణయం చేసి టీఆర్ఎస్‌ను ఉద్యమంతో కూడిన రాజకీయ పార్టీగా ప్రకటిస్తే, కొందరు ఉద్యమకారులు వ్యతిరేకించారు. వారిని దూరంపెట్టి ఎన్నికల్లో పాల్గొనటం జరిగింది. హైదరాబాదు మున్సిపల్ ఎన్నికలలో ఊహించని ఓటమి చవి చూశాకా, కేసీఆర్ తెలంగాణ సంస్థలపైనా, పార్టీలపైనా వలపన్ని, బీసీ నాయకులకు తనతో సమానమైన హోదా కల్పించి, తనతో సమానంగా వారి ఫోటోలను వేసి, తన ఛాంబరు వలె వారి ఛాంబర్లు ఏర్పాటు చేసి, టీఆర్ఎస్‌లో వారు కోరిన పదవులు ఇచ్చారు. తాను నియంతను కాదని నిరూపించటానికి పొలిటికల్ ఎఫైర్స్ కమిటీని ఏర్పాటు చేసి, దానికి చైర్మన్‌గా బీసీని చేశారు. తాను ప్రజాస్వామ్య వాదినని, బీసీలకు సముచిత స్థానం కల్పించానని ప్రచారాలు సాగించారు. అదే విధంగా తెలంగాణలో ఎస్సీలు అధికశాతంగా వున్న వాస్తవాన్ని గ్రహించి అంబేడ్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన సభలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దళితుడిని తొలి ముఖ్యమంత్రిగా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ విధంగా తాను వెలమ, రెడ్డి కులస్తుల పక్షపాతిని కాదనీ, బడుగు బలహీన వర్గాల కోసం కృషిచేసే అభ్యుదయవాదిననీ తెలంగాణ నలుమూలలా ప్రచారం చేసుకున్నారు. తెలంగాణ అంతటా తన ప్రాబల్యం పెరిగిందని భావించి సాధారణ ఎన్నికలలో పోటీ చేసి రాజకీయంగా ఎదిగి అధికారాన్ని చేపట్టాలని ప్రణాళిక సిద్ధం చేసుకొన్నారు. సకల జనుల సమ్మె, రైలురోకో, రాస్తారోకో ఇలా అనేక ఉద్యమాలలో కేసీఆర్ ఏనాడూ పాల్గొనలేదు. తెలంగాణ ప్రజలు, ఉద్యోగులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు అనేక ఉద్యమ వేదికలతో ఉద్యమాలు చేశారు. ప్రతి గ్రామంలో కులాల జేఏసీలు, మేధావుల జేఏసీ, ఉద్యోగులు డిపార్టుమెంట్ల వారీగా జేఏసీలు ఏర్పాటు చేసుకొని తెలంగాణ ప్రజలలో చైతన్యం తీసుకువచ్చారు. ట్యాంకు బండ్ మీదనున్న ఆంధ్రుల విగ్రహాలు కూల్చడంలో కూడా కేసీఆర్ పాల్గొనలేదు.

తెలంగాణ గ్రామగ్రామాన ‘జై తెలంగాణ’ నినాదం మారుమోగడంతో విధిలేని పరిస్థితిలో తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీలు, వారి కార్యకర్తలు, టీఆర్ఎస్ శ్రేణులు గొంతు కలిపి ‘జై తెలంగాణ’ నినాదం ఎత్తుకున్నారు. తనే తెలంగాణ ఉద్యమానికి నాయకుడనని ప్రజలకు సందేశం పంపాలని పక్కా ప్రణాళికతో ఖమ్మం జిల్లాలో నిరాహారదీక్ష పూనారు. మొత్తం మీద తెలంగాణలో ఉన్న జాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణలో ఉధృతమైన ఉద్యమాన్నీ, ప్రజల మనోభావాలనూ అంచనావేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మద్దతుపలికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన బిల్లును ఆమోదించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినది. ఉద్యమకారులు కాదు, కేసీఆర్ తానే రాజకీయ ఒత్తిడి ద్వారా తెలంగాణ రాష్ట్రం సాధించాననీ, తన నాయకత్వంలోని టీఆర్ఎస్ ద్వారానే తెలంగాణ వచ్చిందనీ, తెలంగాణ ఇంటి పార్టీ టీఆర్ఎస్ అనీ ప్రచారం చేసుకుంటూ ఆంధ్రుల పార్టీలు ఈ గడ్డపై ఉండకూడదని పిలుపివ్వడం జరిగింది.

1969 ఉద్యమకారులు 12 మంది తెలంగాణ రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్లతో కమిటీని ఏర్పాటు చేసి వారిచ్చిన రిపోర్టు ప్రకారం తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద సమావేశమై కోటి ఎకరాలకు గోదావరి జలాలను మళ్ళించాలని, కాకతీయ రాజులు త్రవ్వించిన 70వేల చెరువులను కుంటలను పునరుద్ధరించాలని తీర్మానించారు. ప్రత్యేక తెలంగాణ కోరేవారికి శామీర్ పేట, మిగతా ప్రాంతాల్లో శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు. పై తీర్మానాలన్నీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోనే అమలు చేయగలమని తెలంగాణ పది జిల్లాలలోనూ గ్రామగ్రామానా ప్రచారం చేశారు. 1999లో 1969 ఉద్యమకారులు బీజేపీ నాయకులతో కలిసి తెలంగాణ పదిజిల్లాల ఇంటింటికి గోదావరి నుంచి త్రాగునీరు, తెలంగాణలోని కోటి ఎకరాలకు సాగునీరు ఇవన్నీ ప్రత్యేక తెలంగాణలోనే సాధ్యమని ప్రచారం చేసారు. ఎల్లంపల్లి నుంచి హైదరాబాదు వరకు 320 కి.మీ. పాదయాత్ర చేస్తూ గజ్వేల్ బహిరంగ సభలో తాను శామీర్‌పేట చెరువుగట్టు చేరే లోపు స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన గోదావరి జల వినియోగ అథారిటీని ఏర్పాటు చేయకపోతే అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబును తెలంగాణ ప్రజలు గోదావరిలో ముంచుతారని హెచ్చరించారు. తత్ఫలితంగా గోదావరి జలాల వినియోగ అథారిటీని ఏర్పాటు చేయడం, దేవాదుల ప్రాజెక్టును చేపట్టడం జరిగింది.

ఇంజనీర్ల రిపోర్టులో శ్రీరాం ప్రాజెక్టు నుండి సముద్రం వరకు సంవత్సరం పొడుగునా గోదావరిలో నీరు ఉండునట్లు బ్యారేజీలను నిర్మించి తెలంగాణ ప్రజలకు నౌకాయానం ఏర్పాటు చేసి, తెలంగాణ చెర్వులలో, గోదావరి జలాలలో పెంచిన మత్స్య సంపదనంతా నౌకల ద్వారా ఇతర దేశాలకు ఎగుమతి చేసి మత్స్యకారులందరినీ గొప్ప ధనవంతులను చేయవచ్చని తెలంగాణలోని ప్రతి గ్రామంలోనూ శిక్షణ పొందిన వందలాది ఉద్యమకారులు అహోరాత్రాలు ప్రచారం చేశారు. ఈ చారిత్రక వాస్తవాలను కేసీఆర్ అవగాహన చేసుకొని, గోదావరి జలాలతో కోట్లాది ఎకరాల సాగు, ప్రతి గ్రామానికీ త్రాగునీరు, చెరువుల పునరుద్ధరణ ఇవన్నీ తన మానస పుత్రికలనీ, తానే కనిపెట్టినాననీ తెలంగాణ ప్రజలకు ఊకదంపుడు ఉపన్యాసాలిచ్చి, తానే తెలంగాణ ప్రజలకు, రైతులకు బంగారు తెలంగాణను తెస్తాననీ, తానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశాననీ అమాయక ప్రజల మద్దతు కూడగట్టుకొని స్వార్థ రాజకీయాల ద్వారా శాశ్వత అధికారాన్ని చెలాయించాలని కలలుకంటున్నారు. తెలంగాణ ఉద్యమం తెలంగాణ ప్రజలది, ఏ ఒక్కని సొత్తూ కాదు అనే వాస్తవాన్ని కేసీఆర్ ఇప్పటికైనా గుర్తించాలి.

కేసీఆర్ ఉద్యమకారుడు కాదనడానికి రుజువుగా అధికారం చేపట్టగానే తన నిజస్వరూపాన్ని బైటపెట్టారు. తెలంగాణ ఉద్యమకారులను అవమానపరిచి, తరిమికొట్టిన టీడీపీ, కాంగ్రెస్ పార్టీలలోని ఎమ్మెల్యేలను తీసుకొని, తెలంగాణ ఉద్యమకారులను కాదని, తెలంగాణ ద్రోహులకు మంత్రి, సలహాదారుల పదవులను కట్టబెట్టడం జరిగింది. భారతదేశంలోనే సంపన్నమైన రాష్ట్రం నిర్మాణమవుతుందని, ఆ రాష్ట్రంలో తమకు సరియైన న్యాయం జరుగుతుందని తెలంగాణ ప్రజలు కన్న కలలన్నీ కేసీఆర్ స్వార్థపూరిత రాజకీయ ఎజెండా ద్వారా కల్లలుగానే మిగులుతున్నాయి. తెలంగాణ ప్రజలు కోరుకున్న బంగారు తెలంగాణ కోసం తెలంగాణ ప్రజలు, ఉద్యమకారులు మరో పోరాటానికి సిద్ధం కావాలని కోరుకుంటున్నాం.

■ **మేచినేని కిషన్ రావు**

మాజీమంత్రి, 1969 తెలంగాణ ఉద్యమకారుల సమితి అధ్యక్షుడు, టీఆర్ఎస్ మాజీ ప్రధాన కార్యదర్శి

ఏఐపీసీ చైర్మన్‌గా శశిథరూర్

దక్షిణ జోన్ సమన్వయ కర్తగా గీతారెడ్డి

- వైస్ చైర్మన్, వెస్ట్‌జోన్ ఇన్‌చార్జ్‌గా మిలింద్



న్యూఢిల్లీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): వివిధ వర్గాలను పార్టీకి దగ్గర చేసుకునేలా కొత్తగా ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ (ఏఐపీసీ)ను ఏర్పాటు చేస్తూ ఏఐసీసీ నిర్ణయం తీసుకుంది. ఈ విభాగానికి చైర్మన్‌గా కేంద్ర మాజీ మంత్రి శశిథరూర్‌ను నియమించింది. ఆయనతో పాటు దేశంలో నాలుగు జోన్లకు ప్రాంతీయ సమన్వయకర్తలనూ నియమించినట్టు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జనార్దన్ ద్వివేది బుధవారం వెల్లడించారు. దక్షిణ జోన్ ప్రాంతీయ సమన్వయ కర్తగా తెలంగాణకు చెందిన మాజీ మంత్రి గీతారెడ్డి, వైస్ చైర్మన్, వెస్ట్‌జోన్ ప్రాంతీయ సమన్వయకర్తగా మిలింద్ దేవ్‌రా, ఈస్ట్‌జోన్‌కు గౌరవ్‌గొగోయ్, నార్త్‌జోన్‌కు సల్మాన్ సోజ్‌ను నియమిస్తూ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ఆమోదముద్ర వేశారు. దేశంలో ఎవరైతే పన్నులు చెల్లించే వ్యక్తులు ఉంటారో.. వారందరిని సంఘటిత పరిచేందుకే కొత్త విభాగం పని చేయనున్నట్లు పార్టీ పేర్కొంది. ఈ విభాగం ద్వారా దేశ ప్రయోజనాలకు ఉపయోగపడే ఆలోచనలను వెలికితీయాలనేది ప్రధాన ఉద్దేశంగా పార్టీ నిర్దేశించుకుంది. కేవలం ఉన్నత వర్గాల కోసం కాకుండా పన్ను చెల్లించే సామాన్యులు సైతం ఏఐపీసీలో సభ్యత్వం తీసుకోవచ్చని శశిథరూర్ పేర్కొన్నారు.

తెలంగాణకు ఏఐఎస్ అధికారులు పెరగాలి

కోవింద్, మోదీని కలిసిన నరసింహన్.. ఆలిండియా సర్వీసుల.. కేటాయింపు పెంచాలి: గవర్నర్

న్యూఢిల్లీ, ఆగస్టు2(ఆంధ్రజ్యోతి): నూతన రాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు చేపట్టిన రామ్‌నాథ్‌కోవింద్‌ను ఉమ్మడి రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఒక్క రోజు పర్యటనలో భాగంగా బుధవారం ఢిల్లీ చేరుకున్న ఆయన రాష్ట్రపతి నివాసంలో ఆయనతో భేటీ ఆయ్యారు. అనంతరం పార్లమెంట్‌లో ప్రధాని మోదీ, డీవోపీటీ సహాయ మంత్రి జితేంద్రర్‌సింగ్‌ను కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణలో అఖిలభారత సర్వీస్ అధికారుల కేటాయింపు పెంచాలని కోరినట్లు తెలుస్తోంది. ఒకవేళ కొత్త కేటాయింపులు లేకున్నా ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న వారికి పదోన్నతి ద్వారా సర్వీసు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని వివరించారని సమాచారం. మరోవైపు జాతీయ భద్రతా అధికారిగా నరసింహన్‌ను నియమిస్తున్నట్లు వచ్చిన వార్తలను ఆయన కొట్టిపారేశారు. ప్రస్తుతం జాతీయ భద్రతా సలహాదారుగా ఉన్న అజీత్ ధోవల్ తరువాతి స్థానంలో నరసింహన్‌ను నియమించి కశ్మీర్‌లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా అక్కడి బాధ్యతలు అప్పగించవచ్చని ప్రచారం జరుగుతోంది.



రాష్ట్రపతి కోవింద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగురాష్ట్రాల గవర్నర్ నరసింహన్

గురుకుల నియామకాలకు

హైకోర్టు సరే



- జీవో 1247పై స్టే ఎత్తివేత..
- నియామకాలన్నీ తీర్పునకు లోబడే: హైకోర్టు

హైదరాబాద్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): తెలంగాణలోని గురుకుల విద్యాలయాల్లో మహిళా అభ్యర్థులతోనే బోధన, బోధనేతర సిబ్బంది భర్తీకి అడ్డంకులు తొలగాయి. కేవలం మహిళా అభ్యర్థులతోనే ఈ పోస్టులను భర్తీ చేయడాన్ని తప్పుబడుతూ, జీవో 1274 అమలును సస్పెండ్ చేస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను ధర్మాసనం తొలగించింది. మహిళా అభ్యర్థులతోనే బీసీ, మైనారిటీ, గిరిజన గురుకులాల్లో అన్ని పోస్టులను భర్తీ చేసేందుకు జారీ చేసిన జీవో 1274ను సమర్థించింది. పిటిషనర్ ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేయలేదని, ఒకరిద్దరికి అన్యాయం జరుగుతోందనే కారణంగా మొత్తం నియామక ప్రక్రియను నిలిపివేయలేమని స్పష్టం చేసింది. అయితే ఈ నియామకాలన్నీ తామిచ్చే తుది తీర్పునకు లోబడి ఉంటాయని తేల్చిచెప్పింది. ఈ మేరకు జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి, జస్టిస్ శ్యామ్‌ప్రసాద్‌ల ధర్మాసనం బుధవారం సింగిల్ జడ్జి ఉత్తర్వులను సస్పెండ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గురుకుల మహిళా డిగ్రీ కళాశాలల్లో మహిళా అభ్యర్థులతో పోస్టులను భర్తీ చేసేందుకు అనుమతిస్తూ ఇదే ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. తదుపరి విచారణను ఈనెల 9కి వాయిదా వేసింది. మహిళా గురుకుల విద్యాలయాల్లో అన్ని పోస్టులను మహిళలతోనే భర్తీ చేసేలా జారీ చేసిన జీవో 1274ను సవాల్ చేస్తూ వరంగల్ జిల్లాకు చెందిన శ్రావణ్ కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌పై సింగిల్ జడ్జి విచారణ చేపట్టారు. మహిళా అభ్యర్థులతో పోస్టులను భర్తీ చేయాలన్నా ఈ మేరకు బైలాస్‌ను మార్చుకోవాల్సి ఉన్నా ప్రభుత్వం ఆ పని చేయలేదన్న పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనతో జడ్జి ఏకీభవించారు. సింగిల్ జడ్జి ఉత్తర్వులను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌ను ధర్మాసనం బుధవారం విచారించింది. అప్పీల్‌పై వాదనలు వినిపించేందుకు గడువు కావాలని శ్రావణ్‌కుమార్ తరఫు న్యాయవాది సత్యంరెడ్డి విజ్ఞప్తి చేయగా ధర్మాసనం నిరాకరించింది.

త్వరలో రాత పరీక్షల రీ షెడ్యూల్.. టీఎస్‌పీఎస్సీ ప్రకటన

రాష్ట్రంలోని వివిధ సంక్షేమ శాఖల పరిధిలోని గురుకుల టీచర్, లెక్చరర్ పోస్టుల భర్తీకి లైన్ క్లియర్ అయింది. గురుకుల టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేయాలన్న హైకోర్టు తాజాగా స్టే ఎత్తివేయటంతో భర్తీ ప్రక్రియకు ఆటంకం తొలగిపోయిందని టీఎస్‌పీఎస్సీ బుధవారం పేర్కొంది. త్వరలోనే రాత పరీక్షలకు రీ షెడ్యూల్ ప్రకటించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ సెక్రటరీ వాణీ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయితే ఈనెల 10 వరకు గ్రూప్-1 ఇంటర్వ్యూలు జరగనున్నాయి. ఈనెల 10 తర్వాతకొత్త షెడ్యూల్ ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు.

విలీనం కుదరదు

- ఔట్‌సోర్సింగ్ క్రమబద్ధీకరణ సరికాదు
- నాలుగు వారాల్లో కౌంటర్ వేయండి
- విద్యుత్ సంస్థలకు హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): తెలంగాణ వ్యాప్తంగా విద్యుత్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల్ని క్రమబద్ధీకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉమ్మడి హైకోర్టు తప్పుబట్టింది. ఈ మేరకు విద్యుత్ సంస్థలు జారీచేసిన ఉత్తర్వులను సస్పెండ్ చేసింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకూ విలీన ప్రక్రియ చేపట్టవద్దని స్పష్టం చేసింది. వేలమంది ఉద్యోగుల్ని క్రమబద్ధీకరించడం సరికాదని, ఈ తరహా విలీన ప్రక్రియ అక్రమమన్న పిటిషన్ వాదనతో ధర్మాసనం ఏకీభవించింది. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను బయటకు పంపి, వారికి జీవనాధారం లేకుండా చేయడం సరికాదని, కన్సాలిడేటెడ్ వేతనమిచ్చి వారి సేవలను వినియోగించుకోవచ్చని పేర్కొంది. కన్సాలిడేటేడ్ వేతనం ఇవ్వమని చెప్పడం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక హక్కు కల్పించినట్లు కాదని కూడా తేల్చిచెప్పింది. ఈ మేరకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేష్ రంగనాథన్, జస్టిస్ ఉమాదేవిల ధర్మాసనం బుధవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల్ని విలీనం చేయడాన్ని సవాల్‌చేస్తూ వరంగల్ జిల్లాకు చెందిన ఎం.శ్రావణ్‌కుమార్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని ధర్మాసనం విచారించింది. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించొద్దని గతంలో హైకోర్టు స్పష్టం చేసిందని, ఈ నేపథ్యంలో విలీనం పేరుతో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల్ని క్రమబద్ధీకరించడం అత్యున్నత న్యాయస్థానాల తీర్పులకు, నిబంధనలకు విరుద్ధమని పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది సరసాని సత్యంరెడ్డి వాదనలు వినిపించారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు విద్యుత్ సంస్థలతో సంబంధమే లేదన్నారు. ఈ తరహా తప్పుడు విలీన ప్రక్రియ వల్ల నిరుద్యోగ యువతపై తీవ్ర ప్రభావం పడుతుందని చెప్పారు. గత డిసెంబరు 4 నుంచి విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న వారినీ విలీనం చేశారని, ఇది న్యాయస్థానాల తీర్పులకు విరుద్ధమని వివరించారు. దీనిపై పూర్తి స్థాయిలో సమాచారం తీసుకొని వాదనలు వినిపించడానికి కొంత గడువు కావాలని అడ్వకేట్ జనరల్ దేశాయ్ ప్రకాశ్‌రెడ్డి గడువు కోరడంతో విచారణను భోజన విరామ తర్వాతకు వాయిదా వేసింది. శ్రమ దోపిడీకి గురి కాకూడదనే 20,903 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల్ని 4 కేటగిరీలుగా విభజించి క్రమద్ధీకరించాలని నిర్ణయించామని ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. మొదటి కేటగిరీ కింద రూ.22 వేలు, రెండో కేటగిరీ అభ్యర్థులకు రూ.18 వేలు, మూడో కేటగిరీకి రూ.15 వేలు, నాలుగో కేటగిరీకి రూ.13 వేలు వేతనంగా నిర్ణయించామని వివరించారు. ఇంజనీరింగ్ పట్టభద్రులు, డిప్లొమా హోల్డర్లు సహా అన్ని అర్హతలు ఉన్నవారు కొన్నేళ్లుగా విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్నారని, వీరికి జీతాలు తక్కువగా ఇస్తున్నారని వివరించారు. 2003 నుంచి పనిచేస్తున్న వారు 3 వేల మంది మాత్రమే ఉన్నారని, ఇతరులంతా పదేళ్లకు పైగా రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా 8 గంటలకుపైగా పనిచేస్తున్నారని చెప్పారు. 20,903 మంది ఉద్యోగులను క్రమబద్ధీకరించి, భవిష్యత్తులో ఔట్‌సోర్సింగ్ నియామకాలు చేపట్టబోమని చెప్పారు. ఈ వ్యవహారంపై 4 వారా ల్లో అఫిడవిట్లు దాఖలు చేయాలని విద్యుత్ సంస్థలను ఆదేశిస్తూ ధర్మాసనం విచారణను వాయిదా వేసింది.



మంత్రి తుమ్మలను కలిసిన కారా చైర్మన్ రాంచంద్రారెడ్డి

పకడ్బందీగా నవజాత శిశువుల 'దత్తత'

- త్వరలో స్టేట్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ: తుమ్మల

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): నవజాత శిశువుల దత్తతకు త్వరలోనే స్టేట్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీని ఏర్పాటు చేస్తామని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. పకడ్బందీగా నవజాత శిశువుల దత్తత ప్రక్రియ ఉంటుందని చెప్పారు. బుధవారం సచివాలయంలో కారా చైర్మన్ రాంచంద్రారెడ్డి మంత్రిని కలిశారు. ప్రైవేటు చైల్డ్ కేర్ సెంటర్ల పిల్లల దత్తత విషయంలో అక్రమాలకు పాల్పడుతున్నట్లు వివరించారు. ఆన్‌లైన్‌లో దత్తత ప్రక్రియకు అనేక ఆటంకాలు ఎదురవుతున్నాయని, దాదాపు 20 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే మంత్రి తమ్మల స్పందించి వాటిపై ఆరా తీశారు. ఈ విధానంలో ఎదురవుతున్న ఇబ్బందులను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా టాస్క్ ఫోర్సును నియమించి చైల్డ్ కేర్ సెంటర్లలో తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు.

సీఎంవోకు ఉద్యాన పోస్టుల ప్రతిపాదన

హైదరాబాద్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): కొత్తగా ఉద్యాన అధికారులు(హెచ్‌వో), ఉద్యాన విస్తరణ అధికారులు(హెచ్‌ఈవో) పోస్టుల సృష్టికి అనుమతి కోసం ముఖ్యమంత్రి కార్యాలయానికి(సీఎంవో) ఉద్యానశాఖ బుధవారం ప్రతిపాదన పంపింది. వాస్తవానికి శాఖలో 46 హెచ్‌వో, 356 హెచ్‌ఈవో పోస్టుల సృష్టికి ఉద్యానశాఖ ఇప్పటికే ప్రతిపాదన పంపగా.. దానిని ఆర్థికశాఖ తిప్పి పంపింది. పోస్టుల సృష్టి అత్యవసరంగా భావిస్తే గతంలోనే తమ నుంచి అనుమతి పొంది ఉన్న 286 కొత్త పోస్టుల ప్రతిపాదనను అనుమతి కోసం సీఎం కార్యాలయానికి పంపాలని ఆర్థిక శాఖ సూచించింది. మరోవైపు వర్సిటీలో హెచ్‌ఈవో పోస్టులను ప్రకటించాలంటూ విద్యార్థులు చేస్తున్న దీక్షను పోలీసులు భగ్నం చేశారు. ఈ నేపథ్యం లో ఉద్యాన పోస్టుల కోసం తాజా ప్రతిపాదనను సీఎంవోకు పంపింది.

అమ్మాయిల హాస్టల్లోకి ఎలా వెళ్తారు?: రేవంత్

హార్టికల్చర్ విద్యార్థులకు టీడీపీ-టీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. వర్సిటీలోని అమ్మాయిల హాస్టల్‌లోకి మగ పోలీసులు ఎలా వెళ్తారని ఆయన ప్రశ్నించారు. పోలీసుల వ్యవహారశైలిని నిరసిస్తూ రోడ్డుపై ఆయన బైఠాయించారు.

ఆదాయపన్ను శాఖ పేరిట బోగస్ నోటీసులు

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ఆదాయపన్ను శాఖ అధికారులమనే పేరుతో శాఖతో సంబంధం లేని కొందరు.. పన్ను చెల్లింపుదారులకు బోగస్ నోటీసులు పంపుతున్నట్లు సమాచారం. అందువల్ల అప్రమత్తంగా ఉండాలని ఆ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదాయపన్ను శాఖ బుధవారం ఒక ప్రకటన చేసింది. సందేహాల నివృత్తి కోసం శాఖ పీఆర్వో బీవీ.వినోద్ (ఫోన్: 040-23425200, 8985970011)ను సంప్రదించాలని సూచించింది.

8నుంచి ఐసెట్ చివరి దశ కౌన్సెలింగ్

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు ఐసెట్ చివరి దశ కౌన్సెలింగ్ ఈనెల 8న ప్రారంభించనున్నట్లు కౌన్సెలింగ్ క్యాంపు ఆఫీసర్ బి.శ్రీనివాస్ వెల్లడించారు. ఇప్పటి వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు కాని విద్యార్థులు ఆరోజున హెల్ప్‌లైన్ సెంటర్లలో హాజరు కావాలని సూచించారు. చివరి దశ కౌన్సెలింగ్ పూర్తయ్యాక, ఈనెల 11న సీట్లు కేటాయించనున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

వరంగల్‌లో స్పైస్ అభివృద్ధి సంస్థ: నిర్మలా

న్యూఢిల్లీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): వరంగల్ కేంద్రంగా 'స్పైస్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ' (ఎస్‌డీఏ) ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర వాణిజ్య మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. బుధవారం రాజ్యసభలో కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి ప్రశ్నకు, ఆమె లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. కాగా, పసుపు పంట కోసం నిజామాబాద్‌లో స్పైస్ పార్కు ఏర్పాటుకు రాష్ట్రప్రభుత్వం భూమి, నిధులు కేటాయిస్తే సాంకేతిక సహకారం అందిస్తామని చెప్పారు.

గంగాధర్‌రెడ్డి లాకర్‌లో కిలో బంగారం

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): పరిశ్రమల శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న వై.గంగాధర్‌రెడ్డి ఆస్తులు తవ్వినకొద్దీ బయటపడుతున్నాయి. తాజాగా కూకట్‌పల్లి, ప్రగతినగర్‌లోని ఐసీఐసీఐ బ్యాంకులో ఉన్న ఆయన బినామీ లాకర్‌ను ఏసీబీ అధికారులు బుధవారం తెరిచారు. అందులో కిలో బంగారు ఆభరణాలు, కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు.

కొత్త జిల్లాల్లో డీసీఈబీల ఏర్పాటు

రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన 21 జిల్లాల్లో 'జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు' (డీసీఈబీ)లు ఏర్పాటు చేస్తూ పాఠశాల విద్యా డైరెక్టర్ జి.కిషన్ ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం 10 జిలాల్లోని డీసీఈబీల్లో ఉన్న నిధులను మిగతా జిల్లాల్లో ఉన్న స్కూళ్ల సంఖ్య ఆధారంగా నిధులు పంచుకోవాలని ఆ ఆదేశాల్లో నిర్దేశించారు.

కేటీఆర్‌పై చర్యలు తీసుకోండి: 'లెఫ్ట్'

హైదరాబాద్ ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): చట్ట విరుద్ధంగా కేటీఆర్ ఎమ్మెల్యే, మంత్రి పదవిలో కొనసాగుతున్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 9,10 ప్రకారం ఆయన ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దు చేయాలన్నారు. ఈ మేరకు ఆయన పలువురు లెఫ్ట్ పార్టీల నేతలతో కలిసి బుధవారం సచివాలయంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ భన్వర్‌లాల్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్‌పై అనేక ఆరోపణలున్నాయని పేర్కొన్నారు.

మేఘ మథనం చేయించండి.. సీఎంకు చాడ లేఖ

తొలకరి జల్లులు కురవగానే రైతులు విత్తనాలు నాటారని, ఇపుడు వర్షాలు లేక అవి ఎండిపోతున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. పంటలను కాపాడేందుకు మేఘ మథనం చేసి కృత్రిమ వర్షాలు కురిపించడానికి చర్యలు తీసుకోవాలని సీఎం కేసీఆర్‌కు బుధవారం లేఖ రాశారు.

కాలేజీలకు అనుమతిలో అక్రమాల్లేవు: బోర్డు

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): జూనియర్ కాలేజీల అనుమతుల్లో తాము ఎవరినీ టార్గెట్ చేయలేదని ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఎ. అశోక్ తెలిపారు. జూనియర్ కాలేజీల అనుమతులు జారీ చేయటంలో ముడుపులు తీసుకుంటున్నారని వస్తున్న వార్తలు సరైనవి కావని అన్నారు. ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో బుధవారం మీడియాకు ఆయన వివరణ ఇచ్చారు. చిన్న కాలేజీలను టార్గెట్ చేస్తూ కార్పొరేట్ కాలేజీలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. కాలేజీల నుంచి అండర్ టేకింగ్ తీసుకుని వాటికి అనుమతి ఇవ్వాలని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి చెప్పలేదని స్పష్టం చేశారు. కాగా, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.



బ్రాహ్మణ సదన్‌లో నక్షత్ర మొక్కలు నాటుతున్న మంత్రి జోగు రామన్న, రమణాచారి, వేణుగోపాలాచారి

230 కోట్ల మొక్కలు నాటడమే లక్ష్యం: జోగు రామన్న

రాయదుర్గం/హైదరాబాద్: రాష్ట్రంలో 230 కోట్ల మొక్కలు నాటడమే లక్ష్యమని అటవీ మంత్రి జోగురామన్న వెల్లడించారు. సీఎం ఆశయం మేరకు మూడో హరితహారంలో భాగంగా ఈ సంవత్సరం ఇప్పటి వరకు 16 కోట్ల 10 లక్షల మొక్కలు నాటినట్టు చెప్పారు. నగర శివారు గోపనపల్లిలోని బ్రహ్మన సదన్‌లో బుధవారం నిర్వహించిన హరితహారం కార్యక్రమానికి హాజరైన మంత్రి రామన్న, నక్షత్ర మొక్కలు నాటారు. ప్రజల భాగస్వామ్యంతో ప్రతి సంవత్సరం 40 కోట్ల మొక్కలు నాటే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని మంత్రి చెప్పారు. మొక్కలు నాటడంతో అటవీ ప్రాంతాన్ని 24 నుంచి 33 శాతానికి పెంచే ప్రయత్నం చేస్తున్నామన్నారు. 230 కోట్ల మొక్కలలో పది కోట్ల మొక్కలు జీహెచ్‌ఎంసీ పరిధిలో, 100 కోట్ల మొక్కలు అటవీ ప్రాంతాల్లో, 120 కోట్ల మొక్కలు ఇతర ప్రాంతాల్లో నాటాలని లక్ష్యంతో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు రమణాచారి, రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి వేణుగోపాలచారి, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఇష్టం మేరకు కరెంట్

- నాడు కాళ్లు పట్టుకున్నా కరెంట్ ఇవ్వలేదు
- ఇప్పుడు 24 గంటలు వద్దంటున్నారు
- ఆటోమేటిక్ స్టార్టర్లు తొలగించాలి
- గోదావరి జలాలతో సస్యశ్యామలం: కేటీఆర్



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

సిరిసిల్ల, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): 'ఒకప్పుడు కరెంట్ ఇవ్వండి దేవుడా అంటే ఇచ్చేటోళ్లు లేరు. కాళ్లు పట్టుకున్నా పట్టించుకోని పరిస్థితి. ఇప్పుడు 24 గంటలు కరెంట్ ఇస్తామంటే రైతులు వద్దంటున్న పరిస్థితి ఉంది. 24 గంటలు కరెంట్ ఇచ్చే సత్తా తెలంగాణ సాధించుకుందని, ఎక్కడి నుంచి ఎక్కడికి వచ్చామో గమనించాలని'.. అని మంత్రి కేటీఆర్ అన్నారు. హరితహారంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో బుధవారం మొక్కలు నాటిన ఆయన, విత్తన బంతుల ప్రక్రియ ప్రారంభించారు. వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన అనంతరం బహిరంగసభలో మాట్లాడారు. '24 గంటల కరెంట్ వద్దు.. బోర్లు ఎండిపోతాయి. కొద్ది రోజులు ఆగండి' అంటూ వీర్నపల్లి వాసులు కొందరు మెసేజ్ పెట్టారని చెప్పారు. 24 గంటల కరెంట్ వల్ల బోర్లు ఎండిపోయే పరిస్థితి ఉందన్న ఆయన, రైతుల ప్రయోజనాలు ప్రభుత్వానికి ముఖ్యమన్నారు. రైతుల మనోభావాలు, వారి అవసరాల మేరకు కరెంట్ సరఫరా ఉంటుందని చెప్పారు. గతంలో ఎప్పుడు కరెంట్ వస్తుందో తెలియని పరిస్థితుల్లో ఆటోమోటిక్ స్టార్టర్లు పెట్టుకున్నారని, కానీ ఇప్పుడు ఆ అవసరం లేదన్నారు. భూమికి 25 లక్షల ఇంజక్షన్లు వేసి నీళ్లు గుంజితే నీళ్లు ఉంటాయా అని ప్రశ్నించారు. భవిష్యత్తు తరాల కోసం హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. సీడ్ బాల్స్ ద్వారా అటవీ ప్రాంతాల్లో చెట్లు పెంచే ప్రక్రియ చేపట్టినట్లు మంత్రి తెలిపారు.

ఈ ప్రభుత్వానికి బుద్ధి రాదా?

- ఇసుక మాఫియాకు మరో దళితుడు బలి
- మాఫియాను అడ్డుకోలేరా?: ఉత్తమ్
- వారికి రూ.25 లక్షల పరిహారం: పొన్నం
- మీరాకుమార్ ప్రశ్నలకు బదులివ్వండి: వీహెచ్



హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ఇసుక మాఫియాకు మరో దళితుడు బలయ్యాడని, నేరెళ్ల సంఘటన జరిగిన తర్వాత కూడా పట్టించుకోని ప్రభుత్వం ప్రజలను ఇసుక మాఫియాకు బలి పెడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆక్షేపించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్‌లో శంకరయ్య అనే వ్యక్తి ఇసుక లారీ ఢీకొట్టడంతో చనిపోయాడని ఆయన తెలిపారు. సిరిసిల్లలో జరుగుతున్న ప్రమాదాలకు కేటీఆర్‌ను బాధ్యుడిని చేసి కేసులు నమోదు చేయాలన్నారు. ఇసుక మాఫియాల కమీషన్లకు కక్కుర్తి పడి సొంత నియోజకవర్గ ప్రజల ప్రాణాలతో చెలగాలమాడుతున్న కేటీఆర్... బకాసురుని కంటే అధ్వానమైన రాక్షసునిలా ప్రవర్తిస్తున్నారని దుయ్యబట్టారు. ఇసుక మాఫియాలో కేటీఆర్ సమీప బంధువులకి వాటాలున్నాయని ఆధారాలు సహా నిరూపించామని ఉత్తమ్ చెప్పారు. కాగా, బాధితుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియాను అందజేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. మీరాకుమార్ ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని మాజీ ఎంపీ వి.హనుమంతరావు డిమాండ్ చేశారు. మరోవైపు, నేరెళ్లలో దళితులపై దాడి సంఘటనపై న్యాయపోరాటం చేయాలని మీరాకుమర్ పార్టీ నేతలకు సూచించినట్లు సమాచారం.

మెడికల్ విద్యార్థులకు బ్యాంకు గ్యారంటీ సంకటం!

- కన్వీనర్ కోటా సీట్లలోనూ.. బ్యాంకు గ్యారంటీ డిమాండ్
- నేటి నుంచి బి-కేటగిరి సీట్ల కౌన్సెలింగ్

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): వైద్య విద్యార్థులపై ప్రైవేటు కాలేజీలు బ్యాంకు గ్యారంటీల కోసం ఒత్తిడి చేస్తున్నాయి. మేనేజ్‌మెంట్ (బి-కేటగిరి) సీట్లకు ఉద్దేశించిన బ్యాంకు గ్యారంటీలను కన్వీనర్ (ఏ-కేటగిరి) సీట్లకు కూడా సమర్పించాలని కాలేజీలు కోరుతున్నాయి. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ కాలేజీల్లో ఏడాదికి రూ.10 వేలు, ప్రైవేటు కాలేజీల్లో రూ.60 వేల ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అయితే కొన్ని ప్రైవేటు మెడికల్ కాలేజీలు మిగిలిన మూడేళ్ల ఫీజు కూడా బ్యాంకు గ్యారంటీ రూపంలో చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. సాధారణంగా మేనేజ్‌మెంట్ కోటాలో సీట్లు పొందిన విద్యార్థులు ఏడాది ఫీజును బ్యాంకు గ్యారంటీ రూపంలో చెల్లించాల్సి ఉంది. ఈ ఏడాది ఫీజుల ఖరారులో ఏ, బి, సి కేటగిరి సీట్లను ఒకే ఉత్తర్వులో పొందుపరిచారు. బి-కేటగిరిలో సీట్లు పొందిన విద్యార్థులు ఏటా రూ.11.55 లక్షల ఫీజు చెల్లించాలి. తొలి ఏడాది ఫీజు చెల్లింపు తర్వాత రాబోయే ఏడాదికి సంబంధించిన ఫీజును బ్యాంకు గ్యారంటీ రూపంలో కాలేజీకి సమర్పించాలి. అయితే దీన్ని కామన్ జీవోలో పేర్కొనడంతో, ప్రైవేటు కాలేజీలు అన్ని కేటగిరీ సీట్ల ఫీజులో బ్యాంకు గ్యారంటీ డిమాండ్ చేస్తున్నాయి.

నేటి నుంచి బి-కేటగిరి సీట్ల కౌన్సెలింగ్

కాగా గురువారం నుంచి ప్రైవేటు కాలేజీల్లోని బి-కేటగిరి (మేనేజ్‌మెంట్) సీట్ల భర్తీకి కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. మరోవైపు కన్వీనర్ కోటా సీట్ల భర్తీలో రెండవ దశ కౌన్సెలింగ్ ఈనెల 10 తర్వాతే చేపట్టే వీలుంది. మొదటి దశలో సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో చేరే గడువు గురువారంతో ముగియనుంది. ఖాళీగా ఉన్న సీట్లను రెండవ దశ కౌన్సెలింగ్‌లో భర్తీ చేస్తారు.

తర్వాతా సీటు వదులుకోవచ్చు: వర్సిటీ

కాగా, రెండవ దశ కౌన్సెలింగ్ తర్వాత కూడా సీటు వదులుకోవచ్చని, అందుకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని రాష్ట్ర ఆరోగ్య విశ్వవిద్యాలయం వెల్లడించింది. అయితే రెండవ దశ కౌన్సెలింగ్ ముగిసిన అనంతరం మాపప్ కౌన్సెలింగ్ తర్వాత వచ్చిన సీటును వదులుకుంటే, బాండ్‌లో పేర్కొన్నట్లు రూ.3 లక్షలు చెల్లించాలని బుధవారం వెబ్‌సైట్‌లో వర్సిటీ ప్రకటించింది. సీట్లు వృధా కాకుండా ఉండడం కోసం యూనివర్సిటీ కొత్తగా ఈ నిబంధన విధించింది.

భూముల లెక్కలు ఇక పక్కా

- అంగుళం భూమి కూడా పోవద్దు... స్పెషల్ డ్రైవ్‌కు కసరత్తు
- త్వరలో ముహూర్తం ఖరారు చేయనున్న సీఎం

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో ప్రతీ ఇంచు భూమిని లెక్కించే ప్రక్రియకు యంత్రాంగం సన్నద్ధమవుతోంది. రెవెన్యూ రికార్డుల నవీకరణ కోసం జరగనున్న స్పెషల్ డ్రైవ్‌పై ప్రభుత్వం కసరత్తును ప్రారంభించనుంది. రికార్డుల నవీకరణ కోసం స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ఇప్పటికే సీఎం కేసీఆర్ ఆదేశించారు. దీన్ని 90 రోజుల పాటు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు కూడా వెళ్లాయి. ఈ డ్రైవ్ పంద్రాగస్టు రోజున లేదా దసరా తర్వాత ప్రారంభించే అవకాశాలున్నాయని సమాచారం. త్వరలో సీఎం ముహూర్తం ఖరారు చేయనున్నారు. గ్రామం యూనిట్‌గా జరిగే ఈ తంతులో గ్రామ రెవెన్యూ అధికారి(వీఆర్‌వో)దే కీలక భూమిక. వీఆర్‌వోలకు సహాయంగా ఇప్పటికే వీఆర్‌ఏలుండగా... తాజాగా ఒక గ్రామానికి ఇద్దరు సాంకేతిక సిబ్బందిని సమకూర్చనున్నారు. ప్రతీ గ్రామంలో తిరుగుతూ ఏ భూమి ఎవరిదో లెక్క తీయనున్నారు. ఈ ప్రక్రియలో వ్యవసాయాధికారులను కూడా భాగస్వాములను చేయనున్నారు. ప్రభుత్వ స్పెషల్ డ్రైవ్‌కు ముందే రంగారెడ్డి జిల్లాలో రికార్డుల నవీకరణ పూర్తికావస్తుండగా... సంగారెడ్డిలో త్వరలో పూర్తికానుంది. ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్‌కు మార్గదర్శకాలు జారీ చేసేలోగా రెండు జిల్లాల రికార్డులు పూర్తి స్థాయిలో శుద్ధి కానున్నాయి. ఇదివరకే భూభారతి కింద పాత నిజామాబాద్ జిల్లా(ప్రస్తుతం నిజామాబాద్, కామారెడ్డి)లో కూడా సమగ్ర సర్వే తుది దశలో ఉంది. దాదాపు 4 జిల్లాల్లో రికార్డుల శుద్ధి పక్కాగా ఉంది. ఆయా జిల్లాల్లో రెండు నెలలు అవకాశం ఇస్తే రికార్డుల వడపోత 100% పూర్తికానుంది. ఇక హైదరాబాద్ కాకుండా 26 జిల్లాలపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించనుంది. ఇందుకోసం 20 వేల మందిని తాత్కాలిక సాంకేతిక సిబ్బందిని నాలుగు నెలల పాటు నియమించుకోనున్నారు. రికార్డుల నవీకరణ, వడపోత పూర్తికాగానే ఈ-పట్టాదార్ పాస్ పుస్తకాలు జారీ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. అత్యంత ఆధునికమైన సెక్యూరిటీ ఫీచర్స్‌తో ఈ-పట్టాదార్ పాస్‌పుస్తకం/టైటిల్ డీడ్ ఉండనుంది. స్పెషల్ డ్రైవ్ పూర్తి చేసేలోగా ఈ-పట్టాదారు పాస్ పుస్తకాల టెండర్లు కూడా పూర్తి అయ్యే అవకాశాలున్నాయి.

తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (LA) శాఖ : మహబూబ్‌నగర్

ఫారం - C

(10ఎ యొక్క సెక్షన్ 11 క్రింద మినహాయింపు ఇవ్వబడింది)

(రూల్ 6 / 12 చూడగలరు)

నం.Rev G10LAG /77/2017-G సెక్షన్ — తేది: 31-07-2017

గజిట్ నం.54 — తేది:01-08-2017

ప్రజోపయోగార్థం అనగా పాలమూర్ - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం క్రింద ఉదండాపూర్ బ్యాలెన్సింగ్ రిజార్వాయర్ నిర్మాణం కొరకు మహబూబ్‌నగర్ జిల్లా, మహబూబ్‌నగర్ డివిజన్, జడ్చర్ల మండలంలోని ఉదండాపూర్ గ్రామం లో మొత్తం ఎ. 191.20 సెంట్ల భూమి అవసరమై ఉన్నదని తెలంగాణ ప్రభుత్వం / కలెక్టర్ గారు భావిస్తున్నారు.

కొంచెం హెచ్చుతగ్గులతో ఎ. 191.20 ఎకరాలు అనగా 77.375 హెక్టార్ల నిర్దిష్ట బూమి విస్తీర్ణం మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మండలం, ఉదండాపూర్ గ్రామంలో పై సదరు ప్రాజెక్టుకు అవసరమై ఉన్నదని ప్రకటన చేయడమైనది. సేకరణకు ప్రతిపాదించిన సవివర వివరణ దిగువ విధంగా ఉన్నది.

ఉదండాపూర్ బాలెన్సింగ్ రిజర్వాయర్

1. గ్రామం : ఉదండాపూర్ — మండలం : జడ్చర్ల — జిల్లా : మహబూబ్‌నగర్

క్ర సం	సర్వే నం.	టైటిల్ రకం	భూమి రకం	సేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం (ఎ.గుంటలు)	పట్టాదారు పేరు / తండ్రి/ భర్త పేరు	సరిహద్దులు N	S	E	W	చెట్లు		చెట్లు	
1	2	3	4	6	5	7	8	9	10	11	12	13	14
1	132/బి/ఎఎ	ఇనామ్	మెట్టా	0-12	పక్కంటి లక్ష్మమ్మ భర్త రామ్‌రెడ్డి	169	141	వి.బి	157	-	-	-	-
2.	132/7/ఎ	పట్టా	మెట్టా	2-10	బోయపల్లి శ్రీనివాసులు తండ్రి రాములు	169	141	వి.బి	157	-	-	-	-
3.	132/7/ఎ2	పట్టా	మెట్టా	2-10	బోయపల్లి శివకుమార్ తండ్రి రాములు	169	141	వి.బి	157	-	-	-	-
4.	132	పట్టా	మెట్టా	4-20	బోయపల్లి హన్మంత్ తండ్రి రాములు	169	141	వి.బి	157	-	-	-	-
5.	132/ఓ/ఎ	పట్టా	మెట్టా	3-20	సిద్దాపురం వెంకటయ్య తండ్రి మల్లయ్య	169	141	వి.బి	157	-	-	-	-
6.	132/ఓ/ఎఎ	పట్టా	మెట్టా	3-20	సిద్దాపురం కృష్ణయ్య తండ్రి మల్లయ్య	169	141	వి.బి	157	-	-	-	-
7.	132/ఇ	పట్టా	మెట్టా	2-00	వి.నారాయణరావు తండ్రి వెంకట్‌రావు	169	141	వి.బి	157	-	-	-	-
8.	132/ఇ	పట్టా	మెట్టా	3-20	సిద్దాపురం శంకరయ్య తండ్రి మల్లయ్య	169	141	వి.బి	157	-	-	-	-
9.	132/ఓ/ఇఇ	పట్టా	మెట్టా	3-20	సిద్దాపురం రుక్కయ్య తండ్రి మల్లయ్య	169	141	వి.బి	157	-	-	-	-
10.	132	పట్టా	మెట్టా	0-32.50	కుమ్మరి బ్రహ్మయ్య తండ్రి కాలప్ప	169	141	వి.బి	157	-	-	-	-
11.	132	పట్టా	మెట్టా	0-32.50	కుమ్మరి నారాయణ తండ్రి కాలప్ప	169	141	వి.బి	157	-	-	-	-
12.	132	పట్టా	మెట్టా	0-32.50	కుమ్మరి కృష్ణయ్య తండ్రి కాలప్ప	169	141	వి.బి	157	-	-	-	-
13.	132	పట్టా	మెట్టా	0-22.50	శ్రీనివాస చారి తండ్రి కాలప్ప	169	141	వి.బి	157	-	-	-	-
14.	132	ఇనామ్	మెట్టా	0-20	ఎస్. పెంటయ్య తండ్రి భీరయ్య	169	141	వి.బి	157	-	-	-	-
15.	133/ఎ	పట్టా	మెట్టా		ఎన్. అశోక్ తండ్రి బాద్య	132	135	వి.బి	132	-	-	-	-
16.	133/ఎఎ	పట్టా	మెట్టా		కవిత ఆశన్న తండ్రి ముత్తన్న	132	135	వి.బి	133	-	-	-	-
17.	133/ఇ	పట్టా	మెట్టా		సవరమ్మ భర్త ఎల్లయ్య	132	135	వి.బి	134	-	-	-	-
18.	133	పట్టా	మెట్టా		యం.ఎ. అలిఖాన్ తండ్రి గులామ్‌ఖాదర్ ఖాన్	132	135	వి.బి	135	-	-	-	-
19.	133	పట్టా	మెట్టా	15-20	నిష తరున్నం భర్త యం.ఎ ముజాహిద్ అలీ ఖురీషి	132	135	వి.బి	136	-	-	-	-
20.	133	పట్టా	మెట్టా		యం.డి ముజాహిద్ అలీ ఖురీషి తండ్రి సుజాత్ అలీ ఖురీషి	132	135	వి.బి	137	-	-	-	-
21.	133	పట్టా	మెట్టా		కె. కార్తిక్ తండ్రి చంద్రశేఖర్	132	135	వి.బి	138	-	-	-	-
22.	133	పట్టా	మెట్టా		కొండల్‌రెడ్డి తండ్రి రామ్‌రెడ్డి	132	135	వి.బి	139	-	-	-	-
23.	133	పట్టా	మెట్టా		యం.డి యూసుఫ్‌ద్దీన్ తండ్రి జాలోద్దీన్	132	135	వి.బి	140	-	-	-	-
24.	133	పట్టా	మెట్టా		ఖాలీయబిన్ అహ్మద్	132	135	వి.బి	141	-	-	-	-
25.	134/ఎ	పట్టా	మెట్టా	3-17	గొంగ్లల మల్లయ్య తండ్రి రహమాన్	132	135	133	140	-	-	-	-
26.	134/ఎఎ1	పట్టా	మెట్టా	1-10	బోలెల శంకరయ్య తండ్రి చిన్నయాదగిరి	132	135	133	140	-	-	-	-
27.	134/ఎఎ	పట్టా	మెట్టా	1-10	బోలెల శీనయ్య తండ్రి చిన్నయాదగిరి	132	135	133	140	-	-	-	-
28.	134/ఇ	పట్టా	మెట్టా	2-20	బోలెల మాసయ్య తండ్రి భీరయ్య	132	135	133	140	-	-	-	-
29.	135/ఎ	పట్టా	మెట్టా		వడ్ల బ్రహ్మయ్య తండ్రి నానేశం	134	136	వి.బి	140	-	-	-	-
30.	135	పట్టా	మెట్టా		బోలెల లక్ష్మమ్మ	134	136	వి.బి	141	-	-	-	-
31.	135	పట్టా	మెట్టా		యం.ఎ అలీఖాన్ తండ్రి గులామ్ ఖాదర్‌ఖాన్	134	136	వి.బి	142	-	-	-	-
32.	135	పట్టా	మెట్టా		నిష తరున్నం భర్త యం.ఎ ముజాహిద్ అలీ ఖురుషి	134	136	వి.బి	143	-	-	-	-
33.	135	పట్టా	మెట్టా		యం.డి ముజాహిద్ అలీ ఖురుషి తండ్రి సుజాత్ అలీ ఖురుషి	134	136	వి.బి	144	-	-	-	-
34.	135	పట్టా	మెట్టా	12-27	కె. కార్తిక్ తండ్రి చంద్రశేఖర్	134	136	వి.బి	145	-	-	-	-
35.	135	పట్టా	మెట్టా	12-27	కొండల్ రెడ్డి తండ్రి రాంరెడ్డి	134	136	వి.బి	146	-	-	-	-
36.	135	పట్టా	మెట్టా		యం.డి యూసుఫ్‌ద్దీన్ తండ్రి జాలోద్దీన్	134	136	వి.బి	147	-	-	-	-
37.	135	పట్టా	మెట్టా		ఖాలీద్‌బిన్ అహ్మద్	134	136	వి.బి	148	-	-	-	-
38.	135	పట్టా	మెట్టా		మోనెహెట్టి మల్లయ్య తండ్రి నడ్డ భీరయ్య	134	136	వి.బి	149	-	-	-	-
39.	135	పట్టా	మెట్టా		మహ్మద్ సాదిక్ తండ్రి మహ్మద్ ఇక్బాల్	134	136	వి.బి	150	-	-	-	-
40.	135	పట్టా	మెట్టా		మహ్మద్ సాదిక్ తండ్రి మహ్మద్ ఇక్బాల్	134	136	వి.బి	151	-	-	-	-
41.	135	పట్టా	మెట్టా		మహ్మద్ అదిల్ తండ్రి షామ్‌షద్	134	136	వి.బి	152	-	-	-	-
42.	135	పట్టా	మెట్టా		ఎల్లపాటి బాలయ్య తండ్రి నర్సయ్య	134	136	వి.బి	153	-	-	-	-
43.	140/సి	పట్టా	మెట్టా	12-23	యం.డి అల్లావుద్దీన్ తండ్రి నాసీరుద్దీన్	132	139	134	141	-	-	-	-
44.	140/ఎ	పట్టా	మెట్టా		యం.ఎ. అలీమ్‌ఖాన్ తండ్రి గులామ్ ఖాదర్‌ఖాన్	132	139	134	141	-	-	-	-
45.	140/ఎ	పట్టా	మెట్టా	12-23	యం.డి ముజాహిద్‌అలీ ఖురుషి తండ్రి సుజాత అలీఖురుషి	132	139	134	141	-	-	-	-
46.	140/ఇ	పట్టా	మెట్టా		గొంగ్లల జంగయ్య తండ్రి మల్లయ్య	132	139	134	141	-	-	-	-
47.	140	పట్టా	మెట్టా		మహ్మద్ జాబి తండ్రి యం.డి. ఫరిదోద్దీన్	132	139	134	141	-	-	-	-
48.	141/ఎ	పట్టా	మెట్టా		మహ్మద్ జాబి తండ్రి యం.డి. ఫరిదోద్దీన్	132	146	140	142	-	-	-	-
49.	141/బి/ఎ	పట్టా	మెట్టా		గుల్ల వెంకటయ్య తండ్రి చెన్నయ్య	132	146	140	142	-	-	-	-
50.	141/బి/ఎ	పట్టా	మెట్టా		గుల్ల శ్యామలమ్మ భర్త చెన్నయ్య	132	146	140	142	-	-	-	-
51.	141/బి	పట్టా	మెట్టా		జి. శంకరయ్య తండ్రి హన్మయ్య	132	146	140	142	-	-	-	-
52.	141/బి	పట్టా	మెట్టా	11-30	జి. శీనయ్య తండ్రి క్రిష్ణయ్య	132	146	140	142	-	-	-	-
53.	141/సి/ఎ	పట్టా	మెట్టా		రాములమ్మ తండ్రి పోచయ్య	132	146	140	142	-	-	-	-
54.	141/సి/సి	పట్టా	మెట్టా	11-30	నర్సిములు తండ్రి పోచయ్య	132	146	140	142	-	-	-	-
55.	141/సి/ఇ	పట్టా	మెట్టా		చెన్నయ్య తండ్రి పోచయ్య	132	146	140	142	-	-	-	-
56.	141/సి/ఇఇ	పట్టా	మెట్టా		రామస్వామి గౌడ్ తండ్రి పోచయ్య	132	146	140	142	-	-	-	-
57.	141/సి/యు1	పట్టా	మెట్టా		మల్లేష్ గౌడ్ తండ్రి రాములు గౌడ్	132	146	140	142	-	-	-	-
58.	141/సి/యు2	పట్టా	మెట్టా		దశరథ్ గౌడ్ తండ్రి రాములు గౌడ్	132	146	140	142	-	-	-	-
59.	141/డి/ఎ	పట్టా	మెట్టా		యం.డి. ముజాహిద్ అలీ ఖురీషి తండ్రి సుజాత అలీ ఖురీషి	132	146	140	142	-	-	-	-
60.	141/డి/ఎ1	పట్టా	మెట్టా		నిష తరున్నమ్ తండ్రి యం.డి ముజాహిద్ అలీఖురీషి	132	146	140	142	-	-	-	-
61.	142/ఎ/ఎ	పట్టా	మెట్టా		నర్సిములు తండ్రి పోచయ్య	132	144	141	143	-	-	-	-
62.	142/ఎ/ఎఎ	పట్టా	మెట్టా		కలలు భీమయ్య తండ్రి పోచయ్య	132	144	141	143	-	-	-	-
63.	142/ఎ/ఇ	పట్టా	మెట్టా		కలలు చెన్నయ్య తండ్రి పోచయ్య	132	144	141	143	-	-	-	-
64.	142/ఎ/ఎఎ	పట్టా	మెట్టా	16-16	యం. ఎ అలీమ్‌ఖాన్ తండ్రి గులామ్ ఖాదార్‌ఖాన్	132	144	141	143	-	-	-	-
65.	142/ఎ/ఎఎ	పట్టా	మెట్టా	16-16	గుబ్బ వెంకటేష్ తండ్రి కృష్ణయ్య	132	144	141	143	-	-	-	-
66.	142/ఎ/ఎఎ	పట్టా	మెట్టా		పోల రామకృష్ణయ్య తండ్రి వెంకటేష్	132	144	141	143	-	-	-	-
67.	142/బి	పట్టా	మెట్టా		యం.డి. అల్లావుద్దీన్ తండ్రి నషిరోద్దీన్	132	144	141	143	-	-	-	-
68.	143	పట్టా	మెట్టా		జనగరి భీమయ్య తండ్రి పెంటయ్య	155	144	142	152	-	-	-	-
69.	143	పట్టా	మెట్టా		జోగు పోచయ్య తండ్రి జంగయ్య	155	144	142	152	-	-	-	-
70.	143/ఎ1	పట్టా	మెట్టా		హన్మమ్మ భర్త అంజనేయులు	155	144	142	152	-	-	-	-
71.	143/ఎ2	పట్టా	మెట్టా	6-21	జె. పెంటయ్య తండ్రి అంజనేయులు	155	144	142	152	-	-	-	-
72.	143/ఎ3	పట్టా	మెట్టా	6-29	జె. గోపాల్ తండ్రి అంజనేయులు	155	144	142	152	-	-	-	-
73.	143/ఎ4	పట్టా	మెట్టా		సత్యయ్య తండ్రి అంజనేయులు	155	144	142	152	-	-	-	-
74	143/ఇ	పట్టా	మెట్టా		యం.డి జబీ తండ్రి మహ్మద్ ఫరీదోద్దీన్	155	144	142	152	-	-	-	-
75.	143/ఇ1	పట్టా	మెట్టా		యం.డి యాపుఫ్‌ద్దీన్ తండ్రి జలాలోద్దీన్	155	144	142	152	-	-	-	-
76.	144/1/ఎ	లావుని పట్టా	మెట్టా		ఇడ్లి నర్సిములు తండ్రి పోచయ్య	142	145	146	152	-	-	-	-
77.	144/1/ఎఎ	లావుని పట్టా	మెట్టా		ఈడిగి చెన్నయ్య తండ్రి పోచయ్య	142	145	146	152	-	-	-	-
78.	144/1/ఇ	లావుని పట్టా	మెట్టా		ఈడిగి భీమయ్య తండ్రి పోచయ్య	142	145	146	152	-	-	-	-
79.	144/1/ఇఇ	లావుని పట్టా	మెట్టా		ఈడిగి రామస్వామి తండ్రి పోచయ్య	142	145	146	152	-	-	-	-
80.	144/2	లావుని పట్టా	మెట్టా	0-02 0-02	గొంగ్లల మాసమ్మ భర్త మాసయ్య	142	145	146	152	-	-	-	-
81.	144/2	లావుని పట్టా	మెట్టా		సిద్దాపురం మల్లయ్య తండ్రి లింగయ్య	142	145	146	152	-	-	-	-
82.	144/3	లావుని పట్టా	మెట్టా		మల్లేష్ గౌడ్ తండ్రి రాములు గౌడ్	142	145	146	152	-	-	-	-
83.	144/3	లావుని పట్టా	మెట్టా		దశరథమ్ గౌడ్ తండ్రి రాములు గౌడ్	142	145	146	152	-	-	-	-
84.	155	పట్టా	మెట్టా		కుప్పగిరి పెంటయ్య తండ్రి కాశన్న	156	143	132	154	-	-	-	-
85.	155/ఎఎ	పట్టా	మెట్టా	9-02	సత్తూర్ చంద్రకళ తండ్రి వెంకటయ్య గౌడ్	156	143	132	154	-	-	-	-
86.	155/ఇ	పట్టా	మెట్టా	9-02	కుప్పగిరి లింగం తండ్రి వెంకటయ్య	156	143	132	154	-	-	-	-
87.	155/ఇఇ	పట్టా	మెట్టా		కుప్పగిరి అంజనేయులు తండ్రి వెంకటయ్య	156	143	132	154	-	-	-	-
88.	156/ఎ	పట్టా	మెట్టా	10-09	కె. పెంటయ్య తండ్రి కాశన్న	158	155	157	159	-	-	-	-
89.	156/ఎ/1	పట్టా	మెట్టా	10-09	పద్మమ్మ భర్త వెంకటయ్య	158	155	157	159	-	-	-	-
90.	156/ఎ	పట్టా	మెట్టా		సి. ప్రవీణ్ రెడ్డి తండ్రి గోపాల్‌రెడ్డి	158	155	157	159	-	-	-	-
91.	156/ఎ1	పట్టా	మెట్టా		తంగెలపల్లి బుగ్గమ్మ భర్త నర్సిములు	158	155	157	159	-	-	-	-
92.	156/ఎ	పట్టా	మెట్టా		గొడుగు పుల్లయ్య తండ్రి బాలప్ప	158	155	157	159	-	-	-	-
93.	156/ఇ	పట్టా	మెట్టా		జనగరి లక్ష్మమ్మ భర్త శీనయ్య	158	155	157	159	-	-	-	-
94.	156/ఎఎ	పట్టా	మెట్టా		గుండుబావి నారాయణ రెడ్డి తండ్రి సాయిరెడ్డి	158	155	157	159	-	-	-	-
95.	157/ఎ	పట్టా	మెట్టా	2-33	బొప్పరి వెంకటయ్య తండ్రి బాలయ్య	164	132	156	131	-	-	-	-
96.	157/ఎఎ1	పట్టా	మెట్టా	2-00	సాకలి నర్సిములు తండ్రి జంగయ్య	164	132	156	131	-	-	-	-
97.	157	పట్టా	మెట్టా	2-04	బోయిని చెన్నమ్మ భర్త బాలయ్య	164	132	156	131	-	-	-	-
98.	157	పట్టా	మెట్టా	4-00	ఈటే బాలమణి భర్త కృష్ణయ్య	164	132	156	131	-	-	-	-
99.	157	పట్టా	మెట్టా	2-00	తంగెలపల్లి యాదగిరి తండ్రి బాలయ్య	164	132	156	131	-	-	-	-
100.	157	పట్టా	మెట్టా	2-00	తంగెలపల్లి అంజనేయులు తండ్రి బాలయ్య	164	132	156	131	-	-	-	-
101.	158/ఎ	పట్టా	మెట్టా		గుండుబావి నారాయణరెడ్డి తండ్రి సాయిరెడ్డి	160	156	157	159	-	-	-	-
102.	158/ఎ	పట్టా	మెట్టా		గుండుబావి నారాయణరెడ్డి తండ్రి సాయిరెడ్డి	160	156	157	159	-	-	-	-
103.	158/ఎ	పట్టా	మెట్టా		గుండుబావి నారాయణరెడ్డి తండ్రి సాయిరెడ్డి	160	156	157	159	-	-	-	-
104.	158/ఎ/ఎఎ	పట్టా	మెట్టా		కాకి అంజనేయులు తండ్రి నర్సిములు	160	156	157	159	-	-	-	-
105.	158/ఎఎ/ఎఎ	పట్టా	మెట్టా		కాకి రామస్వామి తండ్రి వెంకటయ్య	160	156	157	159	-	-	-	-
106.	158/ఎఎ/ఎఎ	పట్టా	మెట్టా		కాకి రామస్వామి తండ్రి వెంకటయ్య	160	156	157	159	-	-	-	-
107.	158/ఎఎ/ఇ	పట్టా	మెట్టా		తంగెలపల్లి రంగమ్మ భర్త యాదగిరి	160	156	157	159	-	-	-	-
108.	158/ఎఎ	పట్టా	మెట్టా	13-08 13-08	ఎ. నరెందరమ్మ భర్త లక్ష్మయ్య	160	156	157	159	-	-	-	-
109.	158/ఇ1	పట్టా	మెట్టా		కురవ పెద్ద వీరయ్య తండ్రి ఎల్లయ్య	160	156	157	159	-	-	-	-
110.	158/ఇ2	పట్టా	మెట్టా		కురవ చిన్న వీరయ్య తండ్రి ఎల్లయ్య	160	156	157	159	-	-	-	-
111.	158/ఇ2	పట్టా	మెట్టా		తంగెలపల్లి యాదగిరి తండ్రి బాలయ్య	160	156	157	159	-	-	-	-
112.	158/ఇఇ	పట్టా	మెట్టా		గుండుబావి నారాయణరెడ్డి తండ్రి సాయిరెడ్డి	160	156	157	159	-	-	-	-
113.	158/ఇఇ	పట్టా	మెట్టా		గుండుబావి నారాయణరెడ్డి తండ్రి సాయిరెడ్డి	160	156	157	159	-	-	-	-
114.	158/ఇఇ	పట్టా	మెట్టా		గుండుబావి నారాయణరెడ్డి తండ్రి సాయిరెడ్డి	160	156	157	159	-	-	-	-
115.	158/యు	పట్టా	మెట్టా		జానగిరి లక్ష్మమ్మ భర్త శ్రీనయ్య	160	156	157	159	-	-	-	-
116.	158/యుయు	పట్టా	మెట్టా		తంగెలపల్లి అంజనేయులు తండ్రి బాలయ్య	160	156	157	159	-	-	-	-
117.	159/ఎ/ఎ	పట్టా	మెట్టా		దుల్ల భీమయ్య తండ్రి బాలయ్య	వి.బి	154	158	వి.బి	-	-	-	-
118.	159/ఎ	పట్టా	మెట్టా		బి. చెన్నయ్య తండ్రి భీరయ్య	వి.బి	154	158	వి.బి	-	-	-	-
119.	159/ఎ	పట్టా	మెట్టా		చిల్కమర్రి లక్ష్మి భర్త శేఖర్‌రెడ్డి	వి.బి	154	158	వి.బి	-	-	-	-
120.	159/ఎ	పట్టా	మెట్టా		యాట రామకృష్ణ తండ్రి బుచ్చయ్య	వి.బి	154	158	వి.బి	-	-	-	-
121.	159/ఎ	పట్టా	మెట్టా		యాట శేఖర్ తండ్రి బుచ్చయ్య	వి.బి	154	158	వి.బి	-	-	-	-
122.	159/ఎ	పట్టా	మెట్టా	1-22	ఎదిరె సాయిలు తండ్రి పెంటయ్య	వి.బి	154	158	వి.బి	-	-	-	-
123.	159/ఎ	పట్టా	మెట్టా		అటెల మల్లయ్య తండ్రి రాములు	వి.బి	154	158	వి.బి	-	-	-	-
124.	159/ఎ	పట్టా	మెట్టా	1-22	యాట బుచ్చయ్య తండ్రి బాలయ్య	వి.బి	154	158	వి.బి	-	-	-	-
125.	159/ఎ	పట్టా	మెట్టా		బి. జడల భీరయ్య తండ్రి భీరయ్య	వి.బి	154	158	వి.బి	-	-	-	-
126.	159/ఎ	పట్టా	మెట్టా		పి. భాగిరెడ్డి తండ్రి వెంకటయ్య	వి.బి	154	158	వి.బి	-	-	-	-
127.	159/బి/ఎ	పట్టా	మెట్టా		యం. వెంకటయ్య తండ్రి పెంటయ్య	వి.బి	154	158	వి.బి	-	-	-	-
128.	159/బి/ఎఎ	పట్టా	మెట్టా		పెంటయ్య తండ్రి పెంటయ్య	వి.బి	154	158	వి.బి	-	-	-	-
129.	160/ఎ	పట్టా	మెట్టా	0-28	పెంద్యాల మోహన్‌రెడ్డి తండ్రి రామ్‌రెడ్డి	161	158	163	వి.బి	-	-	-	-
130.	160/ఎ1	పట్టా	మెట్టా	5-31	అనంతారెడ్డి తండ్రి బాల్‌రెడ్డి	161	158	163	వి.బి	-	-	-	-
131.	160/ఎఎ	పట్టా	మెట్టా	3-37	గుండుబావి నారాయణరెడ్డి తండ్రి సాయిరెడ్డి	161	158	163	వి.బి	-	-	-	-
132.	160/ఇ	పట్టా	మెట్టా	5-00	పెంద్యాల నాగమ్మ భర్త రామ్‌రెడ్డి	161	158	163	వి.బి	-	-	-	-
133.	164/ఎ	పట్టా	మెట్టా	4-08	కె. అంజనేయులు తండ్రి నర్సిములు	163	157	165	158	-	-	-	
134.	164/ఎఎ	పట్టా	మెట్టా	0-17	కె. లింగం తండ్రి వెంకటయ్య	163	157	165	158	-	-	-	-
135.	164/ఎఎ/1	పట్టా	మెట్టా	2-30	గడ్డపు రాములు తండ్రి సాయన్న	163	157	165	158	-	-	-	-
136.	164/ఇ	పట్టా	మెట్టా	1-30	గుండుబావి నారాయణరెడ్డి తండ్రి సాయిరెడ్డి	163	157	165	158	-	-	-	-
137.	164/ఎఎ/1	పట్టా	మెట్టా	0-29	కాకి వెంకటయ్య తండ్రి తిమ్మయ్య	163	157	165	158	-	-	-	-
138.	164/ఎఎ/2	పట్టా	మెట్టా	1-19	కాకి గౌరమ్మ భర్త శంకరయ్య	163	157	165	158	-	-	-	-
139.	164/ఎఎ/3	పట్టా	మెట్టా	1-18.50	కాకి రామస్వామి తండ్రి తిమ్మయ్య	163	157	165	158	-	-	-	-
140.	164/ఎఎ/4	పట్టా	మెట్టా	1-18.50	కాకి కృష్ణయ్య తండ్రి తిమ్మయ్య	163	157	165	158	-	-	-	-
మొత్తం				191-20									

భూసేకరణ, రిహాబిలిటీషన్ అండ్ రిసెటిల్‌మెంట్ (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం నం.21 ఆఫ్ 2017)లో పరిహారం మరియు పారదర్శకత హక్కు ద్వారా సవరించిన విధంగా భూసేకరణ, రిహాబిలిటేషన్ అండ్ రీసెటిల్‌మెంట్ చట్టం 2013 (కేంద్ర చట్టం నం. 30/2013)లో సముచిత పరిహారం మరియు పారదర్శకత హక్కుకు సెక్షన్-11(1) ప్రొవిజన్లక్రింద ఇందుకు సంబంధితులందరికి ఈ ప్రకటన చేయబడింది.

జిల్లా కలెక్టర్ & స్పెషల్ డిప్యూటి కలెక్టర్ LA & R&R యూనిట్ -II ఇరిగేషన్ ప్రాజెక్ట్ మహబూబ్‌నగర్ EE PRLIS డివిజన్-V, జడ్చర్ల కార్యాలయంలోని భూమి ప్లానును కార్యాలయ వేళలతో ఏదేని పని రోజున తనిఖీ చేసుకోవచ్చును

సదరు చట్టంలోని సెక్షన్ -12తో ఏర్పాటుచేసిన, నిర్దేశించిన విధంగా వారి పనిని తగిన విధంగా నిర్వర్తించుటకు అవశ్యక అన్ని ఇతర చట్టాలు నిర్వర్తించుట & సబ్ సాయిల్‌లో త్రవ్వుట లేదా బోరు వేయుట, ఏదేని భూమిని చదును చేయుట, భూమిలోకి ప్రవేశించుట, సర్వేచేయుటకు అధీకృత అధికారి EE PRLIS మరియు ఆయన సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం / కలెక్టరు సహిత - సముచిత ప్రభుత్వం అధికారమిచ్చింది.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) క్రింద, కలెక్టర్ ముందస్తు అనుమతిలేకుండా అట్టి ప్రకటన ప్రచురణ తేదీ నుండి సదరు భూమిపై ఏవేని తాకట్టు రుణభారాలు కల్పించరాదని లేదా ఏదేని కార్యవ్యవహారాలు అనగా భూమి కొనుగోలు / అమ్మకం వంటి కార్యకలాపాలు ఏ వ్యక్తి చేపట్టరాదు.

పరిహార బదలాయింపు ద్వారా పరిష్కారానికి ప్రయోజనంగల / ప్రభావితం అయిన వ్యక్తులందరి నుండి క్లెయిము మరియు సేకరణకు ఆక్షేపణలు ఉన్నచో చట్టంలోని సెక్షన్ 15 క్రింద ఏర్పాటు చేసిన విధంగా ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 (అరవై రోజులు)లోగా భూమిలో ప్రయోజనం గల వ్యక్తులు జిల్లా కలెక్టర్ / అధీకృత అధికారి సమక్షంలో దాఖలు చేయవలెను.

సం/-
స్పెషల్ డిప్యూటి కలెక్టర్,
LA మరియు R&R యూనిట్-II
ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, మహబూబ్‌గర్

సం/-
జాయింట్ కలెక్టర్
మహబూబ్‌నగర్

సం/-
జిల్లా కలెక్టర్
మహబూబ్‌నగర్

జిల్లా రెవెన్యూ అధికారి, మహబూబ్‌నగర్

నవ్య
కుటుంబ కదంబం
ఆంధ్రజ్యోతి



ఆ మూడు మాటలే నడిపించాయి

న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్‌లో గ్రాడ్యుయేషన్ చదివాక ఉన్నత చదువుల కోసం యుఎస్ వెళ్లాలనుకున్నారు. కానీ అది వీలుపడలేదు. ఆ తరువాత పెళ్లయిపోయింది. అలాగని కుటుంబానికే పరిమితం కాలేదు. భర్త ప్రోత్సాహంతో ఎంబిఎ ఫైనాన్స్ చదివారు. ఫైనాన్స్ రంగంలో కొన్నాళ్లు పనిచేశారు. ఇప్పుడు ఎంట్రప్రెన్యూర్‌గా మునగాకుతో మరో కెరీర్ జర్నీ మొదలుపెట్టారు. మునగతో డైటరీ సప్లిమెంట్స్, ఫుడ్ ప్రొడక్ట్స్ తయారుచేస్తున్న గౌతమ వెంకట మాధురి ప్రయాణంలో బోలెడు మలుపులున్నాయి. "రోజూ రెండు గ్రాముల మునగని ఆహారంలో చేరిస్తే మాయరోగాలెన్నింటినో దూరంగా ఉంచొచ్చు" అంటున్న ఆమె మాటల్లోనే మరిన్ని మునగ ముచ్చట్లు..

"నేను ఈ రోజున ఈ రంగంలోకి అడుగుపెట్టానంటే... నా చదువు, మా కుటుంబ నేపథ్యాలు దోహద పడ్డాయని చెప్పొచ్చు. మా నాన్న వాళ్లది గుంటూరు జిల్లా పొన్నూరు దగ్గర కొండముది. అమ్మవాళ్లది చీరాల. అత్తారిల్లు బాపట్ల. నాన్న వీరయ్య ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌గా, అమ్మ వసుంధరా దేవి 'ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్'లో ఫార్మసిస్టుగా పనిచేశారు. నాన్న ఉద్యోగరీత్యా ఏలూరులో ఉన్నప్పుడు సెయింట్ థెరెసా హైస్కూల్‌లో పాఠశాల విద్య చదివాను. ఇంటర్మీడియెట్ విజయవాడలోని మేరీస్ స్టెల్లా కాలేజిలో చేశాను. ఆ తరువాత హైదరాబాద్‌లోని హోమ్‌సైన్స్ కాలేజిలో 'న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్'లో గ్రాడ్యుయేషన్ చదివాను. డిగ్రీ పూర్తయ్యాక అమెరికాకి వెళ్లి 'థెరపటిక్ న్యూట్రిషన్' చేయాలనుకున్నాను. అలా వెళ్లాలంటే పదహారేళ్ల చదువు ఉండాలన్నారు. మేం చేసినప్పుడు హోమ్ సైన్సులో డిగ్రీ మూడేళ్లే. దాంతో ఒక ఏడాది తక్కువ పడిందని ఉస్మానియా నుంచి 'న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్'లో పిజి డిప్లొమా చేశాను. కానీ, స్టూడెంట్ వీసా రాకపోవడంతో అమెరికాలో చదవాలన్న ఆశ తీరకుండా పోయింది.

నివారణ గురించి ఆలోచించరు

ఆ తరువాత ఇ. ఎల్. చంద్రశేఖర్‌తో పెళ్లయ్యింది. ఆయన 'వెటర్నరీ సర్జరీ అండ్ రేడియాలజీ'లో పిహెచ్‌డి చేశారు. చదువుకోవాలన్న నా ఉత్సాహాన్ని ఆయన ప్రోత్సహించారు. దానివల్లే పాప పుట్టాక జెఎన్‌టియు నుంచి ఎంబిఎ ఫైనాన్స్ చేశాను. డిస్టింక్షన్‌లో పాసయ్యాను. ఎంబిఎ చదువు పూర్తయ్యాక సాఫ్ట్‌వేర్ రంగంలో ఐదేళ్లు పనిచేశాను. బాబు పుట్టాక ప్రైవేట్ ఇన్సూరెన్స్ రంగంలో 'ఫైనాన్షియల్ అడ్వైజర్'గా చేరాను. ఈ రంగంలో పనిచేస్తున్నప్పుడు తక్కువ కాలవ్యవధిలోనే ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్(ఎండిఆర్‌టి)లో వరసగా మూడుసంవత్సరాలు పాల్గొన్నాను. ఇది ప్రీమియర్ అసోసియేషన్ ఆఫ్ ఫైనాన్షియల్ ప్రొఫెషనల్స్‌కి సంబంధించిన సంస్థ. అలాగే న్యూయార్క్ లైఫ్ ఇన్సూరెన్స్ బిల్డింగ్‌లో బ్రాంజ్ ప్లేట్ మీద నా పేరు రాసి ఉంటుంది. హెల్త్ ఇన్సూరెన్స్ రంగంలో పనిచేస్తున్నప్పుడు క్యాన్సర్ వల్ల ఇబ్బంది పడుతున్న వాళ్లను చూశాను. గ్రాడ్యుయేషన్‌లో చదివిన డైటెటిక్స్... హెల్త్ ఇన్సూరెన్స్‌లో పనిచేస్తున్నప్పుడు ఆలోచించేలా చేసింది. అదేంటంటే... కాలుష్యం, జీవనవిధానాల వల్ల ఎక్కువమంది ప్రివెన్షన్ (రోగ నివారణ) మీద దృష్టి పెట్టడం లేదని అర్థమైంది. ప్రివెన్షన్, డైటరీ సప్లిమెంట్‌ల మీద ప్రజలకి ఎందుకు అవగాహన లేకుండా పోయిందనే ప్రశ్న నాలో తలెత్తింది. ఆ సమయంలోనే కేరళకు ఫ్యామిలీ టూర్ వెళ్లాం. అక్కడ 'మెడిసినల్ వ్యాలీ' అనే పర్యాటక ప్రదేశానికి వెళ్లాం. అక్కడి వాళ్లకి ఆయుర్వేదం మీద అవగాహన, ఆయుర్వేద ఉత్పత్తుల వాడకం ఎక్కువగా ఉందనిపించింది అది చూశాక! కానీ మన దగ్గర చూస్తే ప్రివెన్షన్ మీద, డైటరీ సప్లిమెంట్స్ మీద దృష్టే లేదు. జబ్బు వస్తే ఆసుపత్రికి వెళ్లడమే కానీ... రోగం రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆలోచించరు. ఇది నన్ను బాగా ఆలోచింపచేసింది. ఇలా పలు అంశాలు కలిసి నన్ను ఈ దిశగా నడిపించాయి.

ఒక్క పూట తిండి కోసం...

మునగాకు ఎంతో శక్తిమంతమైనది. అది ఎంత సూపర్ ఫుడ్ అంటే... ఎన్నో వ్యాధుల నివారణకి పనిచేస్తుంది. వచ్చిన వ్యాధుల నుంచి ఉపశమనం కూడా కలిగిస్తుంది. అందుకని దాన్నే కీలకంగా చేసుకుని నా పని మొదలుపెట్టాను. అదీ కాక మా మామగారు స్వర్గీయ ఇ. నాగేశ్వరరావు మునగాకు మీద స్టడీ చేశారు. బాటనీలో పిహెచ్‌డి చేశారు. ఆయన్ని 'బాటనీ' నాగేశ్వరరావు అని పిలిచేవారంతా. అది కూడా నన్ను మునగాకు ఎంపిక చేసుకునేలా చేసిందనే చెప్పొచ్చు. అదీకాక నేను గ్రాడ్యుయేషన్ చదివేటప్పుడు 'ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్' అనే ప్రోగ్రాం ఒకటి ఉండేది. అందులో భాగంగా ఆరు నెలల పాటు పల్లెల్లో పనిచేయాలి. అప్పుడు నాకు అల్పాదాయ వర్గాల వాళ్లు పోషకాహారలోపంతో ఎంత ఇబ్బంది పడతారో తెలిసింది. తిండి దొరకడమే కష్టంగా ఉన్న వాళ్లకి పోషకాహారం గురించిన ఆలోచన ఎలా ఉంటుంది? పిల్లల్ని స్కూల్‌కి పంపిస్తే ఒక్కపూటైనా తిండి దొరుకుతుంది అనుకునే పరిస్థితి వాళ్లది. అది చూసినప్పుడు ఇటువంటి వాళ్లకి డైటరీ సప్లిమెంట్స్ అతి తక్కువ ధరలో అందించే ప్రయత్నం చేయాలనుకున్నా. మునగ ద్వారా అది సాధ్యమవుతుంది అనిపించింది. మూడేళ్లు దానికి సంబంధించిన విషయాల మీద పరిశోధించి 2015 జూన్‌లో 'బ్లిస్' పేరిట శ్రీకారం చుట్టాను.

అలాగైతే కుదరదని...

గొంగళిపురుగు రాకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే చాలు మన వాతావరణంలో మునగ బాగా పెరుగుతుంది. ప్రజల్లో మునగ గురించి అవగాహన పెంచితే మనదేశంలో మహిళలు, పిల్లలు పోషకాహారలోపంతో బాధపడడం అనేదే ఉండదు. ఆయుర్వేదంలో ఉసిరి, మిగతా వాటి మీద దృష్టి పెట్టారే తప్ప మునగాకు మీద అంతగా దృష్టి సారించలేదు. ఈ రెండు తెలుగు రాష్ట్రాల్లో మునగాకుతో ఉత్పత్తులను తయారుచేసిన మొదటి దాన్ని నేనే. ముందు ట్యాబ్లెట్స్, క్యాప్సూల్స్. పౌడర్ వంటి డైటరీ సప్లిమెంట్స్ తయారుచేశాను. అయితే ఇక్కడో ఇబ్బంది వచ్చి పడింది. వీటితో వచ్చిన చిక్కేంటంటే ఎంత మోతాదు వాడాలి? ఎలా వాడాలి? - డాక్టర్ లేదా డైటీషియన్ చెప్తేనే కానీ వాడడం కుదరదు. కానీ మునగను అందరికీ చేర్చాలంటే ఏం చేయాలా అని ఆలోచించా...! ఆ ఆలోచనే ఆహార ఉత్పత్తుల తయారీకి బీజం వేసింది. మునగతో నల్లకారం, చిక్కీ, పాపడ్‌లను రుచికరంగా తయారుచేశాం. వీటికి మార్కెట్‌లో మంచి రెస్పాన్స్ వచ్చింది. పోషక విలువలు పోకుండా, రుచికరంగా తయారుచేసి, ప్యాకింగ్ చేయడం కోసం కాస్త ఎక్కువ సమయమే తీసుకున్నాం. అలా మొత్తం మీద మార్కెట్‌లోకి వచ్చేందుకు రెండేళ్లు పట్టింది. జనవరి 2017 నుంచి మార్కెట్‌లో వచ్చాం. మంచి స్పందన వస్తోంది. వ్యాపారంలో కాస్త స్థిరపడ్డాక గ్రామీణ ప్రాంతాలకు చౌకధరల్లో మా ప్రొడక్ట్ అందివ్వాలనుకుంటున్నా.



ఇదో యజ్ఞంలా చేస్తున్నా

ఈ ఉత్పత్తులు తయారుచేసేందుకు మునగాకుని ఎలా పడితే అలా పెంచకూడదు. ప్రత్యేక సేంద్రియ పద్ధతుల ద్వారా పంటపండిస్తున్నాం. సేకరణ విషయంలో కూడా ఎన్నో జాగ్రత్తలు పాటించాలి. అలాగైతేనే పోషకవిలువలు పదిలంగా ఉంటాయి. అలాగే ఎండకు ఆరబెడితే పోషకాలు పోతాయి. షేడ్ డ్రై... అంటే నీడలో ఆరబెట్టాలి. తరువాత ప్యాకింగ్ కూడా జాగ్రత్తగా చేయాలి. మంచి నాణ్యతతో కూడిన ఆకు అయితేనే ఆకుపచ్చని పొడి వస్తుంది. లేదంటే ధనియాల పొడి రంగుకి వచ్చేస్తుంది. దీనికోసమని 'బ్లిస్ ఆగ్రో ఫామ్స్' ఏర్పాటుచేశాం. అందులో 30 ఏళ్ల అనుభవం ఉన్న శాస్త్రి గారితో కలిసి పనిచేస్తున్నాం. ఎక్కువ ప్రొడక్ట్ కావాల్సి వచ్చినప్పుడు కో-ఆపరేటివ్ సొసైటీల ద్వారా మహిళల్ని ఇందులో భాగం చేయాలనుకుంటున్నా. సంగారెడ్డి దగ్గర ఘనాపూర్ గ్రామంలో ఆగ్రోఫామ్స్ పెంచుతున్నాం. ఇదంతా ఒక యజ్ఞం! మా ఉత్పత్తులు తీసుకున్న వాళ్లకి కాంప్లిమెంటరీగా డైటీషియన్ సర్వీసులు కూడా ఇస్తున్నాం. మహిళలకే ఇలాంటి సప్లిమెంట్ల అవసరం ఎక్కువ. పాలిచ్చే తల్లులు, గ్రామీణ మహిళలు, వర్కింగ్ మహిళల కోసం బలమైన విభాగం ఒకటి తయారు చేయాలనేది నా ఉద్దేశం. మా అమ్మ నాకు ఎన్నో రకాలుగా స్ఫూర్తి. అలాగే వాసంతి మేడమ్ అనే ఆవిడ ఒక మాట చెప్పారు. అది నా మనసులో బలంగా ముద్రించుకుపోయింది. అదేంటంటే... శ్రీమాత, గోమాత, భూమాత! ఈ మూడింటితో వ్యవసాయాన్ని సేంద్రియ పద్ధతిలో చేయగలిగితే ఆ శక్తిని ఎవరూ ఆపలేరు. దీనర్థం ఏంటంటే... ఆడ మనిషి పూనుకుని గోఆధారిత వ్యవసాయం చేస్తే ఏ శక్తీ వారిని ఆపలేదని! నిజంగానే అందులో లభించే సంతృప్తి ఎన్ని కోట్లు సంపాదించినా రాదు అనేది ప్రాక్టికల్‌గా తెలుస్తోంది నాకు. మన శక్తి, జ్ఞానాల్ని నలుగురికీ పంచేలా చేస్తే మనం రేపు వెళ్లిపోయాక బ్లిస్‌ఫుల్ (పరమానందం)గా ఉంటుంది. అందుకే నేను ఏ పనిచేసినా 'బ్లిస్' పేరు పెట్టుకుంటాను."

మునగాకు సర్వరోగనివారిణి. 300 వందల వ్యాధులను అరికట్టగలిగే నిధి. ఆర్థరైటిస్, క్యాన్సర్, హార్ట్, థైరాయిడ్ ప్రాబ్లమ్స్ .. ఇలా ఎన్నింటికో పనిచేస్తుంది. మా ఉత్పత్తులను ఆయా శరీరతత్వాలను బట్టి ఎంత వాడాలనే విషయం చెప్పడం కోసం న్యూట్రిషనిస్టుల బృందం సర్వీసులు అందిస్తోంది. మా క్లయింట్లకు ఈ సర్వీసులు ఉచితం! మా ఉత్పత్తులు బ్లిస్‌గ్రీన్ ఫామ్స్ వెబ్‌సైట్‌తో పాటు అమెజాన్‌లోనూ లభిస్తున్నాయి.



• కిరణ్మయి
ఫోటోలు: అశోకుడు

నగధగ

పెద్దగా.. ముద్దుగా..

అలంకరణ విషయంలో కొన్నిసార్లు నియమాల్ని ఉల్లంఘించాల్సి వస్తుంది. హెవీగా కనిపించే ఇయర్ రింగ్స్ విషయంలోనైతే అసలు రాజీ పడలేం! ముచ్చటపడి కొనుక్కున్న జూకాలు, లోలాకులు, బుట్టలు, కుందన్ కమ్మలను ఎప్పుడెప్పుడు ధరించాలా? అని ఆలోచిస్తూ కూర్చోకుండా ఈ జ్యూవెలరీ టిప్స్ ఫాలో అయిపోండి!





- పెద్ద అంచున్న జరీ చీరలకు కుందన్‌లు బాగుంటాయి. 30 - 40 గ్రాముల్లో తయారైన కుందన్ సెట్‌లను ఎంచుకోవాలి. వీలైతే అన్ని చీరలకు మ్యాచ్ అయ్యేలా తెలుపు, ఎరుపు, ఆకుపచ్చ రాళ్లు పొదిగిన సెట్స్ ఎంచుకోవాలి.
- కొన్ని సార్లు వెండి జరీ మీదకు మనసు మళ్లుతుంది. ఇలాంటప్పుడు బంగారానికి బదులుగా వెండి ఇయర్ రింగ్స్ ధరించాలి.
- తెలుపు, వెండి జరీ చీరల మీదకు ప్లాటినం, వెండి నగలు బాగుంటాయి.
- వజ్రాలు పొదిగిన ప్లాటినం ఇయర్ రింగ్స్ మోడర్న్ గౌన్లు, ఫ్రాక్‌ల మీదకు చక్కగా నప్పుతాయి.
- ధరించే బ్లౌజ్ నెక్‌లైన్‌ను బట్టి పెద్ద, చిన్న చెవి రింగులు ధరించాలి. పెద్ద నెక్ ఉండే బ్లౌజులకు మ్యాచ్ అవటం కోసం షాండ్లియర్ ఇయర్ రింగ్స్ ఎంచుకోవాలి. ఇలాంటి ఇయర్ రింగ్స్ ధరించినప్పుడు నెక్లెస్ మానేయాలి.
- టియర్ డ్రాప్, డ్యాంగిల్ ఇయర్ రింగ్స్, డ్రాప్ డ్యాంగిల్స్ ఫ్యాన్సీ డ్రస్‌ల మీదకు బాగుంటాయి. కిందకి వేలాడే డ్రాప్స్ జాతి రాళ్లతో పొదిగినవైతే ధరించిన దుస్తులకు మ్యాచ్ అయ్యేలా చూసుకోవాలి.
- టెంపుల్ జ్యూవెలరీ కొనాలనుకుంటే పనితనానికే ప్రాధాన్యం ఇవ్వాలి. మేకింగ్ చార్జీలు ఎక్కువైనా ప్రత్యేకంగా కనిపించే వాటినే ఎంచుకోవాలి.
- భారీ ఇయర్ రింగ్స్ కొనేటప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలి. వీటి ఎంపికలో ఇతరుల్ని అనుకరించటం తగదు. శరీర ఛాయ, డ్రస్సింగ్ స్టయిల్, పాల్గొనే వేడుకలు... ఈ అంశాలన్నీ దృష్టిలో పెట్టుకుని అందుకు తగిన వాటినే ఎంచుకోవాలి.
- ఒకరికి నప్పినవి మరొకరికి ఎబ్బెట్టుగా అనిపించవచ్చు. కాబట్టి ఇయర్ రింగ్స్ రెండు చెవులకూ పెట్టుకుని చూసి సంతృప్తి కలిగిన తర్వాతే తీసుకోవాలి.
- బుట్ట కమ్మలు సంప్రదాయ దుస్తులకు నప్పుతాయి. డ్రాప్‌లెట్స్ వేలాడుతూ ఉండే బుట్ట కమ్మలైతే జాతి రాళ్లతో పొదిగిన వాటిని ఎంచుకోవాలి.
- రాళ్ల నగల విషయంలో తరుగు, మేకింగ్ ఛార్జీలు ఎక్కువే! కాబట్టి మొత్తం బరువుకు 10 శాతం అదనంగా జోడిస్తారని గుర్తుంచుకోండి.
- కమ్మలకు వెనక ఉండే సీల విషయంలో జాగ్రత్త తీసుకోవాలి. స్క్రూ లేదా సీల.. ఈ రెండిట్లో మీ అనుకూలతను బట్టి అవసరమైనదాన్ని ఎంచుకోవాలి. గుచ్చుకుని ఇబ్బంది పెట్టకుండా ఉండాలంటే వెనక సీల ఉండే కమ్మలనే ఎంచుకోవాలి.



మంజులా రావు,
మంజుల జ్యూవెలర్స్,
9550545432

బ్యూటీ

పసిడి మేని ఛాయకు

- స్నానం దగ్గర తీసుకునే జాగ్రత్తలు పిల్లల మేని ఛాయ మెరిసిపోయేందుకు దోహదం చేస్తాయి. స్నానానికి ముందు నువ్వుల నూనెతో మర్దన చేయడం, నలుగు పెట్టి స్నానం చేయించడం వల్ల చర్మ కాంతి రెట్టింపు అవుతుంది. మర్దన చేయడం చిన్నారుల శారీరక ఎదుగుదలకూ దోహదం చేస్తుంది.
- తేనె తీసుకోవడం కూడా మేని ఛాయకు మేలు చేస్తుంది. తేనెలో ఉండే విటమిన్-బి చర్మం రంగును మెరిపించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది.
- కొబ్బరి నీటితో ముఖం, శరీరాన్ని మర్దన చేయడం వల్ల మంచి రంగు వస్తుంది.
- పళ్లు తింటే ఆరోగ్యానికే కాదు అందానికీ మంచిది. కాస్త పెద్దపిల్లల్లో చర్మం పాలరంగు సంతరించుకోవాలంటే బొప్పాయి, అనాస పళ్లు పిల్లలకు తినిపిస్తుండాలి.
- టీనేజ్‌లోకి వచ్చిన పిల్లలకు చర్మ సంబంధమైన సమస్యలు పెరుగుతుంటాయి. హార్మోన్లు ఎక్కువగా ఉత్పత్తి కావడమే ఇందుకు కారణం. పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల ఈ సమస్యను అధిగమించవచ్చు.



ఫిట్‌మంత్ర

జిమ్‌కు వెళ్తున్నారా!

ఒకప్పుడు కేవలం బాడీ బిల్డింగ్‌పై దృష్టి ఉన్నవాళ్లు మాత్రమే జిమ్‌కు వెళ్లేవాళ్లు. తర్వాతి కాలంలో బరువు తగ్గడం కోసం వర్కవుట్లు చేయడం మొదలైంది. ఇప్పుడు కాలేజ్ ఏజ్ వచ్చిన కుర్రాళ్లు చాలా మంది జిమ్‌కు సై అంటున్నారు. మెరుగైన శరీరాకృతి కోసం ఫుల్‌గా వర్కవుట్లు చేస్తున్నారు.

ఆరోగ్యంపై అవగాహన పెరగడం కూడా యువతను జిమ్‌వైపు నడిపిస్తోంది. బాడీఫిట్‌గా ఉంచడంతో పాటు జిమ్‌కు వెళ్లేవాళ్లు మానసికంగా కూడా ఫిట్‌గా ఉంటున్నారని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయి. అయితే జిమ్‌కు వారం రోజులు వెళ్లినంత మాత్రాన తీరైన ఆకృతి రాదు. ఓపికగా వర్కవుట్స్ చేస్తుండాలి. అయితే చాలామంది జిమ్‌కు వెళ్లే తొలిరోజుల్లో ఉత్సాహంగా బయల్దేరుతారు. ఓ పదిరోజులు పోగానే డుమ్మాలు కొడుతుంటారు. ఇలాంటి వారు ఎన్ని నెలలు జిమ్‌కు వెళ్లినా ఫలితం అంతగా కనిపించదు. ఆరునెలల పాటు రెగ్యులర్‌గా వెళ్తేగాని బాడీ ఫిట్‌గా మారదని చెబుతున్నారు జిమ్ ట్రైనర్లు.

డైట్ కంట్రోల్..

ఎక్సర్‌సైజ్ పూర్తయ్యాక ఒక్కసారి నిస్సత్తువగా అనిపిస్తుంది. అందుకు కారణం వర్కవుట్స్ తర్వాత శరీరం కెలోరీలతో పాటు కొన్ని బలవర్థకమైన పోషకాలను కోల్పోతుంది. అందుకే వ్యాయామం అయిపోయిన తర్వాత బాగా ఆకలిగా అనిపిస్తుంది. ఆకలిగా ఉందని మళ్లీ రుచికరమైన భోజనంతో పొట్టంతా నింపేస్తే..! బరువు తగ్గకపోగా పెరుగుతాం. జిమ్‌కు వెళ్లడం మొదలుపెట్టాక ప్రొటీన్స్ ఎక్కువగా ఉండే డైట్ ఫాలో అవ్వాలి. ప్రొటీన్ షేక్స్ ఎక్కువగా తీసుకోవాలి. ఇది సాధ్యం కానప్పుడు జిమ్ నుంచి వచ్చిన తర్వాత ఉడికించిన ఓట్స్, ఎండు ద్రాక్ష, జీడిపప్పు, బాదాం పప్పు కలిపి తినాలి. ఒక అరటి పండు, ఒక గ్లాస్ పాలు తీసుకున్నా తక్షణ శక్తి పొందవచ్చు. ఉడికించిన గుడ్డును, పొట్టు తీయని తృణ ధాన్యాలతో కలిపి తినడం వల్ల రోజంతటికీ కావాల్సినంత మాంసకృత్తులు అందుతాయి. ఉడికించిన చిలకడదుంపలు రెండు తిన్నా.. రెడిమేడ్ ఎనర్జీ వచ్చేస్తుంది. మరెందుకాలస్యం ఈ టిప్స్ ఫాలో అవుతూ జిమ్‌కు వెళ్లిపోండి.



ఆన్‌లైన్ ఆరోగ్య వేదిక

అల్లం రసం, తేనె కలుపుకుని తాగితే దగ్గు తగ్గుతుంది. పరగడుపునే తులసి ఆకులు తినటం ఆరోగ్యకరం...ఇలాంటి ఆరోగ్య సూత్రాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూ ఉండటం మనం చూస్తూ ఉంటాం. అయితే వీటిలో దేన్ని పాటించాలో, ఏ చిట్కా ఫలితాన్నిస్తుందో అర్థం కాక అయోమయంలో పడిపోతూ ఉంటాం. ఇలాంటి సంశయాలకు చెల్లు చీటీ రాయాలనుకున్న కొందరు కేరళ వైద్యులు అందు కోసం ఏకంగా ఓ ఫేస్‌బుక్ పేజీనే క్రియేట్ చేసేశారు. .'ఇన్‌ఫో క్లినిక్' ఫేస్‌బుక్ పేజీతో ప్రజల ఆరోగ్య సందేహాలను నివృత్తి చేస్తున్న కేరళ యువ వైద్యుల వివరాల్లోకి వెళ్తే..



కేరళలో వర్షాకాలం వచ్చిందంటే లెక్కలేనన్ని నీటి సంబంధ వ్యాధులు విజృంభించేస్తాయి. వాటిలో ఒకటి డెంగ్యూ. ఈ వ్యాధికి కేరళ ప్రజలు ఓ వంటింటి చిట్కాను ప్రయోగిస్తూ ఉంటారు. బొప్పాయి ఆకుల రసం తాగటం ద్వారా ...

వినూత్నం



సమస్యల్లేని స్టే!

ట్రావెల్ టిప్స్



లైఫ్

వాతావరణం ఆహ్లాదంగా ఉండే ఈ సమయంలో టూర్ ప్లాన్ చేసుకుంటే బిజీ లైఫ్ నుంచి మంచి రిలీఫ్ దొరుకుతుంది. ఈ సమయంలో ఎయిర్‌లైన్స్, హోటల్స్ మంచి డిస్కౌంటును అందిస్తుంటాయి. ఈ నెలలో టూర్ ప్లాన్ చేసుకుంటే కనుక ఈ ప్రదేశాలను ఎంపిక చేసుకోవచ్చు.

ఆగస్టులో ఆహ్లాదంగా...!

ట్రావెల్ గైడ్

ఖజురహో

మధ్యప్రదేశ్‌లోని ఖజురహో సందర్శించడానికి ఈ నెల అనువైనది. వారసత్వ సంపదను చూడాలనుకునే వారికి బెస్ట్ ఆప్షన్. ఇక్కడి నిర్మాణాలు, శిల్ప సౌందర్యం మంత్రముగ్ధుల్ని చేస్తాయి. శృంగార శిల్పకళా వైభవాన్ని ఇక్కడ చూడొచ్చు.

చూడాల్సిన ప్రదేశాలు : దేవి జగదాంబ టెంపుల్, మహా ...

మాండూ

వర్షాలు పడే సమయంలో ఏ ప్రాంతాలు సందర్శనకు అనువుగా ఉంటాయో చెక్ చేస్తే అందులో మొదటి స్థానంలో ఉంటుందీ మాండూ. మధ్యప్రదేశ్‌లోని ఈ ప్రాంతంలో ఆఫ్ఘన్ శైలి నిర్మాణాలు, చారిత్రక ప్రదేశాలు ఆకట్టుకుంటాయి. ఇంటి అలంకరణ వస్తువులు, టెక్స్‌టైల్స్, ఫ్యాబ్రిక్ కొనవచ్చు.



చిరపుంజి



బికనీర్



ఉదయపూర్

లాహౌల్-స్పితి

లైఫ్ లెసన్

నీ దేహమే ఒక ఆయుధం అని నిరూపించాడు బ్రూస్‌లీ. బ్రూస్‌లీ బతికింది 32 ఏళ్లే! కానీ, మార్షల్ ఆర్ట్స్ వీరుడిలానే కాదు.. ఓ తత్వవేత్తలా బతికాడు. అన్నట్టు.. వచన కవితలూ రాశాడు.

శిల లోపల వెన్న ఉంటుందంటే నమ్మలేం. బ్రూస్‌లీలో ఉన్నదదే. లీ పుట్టింది 1940లో అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో. తండ్రి హాంగ్‌కాంగ్ నివాసస్థుడు. తల్లి జర్మన్ సంతతి మహిళ. బ్రూస్‌లీ పుట్టినప్పుడు వృషణాలలో ఒకటి అపసవ్యంగా ఉంది. పైగా ఆరోగ్యం ఎప్పుడూ బాగుండేది కాదు. ఎప్పుడూ ఒక జ్వరంతోనో, జబ్బుతోనో బాధపడుతూ ఉండేవాడు.

బ్రూస్‌లీకి తల్లి.. గ్రేసీ పెట్టిన అసలు పేరు... లీ జున్ ఫాన్. చైనా భాషలో దీని అర్థం ఆడపిల్ల అని. అమ్మాయిలకు మాదిరి లీకి చెవులు కుట్టించింది. ఆడవేషం వేసి పెంచింది. అసలు బ్రూస్‌లీ ...

గెలిచామా.. ఓడామా.. కాదు!

పోరాటమే ప్రధానం!!







• అక్కిరాజు రాఘవేంద్ర

వైభవంగా రామ్మోహన్‌రావు కుమార్తె వివాహం



తెలంగాణ రాష్ట్ర ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పుస్కూర్ రామ్‌మోహన్‌రావు, రేణుక దంపతుల కుమార్తె దేదీప్య వివాహం విష్ణుచరణ్‌తో బుధవారం గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ సెంటర్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మహారాష్ట్ర గవర్నర్ సి.హెచ్.విద్యాసాగర్‌రావు, రాష్ట్ర మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్వర్‌రెడ్డి, తలసాని శ్రీనివాస యాదవ్, ఇంద్రకిరణ్‌రెడ్డి, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, కె.కేశవరావు, జి.వివేక్, వినోద్, ఎర్రబల్లి దయాకర్‌రావు, యాదవరెడ్డి, సినీ ప్రముఖులు కృష్ణ, సురేశ్‌బాబు, సుధాకరరెడ్డి, నితిన్, అల్లు అరవింద్, శ్యామ్‌ప్రసాదరెడ్డి, కె.మురళీమోహనరావు, బీవీఎస్ఎన్ ప్రసాద్, సి.కల్యాణ్, ఆర్.నారాయణమూర్తి, వి.వి. వినాయక్, జెమిని కిరణ్ తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.



వామ్మో.. అలా ఉంటే సైకో అవుతారు

- రకుల్ ప్రీత్‌సింగ్



"సినిమా పూర్తయిన తర్వాత వీలైనంత త్వరగా ఆ పాత్ర నుంచి బయటకు వచ్చేయాలి. రాలేని పక్షంలో ఎవరైనా సైకోలుగా తయారవుతారు" అని అంటున్నారు రకుల్‌ప్రీత్‌సింగ్. ఆమె నటించిన 'జయ జానకి నాయక' ఈ నెల 11న విడుదల కానుంది. బోయపాటి శ్రీను దర్శకత్వంలో బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా నటించిన చిత్రమిది. ఇందులో జానకి పాత్రలో నటించిన రకుల్ బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఆ విశేషాలను గురించి చెబుతూ "ఈ చిత్రంలో నేను రెండు ఛాయలున్న పాత్రలో నటించాను. బబ్లీ కాలేజ్ గోయింగ్ గర్ల్‌గా కాసేపు కనిపిస్తాను. డిప్రెషన్‌కి గురయిన అమ్మాయిగానూ నటించాను. కథానుగుణంగా బోయ...

48 కట్స్!



డైలీ సుడోకు - 142

		8				7	6	
							5	
1	5		9					
3	6	7	4					8
		1	3			6	4	
5					8	2	6	7
					1		8	3
	7							
	2	3				8		

ఎలా పూరించాలి?

నిన్నటి సుడోకు- 141 సమాధానం

ఏకాగ్రత

నివేదన




క్విక్ డిష్

జీరా ఆలూ.. ఎంతో హాయి!




నయా హవా

మెరిసే పెదాలతో మురిసెనే!



తెలుసా!

బోట్ ఘర్‌లో డాక్ ఘర్



IN CINEMAS TOMORROW












అల్లు అర్జున్

సెట్స్‌పై
నా పేరు సూర్య

అల్లు అర్జున్ కథానాయకుడిగా రూపొందుతోన్న ‘నా పేరు సూర్య.. నా ఇల్లు ఇండియా’ చిత్రం రెగ్యులర్ షూటింగ్ బుధవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ‘కిక్’, ‘టెంపర్’, ‘రేసుగుర్రం’ వంటి హిట్ సినిమాల కథకుడు వక్కంతం వంశీ దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని రామలక్ష్మీ సినీ క్రియేషన్స్ పతాకంపై లగడపాటి శిరీషా శ్రీధర్ నిర్మిస్తున్నారు. నాగబాబు సమర్పిస్తుండగా, బన్నీ వాసు సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అను ఇమ్మ్యాన్యుయేల్ నాయిక. సీనియర్ అర్జున్ కీలక పాత్రలో, శరత్‌కుమార్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. బాలీవుడ్‌లో పేరు పొందిన సంగీత దర్శక ద్వయం విశాల్-శేఖర్ ఈ చిత్రానికి పని చేస్తున్నారు. 2018 ఏప్రిల్ 27న చిత్రాన్ని విడుదల చేస్తామని నిర్మాత లగడపాటి శ్రీధర్ తెలిపారు. “వరుస బ్లాక్‌బస్టర్స్ అందుకొని టాప్ ఫామ్‌లో ఉన్న అల్లు అర్జున్ మా బేనర్‌లో నటిస్తున్నందుకు ఆనందంగా ఉంది. బన్ని ఎనర్జీకి తగ్గట్లుగా చేసిన ఈ కథలో కమర్షియల్ అంశాలన్నీ ఉంటాయి. భారతదేశం గర్వించదగ్గ నటీనటులు, టెక్నీషియన్ల బృందంతో గ్రాండియర్‌గా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాం” అని ఆయన చెప్పారు. రామ్-లక్ష్మణ్ ఫైట్ మాస్టర్లుగా పనిచేస్తున్న ఈ చిత్రానికి పాటలు: రామజోగయ్య శాస్త్రి, ఛాయాగ్రహణం: రాజీవ్ రవి, కూర్పు: కోటగిరి వెంకటేశ్వరరావు, ప్రొడక్షన్ డిజైనర్: రాజీవన్.


సురేశ్ బాబు, అనూప్, పరుచూరి వెంకటేశ్వరరావు, తేజ, కాజల్, రానా, కేథరిన్

ఎన్టీఆర్ నాకు దేవుడు
- రానా

“నందమూరి తారకరామారావుగారు నాకు సినిమాల పరంగా, వ్యక్తిగతంగా దేవుడులాంటివారు. ఆయన ఫిలాసఫీతో పాటు, ఎంజీఆర్‌గారి ఫిలాసఫీ కూడా జోగేంద్ర పాత్రలో ఉంటుంది. అందుకే ‘నేనే రాజు నేను మంత్రి’ సినిమా చేశా. ఎమోషనల్‌గా కనెక్ట్ అయిన చిత్రమిది. చాలా బాగా వచ్చింది. గర్వంగా ఉన్నా. జోగేంద్ర పాత్రను మా తాత చూడలేకపోయారనే లోటు ఉంది. ఆయనతో సినిమా చేయలేకపోయాననే బాధ కూడా నాలో ఉంది (గద్గద స్వరంతో). మా నాన్నతో తొలిసారి చేసిన చిత్రమిది. మా నాన్నగారు మంచి నిర్మాత. సినిమా మీద తేజగారికున్న అవగాహన చాలా ఎక్కువ. హీరో వెంకటేశ్‌గారి అభిమానులు నాకు తోడున్నారన్న ధైర్యంతోనే నేను ఇక్కడుండి పర భాషా చిత్రాలూ చేస్తున్నా. వాళ్లు ఇదే సపోర్ట్‌ని కొనసాగిస్తే హాలీవుడ్ సినిమా కూడా చేస్తాను” అని రానా అన్నారు. ఆయన హీరోగా సురేశ్ ప్రొడక్షన్స్, బ్లూ ప్లానెట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం ‘నేనే రాజు నేనే మంత్రి’. డా.డి.రామానాయుడు సమర్పణలో తేజ దర్శకత్వం వహించారు. అనూప్ రూబెన్స్ సంగీతాన్ని అందించారు. డి. సురేశ్‌బాబు, ఎం.వి.కిరణ్ రెడ్డి, భరత్ చౌదరి నిర్మాతలు. వివేక్ కూచిభొట్ల, అభిరామ్ దగ్గుబాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు. కాజల్ అగర్వాల్, కేథరిన్ ట్రెసా నాయికలు. నవదీప్ కీలక పాత్రధారి. ఈ నెల 11న విడుదల కానున్న ఈ చిత్రానికి సంబంధించి ‘జోగేంద్ర యువగర్జన’ కార్యక్రమం హైదరాబాద్‌లో బుధవారం సాయంత్రం జరిగింది. రానా కథ వినగానే ఒప్పుకున్నారని, హిట్ అవుతుందని తేజ చెప్పారు. నిర్మాతలు మాట్లాడుతూ “కేరక్టరైజేషన్ ఓరియంటడ్ పొలిటికల్ డ్రామా ఇది. హిట్ సినిమా తీశామనే ఆనందంతో ఉన్నాం. ఈ నెల 11న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం” అని చెప్పారు. సినిమా తప్పకుండా ప్రేక్షకాదరణ పొందుతుందని యూనిట్ సభ్యులు నవదీప్, కాజల్, కేథరిన్, పరుచూరి బ్రదర్స్, తనికెళ్ళభరణి, జయప్రకాశ్ రెడ్డి, అనూప్ రూబెన్స్, లక్ష్మీభూపాల్, సురేంద్ర కృష్ణ, వెంకట్, శివాజీరాజా తదితరులు పేర్కొన్నారు.

నిర్మాతల విభాగం అధ్యక్షునిగా వల్లూరిపల్లి రమేశ్



మహర్షి సినిమా పతాకంపై ‘అశోక్’, ‘ఔను వాళ్లిద్దరూ ఇష్టపడ్డారు’, ‘కబడ్డీ కబడ్డీ’, ‘గోపి గోపిక గోదావరి’ వంటి చిత్రాలను నిర్మించిన వల్లూరిపల్లి రమేశ్ తెలుగు చలనచిత్ర వాణిజ్యమండలి నిర్మాతల విభాగం అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా బోడపాటి మురళి, రాజేశ్వరి, ఉపాధ్యక్షులుగా పద్మిని, బాబ్జి ఎంపికయ్యారు. వల్లూరిపల్లి ఎన్నిక పట్ల వాణిజ్యమండలి అధ్యక్షుడు జెమిని కిరణ్, సి.కల్యాణ్ పలువురు ప్రముఖులు రమేశ్‌ను అభినందించారు.

తెలుగులో ‘కలి’

‘ఓకే బంగారం’తో మమ్ముట్టి తనయుడు దుల్కర్ సల్మాన్, ‘ఫిదా’తో సాయిపల్లవి తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. వీరిద్దరి కాంబినేషన్‌లో తెరకెక్కి మలయాళంలో విజయవంతమైన ‘కలి’ చిత్రం తెలుగులోకి అనువాదమవుతోంది. సమీర్ తాహిర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం హక్కుల్ని సీడెడ్ డిస్ట్రిబ్యూటర్ డి.వి.కృష్ణస్వామి దక్కించుకున్నారు. “ప్రేమకథకు యాక్షన్ అంశాల్ని జోడించి రూపొందించిన చిత్రమిది. ప్రస్తుతం డబ్బింగ్, మిక్సింగ్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. గోపీసుందర్ పాటలు ఆకట్టుకుంటాయి. ఈ నెల రెండోవారంలో టైటిల్ లోగోను విడుదల చేసి, సెప్టెంబర్‌లో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం” అని నిర్మాత తెలిపారు.


దుల్కర్ సల్మాన్, సాయిపల్లవి

గేదె చనిపోతే బ్రేకింగ్ న్యూస్ అవదా?
- నరసింహ నంది



ఇదివరకు ‘1940లో ఒక గ్రామం’, ‘కమలతో నా ప్రయాణం’, ‘లజ్జ’ వంటి భిన్న కథాంశాల చిత్రాలు రూపొందించిన దర్శకుడు నరసింహ నంది.. తాజాగా ‘బుడ్డారెడ్డిపల్లి బ్రేకింగ్ న్యూస్’ అనే చిత్రాన్ని రూపొందించారు. లక్ష్మీనరసింహ సినిమా పతాకంపై ఆయన మిత్రులు నిర్మించిన ఈ చిత్రం శుక్రవారం విడుదలవుతోంది. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ “ఇది ఓ గ్రామంలో జరిగే కథ. ఒక కుటుంబాన్ని పోషించే గేదె చనిపోతే, ఆ కుటుంబానికి ఎలాంటి సమస్యలు వచ్చాయనేది ప్రధానాంశం. ఇరానీ చిత్రం ‘ద కౌ’ ప్రేరణతో ఈ సినిమా తీశాను. నేను కళ్లారా చూసిన ఒక యాక్సిడెంట్ కూడా ఈ సినిమాకు ప్రేరణే. నలుగురు కుర్రాళ్లు కారుని నిర్లక్ష్యంగా నడుపుతూ ఓ గేదెను ఢీకొడితే, అది చనిపోయింది. ఆ గేదె యజమాని వచ్చి బాధపడుతూ ఉంటే పోలీస్ కేస్ పెట్టమని చెప్పాను. ‘కొడుకులా తమ కుటుంబాన్ని పోషిస్తోన్న గేదె చనిపోతే ఆ రైతు పరిస్థితి ఏమిటి?’ అనే ఆలోచనలోంచి వచ్చిందే ఈ కథ. గేదె చనిపోయిన ఉదంతం బ్రేకింగ్ న్యూస్ ఎలా అయ్యిందో చూపించాను. మొత్తం సినిమాని బుడ్డారెడ్డిపల్లి అనే గ్రామంలో చిత్రీకరించాం. టైటిల్ కూడా డిఫరెంట్‌గా ఉంటుందనే ఉద్దేశంతో ‘బుడ్డారెడ్డిపల్లి బ్రేకింగ్ న్యూస్’ అని పెట్టాం. లాయర్ కేరక్టర్‌కు ఓ లవ్ స్టోరీ పెట్టాను. మీడియాకూ కథలో భాగం ఉంది” అని వివరించారు.

నవ్వించే దెయ్యం


రచన

శ్రీనాథ్ మాగంటి హీరోగా వి.రవివర్మ దర్శకత్వంలో ఎస్.సరిత నిర్మిస్తోన్న చిత్రం ‘ఇదేం దెయ్యం’. సాక్షి కక్కర్, రచన స్మిత్, రుచిపాండే నాయికలు. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొస్తుందీ సినిమా. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో దర్శకుడు మాట్లాడుతూ “హారర్ కామెడీ కథాంశంతో తెరకెక్కిన చిత్రమిది. ఇందులో దెయ్యాలు భయపెడుతూనే నవ్విస్తాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ 100కు పైగా థియేటర్‌లలో సినిమాను విడుదల చేస్తున్నాం” అని అన్నారు.



చైనా ఎలుకలు.. అమెరికాలో బోన్‌లెస్ చికెన్!

అమెరికాలో ఏటా 4.53 లక్షల కిలోల విక్రయం!



వాషింగ్టన్, ఆగస్టు 2: కప్ప, ఎలుక, పాము.. మాంసమేదైనా చైనీయుల్లో చాలామంది లొట్టలేసుకుంటూ తినేస్తారు. అమెరికన్లూ అలాగే తింటారనుకున్నారో ఏమో... కంటెయినర్ల కొద్దీ ఎలుక మాంసాన్ని అగ్రరాజ్యానికి ఎగుమతి చేస్తున్నారు. ఆ మాంసాన్ని అమెరికా కంపెనీలు ప్రాసెస్ చేసి.. 'బోన్‌లెస్ చికెన్ వింగ్స్' పేరుతో రెస్టారెంట్లకు విక్రయిస్తున్నాయి. అవి వాటిని అదే పేరుతో వినియోగదారులకు వండి వడ్డిస్తున్నాయి. శాన్‌ఫ్రాన్సిస్కో పోర్టులోకి వచ్చిన ఓ కంటెయినర్‌ను అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్(ఎఫ్‌డీఏ) పరిశీలించగా దిగ్భ్రాంతికరమైన ఈ విషయం బయటపడింది. ఏటా అక్షరాలా నాలుగున్నర లక్షల కిలోల ఎలుక మాంసాన్ని విక్రయిస్తున్నారని ఎఫ్‌డీఏ ఆందోళన వ్యక్తం చేసింది. ఎక్కడ పడితే అక్కడ 'బోన్‌లెస్ చికెన్ వింగ్స్' వంటకాలను తినవద్దని ఎఫ్‌డీఏ అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు.


భూగోళాన్ని కాపాడతారా?

నాసా 'ప్లానెటరీ ప్రొటెక్షన్ ఆఫీసర్' మీరే కావచ్చు

వాషింగ్టన్, ఆగస్టు 2: హాలీవుడ్ సైంటిఫిక్ ఫిక్షన్ సినిమాల్లో హీరోలాగా భూగోళాన్ని, మానవాళిని గ్రహాంతరవాసుల నుంచి రక్షించాలనే కోరిక.. అందుకు తగిన విస్తృతమైన ఇంజనీరింగ్ అనుభవం, కాళ్లకు చక్రాలు కట్టుకుని ప్రయాణాలు చేసే ఓపిక మీకున్నాయా? అయితే.. నాసా ప్రకటించిన 'ప్లానెటరీ ప్రొటెక్షన్ ఆఫీసర్' ఉద్యోగానికి మీరే అర్హులు. ఆ ఉద్యోగం కావాలంటే ఆగస్టు 14లోపు దరఖాస్తు చేసుకోవాలి. ఎంపికైతే.. ఏడాదికి రూ.80 లక్షల నుంచి రూ.1.20 కోట్ల దాకా జీతం ఇస్తారు. చేయాల్సిన పనేంటయ్యా అంటే.. గ్రహాంతరవాసుల దాడి నుంచి భూమిని కాపాడటమే. ఇందుకు సంబంధించి.. 'సేఫ్టీ మిషన్ అస్యూరెన్స్' అధికారులకు సలహాలు, సూచనలు ఇవ్వాలి.

సూర్యుడి మధ్య భాగానికి స్పీడెక్కువ!

- **ఉపరితలం కంటే నాలుగు రెట్లు వేగంగా భ్రమణం**



లాస్‌ఏంజెలిస్, ఆగస్టు 2: సూర్యుడి ఉపరితలం కంటేనూ మధ్యభాగం నాలుగు రెట్లు వేగంగా భ్రమణం చెందుతుందని శాస్త్రవేత్తలు తేల్చారు. ఇప్పటి వరకు సూర్యుడి ఉపరితలం, మధ్యభాగం రెండూ ఒకే వేగంతో భ్రమించేవని నమ్ముతూ వచ్చామని, అయితే, తాజా విషయం అంతా ఆశ్చర్యంగా ఉందని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా పరిశోధకులు తెలిపారు. దీంతో సూర్యుడు ఎలా ఏర్పడ్డాడో తెలుసుకోవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. సూర్యుడు ఏర్పడిన తర్వాత ఉపరితల వేగం తగ్గి ఉండవచ్చని భావిస్తున్నట్లు వెల్లడించారు. ఆ కారణంగానే సూర్యుడిపై మచ్చల(సన్‌స్పాట్)పైనా ప్రభావం పడి ఉండొచ్చన్నారు. సన్‌స్పాట్ చాలా పెద్దదిగా ఉంటుందని, ఒక్కో టి భూమి కంటే ఎక్కువ వ్యాసం కలిగి ఉంటుందన్నారు.

కర్ణాటక మంత్రిపై ఐటీ దాడులు

గుజరాత్ ఎమ్మెల్యేలున్న ఫామ్‌హౌస్‌లో సోదాలు

- **39 చోట్ల దాడులు... రూ.12 కోట్లు స్వాధీనం**
- **రాజ్యసభ సీటుకోసం ఇంతగా దిగజారాలా?**
- **భగ్గుమన్న కాంగ్రెస్ నేత అహ్మద్ పటేల్**

బెంగళూరు, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): గుజరాత్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు క్యాంప్ వేసిన కర్ణాటక విద్యుత్ మంత్రి డి.కె.శివకుమార్ ఫామ్‌హౌస్ మీద ఆదాయ పన్ను శాఖ బుధవారం దాడులు జరిపింది. బెంగళూరు శివారులోని ఫామ్‌హౌస్‌తో పాటు ఆయన నివాసం, బంధు మిత్రుల నివాసాలకు సంబంధించి మొత్తం 39 చోట్ల దాడులు జరిపి, దాదాపు రూ.12 కోట్ల నగదును, మూడు సూట్ కేసుల్లో రూ.వందల కోట్ల విలువైన ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 120 మంది ఐటీ అధికారులు దాడుల్లో పాల్గొంచుకున్నారు. దాడులు చేసిన సమయంలో రిసార్టులో గుజరాత్‌కు చెందిన 44 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. గుజరాత్ రాజ్యసభ ఎన్నికల తరుణంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా బీజేపీలోకి ఫిరాయిస్తుండటంతో వారందర్నీ తీసుకొచ్చి పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటకలో క్యాంపు నిర్వహిస్తున్నారు. మంత్రి శివకుమార్ క్యాంపు వ్యవహారాలు చూస్తున్నారు. ఐటీ దాడులపై కాంగ్రెస్ భగ్గుమంది. ఇది అధికార దుర్వినియోగమేనని వ్యాఖ్యానించింది. ఒక్క రాజ్యసభ సీటుకు అధికార పక్షం ఇంత ఘోరంగా దిగజారుతుందని ఊహించలేదని గుజరాత్ నుంచి రాజ్యసభకు పోటీ చేస్తున్న కాంగ్రెస్ ముఖ్యనేత అహ్మద్ పటేల్ వ్యాఖ్యానించారు. రిసార్ట్‌లో మంత్రి కార్యాలయానికి మాత్రమే వెళ్లామని, ఎమ్మెల్యేలు బస చేసిన గదుల వైపు వెళ్లలేదని ఐటీ అధికారులు వివరణ ఇచ్చారు. కేవలం మంత్రిని తీసుకొని నగరంలోని ఆయన ఇంటికి వెళ్లామని తెలిపారు. ఢిల్లీ, బెంగళూరు, హసన్‌లలోని ఇళ్లలో దొరికిన నోట్లను లెక్కించేందుకు ఏకంగా కౌంటింగ్ మెషీన్లను తీసుకువచ్చారు.



కర్ణాటక విద్యుత్ మంత్రి ఇంటిపై ఐటీ దాడుల్లో పట్టుబడిన నగదు

గుజరాత్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ తన ఎమ్మెల్యేలను కాపాడుకోవడానికి పెద్ద ఎత్తున డబ్బులు ఇచ్చిందన్న ఆరోపణల మీద కూడా ఐటీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. గతంలో ఒక రాజకీయ నాయకుడి ఇళ్ల మీద జరిపిన ఐటీ దాడుల్లో లభించిన డైరీ ఆధారంగా తాజా దాడులు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. గుజరాత్ ఎమ్మెల్యేలను భయపెట్టేందుకే బీజేపీ ఐటీ దాడులు జరిపించిందని కాంగ్రెస్ ఆరోపించింది. ఐటీ అధికారులు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మకాం వేసిన భవనం దగ్గరకు వచ్చినట్లుగా రుజువులు చూపిస్తూ ఆ పార్టీ వీడియో క్లిప్పింగ్‌ను విడుదల చేసింది. మంత్రి ఇంటిపై ఐటీ దాడుల సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు వచ్చి మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. శివకుమార్ ఆస్తులపై ఈడీ కూడా రంగంలోకి దిగనున్నట్లు సమాచారం. కేంద్ర ప్రభుత్వ వైఖరిని దేవెగౌడ, స్టాలిన్ కూడా తప్పుబట్టారు. రాజకీయంగా ఎదుర్కోలేక ఐటీ శాఖను అడ్డం పెట్టుకొని కుట్ర చేస్తున్నారని కర్ణాటక సీఎం సిద్దరామయ్య ట్వీట్ చేశారు.

లోక్‌సభలో వాకౌట్

కర్ణాటక మంత్రి ఇంటిపై ఐటీ దాడుల మీద కాంగ్రెస్ భగ్గుమంది. పార్లమెంటు ఉభయ సభల కార్యకలాపాలకు అంతరాయం కలిగింది. రాజ్యసభ నాలుగు సార్లు వాయిదా పడగా... లోకసభ నుంచి కాంగ్రెస్ వాకౌట్ చేసింది. తమ నేతలను లక్ష్యంగా చేసుకోవడానికి ప్రభుత్వం సీబీఐ, ఈడీ, ఐటీ విభాగాలను వాడుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యసభ ఎన్నికలకు, ఐటీ దాడులకు సంబంధం లేదని ఉభయ సభల్లోనూ మాట్లాడిన జైట్లీ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బస చేసిన రిసార్ట్‌లో ఎలాంటి తనిఖీలు జరగలేదని, రిసార్ట్‌లో ఉన్న మంత్రిని ప్రశ్నించడానికి తీసుకు వెళ్లారని తెలిపారు. అయినా.. ప్రతిపక్షం ఆందోళన కొనసాగించింది. గుజరాత్‌లో బీజేపీ ఎమ్మెల్యేకు రూ.15 కోట్ల చొప్పున ఆఫర్ చేస్తోందని, ముందు అక్కడ దాడులు జరపాలని కాంగ్రెస్ సభ్యులు గులాంనబీ ఆజాద్, ఆనంద్ శర్మ డిమాండ్ చేశారు.

పాపం.. చనుబాలు చాలక!

- **భారత్‌లో ఏటా లక్ష మంది శిశువుల మృతి**
- **యునిసెఫ్, డబ్ల్యూహెచ్‌వో నివేదిక వెల్లడి**



ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 2: తల్లి పాలు అమృత తుల్యం.. పోషకాహారం.. తొలి వ్యాక్సిన్! శిశువులకు వ్యాధి నిరోధక శక్తిని ఇచ్చి.. కాచి కాపాడేది స్తన్యమే. కానీ, చనుబాలు సరిపోక భారత్‌లో ఏటా లక్ష మంది పిల్లలు వివిధ వ్యాధుల బారినపడి చనిపోతున్నారని ఐక్యరాజ్య సమితి నివేదిక తాజా నివేదిక వెల్లడించింది. ఈ మరణాలు భారత ఆర్థిక రంగంపై రూ.9వేల కోట్ల మేర ప్రభావం చూపుతున్నాయట. యునిసెఫ్, డబ్ల్యూహెచ్‌వోలు గ్లోబల్ బ్రెస్ట్‌ఫీడింగ్ కలెక్టివ్‌తో కలిసి ఈ నివేదిక రూపొందించాయి. శిశువులకు త్వరగా ఆవు, గేదె పాలు పట్టడం ఆరోగ్య సమస్యలకు కారణమవుతుందని నెదర్లాండ్స్‌కు చెందిన ఒక అధ్యయన సంస్థ తేల్చింది.

స్మార్ట్ అండర్‌వేర్‌తో నడుమునొప్పి దూరం



వాషింగ్టన్, ఆగస్టు 2: నడుమునొప్పి నుంచి ఉపశమనం కలిగించేందుకు అమెరికాలోని వాండర్‌బిల్ట్ యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్తలు స్మార్ట్ అండర్‌వేర్‌ను రూపొందించారు. నైలాన్ కాన్వాస్, లైక్రా, పాలిస్టర్‌తో తయారైన ఈ అండర్‌వేర్.. ధృడమైన పట్టీలతో వెనుక భాగంలో ఛాతిని, తొడలను కలిపి ఉంచుతుంది. దీన్ని ధరించి బరువుల్ని ఎత్తినపుడు 15-45 శాతం నొప్పిని తగ్గిస్తుందట.

గర్ల్ ఫ్రెండ్ శవాన్ని ఫ్రిజ్‌లో దాచాడు!

న్యూఢిల్లీ, ఆగస్టు 2: ఓ వ్యక్తి తన గర్ల్ ఫ్రెండ్ శవాన్ని ఫ్రిజ్‌లో దాచాడు. మరో మహిళతో కులాసాగా గడుపుతున్నాడు. గర్ల్ ఫ్రెండ్ క్రెడిట్ కార్డులను ఈ మహిళను చూపించి వాడుకుంటున్నాడు. శవాన్ని దాచిన ఫ్రిజ్‌ను ఉంచాల్సిందిగా ఓ స్నేహితుడికి ఇవ్వడంతో ఈ దారుణం బయటపడింది. ఫ్రిజ్‌లోంచి దుర్వాసన వస్తుండటంతో అతడు పగులగొట్టి చూసి భయభ్రాంతులకు గురయ్యాడు. అమెరికాలోని ఒహైయో పోలీసులు నిందితులను అరెస్టు చేశారు.

రైల్లో సినిమాలు, టీవీ షోలు: కేంద్రం

న్యూఢిల్లీ, ఆగస్టు 2: ప్రయాణికుల స్మార్ట్‌ఫోన్ లేదా ల్యాప్‌టాప్‌లలో కోరుకున్న సినిమాలు, టీవీ షోలు, వినోద కార్యక్రమాలను లైవ్, ఆఫ్‌లైన్‌లో చూసేందుకు రైల్వే శాఖ ఏర్పాట్లు చేస్తోంది. దేశంలోని 1300 శతాబ్ది, రాజధాని, దురంతో రైళ్లలో తొలి దశలో 'కంటెంట్ ఆన్ డిమాండ్' పాలసీ కింద ఈ సౌకర్యాన్ని కల్పించబోతోంది. ఈ విషయాన్ని రైల్వే శాఖ సహాయ మంత్రి రాజెన్ గోహైన్ బుధవారం లోక్‌సభకు లిఖితపూర్వకంగా తెలియజేశారు.

ఐఆర్‌సీటీసీ తత్కాల్ కొట్టు... తర్వాత కట్టు!

న్యూఢిల్లీ, ఆగస్టు 2: అత్యవసరంగా ప్రయాణం చేయాలి! ఆన్‌లైన్‌లో 'తత్కాల్' టికెట్ బుక్ చేస్తున్నారు! వివరాలన్నీ ఇచ్చేశారు. 'పేమెంట్' దగ్గరికి వచ్చేసరికి సైట్ మొరాయించింది. విషయం మళ్లీ మొదటికొచ్చింది. ఈలోపే 'తత్కాల్' కోటా ముగిసింది. ఈ అనుభవం చాలామందికి ఎదురయ్యేదే! ఇకపై ఈ తిప్పలను తప్పించుకోవచ్చు. టికెట్‌ను ఆన్‌లైన్‌లో తక్షణం బుక్ చేసుకుని... డబ్బులను ఆ తర్వాత ఇంటివద్ద చెల్లించే (పేమెంట్ ఆన్ డెలీవరీ) వెసులుబాటు అందుబాటులోకి వచ్చింది. బుధవారం ఐఆర్‌సీటీసీ దీనిపై ఓ ప్రకటన చేసింది.

16 ఏళ్ల కుర్రాడికి ఉద్యోగం అబద్ధం

- **రికార్డులేవీ లేవన్న గూగుల్**

చండీగఢ్, ఆగస్టు 2: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న హర్షిత్ శర్మ(16) అనే కుర్రాడికి గూగుల్ ఉద్యోగం అంటూ చండీగఢ్ అధికారులు చేసిన ప్రకటన అబద్ధం అని తేలిపోయింది! దీనికి సంబంధించిన రికార్డులేవీ తమ వద్ద లేవని గూగుల్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. దీంతో ఈ వ్యవహారంపై ఆ రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించింది. చండీగఢ్‌లోని 'గవర్నమెంట్ మోడల్ సీనియర్ సెకండరీ స్కూల్‌లో చదువుతున్న హర్షిత్‌కు గూగుల్ ఉద్యోగం వచ్చిందంటూ విద్యా శాఖ అధికారులు చేసిన ప్రకటన తన దృష్టికి రాలేదని విద్యా శాఖ కార్యదర్శి తెలిపారు. ఉద్యోగం వచ్చినట్టుగా హర్షిత్ తనకు ఎలాంటి పత్రాన్నీ చూపలేదని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. హర్షిత్‌ను సంప్రదించేందుకు మీడియా ప్రయత్నించగా అతడు, అతడి తల్లిదండ్రులు అందుబాటులోకి రాలేదు. హర్షిత్ తాత మాత్రం మీడియాతో మాట్లాడారు. గూగుల్‌లో ఉద్యోగం వచ్చిందంటూ హర్షిత్ ఫోన్‌కు మెసేజ్ వచ్చిందని.. ఆ నంబర్‌కి తిరిగి ఫోన్ చేస్తే 'నాట్ రీచబుల్' వచ్చిందన్నారు. తమ కుటుంబాన్ని ఇబ్బంది పెట్టేందుకు ఎవరో కావాలనే ఇలా చేశారన్నారు. ఈ విషయం తెలియక హర్షిత్ స్కూల్లో తన స్నేహితులకు, టీచర్లకు చెప్పడంతో ఆ వార్త అలా వ్యాప్తి చెందిందని హర్షిత్ మేనమామ పేర్కొన్నారు.

డోక్లాం నుంచి తగ్గేది లేదు

- **400 మంది జవాన్లు అక్కడే: భారత్**
- **40 మందే మిగిలారన్న చైనా**
- **దుష్ప్రచారమన్న విదేశాంగ శాఖ**



న్యూఢిల్లీ/బీజింగ్, ఆగస్టు 2: సిక్కిం సరిహద్దులోని డోక్లాంలో మోహరించిన భారత బలగాలు ఏ పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గే పరిస్థితులు కనిపించకపోవడంతో చైనా మైండ్‌గేమ్‌కు దిగింది. భారత సేనలు అక్కడి నుంచి వైదొలగాలని అంటూనే.. అక్కడ ఎక్కువ మంది లేరని, జూన్‌లో 400 మంది జవాన్లు ఉండగా.. ఇప్పుడు వారి సంఖ్య 40కి తగ్గిపోయిందని, వారు, వారితో ఓ బుల్డోజర్ చైనా భూభాగంలో వంద మీటర్ల ముందుకు వచ్చారని బుధవారం చైనా విదేశాంగ శాఖ ఓ సుదీర్ఘ డాక్యుమెంట్ విడుదల చేసింది. దీనిని భారత విదేశాంగ వర్గాలు తోసిపుచ్చాయి. ఆ 400 మంది సైనికులు అంగుళం కూడా వెనక్కి కదల్లేదని, చైనా బలగాలు ముందుకు రాకుండా గోడలా అడ్డుకుంటున్నాయని తేల్చిచెప్పాయి. తన మాట చెల్లక చైనా దుష్ప్రచారం చేస్తోందని పేర్కొన్నాయి. డోక్లాం ఓ పక్క తన భూభాగమని చెబుతూనే.. దీనిపై భూటాన్‌తో తమకు వివాదం ఉందని, భారత్ మూడో పక్షమని, జోక్యం చేసుకునే హక్కు లేదని చైనా సదరు డాక్యుమెంట్‌లో తెలిపింది. భారత్, భూటాన్ మధ్య మిత్రభేదం కల్పించేలా వ్యవహరించింది. 'భూటాన్ రక్షణ సాకుతో చైనా భూభాగంలోకి భారత్ చొరబాటు చైనా ప్రాదేశిక సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించడమే గాకుండా.. భూటాన్ సార్వభౌమాధికారాన్ని, స్వాతంత్ర్యాన్ని కూడా సవాల్ చేయడమే' అని పేర్కొంది. అయితే సంక్షోభ పరిష్కారానికి భారత్, భూటాన్ కలిసి పనిచేస్తున్న విషయాన్ని అందులో ప్రస్తావించలేదు. భారత్ మాత్రం చైనా వాదనను కొట్టిపారేసింది. డోక్లాంలో చైనా దళాలు ఏకపక్షంగా రోడ్డు నిర్మాణం చేపడుతుంటే భూటాన్ సైనికులతో కలిసి భారత జవాన్లు అడ్డుకున్నారని, ఇరు వర్గాలూ సమన్వయంతో అక్కడ పనిచేస్తున్నాయని విదేశాంగ అధికారి ఒకరు తెలిపారు. అక్కడ రోడ్డు నిర్మాణం తమ వ్యూహాత్మక భద్రతపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని, ఏడు ఈశాన్య భారత రాష్ట్రాలతో భారత ప్రధాన భూభాగానికి ఇదే అనుసంధాన ప్రాంతమని చైనాకు స్పష్టం చేశామన్నారు. సంక్షోభానికి తెరపడాలంటే భారత్, చైనా బలగాలు రెండూ ఒకేదఫా వెనక్కి మళ్లాలని విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ గతంలోనే తెగేసిచెప్పారు. ఇందుకు అంగీకరించని చైనా.. భారత జవాన్లే వెళ్లిపోవాలంటూ రోజూ మీడియా ద్వారా హెచ్చరికలు జారీచేస్తోంది. ఇది జరిగేది కాదని భారత్ దీటుగా బదులిస్తోంది.

సంతోష్ మోహన్ దేవ్ కన్నుమూత



సిల్చార్(అసోం), ఆగస్టు 2: కాంగ్రెస్ దిగ్గజ నేత, కేంద్ర మాజీ మంత్రి సంతోష్ మోహన్ దేవ్(86) మరణించారు. సుదీర్ఘకాలం అస్వస్థతతో ఉన్న ఆయన బుధవారం ఉదయం ఒక ప్రైవేటు ఆస్పత్రిలో అంతిమశ్వాస విడిచారు. సంతోష్ మోహన్ దేవ్‌కు భార్య బితికా దేవ్(మాజీ ఎమ్మెల్యే), నలుగురు కుమార్తెలు న్నారు. మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీ ఏ తొలి సర్కారులో ఆయన భారీ పరిశ్రమలు, ప్రభుత్వరంగ సంస్థల శాఖ మం త్రిగా పనిచేశారు. 1980 నుంచి ఏడుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. వీటిలో సిల్చార్ నుంచి ఐదుసార్లు, త్రిపుర నుం చి రెండుసార్లు గెలిచారు. ఆయన కుమార్తె సుష్మితాదేవ్ ప్రస్తుతం సిల్చార్ నుంచి కాంగ్రెస్ ఎంపీగా ఉన్నారు. ఆయ న మృతి పట్ల ప్రధాని మోదీ, కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా, బెంగాల్ సీఎం మమత సంతాపం తెలిపారు.

మోస్తరుగా తాగేవారికి చిత్తవైకల్యం రాదు

లాస్‌ఏంజెలిస్, ఆగస్టు 2: నిత్యం ఓ మోస్తరుగా మద్యం సేవించే వృద్ధుల్లో చిత్తవైకల్యం వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయట. తాగని వారి కంటేనూ తాగే వారిలో 85 ఏళ్ల వరకు అభిజ్ఞా బలహీనత ఉండదట. మోస్తరుగా (రోజుకు ఒకటి లేదా రెండు పెగ్గులు) మద్యం సేవిస్తే మరణం సంభవించే ముప్పు తగ్గడమే కాకుండా ఆరోగ్యవంతంగా ఉంటారని అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా పరిశోధకులు తెలిపారు.

శరద్ యాదవ్ కొత్త పార్టీ?


- **బీజేపీతో నితీశ్ మిలాఖతే కారణం!**
- **యాదవ్ సన్నిహితుడి వెల్లడి**



పట్నా, ఆగస్టు 2: బిహార్ రాజకీయాల్లో కొత్తపార్టీ ఆవిర్భవించనుందా? జేడీ(యూ) అధ్యక్షుడు, రాష్ట్ర సీఎం నితీశ్ కుమార్ బీజేపీతో చేతులు కలిపి కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయడాన్ని జేడీ(యూ) సీనియర్ నేత శరద్ యాదవ్ జీర్ణించుకోలేక పోతున్నారా? అంటే.. ఔననే అంటున్నారు ఆయనకు ఆప్త మిత్రుడు, జేడీ(యూ) సీనియర్ నేత విజయ్ వర్మ! ఇటీవలి కాలంలో నితీశ్ వ్యవహార శైలితో శరద్ తీవ్రంగా మధన పడుతున్నారని, ముఖ్యంగా ఆర్జేడీ, కాంగ్రెస్, జేడీ(యూ) కూటమికి 2015 లో ప్రజలిచ్చిన తీర్పును కాలదోసి.. బీజేపీతో చేతులు కలపడంపై ఆవేదనగా ఉన్నారని వ ర్మ వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే కొత్త పార్టీ ఏర్పాటు దిశగా శరద్ అడుగులు వేస్తున్నట్టు చెప్పారు. కాగా, యాదవ్ కొత్త పార్టీ పెడతారనేది వదంతులేనని జేడీ(యూ) ప్రిన్సిపల్ జనరల్ సెక్రటరీ కేసీ త్యాగి కొట్టిపారేశారు.

నా గెలుపునకు మద్దతివ్వండి

ఉప రాష్ట్రపతి ఔన్నత్యాన్ని కాపాడతాను.. ఎంపీలకు వెంకయ్య లేఖ



న్యూఢిల్లీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): "రాజ్యాంగ సూత్రాలను కాపాడుతాను. స్వతంత్ర పోరాట ఆదర్శాలను కాపాడుతాను. జాతీయవిలువలకు కట్టుబడి ఉపరాష్ట్రపతి కార్యాలయ ఔన్నత్యాన్ని పెంపొందిస్తాను. న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, జాతి ఐక్యతకు పాటుపడుతాను." అంటూ ఎన్నికల్లో తనకు మద్దతివ్వాలని ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అ భ్యర్థి వెంకయ్యనాయుడు ఎంపీలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం అన్ని పార్టీల ఎంపీలకూ లేఖ రాశారు. 40ఏళ్లుగా ప్రజాసేవ చేస్తున్నానని తెలిపారు. రెండుసార్లు ఏపీ ఎమ్మెల్యేగా, 1998 నుంచి వరుసగా నాలుగుసార్లు రాజ్యసభకు ఎన్నికయ్యాయని గుర్తు చేశారు. కేంద్ర మంత్రిగా, బీజేపీ అధ్యక్షుడిగా దేశానికి సేవలందించానన్నారు. కేంద్ర మంత్రిగా అనేక పథకాలు, కార్యక్రమాలు రూపొందించడానికి చొరవ తీసుకోవడమే కాకుండా వాటిని సమర్థంగా అమలు చేయడానికి ప్రయత్నం చేశానని స్పష్టం చేశారు. నూతన, ఆధునిక భారత్ నిర్మాణానికి భవిష్యత్తులో పెద్దలసభ కీలక పాత్ర పోషించాలని అభిప్రాయపడ్డారు. ఈనెల 5న జరగబోయే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తనకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు.

రేప్ తర్వాత రోజు షూటింగ్‌కు ఎలా వెళ్లింది?

సినీ నటి భావన కేసులో కేరళ ఎమ్మెల్యే ప్రశ్న

తిరువనంతపురం, ఆగస్టు 2: 'అత్యాచారానికి గురైన మహిళ తర్వాత రోజు పనిలోకి ఎలా వెళ్లింది?' అని కేరళ శాసనసభ్యుడు పీసీ జార్జి ప్రశ్నించారు. మలయాళ సినీ నటి భావనపై అత్యాచారం కేసులో నటుడు దిలీప్‌ను వెనకేసుకొస్తున్న జార్జి బుధవారం విలేకరులతో మాట్లాడారు. 'పోలీసులు కోర్టులో చెప్పినట్లు ఆ నటిపై దారుణంగా అత్యాచారం జరిగి ఉంటే తర్వాత రోజు నటించడానికి ఎలా వెళ్లింది' అని అడిగారు. ఈ కేసులో జైలులో ఉన్న దిలీప్‌కు మద్దతు కోరుతూ.. అతను కుట్రకు బలయ్యాడని పేర్కొన్నారు. జార్జి వ్యాఖ్యలపై సినీ రంగ మహిళల సంఘం తీవ్రంగా స్పందించింది. ఆయనపై చర్య తీసుకోవాలని కేరళ స్పీకర్‌ను కోరాయి.

ఫైరైన కొత్త పెళ్లికూతురు

- **పెళ్లికొడుకు తలకి తుపాకీ గురి పెట్టి కాల్చింది**

సిగ్గులొలకాల్సిన కొత్త పెళ్లికూతురు భగ్గుమంది! ముద్దుముచ్చట్ల మాటేమో కానీ.. పెళ్లికొడుకు నోట మాట లేకుండా చేసింది! వివాహ బంధంతో వారిద్దరూ ఒకటై ఇంకా కొన్ని గంటలు కూడా కాలేదు. అప్పటికి వివాహ వేదిక అయిన ఒక మోటెల్‌లోనే ఉన్నారు. వధువు పాతికేళ్ల కేట్ ఎలిజిబెత్ ప్రిచర్డ్ పెళ్లి దుస్తుల్లో మెరిసిపోతోంది. అప్పుడే శ్రీవారైన అతగాడు భార్యను చూసి మురిసిపోతున్నాడు. ఇంతలో ఏమైందో ఏమో కొత్త జంట మధ్య గొడవ మొదలైంది. అంతే.. ప్రిచర్డ్ పిస్టల్ తీసి తీసి పెళ్లికొడుకు తలకు గురి పెట్టి ట్రిగ్గర్ నొక్కింది. ఆ పిస్టల్ లోడ్ చేసి లేకపోవడంతో ఒక రౌండ్ లోడ్ చేసి.. కాల్చింది. ఇంతలో పోలీసులు వచ్చి పిచర్డ్‌ను అరెస్టు చేశారు. బతుకు జీవుడా అంటూ వరుడు ఊపిరి పీల్చుకున్నాడు. ఈ ఘటన అమెరికాలోని టెన్నిసీ రాష్ట్రంలో చోటుచేసుకుంది.



విద్యార్థులతో మాస్టర్‌మైండ్స్ డైరెక్టర్ మోహన్

సీఏ ఐపీసీసీ ఫలితాల్లో మాస్టర్‌మైండ్స్ ప్రభంజనం

- **జాతీయ స్థాయిలో 9 ర్యాంకులు కైవసం**

గుంటూరు(విద్య), ఆగస్టు 2 :జాతీయ స్థాయిలో ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసిఎఐ) ప్రకటించిన సీఏ ఐపీసీసీ ఫలితాల్లో మాస్టర్‌మైండ్స్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని డైరెక్టర్ మట్టుపల్లి మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో తొలి 50 ర్యాంకుల్లో మాస్టర్ మైండ్స్ విద్యార్థులు 9 ర్యాంకులు కైవసం చేసుకున్నారని వెల్లడించారు. తమ విద్యార్థులు బి నీరజ్ 16, నవీన్‌కుమార్ 23, నిఖిల్‌కుమార్‌రెడ్డి 27, కె వెంకటేశ్వరరెడ్డి 32, ఇ నరేష్‌బాబు 34, కె గిరిష్ నాగ 35, బి రవితేజ 39, బి సుభాష్ 40, ఎం అభిషేక్ 42 ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో జాతీయ స్థాయిలో 20 శాతం ర్యాంకులు మాస్టర్‌మైండ్స్ విద్యార్థులు కైవసం చేసుకున్నారన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను సంస్థ చైర్మన్ మట్టుపల్లిశివప్రసాద్, రాధా మోహన్, డైరెక్టర్ ప్రకాశ్ అభినందించారు.

పావు శాతమే తగ్గించారు..



రెపో రేటు తగ్గించిన ఆర్‌బిఐ
తగ్గనున్న గృహ, వాహన రుణ వడ్డీ రేట్లు


ముంబై: వడ్డీ రేట్లు తగ్గించమంటూ ప్రభుత్వం, పారిశ్రామికవర్గాలు చేస్తున్న విజ్ఞప్తులపై ఎట్టకేలకు భారత రిజర్వు బ్యాంక్ (ఆర్‌బిఐ) స్పందించింది. బుధవారం ముగిసిన ద్వైమాసిక పరపతి విధాన సమీక్షలో కీలకమైన రెపో రేటును స్వల్పంగా 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గించింది. ఆర్‌బిఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్ నాయకత్వంలోని ద్రవ్య విధాన కమిటీ (ఎంపిసి) ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. గత ఏడాది అక్టోబర్ తర్వాత ఆర్‌బిఐ రెపో రేటు తగ్గించడం ఇదే మొదటిసారి. ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉన్నా ప్రైవేట్ పెట్టుడులు, వృద్ధి రేటుకు ఊతం ఇచ్చే ఉద్దేశంతో రెపో రేటు పావు శాతం తగ్గిస్తున్నట్టు పటేల్ విలేకరులతో చెప్పారు. దీంతో ఆర్‌బిఐ నుంచి బ్యాంకులు తీసుకునే స్వల్పకాలిక రుణాలపై చెల్లించే వడ్డీ భారం పావు శాతం తగ్గనుంది. ఈ చర్యతో బ్యాంకులు కూడా వ్యక్తిగత, గృహ, వాహన రుణాలు, పారిశ్రామిక రుణాలపై వసూలు చేసే వడ్డీ రేటు మరింత తగ్గిస్తాయని భావిస్తున్నారు. మీరు కూడా వడ్డీ రేట్లు తగ్గించి ఈ ప్రయోజనాన్ని రుణ గ్రహీతలకూ బదలాయించాలని పటేల్ బ్యాంకులను కోరారు. ఈ విషయంలో అరకొర తగ్గింపులతో మొండికేస్తే, కొత్త విధానం తీసుకు రావలసి ఉంటుందని డిప్యూటీ గవర్నర్ విరాల్ ఆచార్య బ్యాంకుల్ని హెచ్చరించారు.

మెజారిటీ నిర్ణయం

బుధవారం ముగిసిన ఎంపిసి సమావేశంలో మొత్తం ఆరుగురు సభ్యుల్లో ఒకరు ఈసారి కూడా రెపో రేటు తగ్గించవద్దని కోరారు. ఒకరు మాత్రం అర శాతం తగ్గించాలన్నారు. నలుగురు మాత్రం ద్రవ్యోల్బణం భయాలు తగ్గినందున కనీసం ఈసారైనా రెపో రేటు పావు శాతం తగ్గించాలని చెప్పారు. ఆర్‌బిఐ గవర్నర్ పటేల్ కూడా ఇందుకు సై అనడంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గింది.

మరిన్ని చర్యలు...

ఆర్థిక వ్యవస్థలో మిగులు నిధుల సరఫరాను తగ్గించేందుకు బ్యాంకుల నుంచి ఆర్‌బిఐ తీసుకునే స్వల్పకాలిక రుణాలపై చెల్లించే వడ్డీ రేటు (రివర్స్ రెపో)ను ప్రస్తుత 6 శాతం నుంచి 5.75 శాతానికి కుదించారు. అయితే కీలకమైన నగదు నిల్వల నిష్పత్తి(సిఆర్ఆర్)ను మాత్రం యథాతథంగా ఉంచారు. బ్యాంకుల మొండి బకాయిల సమస్య పరిష్కరించడంతో పాటు, ప్రభుత్వ రంగ బ్యాంకుల మూలధన పునర్ వ్యవస్థీకరణకూ కట్టుబడి ఉన్నట్టు ఆర్‌బిఐ గవర్నర్ పటేల్ చెప్పారు. ఇందుకోసం ఆర్‌బిఐ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నట్టు తెలిపారు. ద్రవ్యోల్బణాన్ని రెండు శాతం అటు ఇటుగా నాలుగు శాతం దగ్గర కట్టడి చేయాలన్న లక్ష్యానికి కట్టుబడి ఉన్నట్టు చెప్పారు.



ఇక బ్యాంకుల వంతు


నిధుల లభ్యతను దృష్టిలో ఉంచుకుని మా వంతుగా ఇప్పటి వరకు విధానపరమైన వడ్డీ రేట్లు బాగానే తగ్గించాం. ఇప్పటి వరకు ఆ ప్రయోజనాన్ని అందని వర్గాలకూ ఈ ప్రయోజనాన్ని అందేందుకు బ్యాంకులు చర్యలు తీసుకోవాలి. వడ్డీ రేట్లు తగ్గించేందుకు బ్యాంకులకు మరింతగా అవకాశం ఉంది.

- ఉర్జిత్ పటేల్, ఆర్‌బిఐ గవర్నర్

ఆర్‌బిఐ పరపతి విధాన సమీక్ష ముఖ్యాంశాలు

- రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గింపు
- రివర్స్ రెపో రేటు 6 శాతం నుంచి 5.75 శాతానికి కుదింపు, సిఆర్ఆర్ యథాతథం
- రిటైల్ ద్రవ్యోల్బణాన్ని 4 శాతం మించకుండా కట్టడి చేయడంపై దృష్టి
- జిడిపి 7.3 శాతం వృద్ధి చెందుతుందన్న అంచనాల్లో మార్పు లేదు
- రాష్ట్రాల వ్యవసాయ రుణాల మాఫీలతో ప్రభుత్వ పెట్టుబడులకు ప్రమాదం

అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా ఆర్‌బిఐ ఆచితూచి ఈ చర్య తీసుకుంది. దీని వల్ల మన ఆర్థిక వ్యవస్థపై అంతర్జాతీయ ఇన్వెస్టర్లకు నమ్మకం మరింత పెరుగుతుంది. ద్రవ్య పరపతి మార్కెట్లలో సమాచార లోపాన్ని సరిదిద్దేందుకు హైలెవల్ కమిటీ ఏర్పాటు చేయాలన్న నిర్ణయమూ మంచిదే. దీని వల్ల మార్కెట్లలో పారదర్శకతతో పాటు, సమాచారము అందుబాటులోకి వస్తుంది.



- చందా కొచ్చార్, సిఇఒ, ఐసిఐసిఐ బ్యాంక్

ఆర్‌బిఐ చర్యతో రుణ మార్కెట్ క్రమంగా కోలుకుంటుందని భావిస్తున్నాం. డిమాండ్‌తో పాటు, మార్కెట్ సెంటిమెంటూ పెరుగుతుంది.



- అరుంధతీ భట్టాచార్య, చైర్‌పర్సన్, ఎస్‌బిఐ

ద్రవ్యోల్బణం అదుపులోనే ఉంది. కాబట్టి వచ్చే కొద్ది నెలల్లో ఆర్‌బిఐ రెపో రేటు మరో అర శాతం నుంచి ముప్పావు శాతం వరకు తగ్గిస్తుందని నా నమ్మకం. ఇలా చేయడం ద్వారా బ్యాంకులు ఎన్‌పిఏల సమస్యతో పాటు, కంపెనీల అప్పుల భారమూ తగ్గుతుంది. చివరికి ఇది వృద్ధి రేటు మరింత పెరిగేందుకు దోహదం చేస్తుంది.

- రాణా కపూర్, సిఇఒ, యస్ బ్యాంక్

హౌసింగ్‌కు మేలే..

ప్రస్తుతం మన దేశ ఆర్థిక వ్యవస్థ కీలక దశలో ఉంది. ప్రాజెక్టులకు త్వరగా అనుమతులు ఇచ్చే విధానపరమైన ఆటంకాలు తొలగించి రియల్టీ వంటి ఉత్పాదక రంగాలకు పరపతి మద్దతు పెంచాలి. ఈ చర్యలతో ఆర్థిక వ్యవస్థ మరింత వృద్ధి బాటలో దూసుకుపోతుంది.

- రాజీవ్ తల్వార్, సిఇఒ, డిఎల్ఎఫ్

పెదవి విరిచిన పరిశ్రమ

మార్కెట్ వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆర్‌బిఐ వడ్డీ రేటు మరింత తగ్గించి ఉండాల్సింది. అప్పుడు ప్రైవేట్ పెట్టుబడులతోపాటు, వృద్ధి రేటుకీ మరింత ఊతం లభించేది. -భారత పరిశ్రమల సమాఖ్య

ప్రస్తుతం పెట్టుబడుల సెంటిమెంట్ చాలా బలహీనంగా ఉంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని రెపో రేటుని కనీసం అర శాతమైనా తగ్గిస్తే బాగుండేది. అలా చేస్తే పెట్టుబడులకూ ఊతం ఇచ్చినట్టు ఉండేది. - అసోచామ్

రెపో రేటు పావు శాతం తగ్గించడం, అప్పుల్లో ఉన్న కంపెనీలకు ముఖ్యంగా భారీగా అప్పుల్లో ఉన్న కంపెనీలకు పెద్దగా ఉపయోగపడదు. వారి చెల్లింపుల భారంపైనా దీని ప్రభావం పెద్దగా కనిపించదు. కాకపోతే ఈ చర్య మార్కెట్ సెంటిమెంట్‌ను మాత్రం పెంచుతుంది. - ఫిక్కీ

రెపో రేటు పావు శాతం మాత్రమే తగ్గించడం చాలా చిన్న చర్య. ఆర్‌బిఐ ఇంకా భారీగా తగ్గించి ఉండాల్సింది. కాకపోతే దీని వల్ల ఆటోమొబైల్స్, వినియోగ ఎలక్ట్రానిక్ పరికరాల రంగాలకు మాత్రం మేలు జరుగుతుంది.



- హర్షపతి సింఘానియా, వైస్ చైర్మన్, ఎండి, జెకె పేపర్

పండగల సీజన్‌కు ముందు ఆర్‌బిఐ తీసుకున్న ఈ చర్యను ఆహ్వానిస్తున్నాం. రియల్టీ అమ్మకాలు పెరిగేందుకు ఇది ఉపయోగపడుతుంది.

- జాక్సీ షా, క్రెడాయ్ ప్రెసిడెంట్

రేటు తగ్గించినా... మార్కెట్ పడిపోయింది

- 98 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్

ముంబై: మార్కెట్ కోరుకున్నట్టుగానే ఆర్‌బిఐ కీలక వడ్డీ రేట్లను తగ్గించింది. అయితే కీలక సూచీలు మాత్రం పాజిటివ్‌గా స్పందించలేదు. రెండు రోజుల వరుస ర్యాలీతో అదరగొట్టిన సూచీలు బుధవారం నష్టాలతో ముగిసాయి. ఉదయం ట్రేడింగ్‌లో జోరు కనబర్చిన సెన్సెక్స్ ఆర్‌బిఐ పాలసీ ప్రకటన తర్వాత 98 పాయింట్ల నష్టంతో 32476 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో నష్టం 129 పాయింట్ల వరకు ఉంది. నిఫ్టీ సుమారు 33పాయింట్ల నికరనష్టంతో 10081 వద్ద క్లోజైంది. బుధవారంనాటి సమీక్ష సమావేశంలో రెపో రేటును 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గించాలని ఆర్‌బిఐ నిర్ణయించింది. మార్కెట్ వర్గాలు కూడా 0.25 శాతం మేర రేట్ల తగ్గింపును అంచనావేస్తున్నాయి. ఈ మాత్రం తగ్గింపును మార్కెట్లు ముందుగానే డిస్కౌంట్ చేసిన కారణంగా మార్కెట్ కన్సాలిడేషన్‌లోకి వెళ్లిందని విశ్లేషకులు చెబుతున్నారు. వడ్డీరేట్ల ప్రభావం ప్రత్యక్షంగా ఉండే బ్యాంక్, ఆటో, రియల్టీ షేర్లలో అమ్మకాలు భారీగా సాగాయి. సెన్సెక్స్ షేర్లలో సన్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్, టాటా మోటార్స్, కోటక్‌మహీంద్రా బ్యాంక్ షేర్లు భారీగా పడిపోయాయి.

ఎన్‌టిపిసి, హీరో మోటో కార్ప్, అదానీ పోర్ట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, లుపిన్ షేర్లలో లాభాల వల్ల సెన్సెక్స్ నష్టాలు కొంతవరకు కట్టడి అయ్యాయి. బ్యాంకింగ్ షేర్లలో ఐసిఐసిఐ, ఫెడరల్ బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎస్‌బిఐ నష్టాలతో ముగిసాయి.

మైనర్ కరెక్షన్

టెక్ వ్యూ

నిఫ్టీ ప్రారంభంలో అప్‌ట్రెండ్ కనబరుస్తూ 10100 పాయింట్లను అధిగమించింది. ద్వితీయార్థంలో కరెక్షన్‌ను చవిచూసి చివరకు కీలక స్థాయిలకు దిగువన క్లోజైంది. టెక్నికల్‌గా ఈ కరెక్షన్ ఎలాంటి ఇండికేషన్ సూచించలేదు. ప్రస్తుతం మార్కెట్ ప్రధాన మద్దతు స్థాయిలకు ఎగువనే ఉంది. కొద్ది రోజులుగా అప్‌ట్రెండ్‌ను కనబరిచిన మార్కెట్ మానసిక అవధి స్థాయిలైన 10 వేల మార్కును అధిగమించిన తర్వాత మందగమనంలో సాగుతోంది. ఈ స్థాయిల వద్ద మార్కెట్ ఆటుపోట్ల ట్రెండ్‌ను చవిచూస్తోంది. టెక్నికల్ ఓవర్‌బాట్ పొజిషన్‌ను సర్దుబాటు చేసుకుంటోంది. సానుకూల ట్రెండ్ కోసం కొద్ది రోజులు నిలదొక్కుకోవాల్సి ఉంటుంది.

గురువారం స్థాయిలివే...
నిరోధం: 10120 మద్దతు: 10060

- గురువారం నాటి కదలిక కీలకంగా ఉండనుంది. వీక్లీ క్లోజింగ్ స్వల్పకాలిక దిశను నిర్దేశించనుంది.
- అప్‌ట్రెండ్‌ను కనబరిస్తే నిరోధ స్థాయి 10120.
- ఇక్కడ నిలదొక్కుకుంటే అప్‌ట్రెండ్‌ను కనబరుస్తుంది. తదుపరి నిరోధ స్థాయి 10200
- ఇంట్రాడేలో 10060 స్థాయిలకు పడిపోతే కరెక్షన్‌ను సూచిస్తుంది.
- తదుపరి మద్దతు స్థాయి 10000

■ వి.సుందర్ రాజా

ద్వితీయార్ధం బెటర్!

ఆస్ట్రో వ్యూ

తిథి: శ్రావణ శుక్ల ఏకాదశి, **నక్షత్రం:** జ్యేష్ఠ

కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులు, ధనుస్సు, మేష రాశులవారు అప్రమత్తంగా ఉండాలి.

ట్రెండ్ మార్పు వేళలు: ఉదయం 11.27, మధ్యాహ్నం 1.06

ధోరణి: గ్రహగతులను బట్టి నిస్తేజంగా ప్రారంభమై 11.30 నుంచి బెటర్‌గా మారి చివరి వరకు అదే ధోరణిలో సాగుతుంది.

ట్రేడింగ్ వ్యూహం: నిఫ్టీ ఫ్యూచర్స్ 9.30 సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి)కన్నా దిగువన ట్రేడవుతుంటే తగు స్టాప్‌లాస్‌తో షార్ట్ పొజిషన్లు తీసుకుని 11.15 సమయానికి క్లోజ్ చేసుకోవాలి. 11.40 సమయానికి సమయానికి ఎటిపి కన్నా ఎగువకు వస్తే లాంగ్ పొజిషన్లు తీసుకుని ముగింపు సమయానికి క్లోజ్ చేసుకోవాలి.

ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంతకన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.

నిరోధ స్థాయిలు : 10120, 10155
మద్దతు స్థాయిలు : 10040, 10005

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి
www.thefinanciala strologer.blogspot.in

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	ప్రొద్దుటూరు	ముంబై	చెన్నై
24 క్యారెట్లు	29,590	--	29,560	28,580	--
క్రితం ముగింపు	29,480	29,700	29,570	28,645	--
22 క్యారెట్లు	29,000	--	27,410	28,430	27,270
క్రితం ముగింపు	28,890	27,600	27,470	28,495	27,360
వెండి (కిలో)	39,200	--	39,400	37,910	--
క్రితం ముగింపు	39,400	39,600	39,700	38,260	--

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	67.00	గోదావరి	67.00
కరీంనగర్	68.00	విజయవాడ	69.00
వరంగల్	67.00	గుంటూరు	70.00
మహబూబ్‌నగర్	67.00	ఒంగోలు	71.00
కర్నూలు	67.00	చిత్తూరు	79.00
విశాఖపట్నం	57.00	నెల్లూరు	79.00

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 3.70 నెక్ (100 గుడ్లు)



హైదరాబాద్	310.00	వరంగల్	312.00
విజయవాడ	308.00	చెన్నై	372.00
గోదావరి	308.00	నమక్కల్	360.00
బెంగళూరు	360.00	చిత్తూరు	365.00
విశాఖపట్నం	318.00	ముంబై	360.00

ఫారెక్స్ (థామస్‌కుక్ రేట్లు) (రూపాయల్లో...)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యుఎస్ డాలర్	58.35	67.66
పౌండ్	76.98	89.32
యూరో	68.89	79.88
ఆస్ట్రేలియా డాలర్	46.40	53.67
బహ్రెయిన్ దినార్	158.11	181.08
కువైట్ దినార్	175.29	218.85
ఒమని రియాల్	154.71	177.04
సౌదీ రియాల్	15.52	18.39
సింగపూర్ డాలర్	42.88	50.80
యుఎఇ దిరమ్	15.88	18.56

ఎన్ఎస్ఇ-500 NSE
షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా

AARTIDRUGS 567.8(560.95)15966
AARTIIND 930.65(954.7)25321
ABAN 182.25(185.2)420181
ABB 1414.65(1426.8)26267
ABFRL 177.55(172.4)1264778
ABGSHIP 12.85(13.2)25037
ACC 1772.1(1737.75)750288
ADANIENT 141.95(140.2)4380118
ADANIPORTS 411.25(404)2997197
ADANIPOWER 33.2(33.35)3362906
ADANITRANS 126.95(125.8)353823
AEGISCHEM 189.4(188.9)138168
AHLUCONT 279.75(280.35)13062
AIAENG 1422.75(1472.7)87553
AJANTPHARM 1374.6(1388.85)111440
AKZOINDIA 1764.95(1786.85)6738
ALBK 73.85(74.15)2359999
ALLCARGO 172.05(171.6)99721
ALOKTEXT 3.4(3.4)8120871
AMARAJABAT 842.7(847.45)100464
AMBUJACEM 266.6(260.8)2324968
AMTEKAUTO 27.6(27.9)885820
ANANTRAJ 62.4(62.75)638358
ANDHRABANK 56.25(56.6)1808265
APARINDS 779.6(783.9)6220
APLLTD 539.5(524.6)57477
APOLLOHOSP 1277.55(1267.8)103463
APOLLOTYRE 277.75(266.95)8790037
ARVIND 367.4(365.55)1017241
ASHIANA 186.65(180.25)37597
ASHOKA 185.4(179.95)39432
ASHOKLEY 109.35(111.05)7178227
ASIANPAINT 1144.5(1148.2)848781
ASTRAL 616.7(622.35)19013
ASTRAZEN 917.6(915.3)3420
ATUL 2165.95(2185.6)21347
AUROPHARMA 731.05(734.45)1399075
AVANTIFEED 1724.85(1702.25)130459
AXISBANK 516.9(516.55)4079631
BAJAJ-AUTO 2802.9(2823.4)298840
BAJAJCORP 417.5(411.75)25292
BAJAJELEC 329(323.05)192198
BAJAJFINSV 5002.35(5067.25)142369
BAJAJHIND 15.9(15.75)10069535
BAJAJHLDNG 2413.35(2423.2)11281
BALKRISIND 1619.5(1604.1)246244
BALLARPUR 16.2(16.6)815776
BALMLAWRIE 253.95(249.3)243809
BALRAMCHIN 172.25(162.45)7566572
BANKBARODA 163.4(163.5)6526280
BANKINDIA 161.55(162.3)4716409
BASF 1415.05(1430.55)14572
BATAINDIA 585(586.1)490892
BBTC 875.95(878.95)30424
BEML 1706.5(1717)348072
BERGEPAINT 250.75(248.75)456568
BFUTILITIE 373(381.45)242083
BGRENERGY 146.1(147.7)80965
BHARATFIN 842.1(851.8)1275155
BHARATFORG 1156.35(1150.1)861116
BHARTIARTL 415.85(417.05)1978308
BHEL 141.2(144.6)3864248
BHUSANSTL 70.2(71.3)502547
BIOCON 384.35(376.7)1942603
BIRLACORPN 950.1(949.25)63413
BLISSGVS 173.85(165.75)1245151
BLUEDART 4213.25(4247.45)7680
BLUESTARCO 679.85(687.5)41795
BOMDYEING 82.15(83.15)828887
BOSCHLTD 25029.75(24666.5)19080

BPCL 486.3(485.6)3574128
BRFL 152.1(150.1)399764
BRIGADE 274.35(275.95)37237
BRITANNIA 3864.1(3907.5)160769
CADILAHC 540.8(540.65)338367
CANBK 360.25(362.7)1597531
CANFINHOME 3073.1(3086.85)44420
CAPF 780.65(774.9)699285
CARERATING 1636.05(1633.95)11032
CASTEXTECH 6.55(6.85)1074627
CASTROLIND 396.4(399.95)472840
CCL 288.2(283.5)85304
CEATLTD 1927.05(1876.95)1576099
CENTRALBK 88.95(90.2)166474
CENTURYPLY 283.85(280.45)359678
CENTURYTEX 1172.5(1176.85)232719
CERA 2906.25(2911)1735
CESC 950.65(946.05)750454
CHAMBLFERT 141.4(135.2)3302948
CHENNPETRO 406.8(414.3)1225046
CHOLAFIN 1174.3(1175.3)109870
CIPLA 568.55(562.45)664681
CLNINDIA 674.85(674.8)25788
COALINDIA 250.85(251.45)3701093
COLPAL 1039.25(1069.75)421149
CONCOR 1172.5(1175.7)245106
COROMANDEL 451.15(446.6)196715
CORPBANK 49.95(50.15)240556
COX&KINGS 278.25(289.3)152248
CRISIL 1844.15(1845.25)14808
CUB 171.25(174.95)327681
CUMMINSIND 992.75(970.6)876782
CYIENT 525.55(525.6)8419
DABUR 300.7(301.7)748776
DALMIABHA 2624.7(2590.45)50219
DBCORP 379(379.95)8004
DBREALTY 42.55(42.65)1108143
DCBBANK 199.4(199.9)2817606
DCMSHRIRAM 388(386.85)599850
DEEPAKFERT 356.1(364.3)1188963
DELTACORP 169.15(168.55)1564408
DEN 85.45(84.2)431271
DENABANK 34.05(34.95)708395
DHANUKA 760.45(758.1)16189
DHFL 460.8(465.95)1827849
DISHTV 81.6(81)1786889
DIVISLAB 669.05(667.75)346352
DLF 193.1(193.55)5609354
DREDGECORP 618.95(621.2)81293
DRREDDY 2378.55(2431.55)570459
DYNAMATECH 2369.8(2367.9)1185
ECLERX 1282.25(1280.45)3759
EDELWEISS 215(204.3)7142855
EICHERMOT 31153.8(31504.8)42381
EIDPARRY 334.75(338.65)166861
EIHOTEL 134.4(131.85)249827
ELECTCAST 32.3(33.2)249731
ELGIEQUIP 226.7(233.05)35982
EMAMILTD 1105.05(1072)1512225
ENGINERSIN 162.95(161)1680051
EROSMEDIA 214.6(219.85)1017756
ESCORTS 694.75(701.05)2028839
ESSDEE 37.95(38.55)17685
ESSELPACK 241.95(239.9)16405
EVEREADY 295.65(303.2)49379
EXIDEIND 221.95(223.8)1258192
FCONSUMER 41.5(42.25)5071446
FDC 179.95(180)13876
FEDERALBNK 114.8(115.1)5967479
FINCABLES 480(477.55)39123

FINPIPE 603.75(607.75)45401
FLFL 319.45(313.8)347372
FORTIS 153.3(155.45)4836024
FSL 35.2(35.6)1929111
GAIL 369.9(373.85)927308
GATI 118.1(119.15)351726
GDL 272.55(272.25)151986
GEPIL 712.65(705)48835
GESHIP 388.95(394.85)665550
GET&D 393.9(379.7)381375
GILLETTE 5216(5258.85)5125
GLAXO 2367.65(2385.65)7369
GLENMARK 703.3(699.85)388339
GLOBOFFS 36.3(37.15)32629
GMDCLTD 140.9(143.3)445757
GMRINFRA 18.5(18.7)23115311
GODFRYPHLP 1091.45(1123.95)101912
GODREJCP 920.25(964.4)3175540
GODREJIND 647.65(654.65)275981
GODREJPROP 505.1(515.05)873900
GPPL 144.15(146.75)207311
GRANULES 136.3(137.8)1073330
GREAVESCOT 160.15(160.8)98335
GREENPLY 266.7(274.9)96801
GRINDWELL 417.55(420.7)12255
GRUH 503.2(504.3)149906
GSFC 137(135.45)5454266
GSKCONS 5440.6(5467.7)2904
GSPL 185(190)381522
GUJFLUORO 792.65(765.75)80541
GUJGASLTD 756.95(759)11469
GULFOILLUB 808.75(811.35)26059
GVKPIL 12.6(12.95)14741519
HATHWAY 32.65(32.55)76973
HAVELLS 472.8(467.6)953913
HCC 40.85(40.75)3192453
HCL-INSYS 47.7(47.9)583754
HCLTECH 882(884.2)829090
HDFC 1766.4(1779.1)1960377
HDFCBANK 1791.65(1797.2)1849479
HDFCBANK 1821(1825)135903
HDIL 85.85(85.45)7483623
HEIDELBERG 128.3(128.1)59360
HEROMOTOCO 3802.6(3727.85)828588
HEXAWARE 249.75(256.45)953926
HFCL 17.35(17.7)3699209
HIMATSEIDE 342.2(349.2)59726
HINDALCO 228.2(225.75)6397948
HINDCOPPER 65.05(70.55)4677279
HINDPETRO 385(386.75)2347427
HINDUNILVR 1168.75(1173.95)587711
HINDZINC 283.8(282.25)1676861
HMT 36.7(36.25)2110
HMVL 274.05(276.4)18501
HONAUT 12286.7(12449.05)388
HOTELEELA 24(23.95)2375574
HSIL 361.8(369.15)68110
HTMEDIA 88.45(90.45)248171
IBREALEST 236.45(233)14104624
IBULHSGFIN 1195.75(1225.2)993610
ICICIBANK 301.85(302.6)8348096
ICRA 3891.85(3923.55)7173
IDBI 59.25(59.65)2693077
IDEA 92.35(92.55)8289275
IDFC 58.2(58.7)5402562
IFBIND 700.45(702.55)3136
IFCI 26.5(26.85)3686356
IGARASHI 973.8(993)68698
IGL 1176.9(1189.95)402755
IIFL 596(597.2)135691

IL&FSTRANS 90.35(90.25)375443
INDHOTEL 129.3(127.1)311960
INDIACEM 200.75(203.5)3394111
INDIANB 311.55(306.55)1701074
INDOCO 202.05(200.05)5557
INDUSINDBK 1658.75(1665.7)509282
INEOSSTYRO 1049.25(1071.15)6857
INFRATEL 397.85(403.7)2252956
INFY 993.35(1005.55)2128792
INGERRAND 857.5(873.5)11077
INOXLEISUR 254.95(257.3)56413
INOXWIND 134.85(135)159276
INTELLECT 112.8(111.1)850056
IOB 25(25.15)533671
IOC 370.1(370.35)4288360
IPAPPM 315.45(317.2)12736
IPCALAB 478.6(481.4)629928
IRB 225.85(227.9)1138864
ITC 285.45(287.85)9867353
J&KBANK 82.35(83.45)297821
JAGRAN 177.2(181.95)53427
JAICORPLTD 83.6(84.7)584111
JBCHEPHARM 313.55(305.6)80414
JBFIND 204.9(213.45)216919
JCHAC 2044.05(2035.4)2454
JETAIRWAYS 591.35(595.5)907780
JINDALPOLY 400.7(390.65)206528
JINDALSTEL 158.4(155.05)13676016
JISLJALEQS 104.5(105.35)2744709
JKCEMENT 1008.2(1018.3)22821
JKIL 291.8(295)30913
JKLAKSHMI 455.15(454.95)21732
JKTYRE 169.1(163.5)4477667
JMFINANCIL 120.3(119.9)536299
JPASSOCIAT 25.95(28.45)177235350
JPINFRATEC 20.5(21.55)4388740
JPPOWER 7.05(7.65)16823361
JSWENERGY 69.65(70)5414281
JSWHL 1742.05(1736.5)9928
JUBILANT 712.8(716.5)122193
JUBLFOOD 1280.75(1293.95)662368
JUSTDIAL 365.35(371)1499691
JYOTHYLAB 375(372.65)86930
KALPATPOWR 354.2(349.95)27232
KANSAINER 457.5(456.45)236530
KEC 298.3(306.7)2556274
KESORAMIND 140.2(140.15)449087
KIRLOSENG 400(403.2)8211
KITEX 262.5(265.85)56157
KOLTEPATIL 163.85(164.6)39335
KOTAKBANK 1010.9(1015.3)1119072
KPIT 128.15(129.2)1184224
KRBL 454.6(470.4)322533
KSCL 690.2(681.75)1077912
KSK 8.25(8.3)426722
KTKBANK 152.9(152.9)1617432
KWALITY 137.75(144)876589
L&TFH 175.35(173.45)4722032
LAKSHVILAS 178.45(180.65)531283
LAOPALA 510.65(508.8)28816
LAXMIMACH 5874.25(5900.7)3773
LICHSGFIN 693.15(690.95)1958294
LITL 1.35(1.3)47107836
LT 1176.8(1190.05)2154488
LUPIN 1034.95(1017.9)7625546
M&M 1414.6(1429.25)476469
M&MFIN 399.9(400.65)1377001
MAGMA 170.2(166.15)386936
MAHINDCIE 246.1(248.8)89234
MAHLIFE 423.85(424.55)15741

MANAPPURAM 106.15(105.8)2964438
MANPASAND 793(803.05)25193
MARICO 326.1(326.35)2181797
MARKSANS 42.3(42.8)849092
MARUTI 7795.5(7856.1)414448
MAYURUNIQ 359.85(360.45)46261
MCDOWELL-N 2598.3(2643.55)491049
MCLEODRUSS 176.95(179.25)61398
MERCK 1244.9(1248.55)6962
MHRIL 388.65(399.7)121661
MINDACORP 104.3(106.4)75568
MINDTREE 473.3(472.6)188148
MMTC 59.55(60.55)474203
MOIL 340.15(340.75)125103
MONSANTO 2711.35(2724.95)2548
MOTHERSUMI 333.15(329.5)2050676
MOTILALOFS 1086.5(1058.35)111960
MPHASIS 598.8(592.75)110517
MRF 70810.4(69393.1)17215
MRPL 128.05(128.85)3911868
MTNL 20.65(20.6)496459
MUTHOOTFIN 464.45(470.55)878610
NATCOPHARM 963(968.2)60650
NATIONALUM 69.6(69.8)1529597
NAUKRI 999.25(984.8)55311
NAVKARCORP 201.15(202)14000
NCC 90.35(88.9)5529782
NETWORK18 54.35(55.25)372261
NHPC 30.1(30)3834483
NIITTECH 510.6(505.65)678588
NITINFIRE 6.2(6.15)361257
NLCINDIA 100.8(100.5)207854
NMDC 124.05(125.95)2292197
NTPC 171.85(165.2)18560053
OBEROIRLTY 379.95(386.9)101079
OFSS 3639(3615.1)19005
OIL 282.05(286.15)247226
OMAXE 202.55(202.7)573477
ONGC 165.4(167.4)7743355
ORIENTBANK 143.95(145.5)2339565
ORIENTCEM 152.65(153.65)178824
ORISSAMINE 1961.75(1980.35)1834
PAGEIND 16936.8(17132.8)7962
PARSVNATH 22.5(22.8)434623
PCJEWELLER 255.4(251.75)2131840
PEL 2912.05(2957.9)198335
PERSISTENT 646.35(644)27930
PETRONET 212.95(211.65)4822522
PFC 122.2(122.25)2734227
PFIZER 1800.65(1795.9)7567
PFS 40.75(40.15)1210988
PGHH 8015.1(8119.5)786
PHOENIXLTD 497.5(485.85)12660
PIDILITIND 800(795.95)320358
PIIND 757.4(763.2)108905
PNB 158.95(157.5)31565886
POLARIS 231.25(228.05)50087
POWERGRID 221.8(224.4)6758151
PRAJIND 75.65(76.95)213078
PRESTIGE 270.9(271.1)212565
PRISMCEM 119.25(121.6)75929
PTC 118.75(119.25)1462473

PUNJLLOYD 20.6(20.8)1078498
PURVA 75.1(75.3)153690
PVR 1377.65(1375.1)213112
RADICO 149.3(141.65)2060555
RAIN 128.25(128.6)413130
RAJESHEXPO 729.25(721.45)497926
RALLIS 244.75(238.95)217365
RAMCOCEM 699.1(687)347347
RAMCOSYS 434.75(428.7)91308
RATNAMANI 836.7(833.5)7971
RAYMOND 776.7(789.3)302746
RCF 96.85(88.2)32673995
RCOM 25(25.8)13264344
RDEL 59.75(61.95)2775250
RECLTD 172.2(174.85)3328395
REDINGTON 146.8(148.4)228141
RELAXO 463.6(472.4)32422
RELCAPITAL 730.45(723.3)4751855
RELIANCE 1629.2(1603.6)4751385
RELINFRA 532.35(526.6)1818422
RENUKA 18.75(17.8)16848625
REPCOHOME 760.25(759.75)105642
RIIL 459.75(460)201987
RKFORGE 573.5(563.7)80263
ROLTA 58.35(60)431835
RPOWER 44(44.3)2331693
RTNPOWER 6.5(6.55)1682177
RUCHISOYA 23.05(23.45)368945
SADBHAV 291.15(292)14230
SADBHIN 104.2(105.3)7154
SAIL 63.2(63.1)3088278
SANOFI 4337.85(4288.8)6810
SBIN 307.7(309)17005571
SCHAEFFLER 4453.15(4508)327
SCHNEIDER 130.3(129.75)157505
SCI 84.65(82.3)1335623
SHARDACROP 460.6(465.1)124928
SHILPAMED 652.95(663.75)28950
SHK 266.15(268.3)32377
SHOPERSTOP 359.85(360.9)30469
SHREECEM 18426.55(18631.7)6951
SHRIRAMCIT 2325.85(2350.2)71419
SIEMENS 1368.45(1396.85)114212
SIMPLEXINF 465(479.25)14555
SINTEX 35.35(36.2)13475970
SITINET 25.8(25.85)290453
SJVN 32.95(32.95)434491
SKFINDIA 1590.35(1549.75)16713
SMLISUZU 1054.25(1116.65)95146
SNOWMAN 54.95(55.6)301736
SOBHA 388.95(394.75)94960
SOMANYCERA 771.25(791.2)20457
SONATSOFTW 168.4(167.95)223951
SOUTHBANK 29.85(29.9)7583681
SPARC 372.75(375.4)201162
SREINFRA 121.05(122.45)1847714
SRF 1536.4(1513.6)267459
SRTRANSFIN 1018.3(1033.8)531323
STAR 1048.55(1053.2)93620
STCINDIA 170.25(176)132356
SUNDARMFIN 1678.75(1677.15)9184
SUNDRMFAST 403.75(404.7)93129
SUNPHARMA 523.55(533.8)3483902
SUNTV 798.5(782.45)608808
SUPREMEIND 1110.15(1113.75)51612
SUVEN 170.2(170.6)124028
SUZLON 18.45(18.9)52640425
SWANENERGY 132.7(133.65)111276
SYMPHONY 1395.55(1390)14926

SYNDIBANK 72.9(73.05)2251958
SYNGENE 483.4(464.85)180815
TAKE 150.15(151.25)60282
TATACHEM 612.25(614.1)461110
TATACOFFEE 128.4(130.4)234427
TATACOMM 659.55(657.4)241946
TATAELXSI 1715.2(1740.95)194110
TATAGLOBAL 165.1(167.5)2009220
TATAMOTORS 440.35(446.9)4045533
TATAMTRDVR 260.45(262.6)1416514
TATAPOWER 82.6(82.8)867025
TATASPONGE 826.5(831.45)82069
TATASTEEL 569.25(572.4)2987644
TBZ 110.9(112.45)463472
TCS 2473.8(2501.65)625512
TECHM 402.05(402.45)4071990
TECHNO 373.45(369.5)15108
TEXRAIL 93.15(93.65)334049
THERMAX 876.8(876.65)24587
THOMASCOOK 222.95(224.55)202224
TIDEWATER 5857.9(5872.85)868
TIMKEN 718.5(718.25)6916
TITAN 552.8(539.35)1469268
TNPL 360.05(368.7)218880
TORNTPHARM 1274.8(1292.15)105767
TORNTPOWER 183.15(181.9)1843166
TREEHOUSE 16.2(16.25)35865
TRIDENT 86.1(85.6)1161086
TRITURBINE 141.1(140.95)27447
TTKPRESTIG 6266.65(6320.5)4202
TTML 7.5(7.65)1855320
TUBEINVEST 774.2(776.6)46648
TV18BRDCST 38.85(39.65)2105485
TVSMOTOR 590.55(596.4)520377
TVSSRICHAK 3767.45(3652.85)20961
TVTODAY 241.7(242.2)68421
UBL 809.5(816.7)152739
UCOBANK 33.15(33.55)1669126
UFLEX 439.9(438.5)210127
ULTRACEMCO 4087.45(4067.85)132722
UNICHEMLAB 269.1(265.55)36023
UNIONBANK 150.05(154.2)6284203
UNITECH 8.2(8.55)38560801
UPL 889(894.1)951400
VAIBHAVGBL 515(532)29415
VAKRANGEE 451.8(446.55)3210123
VEDL 280.95(282.05)5422178
VIDEOIND 22.55(23.65)1139311
VIJAYABANK 70.1(70.05)699242
VINATIORGA 1026.4(1033.85)18624
VIPIND 179.35(176.6)180656
VOLTAS 542.35(533.65)6316855
VRLLOG 323.9(325.4)34054
VSTIND 2984.2(3016.65)2510
VTL 1221.75(1226.5)69507
WABAG 613.25(609.25)57899
WABCOINDIA 5545.85(5509.05)3103
WELCORP 130.25(127.8)843472
WELSPUNIND 82.7(82.25)374459
WHIRLPOOL 1159.6(1161.35)10095
WIPRO 293.8(294.8)2426114
WOCKPHARMA 585.9(602.7)3530020
WONDERLA 353.6(349.95)113198
YESBANK 1829(1827.25)2013175
ZEEL 540.3(543.6)818289
ZEELEARN 43.6(43)236506
ZENSARTECH 790.7(791.55)4395
ZYDUSWELL 889.25(890.15)2134

బిఎస్ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు BSE

ADITYA SPIN. 8.95(9.02)877
AGRO TECH FO 513.7(511.25)2310
AISHWARYA TE 4.12(4.31)8032
ALPHAGEO (I) 869.9(855.45)2354
ALU FLUORIDE 58.6(59.05)4972
AMAR RAJA BA 840.45(848.6)11291
ANDHRA BANK 56.35(56.65)145027
ANDHRA CEMEN 9.8(9.8)32994
ANDHRA PETRO 26.05(26.3)22477
ANJANI PORTL 227(224.25)3045
ASTRA MICRO 134.15(133.9)45344
AUROB.PHARMA 730.85(734.5)198703
AVANTEL LTD 229.35(231)3327
AVANTI FEEDS 1726.4(1706.15)17543
B.N.RATHI SE 36.5(36.25)8332
BALAJI AMINE 325.05(331.75)1569

BAMBINO AGRO 192(198.5)1094
BARTRONICSIN 15.25(15.35)19426
BHAGIRA.CHEM 178.6(185.25)471
BHAGYA INL 24.2(24.45)6840
BHARATFIN 841.55(851.6)104465
BNR UDYOG 37.25(38.3)20246
CAMBRIDGE 74.85(76.25)4433
CAT TECHN. .64(.61)400
CCHHL 14.68(14.78)28976
CCL PRODUCTS 289.15(282.85)3790
CELESTIAL 24.45(24.7)2833
CIL SECURITS 42.95(41.25)58
COROM INTER 450.75(446.45)29143
CUBEX TUBING 18.1(18.15)621
CYBERMATE 3.31(3.48)83195
CYIENT 525.75(525.05)452

DANLAW TECH. 52.3(53.9)1485
DECAN CEMENT 1142.4(1144)1188
DHAN ROTO SP 23.8(22.8)300
DIAMONPOWER 27.15(26.7)11207
DIVI'S LAB. 668.55(668.35)113232
DIVYA.GRANIT 104.05(106.3)5619
DQ ENT 13.91(14.05)8031
DR.REDDY'S 2379.85(2426.75)60877
EMPEE SUGARS 6.04(5.76)11702
EVEREST ORG. 99.65(96.35)661
FACOR ALLOYS 4.03(4.11)345969

FIRSTOBJ 15.8(15.75)856
G.R.CABLES .33(.32)2191
GATI LTD. 118.05(119.4)45147
GAYATRI PROJ 168.65(168.75)2266
GENNEX LAB 4.64(4.56)119411
GMR INFRASTR 18.45(18.7)1841723
GODAVARI DRU 39.5(40.25)835
GOLDST INFRA 75.2(71.65)149404
GOLDSTONE EN 9(8.61)43669
GRANULES (I) 136.55(137.8)78621
GVK POWERINF 12.52(12.93)2188346

HBL P SYS 48.05(47.45)66716
HERITGFOOD 1252.05(1255.3)3036
I.C.S.A. IND 3.13(3.2)12781
IKF TECHNO .62(.66)104646
INCAP LTD. 44(43.6)4879
IPAPPM 315.1(317.6)7535
IVRCL LTD 6.27(6.47)333880
KAKATIYA CEM 379.1(381.65)8787
KALLAM SPG. 27.6(27.5)28255
KAVERI SEED 689.7(682.2)64809
KCP LTD 102.05(102.8)13640
KERNEX MICRO 35.9(36.25)8900
KNR CONST 212(211.5)2806
KREBS BIOCHM 100.2(103)2991
LANCO INFRA 1.32(1.27)35837485
LOKESH MACH 86.9(79.55)139934

MADHUCON PRJ 32.25(31.75)11873
MOLD-TEK TEC 50(50)1612
MOSCHIP SEMI 44.75(45.85)76436
MSR INDIA 23.5(24.6)225308
N C L IND. 204.95(209.55)14674
NAGAR.AGRICH 37.05(37.45)23395
NATCO PHARM 961.7(967)18590
NCC 90.25(88.9)479480
NEHA INTER. 6.18(6)27100
NETTLINX LTD 104.9(98.5)7068
NEULAND LAB. 1449.8(1440.4)2570
NIHAR INFO 16(16.05)371
NILE LTD. 613.2(617.5)6943
NTL 4.52(4.82)18487
OIL COUNTRY 45.15(45.85)1947
PADMALAYA TE 9.96(9.49)41936

PALRED 109(109)576
PANYAM CEMEN 64.65(66.25)2877
PENNAR STEEL 55.1(55.3)72808
PHYTOCHEM I. 60(59.25)706
PITTI LAMIN. 54.65(56.05)1937
POKARNA LTD 1290.55(1356.3)2098
PRAJAY ENGS. 9.19(9.38)11156
PREMIER EXPL 471(481.7)1703
PRISM CEMENT 119.4(121.4)12740
RAIN 128.6(128.45)87026
RAJ PACKAGIN 56.05(58.25)6375
REG.CERAMIC 5.84(5.9)601
RESTILE CER. 5.64(5.65)817
SAGAR CEM. 846.05(829.85)1555
SAMKRG PIST. 295.45(298.6)4853
SAMPRE NUTRI 45.8(48)3343

SANGHI IND. 88.5(87.35)71318
SATVAH.ISPAT 44.4(44)109415
SAVEN TECHNO 22.85(22.9)12467
SIBAR AUTO 11.97(12.6)10
SMPL 2.05(1.99)39149
SMS PHARMACE 77(77.1)5694
SREE RAYALA 129.45(133.35)8125
STEEL EXCH 90.55(92)224640
SUJANA INDUS 1.2(1.2)27338
SURANATP 5.13(5.25)50501
SURYACHAKRA 1.67(1.65)38720
SURYAMBA SP 58(58)500
SURYAVA SPIN 9.02(8.84)597
SURYLAK.COTT 108.05(109.7)1901
SUVEN LIFE S 170.15(170.1)35990
TAJ GVK HOTL 167.4(166.4)11993
TANLA 36.5(37.45)50913
TRANSCORP IN 19.2(18.55)1691

TRANSGENE BI 2.51(2.63)46560
TRANSPORT CO 304.25(303.95)11156
USHER AGRO 8.02(8.22)3902
VICEROY HOTE 19(19.15)15181
VIJAY TEXTIL 61.15(61.45)33095
VIMTA LABS 142(146.65)6992
VIRAT CRANE 36.9(36.7)212
VIRINCHI 89.8(88)43069
VISAKA IND. 485.9(469.6)12724
VISTA PHARMA 32.05(31.2)14471
VIVIMED LABS 119.8(121.75)159617
VST INDUS. 2995(3019.8)653
WATERBASE 109.45(108.3)102838
XLENERGY 1.82(1.95)1296
YBRANTDIGI 6.96(6.94)198841
ZEN TECH 56(56.25)10221
ZENOTECH 54.25(56.95)174181

సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం (ముంబై)	వెండి	రూపాయి Vs డాలర్	ముడి చమురు
▼ 98.43	▼ 33.15	▼ 65	▼ 350	▲	▲
32476.74	10081.50	28,580 10 గ్రాములు (99.9 స్వచ్ఛత)	37,910 కిలో (రూపాయల్లో)	63.70	51.87 బ్యారల్ ధర (డాలర్లలో..)

హోండా టార్గెట్ హీరో

• 2020 నాటికి నెంబర్ వన్ స్థానంపై కన్ను

బెంగళూరు: జపాన్ ఆటో దిగ్గజం హోండా మోటార్ కంపెనీ భారత టూ వీలర్ల మార్కెట్లో నెంబర్ వన్ స్థానంపై కన్నేసింది. 2020నాటికి ఈ మార్కెట్లో అగ్రస్థానంలో నిలవాలన్న లక్ష్యంతో ఉన్నట్టు కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (ఆసియా, ఓసీనియా) షింజి ఒయమా తెలిపారు. ప్రస్తుతం టూ వీలర్ల మార్కెట్లో హీరో మోటోకార్ప్ మొదటి స్థానంలో ఉంది. హీరో, హోండా కంపెనీలు 26 ఏళ్లపాటు కలిసి హీరో హోండా పేరుతో వాహనాలను ఉత్పత్తి చేశాయి. అయితే 2010 సంవత్సరంలో ఈ కంపెనీలు విడిపోయి సొంతంగా వాహనాలను మార్కెట్లోకి తీసుకురావడం మొదలుపెట్టాయి. ప్రస్తుతం హోండా మోటార్‌కు చెందిన హోండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా (హెచ్ఎంఎస్ఐ) భారత స్కూటర్ల మార్కెట్లో 59 శాతం వాటాను కలిగి ఉంది. మోటార్ సైకిళ్ల మార్కెట్లో రెండో స్థానంలో నిలుస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో హెచ్ఎంఎస్ఐ 60 లక్షల వాహనాలను విక్రయించాలన్న లక్ష్యంతో ఉంది. క్రితం ఆర్థిక సంవత్సరంలో విక్రయించిన వాహనాల సంఖ్య 47,25,067గా ఉంది. కాగా భారత్‌లో బిఎస్-6 ఉద్గార నిబంధనలను అమలు చేయనున్న నేపథ్యంలో ఇతర పోటీ కంపెనీలతో పోల్చితే తమకు ఎక్కువ ప్రయోజనం ఉన్నట్టు ఒయమా చెప్పారు. ఇతర బ్రాండ్ల కన్నా పోటీవంతంగా ఉండటం వల్ల నెంబర్ వన్ స్థానాన్ని సాధించడం సులభతరం అవుతుందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. 2020నాటికి బిఎస్-6 నిబంధనలు అమలు అవుతాయని, వీటి వల్ల వాహనాల ధరలు పెరుగుతాయని ఆయన చెప్పారు. అయితే దీని వల్ల అమ్మకాలు తగ్గుతాయని ఇప్పుడే చెప్పలేమన్నారు. ప్రస్తుతం తమ ప్లాంట్లను పూర్తి సామర్థ్యంతో నడిపిస్తున్నామని ఆయన తెలిపారు. నర్సాపురా ప్లాంట్‌లో బుధవారంనాడు నాలుగో అసెంబ్లీ లైన్‌ను ప్రారంభించారు. దీంతో వార్షికంగా 6 లక్షల వాహనాలను కంపెనీ అదనంగా ఉత్పత్తి చేసే అవకాశం ఉంటుంది. బిఎస్-6 నిబంధనల నేపథ్యంలో భవిష్యత్‌లో కంపెనీ ఉత్పత్తి సామర్థ్యం ఏ స్థాయిలో ఉంటుందో ఇప్పుడే ఊహించలేమని ఒయమా చెప్పారు. మార్కెట్ వాటాను పెంచుకోవడానికి కమ్యూటర్ సెగ్మెంట్‌పై ఎక్కువగా దృష్టిసారించనున్నట్టు తెలిపారు. ప్రీమియం సెగ్మెంట్లోనూ వాహనాలకు డిమాండ్ ఎక్కువగా ఉందని, ఈ విభాగంలోనూ కొన్ని వాహనాలను తెస్తామని చెప్పారు. ఎక్కడ



డిమాండ్ అధికంగా ఉంటే అక్కడ వాహనాలను తయారు చేయాలన్నది తమ కంపెనీ ప్రాథమిక వ్యాపార సూత్రమన్నారు. ప్రస్తుతం చైనా, భారత్ తమకు అతిపెద్ద మార్కెట్లని, లాటిన్ అమెరికా వంటి చిన్న మార్కెట్లకు వాహనాలను ఎగుమతి చేయడంపై దృష్టిసారిస్తున్నామని ఒయమా తెలిపారు.

టార్గెట్ 10 లక్షల కస్టమర్లు

గత ఏడాదితో పోల్చితే 2017-18 సంవత్సరంలో 10 లక్షల మంది కొత్త కస్టమర్లను అదనంగా సంపాదించుకోవాలన్న లక్ష్యంతో ఉన్నట్టు హెచ్ఎంఎస్ఐ ప్రెసిడెంట్, సిఇఒ మినోరు కటో తెలిపారు. ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతున్నందు వల్ల తమ వ్యూహాన్ని అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. భారత మార్కెట్లో ఉన్న డిమాండ్‌ను తీర్చడమొక్కటే తమ లక్ష్యం కాదని, ప్రపంచ డిమాండ్‌ను తీర్చడానికి భారత్‌ను సమీప భవిష్యత్‌లోనే అంతర్జాతీయ ఎగుమతి కేంద్రంగా మార్చనున్నట్టు తెలిపారు.

అత్యంత విలువైన 'యాపిల్'

మార్కెట్ క్యాప్ రూ.53.24 లక్షల కోట్లు

న్యూఢిల్లీ: ఐ ఫోన్లతో యాపిల్ కంపెనీ అదృష్టం మారిపోయింది. కంపెనీ తాజా త్రైమాసిక ఆర్థిక ఫలితాలు బాగుండటంతో స్టాక్ మార్కెట్లో యాపిల్ కంపెనీ షేరు ధర రికార్డు స్థాయిలో 160 డాలర్లకు చేరింది. దీంతో ఒక్క రోజులోనే కంపెనీ షేర్ల మార్కెట్ విలువ (మార్కెట్ క్యాప్) 5,000 కోట్ల డాలర్లు పెరిగి 83,200 కోట్ల డాలర్లకు (సుమారు రూ.53.24 లక్షల కోట్లు) చేరింది. దీంతో ప్రస్తుతం ప్రపంచంలో యాపిల్ కంపెనీ అత్యంత విలువైన కంపెనీగా మారింది. కంపెనీ ఐఫోన్లలో త్వరలో మరిన్ని మోడల్స్ లాంచ్ చేయబోతోంది. దీంతో కంపెనీ షేర్లు మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.



జిఎస్‌టి రేట్లలో మార్పులుంటాయ్..



ఆర్థిక మంత్రి జైట్లీ భరోసా

న్యూఢిల్లీ: అమలు క్రమంలోని అనుభవాలను బట్టి జిఎస్‌టి రేట్లను సమీక్షించి అవసరమైన మార్పులు చేసే అవకాశం ఉందని ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ చెప్పారు. జమ్ముకశ్మీర్‌లో జిఎస్‌టి అమలుకు సంబంధించిన బిల్లుపై లోక్‌సభలో జరిగిన చర్చలో పాల్గొంటూ, జిఎస్‌టి రేట్లను సవరించే అవకాశాలు న్నాయని జైట్లీ సూచనప్రాయంగా వెల్లడించారు. జిఎస్‌టి నెట్‌వర్క్ యాజమాన్యానికి సంబంధించిన విమర్శలను ప్రస్తావిస్తూ, ప్రైవేట్ సంస్థలకు మెజార్టీ వాటాలున్నప్పటికీ అది ప్రభుత్వం చెప్పుచేతుల్లోనే ఉంటుందని జైట్లీ భరోసా ఇచ్చారు. జిఎస్‌టి నెట్‌వర్క్ బోర్డులో ప్రభుత్వ ప్రతినిధులే మెజార్టీ అని ఆయన చెప్పారు. పైగా కంపెనీ పద్దులను కాగ్ ఆడిట్ చేస్తుందని కూడా వెల్లడించారు. అసంఖ్యాకులైన ప్రజలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న భారత్ వంటి దేశాల్లో ఒకే రేటుతో కూడిన జిఎస్‌టి అమలు సరికాదని ఆయన స్పష్టం చేశారు. బిఎండబ్ల్యు కారు, సామాన్యుల పాదరక్షలకు ఒకే రేటు ఎలా ఉంటుందని ప్రశ్నించారు. చిన్న హైబ్రిడ్ కార్లపై జిఎస్‌టి తగ్గినా రేట్లు పెరగడంపై ఆయన విస్మయం వ్యక్తం చేశారు. దివ్యాంగులు ఉపయోగించే వీల్ చైర్ ధరలు జిఎస్‌టి వల్ల పెరిగాయన్న విమర్శలను ఆయన కొట్టివేశారు. దేశీయ ఉత్పత్తుల రంగాన్ని ప్రోత్సహించడం కూడా జిఎస్‌టి లక్ష్యమని చౌక దిగుమతులకు కళ్లెం వేస్తామని అన్నారు.

మిర్చిపై జిఎస్‌టి వద్దు...

లోక్‌సభలో జరిగిన చర్చలో పాల్గొన్న తెలుగుదేశం ఎంపి జయదేవ్ గల్లా.. ఎండు మిర్చిపై విధించిన 5 శాతం జిఎస్‌టిని ఎత్తివేయాలని కోరారు. ప్రాసెస్ చేయని ఉత్పత్తులు, సహజ పద్ధతుల్లో ప్రాసెస్ చేసిన ఉత్పత్తులపై కూడా జిఎస్‌టిని ఉపసంహరించాలని ఆయన కోరారు. జిఎస్‌టిని ప్రవేశపెడుతూనే మలేషియాలో యాంటీ ప్రాఫిటీరింగ్ చట్టాన్ని కూడా అమల్లోకి తెచ్చారనీ భారత్ కూడా అదే ఉదాహరణను అనుసరించాలని ఆయన కోరారు. జిఎస్‌టి వల్ల టెక్స్‌టైల్ పరిశ్రమ దారుణంగా దెబ్బ తిన్నదనీ ఈ పరిశ్రమపై జిఎస్‌టిని ఎత్తివేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ సభ్యుడు ఎం రాజమోహన్ రెడ్డి కోరారు. జిఎస్‌టి అమలు విషయంలో కేంద్ర రాష్ట్రాల మధ్య మరింత సమన్వయం అవసరమని ఆయన సూచించారు.

మార్స్ 'ఎం అండ్ ఎం' చాక్లెట్లు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): మార్స్ అనుబంధ సంస్థ మార్స్ ఇంటర్నేషనల్.. భారత్‌లో తన పోర్టుఫోలియో ను విస్తరించింది. మార్కెట్లోకి ఎం అండ్ ఎం బ్రాండ్ కింద చాక్లెట్, పీనట్‌తో రెండు వేరియంట్లను విడుదల చేసింది. అంతర్జాతీయంగా పేరొందిన బ్రాండ్లను భారత మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు మార్స్ చాక్లెట్ జనరల్ మేనేజర్ (ఇండియా) ఆండ్రూ లీకే తెలిపారు. రెండు షేరబుల్ ప్యాక్‌ల్లో ఎం అండ్ ఎం చాక్లెట్లు మార్కెట్లో అందుబాటులో ఉంటాయని చెప్పారు. 45 గ్రాములు, 100 గ్రాముల ప్యాక్‌ల్లో ఉండే ఈ చాక్లెట్ల ధరలు వరుసగా 80 రూపాయలు, 150 రూపాయలుగా ఉన్నాయి.

బినామీ లావాదేవీలకు చెక్

• ఆస్తుల కొనుగోళ్లకూ ఆధార్!

న్యూఢిల్లీ: దేశంలో నల్లధన బాబుల పని పట్టేందుకు మోదీ సర్కార్ మరో చర్యకు సిద్ధమవుతోంది. రియల్టీలో నల్లధన చలామణికి కట్టడి చేసేందుకు ప్రతి ఆస్తి కొనుగోలును 'ఆధార్'తో అనుసంధానం చేయాలని భావిస్తోంది. ఇక ఎవరైనా ఏదైనా స్థిరాస్తి కొనాలంటే వారు తప్పకుండా తమ ఆధార్ నంబర్ ఇవ్వాలి. లేకపోతే ఆస్తుల రిజిస్ట్రేషన్‌ను అనుమతించారు. ఈ చర్యతో రియల్ ఎస్టేట్ రంగంలో బినామీ లావాదేవీలకు పూర్తిగా తెరపడుతుందని అంచనా. గత ఏడాది తీసుకొచ్చిన బినామీ లావాదేవీల (నిషేధ) సవరణ చట్టంతో సంక్రమించిన అధికారాలకు తోడు ఆధార్‌ను కూడా అనుసంధానం చేస్తే రియల్టీ రంగంలో పెట్టే నల్లధన పెట్టుబడులకు పూర్తిగా తెరవేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. బినామీ లావాదేవీల (నిషేధ) సవరణ చట్టం, 2016 కింద బినామీ ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతో పాటు, అలాంటి ఆస్తులున్న వారికి భారీ జరిమానా, ఏడేళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. ఇక దేశంలో జరిగే ప్రతి స్థిరాస్తి కొనుగోలును ఆధార్‌తో అనుసంధానం చేస్తే రియల్టీలో నల్లధనానికి పూర్తిగా తెరపడుతుందని భావిస్తున్నారు. వచ్చే కొద్ది నెలల్లో ప్రభుత్వం దీనిపై నిర్ణయం తీసుకుంటుందని సమాచారం.

రియల్టీ బెంబేలు

ఇప్పటికే సంక్షోభంలో ఉన్న రియల్టీ రంగం తాజా వార్తలపై మరింత ఆందోళన చెందుతోంది. పాత పెద్ద నోట్ల రద్దుతో కుదేలైన రియల్టీ రంగం కోలుకుంటున్న సమయంలో రెరా చట్టం, జిఎస్‌టి రావడంతో మళ్లీ కష్టాల్లో పడింది. ఇపుడు 'ఆధార్' కూడా తోడైతే ఈ రంగం మరో రెండేళ్ల వరకు కోలుకునే అవకాశం లేదని పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అయితే ఆధార్ అనుసంధానం వలన బ్లాక్‌మనీతో కొనే రియల్టీ లావాదేవీలకే తప్ప, నిజమైన కొనుగోళ్లకు పెద్దగా ఢోకా ఉండదనే వాదనా వినిపిస్తోంది. ముఖ్యంగా ఉద్యోగులు, మధ్యతరగతి వర్గాల కోసం ఉద్దేశించిన ప్రాజెక్టులకు ఎలాంటి ఢోకా ఉండదని చెబుతున్నారు.



పిఎన్‌బి లాభం రూ.343 కోట్లు

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి) జూన్‌తో ముగిసిన మొదటి త్రైమాసికానికి 343 కోట్ల రూపాయల నికర లాభాన్ని ప్రకటించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో ఆర్జించిన నికర లాభం (306 కోట్ల రూపాయలు)తో పోల్చితే వృద్ధి 12 శాతంగా ఉంది. మొండి పద్దుల కోసం కేటాయింపులు తగ్గనందు వల్ల బ్యాంకులు లాభాలు పెరిగే అవకాశం ఏర్పడింది. సమీక్షా త్రైమాసికంలో మొత్తం ఆదాయం 7.36 శాతం వృద్ధి చెంది 13,475.41 కోట్ల రూపాయల నుంచి 14,468.14 కోట్ల రూపాయలకు చేరుకుంది. జూన్ చివరినాటికి స్థూల మొండి పద్దులు (ఎన్‌పిఎ) 13.75 శాతం నుంచి 13.66 శాతానికి తగ్గాయి. నికర ఎన్‌పిఎలు కూడా 9.16 శాతం నుంచి 8.67 శాతానికి చేరుకున్నాయి. సమీక్షా త్రైమాసికంలో మొండి పద్దుల కోసం కేటాయింపులు 19.14 శాతం తగ్గి 3,165.67 కోట్ల రూపాయల నుంచి 2,559.71 కోట్ల రూపాయలకు చేరాయి.

ఔషధాల అనైతిక మార్కెటింగ్‌కు కళ్లెం

ఫార్మా కంపెనీల మార్కెటింగ్ దూకుడుకు కళ్లెం వేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. మందుల దుకాణాల యజమానులకు గాలంవేసి, డాక్టర్లను మచ్చికచేసుకొని తమ ఉత్పత్తుల మార్కెట్ వాటాను పెంచుకోవడంలో దేశీయ ఫార్మా కంపెనీలు అనుసరించే వ్యూహాల వల్ల వినియోగదారులు నష్టపోతున్నారన్న విమర్శలు చాలాకాలంగా ఉన్నాయి. డాక్టర్లకు ఫార్మా కంపెనీలు ఖరీదైన బహుమతులు ఇవ్వడం, విదేశీ ట్రిప్పులను స్పాన్సర్ చేయడం, ఫార్మసిస్టులను బహుమానాలతో ప్రలోబపెట్టడం... చాలా కాలంగా జరుగుతోంది. ఈ అనైతిక విక్రయవ్యూహాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధపడుతోంది. ఫార్మా కంపెనీలు బహుమతులపై వెచ్చించే సొమ్ముకు రూ.1000 గరిష్ఠ పరిమితిని విధించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రపంచంలోని అతిపెద్ద ఫార్మా మార్కెట్లలో భారత్ ఒకటి. అయితే ఔషధ కంపెనీల మార్కెటింగ్ విశృంఖలత్వంపై ఇక్కడ ఎలాంటి ఆంక్షలు లేవు. స్వీయ నియంత్రణలకే వదిలేశారు. దీనిని ధనబలం ఉన్న కంపెనీలు అవకాశంగా వినియోగించుకొని, డాక్టర్లు తమ ఔషధాలు మాత్రమే సూచించేట్టుగా, ఫార్మసిస్టులు తమ ఔషధాలు మాత్రమే విక్రయించేట్టుగా ఆకర్షణీయమైన బహుమతులతో ఎరవేస్తుంటాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రధాన దేశాల్లో ఈ రకమైన విచ్చలవిడి మార్కెటింగ్ వ్యూహాలను కట్టడిచేసేందుకు చట్టాలున్నాయి. కంపెనీలు కూడా బుద్ధిగా వాటిని పాటిస్తుంటాయి. భారత్‌లో మాత్రం అవినీతి, లంచాలతో డాక్టర్లను బుట్టలో వేసుకోవడం సాధారణ విషయం. ఈ నేపథ్యంలో ఫార్మా ఉత్పత్తుల మార్కెటింగ్‌కు కఠినమైన నిబంధనలతో మార్గదర్శకాలను సిద్ధం చేస్తున్నట్టు రాయిటర్స్ వార్తాసంస్థ వెల్లడించింది.

కొత్త టెక్నాలజీలతో విస్తరణ

• క్లౌడ్ ప్లాట్‌ఫామ్ గోడాడీ వెల్లడి



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : భారత్‌లో కార్యకలాపాలను విస్తరించేందుకు చిన్న, మధ్య తరహా వ్యాపారాలపై మరింతగా దృష్టిసారించనున్నట్లు క్లౌడ్ ప్లాట్‌ఫామ్ సంస్థ.. గోడాడీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఆండ్రూ కీ, గోడాడీ ఇండియా వైస్ ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ నిఖిల్ అరోరా తెలిపారు. కంపెనీ భారత మార్కెట్లోకి ప్రవేశించి ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం నాడిక్కడ వారు విలేకరులతో మాట్లాడారు. గోడాడీకి భారత మార్కెట్ ఎంతో కీలకమైనదని, కొత్త టెక్నాలజీలతో కార్యకలాపాలను మరింతగా విస్తరించాలని చూస్తున్నట్లు సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఆండ్రూ తెలిపారు. భారత్‌లో 5.1 కోట్ల చిరు వ్యాపారాలు ఉండగా ఇందులో కేవలం 1.2 కోట్ల మంది మాత్రమే టెక్నాలజీ ఆధారిత సర్వీసులను వినియోగిస్తున్నారని చెప్పారు. గోడాడీకి భారత్‌లో 7.5 లక్షల మంది వినియోగదారులున్నారని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లో కంపెనీ 700 సంస్థలకు సేవలందిస్తోందని, ఈ సంఖ్యను మరింతగా పెంచుకోవాలని చూస్తున్నారు. కంపెనీ కార్యకలాపాలు ప్రారంభమై ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రొడక్ట్ రెన్యువల్స్‌పై 40 శాతం వరకు రాయితీ ఇస్తున్నట్లు కంపెనీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నిఖిల్ అరోరా తెలిపారు. వినియోగదారులకు ఎప్పటికప్పుడు కొత్త టెక్నాలజీలను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం గోడాడీ... గుర్గావ్, హైదరాబాద్‌ల్లో రెండు సెంటర్లను నిర్వహిస్తోందని చెప్పారు.

డేటావిండ్‌లో తగ్గిన ఉత్పత్తి

• ఉద్యోగాలు గల్లంతు

హైదరాబాద్: లోకాస్ట్ టాబ్లెట్లను తయారు చేస్తున్న డేటావిండ్.. హైదరాబాద్‌లోని తన ప్లాంట్‌లో ఉత్పత్తిని సగానికి సగం తగ్గించి వేసింది. అమ్మకాలు తగ్గిన కారణంగానే ఉత్పత్తిని తగ్గించినట్టు తెలుస్తోంది. కంపెనీ ఉత్పత్తిని తగ్గించిన ఫలితంగా చాలా మంది ఉపాధిని కోల్పోయినట్టు కార్మికులు ఆరోపిస్తున్నారు. తమకు న్యాయం చేయాలంటూ తెలంగాణ జాయింట్ కమిషన్ (లేబర్) ఆర్ చంద్రశేఖరమ్‌కు ఫిర్యాదు చేశారు. ఇందులో కంపెనీ ఉద్యోగులను తొలగించినట్టు పేర్కొన్నారు. అయితే ఈ విషయమై కంపెనీ నుంచిత్వరలో వివరాలు తెలుసుకోనున్నట్టు చంద్రశేఖరమ్ పిటిఐకి తెలిపారు. హైదరాబాద్ ప్లాంట్‌లో ఉత్పత్తిని సగానికి తగ్గించామని, టాబ్లెట్ల తయారీకి అవసరమైన విడిభాగాల కోసం ఎదురుచూస్తున్నట్టు కంపెనీ పేర్కొంది. అమృత్‌సర్‌లో ఉన్న ప్లాంట్‌లో ఉత్పత్తి కొనసాగుతోందని తెలిపింది. టాబ్లెట్ల ఉత్పత్తిని ప్రస్తుత లోకేషన్ నుంచి మార్చుతున్నామని, ఇందుకు ఇష్టపడని ఉద్యోగులు కంపెనీకి వ్యతిరేకంగా ఫిర్యాదు చేసినట్టు పేర్కొంది. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో ఉన్న తమ ఉత్పత్తి కేంద్రంలో కొంత మంది కార్మికులు విధ్వంసం సృష్టించినట్టు కంపెనీ ఆరోపిస్తోంది. సికింద్రాబాద్‌లో కొత్త కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్టు ఉద్యోగులకు తెలియజేశామని, అయినప్పటికీ శంషాబాద్ పరిసరాల్లోని ఉద్యోగులు చాలా ఆందోళనకు గురైనట్టు పేర్కొంది. ప్రతిపాదిత ప్లాంట్‌కు మారడం ఇష్టంలేని వారు ఫిర్యాదు చేశారని, ఉత్పత్తి కేంద్రంలోనూ విధ్వంసానికి పాల్పడటంతో తొలగించాల్సి వచ్చిందని కంపెనీ చెబుతోంది. అయితే కంపెనీలో ఎంత మంది ఉద్యోగాన్ని కోల్పోయింది స్పష్టంగా తెలియరాలేదు. హైదరాబాద్ ప్లాంట్‌లో ఒకప్పుడు 500 మంది పనిచేసే వారు. ఇప్పుడు మాత్రం డజను మంది ఉన్నట్టు తెలుస్తోంది. అయితే హైదరాబాద్‌లోని ప్లాంట్‌ను తాము మూసివేయలేదని డేటావిండ్ చెబుతోంది. సప్లయర్ల నుంచి రావాల్సిన విడిభాగాల కోసం ఎదురుచూస్తున్నట్టు పేర్కొంది.

వోల్టాస్ లాభంలో 18 శాతం వృద్ధి

న్యూఢిల్లీ: టాటా గ్రూప్‌నకు చెందిన వోల్టాస్ జూన్‌తో ముగిసిన మొదటి త్రైమాసికంలో 1,962.37 కోట్ల రూపాయల ఆదాయంపై 187.91 కోట్ల రూపాయల నికర లాభాన్ని ప్రకటించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో 1,844.81 కోట్ల రూపాయల ఆదాయంపై 159.67 కోట్ల రూపాయల నికర లాభాన్ని కంపెనీ ఆర్జించింది. సమీక్షా త్రైమాసిక లాభంలో 17.68 శాతం వృద్ధి నెలకొంది. ఎలక్ట్రో మెకానికల్ ప్రాజెక్టులు, సర్వీసుల నుంచి రాబడి 580 కోట్ల రూపాయల నుంచి 661 కోట్ల రూపాయలకు పెరిగింది.

వోకార్డ్ నష్టం రూ.410 కోట్లు

న్యూఢిల్లీ: ఔషధాల కంపెనీ వోకార్డ్ జూన్ తో ముగిసిన మొదటి త్రైమాసికానికి 410 కోట్ల రూపాయల కన్సాలిడేటెడ్ నికర నష్టాన్ని ప్రకటించింది. యుకెలో కేసు సెటిల్‌మెంట్ కోసం పెద్ద మొత్తంలో వెచ్చించాల్సి రావడంతో కంపెనీపై దెబ్బపడింది. క్రితం ఆర్థిక సంవత్సరం జూన్ త్రైమాసికంలో కంపెనీ 15.89 కోట్ల రూపాయల నికర లాభాన్ని ఆర్జించింది. సమీక్షా త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ రాబడి 1,090.83 కోట్ల రూపాయల నుంచి 891 కోట్ల రూపాయలకు తగ్గిపోయింది.





కేసుల పిశాచి కాంగ్రెస్

మొత్తం వాళ్లు వేసిన కేసులు 196... నీటిపారుదల ప్రాజెక్టుల మీదే 160: కేసీఆర్

విలన్.. పిశాచి.. భూతం.. కాంగ్రెస్

కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రం గొంతు నులిమేయడానికి 196 కేసులు వేసి విష పూరితంగా పనిచేస్తున్న విలన్ ఈ కాంగ్రెస్ పార్టీ. ఇది నేను ఈ రోజు కొత్తగా చెప్తున్నది కాదు. 2001 ఏప్రిల్ 27న జలదృశ్యంలో నా మొదటి స్పీచ్‌లో ప్రకటించిన.. "తెలంగాణలో ఈ రోజు ఏర్పడిన ఈ దుస్థితికి విలన్ నంబర్ వన్ కాంగ్రెస్" అని చెప్పిన. ఇది 100 శాతం నిజం. నాటి నుంచి నేటి దాకా తెలంగాణ ప్రజల పాలిటి పిశాచి.. ఈ కాంగ్రెస్ భూతం. ఉన్న తెలంగాణను ఫజల్ అలీ కమిషన్ సిఫారసుకు, ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా ఏపీలో విలీనం చేసినటువంటి నాటి ప్రధానమంత్రి నెహ్రూ తెలంగాణ ప్రజల గోస పోసుకున్నడు. 1969లో ఉద్యమం వచ్చి తెలంగాణ కావాలని అడిగితే.. ఆయన బిడ్డనే.. ఇందిరాగాంధీ 400 మందిని ఫైరింగ్‌ల చంపిచ్చి వేల మందిని పీడీయాక్ట్‌లో జైళ్లల్ల పెట్టి ఉద్యమాన్ని కించపరిచింది. ఆరోజు 11 మంది ఎంపీలు గెలిచిపోతే.. ప్రజల తీర్పును తిరస్కరించి కాలదొక్కింది కాంగ్రెస్‌పార్టీ. 'తెలంగాణకు ముల్కీ రూల్స్ ఉండాలె' అని సుప్రీం తీర్పు ఇస్తే.. దాన్ని బేఖాతరు చేస్తూ రాజ్యాంగసవరణ చేసి, ముల్కీరూల్స్‌ను రద్దు చేసి ఉద్యోగులు, నిరుద్యోగుల నోట్లో మట్టికొట్టింది.. ఇదే కాంగ్రెస్ పార్టీ. తెలంగాణ ఇస్తమ'ని 2004లో ప్రకటించింది. టీఆర్‌ఎస్‌తో దోస్తీగట్టి అధికారాన్ని కైవసం చేసుకుని మళ్ల కొన్ని వందల మంది చచ్చిపోవడానికి కారణమైంది. తెలంగాణను ఆ పార్టీ మంచిమాటతోని ఇవ్వలే. ఇక్కడ బతుకుతమేమో.. అనే ఉద్దేశంతో ఇచ్చిను తప్ప ప్రజల మీద ప్రేమ[illegible]తో ఇయ్యలే.



కాంగ్రెస్‌తో లక్ష మందికి గోస

కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న విధానాల వల్ల.. కాంట్రాక్టు నర్సులు, లెక్చరర్లు, టీచర్లు.. ఇలా దాదాపుగా లక్ష పైచిలుకు మంది విపరీతమైన ఇబ్బందులు పడుతున్నరు. వాళ్లపైన కూడా సమీక్ష చేసి అన్ని శాఖలకూ నేను చెప్తున్న.. 'రెగ్యులరైజ్ చేస్తే కోర్టు వ్యతిరేకించే పరిస్థితి ఉంటే వాళ్లకు జీతం పెంచండి' అని. గతంలో కాంగ్రెస్ పార్టీ ఒకసారి ఇలాగే కేసు వేస్తే.. కాంట్రాక్టు లెక్చరర్లు పోయి గాంధీభవన్ ముందు పోయి నిరసన తెలిపిన్రు. అయినాగానీ వాళ్లు ఆ బుద్ధి మానలేరు. టీఆర్‌ఎస్ ఒక లక్ష కుటుంబాలకు లబ్ధి కలిగిస్తే.. రాజకీయంగా మాకు నష్టం కదా అనేటువంటి ఒక కుత్సితమైన బుద్ధి. అది నెగెటివ్ థింకింగ్. అది కాంగ్రెస్‌పార్టీకి బూమెరాంగ్ అవుతది. నాక్కూడా రాజకీయాలు తెలుసు. కాంట్రాక్టు లెక్చరర్లు అమాయకులా? తెల్వదా వాళ్లకు.. ఎవరు అడ్డుకున్నరో? కరెంటు ఉద్యోగులు, హోంగార్డులు అమాయకులా? వాస్తవానికి నేను హోంగార్డులపై నిర్ణయం తీసుకున్నా. అసెంబ్లీలో ప్రకటన కూడా చేసిన. కానీ ఇదొచ్చిన తర్వాత ఆగిపోయినం. రెగ్యులరైజేషన్ చేయొద్దంటే ఏంచెయ్యాలి? వాళ్లకు రెగ్యులరైజ్ చెయ్యపోయినా జీతం పెంచే ప్రతిపాదన తయారుచేయండని డీజీపీగారికి చెప్తే.. ఇప్పుడాపనిలో ఉన్నరు. త్వరలో హోంగార్డులను పిలిపించి వాళ్లతో ఇదే జనహితలో నేను మాట్లాడేది ఉంది. వాళ్ల సమస్య కూడా పరిష్కారం చేస్తం. క్రమబద్ధీకరణ చేయలేకపోయినా.. కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసి అర్ధాకలితో ఉన్నరో వాళ్ల కడుపులు నింపే ప్రయత్నం ప్రభుత్వం తప్పకుండా చేస్తుంది. ఈ కాంగ్రెస్ దుష్టపన్నాగాలను తిప్పకొడతం. కాంగ్రెస్‌కు ఏం శిక్ష విధించాలో కూడా ఈ కుటుంబాలవాళ్లే ఆలోచించాలని నేను కోరుతున్నా. రాష్ట్ర ప్రజలు కూడా ఆలోచించాలి.

కాంగ్రెస్ కాళ్ల కింద భూమి కదులుతోంది

వచ్చే జూన్‌కు కాళేశ్వరం నీళ్లు వస్తయంటే కాంగ్రెస్ వాళ్ల గుండెలు అవిసిపోతున్నయ్. వాళ్ల కాళ్లకింద భూమి కదిలిపోతా ఉంది. ఏంజేసైనా సరే దాన్ని ఆపాలె. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు మీద 119 కేసులు. కాంగ్రెస్ పార్టీకి ఎందుకింత దుగ్ధ? భూసేకరణకు ఇయ్యాల మేమిస్తున్నది రూ.6, 9, 12 లక్షలు. నేనడుగుతున్న.. కాంగ్రెస్ పార్టీ మొతత్తం చరిత్రలో మీరు కట్టిన ప్రాజెక్టులకు మీ మొఖాలకు ఎన్నడన్న ఆరు లక్షలిచ్చిన్రా? పునరావాసం కింద రైతులు, భూనిర్వాసితులు ఇల్లు కట్టుకోవడానికి మీ జిందగీలో, మీ పరిపాలనలో రూ.5.04 లక్షలు మీరిచ్చిన్రా? రూ.70 వేలు ఇచ్చి చేతులు దులుపుకొన్రు. ఇందిరా ఆవాస్ యోజన ఇల్లిచ్చి చేతులు దులుపుకొన్రు. ఇవన్నీ చరిత్ర. ప్రజలు ఇవన్నీ చూస్తున్నరు. నేన్జెప్పేది తప్పయితే శిక్ష మాకు విధిస్తరు. రైటయితే అదే కాంగ్రెస్‌కు శిక్ష విధిస్తరు.





దేశంలో ఎక్కడా లేదు!

భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విచిత్రమైన పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉంది. ఇది స్పష్టంగా స్పటికసదృశంగా మనకు కనపడుతున్న చిత్రం. తెలంగాణ వచ్చిన కొత్తలో కాంగ్రెస్ పార్టీ వాళ్లు తమకే అధికారం వస్తుందని ఆశించి భంగపడ్డరు. ప్రజలు వాళ్లను తిరస్కరించిన్రు. కారణమేందంటే.. తెలంగాణ ఉద్యమ సమయంలో వాళ్లు వ్యవహరించిన శైలి. వాళ్లకు కమిట్‌మెంట్ లేకపోవడం. ఏ ఒక్కరోజూ కూడా రాష్ట్రసాధన కోసం చిత్తశుద్ధితో పనిచేయకపోవడం. చివరికి ఒక ముఖ్యమంత్రి నిండు శాసనసభలో లేచి.. తెలంగాణప్రాంతానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వను రాసుకో పో అంటే ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా లేచి కనీసం ఇదేమిటండీ అన్యాయం అని మాట్లాడని వైనం. వీటన్నిటినీ గమనించిన ప్రజలు ఎన్నికల్లో వీళ్లను తిరస్కరించిన్రు. కష్టపడి 14-15 సంవత్సరాలు అనేక అవమానాలు, అవహేళను, చీత్కారాలు ఎదుర్కొని.. మొత్తం దేశ రాజకీయ వ్యవస్థను ఒప్పించి తెలంగాణను సాధించిన టీఆర్‌ఎస్‌కు పట్టం కట్టిన్రు. ఇది అందరికీ తెలిసినటువంటి చరిత్ర. దీంతో ఆశోపహతులైన, ఆశాభంగానికి గురైన కాంగ్రెస్ నేతలకు టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అనేక పటిష్టమైన పథకాలు, ప్రజోపయోగ, సంక్షేమ కార్యక్రమాలు, అర్ధాకలితో అనేక శాఖల్లో పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగుల కోసం ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో కన్నుకుట్టి.. 'మాకు పుట్టగతులు లేలకుండా అయితమ'న్న ఒక దుగ్ధతోటి కేసుల పురాణం మొదలుపెట్టిన్రు.

కరెంటు ఉద్యోగులది క్రమబద్ధీకరణ కాదు..

ఇహ కరెంటు వాళ్లు. వాళ్లను సప్లై చేసేదానికొ ఒక కాంట్రాక్టరుంటడు. ఆ కాంట్రాక్టరు.. వీళ్లకు వేతనం ఎంతిస్తనని చెప్తడో అంతియ్యడు. 15% ఆయన కమీషన్ తీసుకుంటడు.. ఈ దురవస్థలో పాపం విద్యుత్ కార్మికులు చేసే పనులు ఎంతో రిస్కుతో ఉంటయి. వాళ్లకు డ్యూటీ అవర్స్ లేవు. రాత్రి లేదు. పగల్లేదు. వర్షం పడ్డా, స్లిప్పయినా.. పడ్డా.. చచ్చినా.. స్తంభాలు ఎక్కాలె. జనరేటర్లు, టర్బైన్లు, ఉష్ణోగ్రత ఎక్కువ ఉండేటి ప్రాంతాల్లో పనిచెయ్యాలె. టార్చర్‌గా ఉండే ఉద్యోగం చేస్తరు. వాళ్లకు అన్యాయం జరుగుతోందంటే.. వాళ్లకు న్యాయం చేద్దామని చెప్పి, కాంట్రాక్టర్ల పరిధిలోంచి వారిని తప్పించి వాళ్లకో స్కేల్ డిసైడ్ జేసినం. రెగ్యులరైజేషన్ చెయ్యలే. నిజానికి వాళ్లను అబ్జార్బ్ చేసుకున్నరు. వాళ్లు డిపార్ట్‌మెంట్‌లో ఉంటేనే రెగ్యులరైజ్ చేసినట్టు. కానీ, వాళ్లు డిపార్ట్‌మెంట్‌లో లేరు. సప్లై చేసిన కాంట్రాక్టర్ల విషకౌగిలిలో ఉన్నరు. నేను ఏజీగారికి కూడా చెప్పిన, నేను కూడా ప్రయత్నం చేస్తా. కోర్టువారికి కూడా నేను అప్పీల్ జేస్త ఉన్నా.. ఇది రెగ్యులరైజేషన్ కాదు. అబ్జార్షన్. కోర్టువారు దయచేసి దీన్ని పరిగణనలోకి తీసుకోవాలని ప్రార్థిస్తున్నా.



సింగరేణి ఉద్యోగుల నోళ్లు కొట్టారు

సింగరేణి ఉద్యోగుల నోళ్లు కొట్టింది కూడా వీళ్లే. డిపెండెంట్ల ఉద్యోగాల హక్కును తొలగించింది ఎవరు? తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం. దాన్ని కాంగ్రెస్ పార్టీ యథతథంగా కొనసాగించింది. మేం దాన్ని తీయిస్తే కోర్టుకుపోయి రద్దు చేయించింది కాంగ్రెస్ పార్టీ. ఇది తెల్వదా? న్యాయంగా పనిచేసే వాళ్లకు న్యాయం చేద్దాం. కాంట్రాక్ట్ ఉద్యోగుల కడుపు నింపుదాం. అలా ఆలోచించకుండా.. 'మేం చేయలేదు కాబట్టి మీరు చేయొద్దు. మీరు చేస్తే మాకెట్లా అయితది' అని కుత్సితంగా ఆలోచిస్తారా? దీన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించం.

హైకోర్టుకు ధన్యవాదాలు..

రెగ్యులరైజేషన్ చేయకూడదు.. అందరికీ అవకాశమియ్యాలని సుప్రీంకోర్టు తీర్పుంది కాబట్టి హైకోర్టు వారు దాన్ని అనుసరించి తీర్పు ఇస్తా ఉన్నరు. వారిని మనం తప్పు పట్టడానికి వీల్లేదు. కోర్టువారిని నేను అభినందిస్తా ఉన్నా. కోర్టు చాలా మానవతాకోణంతోని తీర్పు వెలువరించిందియ్యాల. నెలరోజులు ఆపినప్పటికీ.. స్కేల్ ఇవ్వమని చెప్పి, స్కేలు కూడా వాళ్లే చెప్పిన్రు. విద్యుత్ బోర్డు వాళ్లు ప్రతిపాదించినదానికంటే ఇంకో రూ.400-500 ఎక్కువపెట్టి రౌండ్‌ఫిగర్ చేసి పెంచిన్రు. బోర్డువాళ్లు ప్రతిపాదించింది చూస్తే.. హైలీ స్కిల్డ్‌కు రూ.21,784 ప్రపోజ్ చేసిన్రు. కోర్టు రూ.22 వేలు ఇయ్యమని చెప్పింది. స్కిల్డ్ 17,500 ఉంటే దాన్ని 18 వేలు చేసిన్రు. సెమీ స్కిల్డ్ 14 వేల చిల్లరుంటే.. దాన్ని 15 వేలు చేసిన్రు. అన్‌స్కిల్డ్ రూ.12,149 ఉంటే రూ.13 వేలు చేసిన్రు. నేనీరోజు కోర్టువారు అవలంబించిన మానవతా దృక్పథానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నా. కార్మికులు చిన్నబుచ్చుకోకుండా వాళ్లకు మానసిక స్థైర్యం కల్పించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నేను సంస్థల వారిని కోరినా, వారు కూడా అంగీకరించినారు.. దాని ప్రకారం, కోర్టువారిచ్చిన దానికంటే కూడా ఇంకొక వెయ్యి రూపాయలు ఎక్కువిస్తున్నాం అందరికీ కూడా. అంటే, రూ.22 వేలు ఇవ్వాలని కోర్టు చెప్తే మేం 23 వేలు ఇవ్వదల్చుకున్నాం. అట్లనే 18 వేల వాళ్లకు 19 వేలు ఇవ్వదల్చుకున్నాం. 15 వేల వాళ్లకు 16 వేలు.. 13 వేల వాళ్లకు 14 వేలు ఇవ్వదల్చుకున్నాం. దీనివల్ల సంస్థలకు రూ.25.08 కోట్ల రూపాయలు అదనపు భారం వస్తది. అయినా, వాళ్లను ఆదుకోవాలనే ఉద్దేశంతో కోర్టు చూపించిన స్ఫూర్తితో వాళ్లకు ఈ డబ్బులు ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. అంతే పేమెంట్ ఇస్తం. కోర్టుకు ఇంకో ధన్యవాదాలేంటంటే.. కాంట్రాక్టర్లు పిటిషన్ వేస్తే దాన్ని తిరస్కరించిన్రు. ఆ దళారీ వ్యవస్థను కోర్టే తీసేసింది కాబట్టి కార్మికులకు రక్షణ వచ్చింది. వారు చిన్నబుచ్చుకునే అవసరం లేదని కార్మికులకు నేను పిలుపిస్తా ఉన్న.



స్టే.. స్టే... స్టే...!

సెక్రటేరియట్ కడతమంటే స్టే! ఆర్మీ ఆధీనంలో ఉన్న బైసన్‌పోలో గ్రౌండ్స్ తీసుకుంటమంటే స్టే. క్రీడలకు ఆ 15 ఏకరాలే ఉన్నాయా హైదరాబాద్‌ల? గచ్చిబౌలి స్టేడియం ఎవడన్నా వాడుతున్నాడా? అక్కడ ఎన్ని బిల్డింగులు వేస్తుగా ఉన్నాయి? అక్కడెవరన్నా ఆడుతున్నరా? హకీంపేట్ దగ్గరున్న 200 ఎకరాల స్పోర్ట్స్ స్కూల్ జాగాల ఎవరన్న ఆడుతున్నరా? ఉప్పల్ స్టేడియంలో ఎవరన్నా ఆడుతుండగా చూసిన్రా? 500 ఎకరాల పైచిలుకు ఆటస్థలాలున్నాయి హైదరాబాద్‌ల. ఆ 15 ఎకరాలే మొత్తం ప్రపంచమట. అంటే.. "మేం గవర్న్‌మెంట్ల ఉన్నప్పుడు మాతో ఏంగాలె.. మేం ఏం చెయ్యలె. మీరేం చెయ్యొద్దు. నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో మేం విఫలమయ్యాం. రాష్ట్రానికి ఒక సెక్రటేరియట్ ఉండొద్దు. మేమంతా ముండమోపి పనులు చేసినం. మీరుకూడా అట్లనే ఉండాలె" " ఇదీ ఈ రోజు కాంగ్రెస్ ఆలోచన. అలా ఎందుకుంటాం? ఒకటే మాట నేను చెప్తా ఉన్నా.. ఎవరు ఎన్ని వెకిలి ప్రయత్నాలు చేసినా తెలంగాణను అభ్యుదయపథంలో నడిపే మా ఏకాగ్రతను మరల్చలేరు.

సాగునీటికి కాంగ్రెస్ అడ్డు..



పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంగానీ.. డిండి ఎత్తిపోతల పథకం గానీ.. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంగానీ.. సాగునీరు రాకుండా రకరకాల కేసులు వేయడం. జీవో 123 తెస్తే దాని మీద కేసు. దాన్ని చట్టం చేసి రాష్ట్రపతి ఆమోదం పొందితే దాని మీద కేసు. నిన్ననే పడ్డది పిల్ హైకోర్టులో. ఇంకా విచిత్రమేందంటే.. కొండపోచమ్మ సాగర్ అని ఒకటుంది. కాళేశ్వరం నుంచి నీళ్లు వస్తూ ఎల్లంపల్లి, మిడ్‌మానేరు, అక్కడి నుంచి అనంతగిరి, రంగనాయక్‌సాగర్, మల్లన్నసాగర్ వచ్చి.. చివరిదశలో 620 మీటర్ల ఎత్తులో ఉండే కొండపోచమ్మసాగర్‌కు వస్తాయి. దాన్లో మునిగిందంతా నేను ఎమ్మెల్యేగా ఉన్న నియోజకవర్గమే. బైలంపూర్, తానేదార్‌పల్లి, మామిడాలపల్లి.. అనే మూడు ఊళ్లు హెచ్‌ఎండీయేలో అంతర్భాగంగా ఉన్నయ్. అట్లనే మర్కుక్, పాములపర్తి అనే రెండు ఊళ్లు కూడా హెచ్‌ఎండీయేలో ఉన్నయ్. హెచ్‌ఎండీయేలో ఉన్నవాటికి రిజిస్ట్రేషన్ విలువ ఎక్కువ ఉంది. రూ.9-10 లక్షల దాకా ఉంది. అవసరం ఉండి కొనుక్కునేవాళ్లు ఎక్కువ రేటు కూడా ఇస్తాఉన్నరు. నా నియోజకవర్గం కదా ఆ రైతులది అని నేనే స్వయంగా పిలిచి 'మీకు పరిహారం రీజనల్‌గా నేనిప్పిస్త తీసుకోండి. మిగతావి పునరావాసంలో నేనే దగ్గరుండి చేయిస్త' అని హామీ ఇస్తే నా మాట కాదనకుండా గౌరవించి భూమి ఇచ్చిన్రు. దానికి కావాల్సింది 4,400 ఎకరాల భూమి. అందులో 4,200 ఎకరాల భూసేకరణ అయిపోయింది. అంటే దాదాపు 99 శాతం అయిపోయినట్టు. ఆ ఒక్క శాతమూ కాకుండా ఆపింది ఘనత వహించిన కాంగ్రెస్ పార్టీ. దీన్ని బట్టి ఆ పార్టీ ఏం ఆశిస్తున్నట్టు? ఆ పార్టీ వైఖరి ఏంది? ఆ 200 ఎకరాల వాళ్లు ఎవరంటే కాంగ్రెస్ కార్యకర్తలు. ఆ పార్టీ ఆఫీస్‌బేరర్లు, ఎంపీపీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు. వాళ్లను అడ్డం పెట్టుకుని కొండపోచమ్మసాగర్‌ను ఆపుతారా? ఆపవచ్చా? మీదొక రాజకీయ పార్టీనా? ఇంత దివాలా తిసిపోయిన్రా? ఎందుకింత దరిద్రపు ఆలోచన్లు చేస్తున్నరు? ఇప్పటికి 100 సార్లు చెప్పిన నేను.. శాసనసభలో కూడా చెప్పిన.. కొత్తగ సాధించుకున్న రాష్ట్రానికి మనకి మనమే శాపాలు విధించుకోవద్దు. మీ చిల్లర రాజకీయాల కోసం తెలంగాణను చిన్నగ చేయొద్దు అని చెప్తే.. పూర్తి విషపూరితంగా, నెగెటివ్ బుద్ధి పెట్టుకుని దుర్మార్గంగా చేస్త ఉన్నరు. వీళ్లకు ప్రజలే బుద్ధి చెప్పాలె.

ప్రజలకు కరెంటు కూడా రానివ్వరా?

తెలంగాణకు కరెంటు ఎంత ముఖ్యమో, ఎంత ఆవశ్యకతనో 30ఏండ్ల గోస అనుభవించిన ప్రజలకు తెలుసు. రైతులకు తెలుసు. ఎన్ని బాధలు పడ్డం? కరెంటు కోతలకు హైదరాబాద్ నగరం కూడా అతీతం కాలే. 'మాకు కరెంటివ్వండి లేకపోతే వేరే రాష్ట్రాలకు వెళ్లిపోతా'మంటూ పారిశ్రామికవేత్తలు ఫ్యాప్సీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ దగ్గర ధర్నా చేసిన్రు. అంత దురవస్థలో కరెంటుంటే.. ఆగమేఘాల మీద మేం క్లియరెన్సులు తెస్తే, సాంకేతిక కారణాలు పెట్టి యాదాద్రి స్టేషన్, భద్రాద్రి స్టేషన్ మీద కూడా కేసులు వేసిన్రండీ. అంటే ఎంత గొప్ప దివాలాకోరు పార్టీ కాంగ్రెస్ అనేది అర్థం చేసుకోవచ్చు. 'ప్రజలకు కరెంటు రాకున్నా పర్వాలేదు. ప్రజలకు మంచినీళ్లు రాకున్నా పర్వాలేదు. ప్రజలకు సాగునీరు కూడా రావద్దు. మా రాజకీయాలు నెరవేరాలి" ..ఇదా మీ రాజకీయం? ఇదేనా కొత్త రాష్ట్రంలో ఒక జాతీయపార్టీ రాజకీయాలు అవలంబించే విధానం? నేను బయల్దేరుత. శ్రీరాంసాగర్ ఫౌండేషన్ వేసిన తర్వాత రాష్ట్రం మొత్తం ఒక రౌండ్ వేస్తా. వీళ్లబతుకును బ్రహ్మాండంగా చౌరస్తాలో ప్రజాక్షేత్రంలో ఎండగడతను. ఈ దుర్మార్గపూరిత, క్షుద్రరాజకీయాలు ఎవరి మేలు కోసం చేస్తరో, ఎంతకాలం చేస్తరో కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలె.

ప్రజలు వాతపెట్టినా బుద్ధిరాలే

ఒక బాధ్యతగల ముఖ్యమంత్రి ప్రజలకు గుర్తుచేస్తా ఉన్న.. నీటిపారుదల ప్రాజెక్టులు గతంలో ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు చేపట్టినవి నీళ్లిచ్చే ఉద్దేశంతో పెట్టినవి కావు. వాటన్నిటినీ మనం రీడిజైన్ చేసుకున్నం. చేసుకుంటున్నం. ఒక బాధ్యతగల సీఎంగా నేను శాసనసభలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తా. వినండి. ఏమైనా సూచనలు చెప్పదల్చుకుంటే చెప్పండి అంటే.. పారిపోయింది కాంగ్రెస్ పార్టీ వాళ్లు. ఏం సాధించిన్రు వీళ్లు పారిపోయి? కారణమేంది? కొత్తగా ఏర్పడిన రాష్ట్ర అభివృద్ధిలో మీకు ప్రధాన ప్రతిపక్షంగా ప్రజలు ఒక పాత్ర ఇచ్చారు. దానికి అంత అసహనమెందుకు? అంత చొక్కాలు చించుకోవడమెందుకు? చాలాటైముంది ఎన్నికలకు.. ఇంతలోనే అంత మిడిసిపాటెందుకు? మేమేదైనా పొరపాటు చేస్తే ప్రజలు శిక్షిస్తరు. వరంగల్ ఉప ఎన్నికలప్పుడూవీళ్లు అడ్డం పొడుగు మాటలు మాట్లాడితే నేనొకటే చెప్పిన.. "మీరు వాళ్లు మాట్లాడింది విన్నరు. నేను మాట్లాడింది వింటున్నరు. ఎవలది తప్పుంటే వాళ్లకు కర్రుగాల్చి వాతపెట్టమన్న. మా అభ్యర్థి 4,64,000 మెజారిటీతో గెల్పిండు. దాంతోనన్నా బుద్ధి రావాల.

ఎన్ని కేసులండీ?



నీటి పారుదల ప్రాజెక్టుల మీద 164 కేసులా? గవర్నమెంట్ ఆర్డర్ తియ్యాలె.. కాంగ్రెస్ పార్టీ కేసు వెయ్యాలె. ఈ విధంగా తయారైంది వ్యవస్థ. అంటే.. 'మేమేం చెయ్యలేదు. ఆ రోజు సమైక్య రాష్ట్రంలో ఆంధ్రా పాలకుల అడుగులకు మడుగులొత్తినం. వీళ్లిప్పుడన్నీ చేస్తే మాకు పుట్టగతులుండయి' అనే దివాలాకోరు రాజకీయ విధానంతో వ్యవహరిస్తున్రు. నూతనంగా వచ్చిన రాష్ట్రం, చాలా నిర్మాణాత్మకంగా ముందుకు పోవాలె. మంచిగా ముందుకు పోవాలె. సాగునీరు రావాలె, కరెంటు రావాలె, ప్రజలకు మంచి జరగాలె, అర్ధాకలితో పనిచేసే ఉద్యోగుల పొట్టలు నిండాలె అనే ఒక పాజిటివ్ వైఖరి తీసుకోకుండా కేవలం తమ చిల్లర మల్లర రాజకీయాల కోసం పనికిమాలిన రాజకీయ లబ్ధి కోసం నీచాతినీచంగా ప్రవర్తిస్తూ కేసులేస్త ఉన్నరు. అది మేంగూడ గమనిస్తా ఉన్నం. ఉద్యోగాల నోటిఫికేషన్ల మీద కేసులు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ మీద కేసులు. ఫలితాలిచ్చి ఉద్యోగమిస్తే కేసులు. సింగరేణి డిపెండెంట్ ఎంప్లాయిస్‌కు అవకాశం కల్పిస్తే దాని మీద కేసులు. అన్నీ గూడా కాంగ్రెస్ పార్టీవే. మిషన్ భగీరథ మీద కేసు, ఇరిగేషన్ ప్రాజెక్టు మీద కేసు, హైదరాబాద్ నగరాభివృద్ధి మీద కేసు, స్పెషల్ రోడ్డు డెవలప్‌మెంట్ అంటే కేసు.. 20 రోజుల్లో కాళేశ్వరం ప్రాజెక్టు మీద 6 కేసులండీ. సింగిల్ బెంచ్, డివిజన్ బెంచ్, సుప్రీంకోర్టు అన్నిచోట్లా. ఆరు కేసులూ వీగిపోయినయి. చివరికి సుప్రీంకోర్టు కూడా కొట్టేసింది. కొంతమంది న్యాయమూర్తులు చివాట్లు కూడా పెట్టిన్రు. ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చెయ్యొద్దా? మీరేమో ప్రాజెక్టుల వెంట పడుతున్నరేంది? అని బహిరంగంగా కామెంట్ చేసిన్రు. చివరికి హైకోర్టు సింగిల్‌బెంచ్ నుంచి సుప్రీంకోర్టు దాకా ఎగ్జాస్ట్ అయిపోయాక, ఏదన్న జేసి ఎట్లన్న జేసి కాళేశ్వరం ప్రాజెక్టును ఆపాలని హరిత ట్రిబ్యునల్‌కు పోయిన్రు. వీళ్ల తెలంగాణ బిడ్డలేనాండి?

కాంగ్రెస్‌ది కిరికిరి

ఎన్ని చేసినా అభివృద్ధిని అడ్డుకోలేరు.. వారిది పలాయన మంత్రం



కాంగ్రెస్ నేతలపై సీఎం కేసీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నీటి పారుల ప్రాజెక్టులు సహా పలు అభివృద్ధి పథకాలను అడ్డుకోవాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. సమస్యలపై చర్చిద్దామంటే అసెంబ్లీ నుంచి కాగితాలు చింపి పారిపోతారని అతి పెద్ద జాతీయ పార్టీగా చెప్పుకొనే వారి స్థాయికి ఇది ఏమాత్రం తగదని దుయ్యబట్టారు. సీఎం కేసీఆర్ ఇంకా ఏం చెప్పారో ఆయన మాటల్లోనే..

ఎవడో ఆ బాహుబలి

రాష్ట్రంలో అంతా కురచనాయకత్వం మోపైంది. కాంగ్రెస్‌లో పెద్ద నేతలు లేరు. ఇది వారే ప్రకటిస్తరు. ఎవరో బాహుబలి వస్తడట.. వచ్చి కొట్లాడ్తరట. ఏమిటవి అర్థం పర్థం లేని మాటలు. మంచి రాష్ట్రం.. మంచి పద్ధతిలో ముందుకెళుతుంటే హుందాగా వ్యవహరించాలి. మూడేళ్లుగా ఎన్నో ఆరోపణలు చేస్తున్నారు. ఒక్కటైనా నిరూపించారా? దందాలు, పైరవీలకు తావులేకుండా ప్రజల కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాం. కాంగ్రెస్‌ది ఆరోగ్యకరమైన రాజకీయం కాదు. ఇప్పటికైనా వారు మూర్ఖంగా వ్యవహరించడం మానుకోవాలి. లేదంటే దారుణంగా భంగపడటం ఖాయం. ప్రజలకు అన్నీ తెలుసు. తీర్పు ఇచ్చేది వారే. నేరెళ్ల ఘటనపై అనవసర రాద్ధాంతం చేస్తున్నరు. దళితులను కొట్టమని ఏ ప్రభుత్వమైనా చెప్తదా? అదీ మా ప్రభుత్వం చెప్తదా? అక్కడ ఓ పది లారీలను తగుల బెట్టి.. ఇష్టమొచ్చినట్టు గుండాగిరి చేస్తం అంటే పోలీసులు చర్య తీసుకోరా? అది అనుకోకుండా జరిగిన ఘటన. ప్రత్యేకించి దళితులపై దాడి జరిగితే సమస్య. పది మందిలో ఇద్దరుముగ్గురు దళితులున్నారు. దాన్ని దళితులపై దాడిగా చిత్రీకరించేందుకు కాంగ్రెస్ ప్రయత్నించబోయింది.

అసెంబ్లీలో చర్చిద్దామంటే పారిపోతారు
అరవాలే కాగితాలు చించాలె.. ఇదీ వారి పద్ధతి
టీఆర్ఎస్ సర్కారుపై ప్రజల్లో స్పష్టత ఉంది

కాంగ్రెస్ పార్టీ వైఖరిని ప్రజలు, మేధావులు జర్నలిస్టులు కూడా నిరసించాలని కోరుతున్నా. కష్టపడి తెచ్చుకున్న తెలంగాణ పురోగమించాలి. ఆ దిశలోనే సాగుతోంది కూడా. ఇటీవల ఓ జర్నలిస్టు మిత్రుడు ఆర్టికల్ రాసిండు. కాంగ్రెస్ వాళ్లకి మార్గంలేక ఆగారు కానీ లేకుంటే బడ్జెట్ మీద కూడా కోర్టుకు పోయేటోళ్లేమో అని రాశారు. అది చూసి నవ్వుకున్నా. ఓ జర్నలిస్టుకు అలాంటి భావం కలిగిందంటే ఆ పార్టీ వైఖరిని చూసి సామాన్య ప్రజలు ఏమనుకుంటున్నారో



తెలుసుకొని కాంగ్రెస్ నేతలు బుద్ధి తెచ్చుకోవాలి. కాంగ్రెస్ పార్టీ పెద్ద జాతీయ పార్టీ అని వారు చెప్పుకొంటారు. ఆ స్థాయికి తగ్గట్లు వ్యవహరించాలని కాంగ్రెస్ నేతలకు మనవి చేస్తున్నా. ఇట్ల చేస్తే గెలవరు మీరు. కనీసం గెలుపునకు సమీపంలో కూడా రాలేరు. ఇప్పుడున్న సీట్లు కూడా రావు. నేనుకూడా సీనియర్ పొలిటికల్ లీడర్‌నే చాలా ఎన్నికల్లో పోరాడినం.. ఎన్నో చూసినం. ఇట్లాంటివాటిని ప్రజలు హర్షించరు. దిసీజ్ నాట్ పాలిటిక్స్. దిసీజ్ కిరికిరి.. హరాకిరి. ఇదో అడ్డగోలు వ్యవహారం. ఇటువంటి పద్ధతి పనికి రాదు.. మార్చుకోండి. అభివృద్ధి కార్యక్రమాలకు ఎన్నిరకాలుగా ఆటంకాలు కలిగించాలని ప్రయత్నించినా, ఆపాలని చూసినా అభివృద్ధిని, ఇరిగేషన్ ప్రాజెక్టులను అడ్డుకోలేరు. మీ వల్ల కాదు. తాత్కాలిక అడ్డంకులు సృష్టించగలరు తప్ప ఆపలేరు. ఇప్పటికే టీఆర్ఎస్ ప్రభుత్వం మీద ప్రజలకు పూర్తి క్లారిటీ వచ్చింది. మీరున్నప్పుడు ఏంచేశారో.. ఇప్పుడేం జరుగుతోందో వారికి తెలిసిపోయింది. అద్భుతమైన సంక్షేమం జరుగుతోంది. దానిపట్ల ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారు. మాకు సర్వే నివేదికలున్నాయి. అవి చూసే మీ గుండెలు అవిసిపోయి ఈ అడ్డం ఎదురువేదం కార్యక్రమాలతో ఏదో సాధిద్దామని అనుకుంటున్నారు. అయితే అభాసుపాలవడం తప్ప సాధించేదేమీ ఉండదు. ఇప్పటికైనా నిర్మాణాత్మకంగా వ్యవహరించండి.

చర్చిద్దామంటే పారిపోతారు

ఎప్పుడు చూసినా పలాయన మంత్రమే. ఎన్ని రోజులైనా అసెంబ్లీలో మాట్లాడదాం అంటే బంద్ చేయండి అంటారు. చర్చ పెడదాం అంటే ప్రిపేర్ అయి రాలేదని పీసీసీ చీఫ్ అంటారు. వాకౌట్ అంటరు. పారిపోతమంటరు. ఎన్నిరోజులైనా అసెంబ్లీ జరుపుదామంటే దానికి సిద్ధంగుండరు. నాలుగురోజులు నడవాలే.. అరవాలే కాగితాలు చించాలె.. ఇదీ వాళ్ల వైఖరి.అక్కడ మేం రెగ్యులేట్ చేసినం. ఎవ్వరినీ సహించం అని స్పష్టం చేసినం. శాసనసభ అంటే అరుపుల వేదిక కాదు.. చర్చల వేదిక. ప్రజాస్వామిక వేదిక. అందుకే చర్చిద్దాం అని చెబుతున్నం. డిస్కస్ చేయం కిరికిరి చేస్తం అంటే శాసనసభ నిబంధనలతో పంపించేస్తం.నిజంగ మీరు అంత పటిష్ఠమైన ప్రతిపక్షమైతే.. అంత పరిజ్ఞానముంటే శాసన సభలో మాట్లాడొచ్చుకదా! ప్రభుత్వం సిద్ధంగుంది కదా. ఇంకెన్నిరోజులు సభ.. మూసేయండిసార్ అంటూ మంత్రులకు లాబీల్లో చెబుతారు.

పబ్బుల గబ్బు పాపం మీది కాదా?

వీరి జన్మానికి డ్రగ్స్‌ను ఎప్పుడైనా పట్టుకున్నారా? దిగ్విజయ్‌సింగ్ మాటాడేదాంట్లో అర్థం ఉందా? నకిలీ విత్తనాలు వస్తున్నయి.. వాటిని పట్టుకునే అధికారం పోలీసులకు లేదు. వారు కేవలం సాయం చేస్తారు అని వ్యవసాయ శాఖ కార్యదర్శితో చెప్పి టాస్క్‌ఫోర్స్ బృందాలను పంపించినం. వారు తవ్వుతూ పోతా ఉంటే.. నకిలీ విత్తనాలు బయటపడినయి.. కారం కల్తీ చేసే నాకొడుకులు, పాలను కల్తీ చేసే నా కొడుకులు బయటపడ్డరు. ఇంకా తవ్వితే డ్రగ్స్ నా కొడుకులు కూడా బయటపడ్డరు. గుడుంబాను అరికట్టినం.. పేకాటను అరికట్టినం.. ఈ డ్రగ్స్ కూడా వస్తున్నయి. వాటిని అరికట్టాలి అని చెప్పిన్రు. వాస్తవానికి నార్కొటిక్ కంట్రోల్ బోర్డు(ఎన్‌సీబీ) ఇచ్చిన జాబితాలో హైదరాబాద్ లేదు. అయినా ఇప్పుడే మొదలవుతోందంటున్నారు కాబట్టి మొగ్గదశలోనే తుంచేయండి అని చెప్పిన. ఒక కేబినెట్ మంత్రి ఉన్నా భయపడొద్దు. అతడిని పదవి నుంచి నేను తీసేస్తా అని అధికారులకు చెప్పినా. నేనలా చెబితే.. డ్రగ్స్‌తో గవర్నమెంట్‌కి సంబంధముందని ఆ దిగ్విజయ్‌సింగ్ అన్నటోడు అంటున్నడు. ఎవరెవరికి సంబంధముందో అన్నీ బయటకు వస్తాయి. వీటిన్నింటి పెంచి పోషించింది ఎవరు? కాంగ్రెస్ హయాంలో డ్రగ్స్, పేటకో క్లబ్బు ఉండేవి. ఈ పబ్బులు గబ్బులు తెచ్చి అన్నింటిని వర్ధిల్ల చేసింది మీరే కదా? ఒక్కొక్క సమస్యనూ మేం ప్రక్షాళన చేస్తున్నం. ఇప్పుడు తెలంగాణలో పేకాట, గ్యాంబ్లింగ్ లేదు. ఆన్‌లైన్‌లోపెడితే దానిని కూడా కొట్టి అవతల పారేసినం. కోర్టుకూడా మాకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆన్‌లైన్ లేదు.. ఆఫ్ లైన్‌లేదు నాకొడకా చల్ గెటౌట్ అన్నం. గుడుంబాను అరికట్టినం. ఇవన్నీ ప్రక్షాళన కాదా? డ్రగ్స్‌ను పట్టుకుంటే ప్రతిపక్షం హర్షిస్తదా? దాన్ని కూడా హరాకిరీ చేస్తదా? ప్రభుత్వం చేసే మంచిపనిని హర్షించలేని ప్రతిపక్షాన్ని ప్రజలెప్పుడూ గుర్తించరు. కాంగ్రెస్ పార్టీకి ఆ ఇంగితం లేదు. కనీస పరిజ్ఞానం లేదు. ప్రభుత్వం చేస్తున్న మంచిపనుల్లో ఒక్కదానిని కూడా హర్షించలేని పార్టీని ప్రధాన ప్రతిపక్షంగా ప్రజలు గుర్తించరు.

క్యాంప్ ఆఫీస్‌పై

మొన్నటి దాకా ఉన్నటువంటి సీఎం క్యాంప్ ఆఫీస్.. అది బ్రిటీషోళ్లు వాడిన మాట. అదే తప్పు. సీఎంవో ఇల్లు అని ఏదైతే కట్టిన్రో.. లోపలికి ఒక్క ముఖ్యమంత్రి కారు పోద్ది అంతే. ఎస్కార్ట్ కూడా పోదు. మంత్రి వచ్చినా.. ఎవరచ్చినా.. విదేశీ ప్రతినిధులు వచ్చినా.. కేంద్రమంత్రి వచ్చినా.. బయటదిగి నడిచి రావాల్సిందే. అట్ల ఉండ వచ్చున్నా.. మంచి ఉండాలె.. విశాలంగా ఉండాలని.. ఓ వంద 200 కార్లు పట్టేట్లు ఉండాలి. దేశంలో లేవా ముఖ్యమంత్రుల ఇండ్లు. ఇది కడితే కూడా దీనిమీద ఒక కథనే. అన్ని సొల్లు పురాణాలు చూసినం. ఎంత దిగజారి అంటే..! తెలంగాణ బికారి రాష్ట్రమా? నిజాం మనకు లక్షల ఎకరాలు ఇచ్చి పోయిండు. ఎంత గొప్పగా కట్టాల్సి ఉండె.. అసెంబ్లీ ఇవన్నీ..! మీకు ఆనాడు తెలివి లేదు. ఈ నాడు మేం కడతం అంటే మోపుతలేదు మీకు. ఎన్టీఆర్ స్టేడియంలో కడతం అన్న దాని మీద స్టే. దాని మీద ధర్నా. అది వద్దు.. తయారు కావద్దు. టీఆర్ఎస్ మార్కు. కేసీఆర్ మార్కు. ఉండద్దు శాశ్వతంగా. అది ఏడుపు అసలు. ఏం జేయలే, మీరు జేయద్దు. ఇదా పద్ధతి.



పీవీ ఎక్స్‌ప్రెస్ హైవేలాంటిదే మరొకటి..

రాజీవ్ రహదారిని విస్తరించి పీవీ ఎక్స్‌ప్రెస్ హైవేలాంటిది కట్టాలనుకుంటున్నాం. ప్యారడైజ్ దగ్గర నుంచి ఓఆర్ఆర్ వరకు. ఉత్తర తెలంగాణకు జీవనాడీ ఓఆర్ఆర్ అని మనకు తెలుసు. ఆదిలాబాద్, మంచిర్యాల, సిద్దిపేట, కరీంనగర్, మేడ్చల్ ఇలా అనేక జిల్లాలనుంచి దానిమీద వస్తరు. మంచిర్యాలలో, గోదావరిఖనిలో బయలుదేరి అల్వాల్ దాకా.. గంట 40 నిమిషాల్లో వస్తున్నరు. అక్కడ తట్టుకుంటే సిటీలోకి రావడానికి రెండు గంటలవుతుంది. ఉప్పల్ రోడ్డులో, ఎల్బీనగర్ చౌరస్తాలో, బోయిన్‌పల్లి లోనూ అదే పరిస్థితి. రాజీవ్ రహదారి గానీ, మేడ్చల్ హైవేలోగానీ కంటోన్మెంట్ జాగలే. సెక్రటేరియట్ ఒక్కటే కాదు. శాసనసభ, తెలంగాణ కళాభారతి కూడా అంతే. హైదరాబాద్ భారతదేశంలో గొప్ప నగరం. ఓ జుబిన్ మెహతా లాంటోడు వస్తడు. అప్పుడు 3వేల మంది కూర్చుండి చూసే హాల్ ఉన్నదా హైదరాబాద్‌లో? డబ్బా లాంటి రవీంద్రభారతిని పట్టుకుని ఇగ.. ఇదే వైకుంఠం. ఇదే కైలాసం అనుకునుడు.. దానిలోనే ప్రచాంగ శ్రవణం, దానిలోనే కథ. ధర్మం చెప్పాలంటే గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వాడుతున్నం. అక్కడ పెళ్లిళ్లు అవుతున్నాయ్. ఆటలు లేవు. స్వయంగా కేంద్ర మంత్రి దత్తాత్రేయ బిడ్డ పెండ్లైతే నేనే పోయినా ఆ పెండ్లికి. వాస్తవమా కాదా? మాట్లాడేటోడేమో సన్నాసి.. ఆటలకు జాగ లేదని మాట్లాడుతున్నరు. జింఖానా తీసుకుంటమని, అక్కడి నుంచి స్పోర్ట్స్ తీసేస్తామని చెప్పినమా? ఎంత సిల్లీ అంటే.. అదేదో తీసేస్తరని ఊహించుకుని, వాళ్లే భావించుకుని.. నిజానికి.. బైసన్‌పోలో గ్రౌండ్ 52 ఎకరాల్లో ఉంది. స్టాట్స్ కింద ఉన్న ఉన్నది 9 ఎకరాల చిల్లర. హెచ్‌సీఏ కింద ఉన్నది 14 ఎకరాలు. ఈ రెండు కూడా డిఫెన్స్ భూములే.మనం ఏమని చెప్పినమంటే.. ప్యారడైజ్ నుంచి బైసన్‌పోలో గ్రౌండ్ వరకు నాలుగు దిక్కుల రోడ్డు ఉండే విధంగా.. ట్రాఫిక్‌కు ఇబ్బంది ఉండకుండా.. మొత్తం 60 ఎకరాలు మాకు కావాలి అని వాళ్లను అడిగినం. ఇస్తే అందులో కచ్చితంగా సెక్రటేరియట్, నిజాం కట్టిన దానిలా కట్టాలని చాలా మంది సలహా ఇచ్చిన్రు.. ఇప్పటి దాకా ఉన్న శాసనసభలో పెచ్చులు ఊడి పడుతున్నయ్. వీళ్ల చేసిన్రు బికారి పని.. తెలివిలేదు.



ఎన్‌డీఏ దగ్గర లేదు... దూరం లేదు

కేంద్రానికి మాదంతా అంశాల వారీ మద్దతు. ప్రధానిని కలిసినపుడు రాష్ట్రపతిగా ఎస్టీనో, ఎస్సీనో నిలబెట్టాలని సూచించా. కోవింద్‌ను ఎంపిక చేశాక మోదీ నాకు ఫోన్ చేశారు. మీ సలహా ప్రకారం చేశాను మద్దతివ్వండని అడిగారు. అందుకే ఇచ్చాను. వెంకయ్య తెలుగువాడు కాబట్టి మద్దతిచ్చాం. ఎన్‌డీఏకు దగ్గరవ్వడం దూరమవ్వడం లేదు. మేం రాష్ట్రాన్ని పాలిస్తున్నాం. బీజేపీ దేశాన్ని ఏలుతోంది. ఇరు పాలకుల మధ్య సుహృద్భావం అవసరం. అది మా ఇద్దరి బాధ్యత. ఇద్దరి మధ్య ఆలోచనా ధార కలిస్తే దేశానికి మంచిది. దేశాభివృద్ధిలో తెలంగాణ కూడా



తనవంతు పాత్ర పోషిస్తుంది. మేం వంద శాతం సెక్యులర్. జీవితకాలం సెక్యులర్‌గా ఉంటాం. దేశ ప్రజలందరికీ మా విజ్ఞప్తి సెక్యులర్‌గా ఉండాలనే. అన్ని జాతులు, మతాలు కలిసి జీవించాలి. కొన్ని దేశాల్లో ముస్లిములవో, క్రైస్తవులవో ఒకటి రెండు పండగలు ఉంటాయి. అంటే, కొన్ని రంగులే. మనకు అనేక పండుగలు. అనేక రంగులు ఉన్నాయి. హిందుస్థాన్‌లో అందరం మంచి జీవితం గడపాలి.

ముస్లిం రిజర్వేషన్లకు పీఎం ఓకే

ముస్లిం రిజర్వేషన్లు ఆరు నుంచి తొమ్మిదైంది. 50 శాతం దాటక తప్పదు. ప్రధానిని కలిసి తొమ్మిదో షెడ్యూల్లో పెట్టు నీకు మంచి పేరు వస్తదని చెప్పా. ఇవ్వదలచుకోకపోతే అదే విషయం చెప్పు కోర్టుకు పోతనన్నా. నా బతుకేందో కోర్టులో తేల్చు కుంటా, తమిళనాడుకు ఇచ్చి మాకు ఎందుకు ఇవ్వరని కొట్లాడతానన్నా. మోదీ కూడా సానుకూలంగా స్పందించారు. రాష్ట్రపతి ఆమోదమే తరువా యి. కాంట్రాక్టు, పార్ట్‌టైం ఉద్యోగులకు తప్పకుండా న్యాయం చేస్తాం.



300 సంఘాలు... 350 ఓట్లా?

వామపక్షాలు రాష్ట్రంలో ఉన్నాయా? వాళ్లు ఎంతశాతం ఉన్నారు? కాలం చెల్లినవాటిని పట్టుకొని మీరు(జర్నలిస్టులు) కూడా వేలాడటంలో అర్థం లేదు. వరంగల్లో 300 సంఘాలతో వామపక్ష కూటమి అభ్యర్థి నిలబడితే 350 ఓట్లు రాలేదు. డిపాజిట్ కూడా దక్కని పార్టీలు మాట్లాడితే మేం పట్టించుకోవాలా? భన్వర్‌లాల్ చేయాల్సిన పని ఆయన చేస్తడు. వామపక్షాలవన్నీ సిల్లీ ఆరోపణలు. మగటిమి ఉన్న వాళ్లయితే వచ్చి నిరూపించండి. భన్వర్‌లాల్ ఎందుకు? మీరే బయట పెట్టండి సీఎం గుట్టు. మేం అలాంటి దందాలేం చేస్తలేం. వామపక్షాలు అక్కసుతో ఆరోపణలు చేస్తున్నాయి. వాటికి సంవత్సరానికి ఆరు సమ్మెలు కావాలి. అర సమ్మె కూడా జరగడం లేదు. కమ్యూనిస్టులు కూడా ఆలోచించుకోవాలి. రోజురోజుకూ ఎందుకు కుంచించుకుపోతున్నరు? సీపీఐ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డికి సిల్లీ తింగ్స్ అవసరమా? ఆయన ఎందుకు గౌరవం పోగొట్టుకోవాలి?

అడ్డగోలు రాతలు

నవ తెలంగాణ పేపర్ అడ్డగోలు ఆరోపణలన్నీ రాస్తోంది. మల్లన్న సాగర్ ప్రాజెక్టు కీలకమైనది. మనకు ఎక్కడా స్టాక్ పాయింట్ లేదు. అందుకే సముద్ర మట్టానికి 557 మీటర్ల ఎత్తున గుట్టల మధ్య నీళ్లు తెచ్చి పోస్తే సింగూరుకు గ్రావిటీతో నీళ్లపోతాయి. ఇప్పుడు నీళ్ల పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉందో తెలుసా? మల్లన్నసాగర్ ముందుకువెళితే కమ్యూనిస్టులు ప్రపంచ యుద్ధం తెస్తారట. ఒక్క ఊరును రెచ్చగొట్టడం ద్వారా రాష్ట్రం మొత్తానికి అవసరమైన ఒక ప్రాజెక్టును పత్రిక ఆపొచ్చా.

ప్రజాసమస్య సినిమాలా కనిపిస్తదా?

గత అసెంబ్లీ సమావేశాల్లో హోంగార్డులు, ఒంటరిమహిళలు వంటి అంశాలపై సభలో నేను ఆరేడు ప్రకటనలు చేసిన. దీనిపై విపక్షాలు ఏమన్నరో తెలుసా? సీఎం రోజూ వచ్చుడు మాకు సినిమా చూపించుడు అని వ్యాఖ్యానించారు. ఒంటరి మహిళలకు పింఛన్ ఇచ్చే ప్రకటన మీకు సినిమాలా కనిపిస్తదా? కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామంటే మీకు సినిమాలా కనిపిస్తదా? ఇప్పటికే మీ బతుకు సినిమా అయిపోయింది. అంత ఆర్తి ఎందుకు. గౌరవంగా పోతే.. మేం తప్పుడు పని చేస్తే మీకు అవకాశమొస్తది. యు షుడ్ వెయిట్ ఫర్ యువర్ టెర్న్. ప్రజాస్వామ్యంలో అంతకు మించి ప్రత్యామ్నాయముండదు. ఆ పేషన్స్ అవసరం. మేమే గెలవాలి లేకుంటే ప్రపంచ యుద్ధమే వస్తుందన్నట్లు చేస్తే ఎలా? అట్టుంటదా? ప్రజలకు వదిలిపెట్టాల. వారు ఇచ్చిన తీర్పును శిరసావహించాల. .

గూర్ఖాల్యాండ్‌పై

గూర్ఖాలాండ్ సమస్య చాలా ఏళ్లుగా ఉంది. ప్రత్యేక రాష్ట్రం ఇవ్వడానికి అక్కడ సెన్సిటివిటీ ఉందని కేంద్రం, బెంగాల్ చెబుతున్నాయి. అది చికెన్‌నెక్ ప్రాంతం. చైనా సరిహద్దుల్లో ఉంది. ఇప్పటికే సరిహద్దుల్లో చైనా కిరికిరి పెడుతోంది. చికెన్‌నెక్ ప్రాంతం చైనా ప్రాబల్యంలోకి పోతే నార్త్ ఈస్ట్ వర్నరబుల్ అవుతుందని అంటున్నారు. ఇప్పుడు గూర్ఖాల్యాండ్‌లో హఠాత్తుగా కొట్లాడుతున్నరంటే చైనా పాత్ర ఉందేమోనన్న అనుమానాలు వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో గూర్ఖాల్యాండ్ సమస్యపై వ్యక్తిగా నా అభిప్రాయం చెప్పడం కుదరదు. ఇందులో డీప్‌గా వెళ్తే చాలా సమస్యలున్నాయి. వైఖరి చెప్పాల్సివస్తే పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.

అడ్డంపొడుగు ఆరోపణలు.. సొల్లుపురాణాలు

మాట్లాడ్డానికి సిగ్గుండాలి. పేపర్లో చూసి నేను నవ్వుకుంటా ఉన్న. పదేళ్ల పాలనలో ఇసుక మీద రూ.50 కోట్లు కూడా తేనటువంటి పార్టీ.. మూడేళ్లలో రూ.1000 కోట్లు సంపాదించిన పార్టీని నిందిస్తే.. సిగ్గా ఎగ్గా.. అది నోరా? అవి నాలుకలా? తాటిమట్టలా? మూడు సంవత్సరాల్లో నిబద్ధతతో పనిచేసి దానికో వ్యవస్థ తయారుచేసి.. వెయ్యి కోట్లు.. మీ జీవితంలో మీరు ఊహించిన్రా? కుక్కలు నక్కలు పీక్కుతిన్నట్లు పీక్కుతిన్నరు మీ కాంగ్రెస్ నాయకులు. ప్రజలకు తెల్వదా? ఎటుపడితే అటే అడ్డం పొడుగు మాట్లాడ్డం. పిచ్చికేసులు వేయడం.. పిచ్చి ఆరోపణలు వేయడం..నేను మౌనంగ చూస్తా ఉన్నా. ముఖ్యమంత్రిని.. ప్రతి విషయానికి స్పందించడం బాగోదు.. సంబంధిత మంత్రులు ఉన్నరు సమాధానమిస్తరని చూస్తున్న. కానీ దీనికో అంతు, అదుపు, అడ్డు లేదు. ఇష్టమొచ్చిన సొల్లు పురాణాలు. ఇష్టమొచ్చిన ఆరోపణలు. ఒకటే సొల్లు పురాణాలు తప్ప ఒక్క పాయింటు చూపించినారాండి. మిషన్ కాకతీయ అనంగానే.. అది మొదలే కాలేదు, దాన్లో కుంభకోణం అంటరు. దానికి మీరు సాక్షులు కారు? అది మీ చేతకానితనం, పదవీలాలస కాదు? ఈరోజు వాటిని పునరుద్ధరిస్తుంటే.. జేసీబీ మిషన్లు తవ్వుతుంటే వీళ్ల గుండెలు తవ్వుతున్నట్టుంది.

జైరాం రమేష్ హిమాంశు మోటార్స్‌పై వ్యాఖ్యలపై..



"జైరాం రమేష్ ఆరోపణలు ఊహ జనితం. నిరూపిస్తాడా? తప్పయితే ముక్కు నేలకు రాస్తాడా? సెన్స్ లెస్, బేస్ లెస్, థర్డ్ రేటెడ్, ఈడియాటిక్ ఆరోపణలు అవి. ఒక డాక్యుమెంట్ కూడా పెట్టలేదు. ఆధారం చూపలేని సన్నాసి రాజకీయాలు. బట్ట కాల్చి మీద పడేస్తారా? వంద శాతం కడుపు, నోరు కట్టుకొని పని చేస్తున్నాం. పరువు నష్టం కేసు వేస్తాం. శృతిమించితే తప్పదు. ఏనాడైనా సర్పంచిగానైనా గెలిచాడా. రాజ్య సభ సభ్యుడు. పుస్తకాలు రాసుకుంటాడు.

సీట్లు పెరగడంపై ఆసక్తి లేదు

అసెంబ్లీ సీట్లు పెరిగే విషయంలో మాకేనాడూ ఆసక్తి లేదు. పెరిగినా ఒకటే పెరక్కపోయినా ఒకటే. మీరే రాసుకున్నరు. పెంచాలని చట్టంలో ఉంది. ఏపీకి 175 సీట్లున్నాయి. మంచి నంబరే. తెలంగాణకు 119 సీట్లే. చిన్న రాష్ట్రాల్లో తక్కువ సీట్లతో అస్థిరతకు ఆస్కారం ఉంటుంది. డ్రగ్స్, పేకాట, గుడుంబా ఇవన్నీ సమైక్య రాష్ట్రంలో వచ్చిన దుర్మార్గంలో భాగం. వీటిని రూపుమాపటంలో మీ(మీడియా) అందరి సహకారం కోరుతున్నా. హరితహారాన్ని ప్రోత్సహించండి. మనం ఎంత సంపాదిస్తే మాత్రం ఉష్ణోగ్రతలు 48 డిగ్రీలకు చేరిన తర్వాత పిల్లలకు ఏమివ్వగలం?



సీఎం కేసీఆర్‌ను అసెంబ్లీ స్పీకర్ మధుసూదనాచారి దంపతులు ప్రగతి భవన్‌లో కలుసుకున్నారు. 11వ తేదీన జరిగే తన కుమారుడు క్రాంత్‌కుమార్ వివాహానికి సీఎం దంపతులను ఆహ్వానించారు.

నా కొడుకులు ఎక్కడున్నరు?

అపాయింట్‌మెంట్ ఇవ్వలేదంటారు. మూర్ఖంగా మాట్లాడే వాళ్లకు ఎలా ఇచ్చేది? వాళ్లకు వాళ్లే నిర్ణయానికి వచ్చి ధర్నాలు చేసి, అడ్డంపొడవు మాట్లాడితే నేను అపాయింట్‌మెంట్ ఇవ్వాలా? దయచేసి మీడియా వాళ్లయినా వీళ్లను సంస్కరించాలి. నా జీవితంలో అత్యంత కీలకమైన 15 సంవత్సరాలు కష్టపడ్డా. మంత్రి పదవుల్ని కాలి చెప్పుల్లా తీసి అవతల పడేశా. అప్పుడు ఈ కూతలు కూసే నాకొడుకులు ఎక్కడున్నరు? వీళ్లెవరండీ? నా కొడుకులు. పోచంపాడుకు నేను కూడా వెళ్తున్నా. అక్కడే తేలుస్తా. వామపక్షాలను నిలదీయడం కాదు. ఎండగడతా. వాస్తవాలు ప్రజల ముందు పెడతా.

ప్రజల్ని కలుస్తనే ఉన్నా

ఎవరికీ అందుబాటులో లేనన్నది అబద్ధం. రోజూ జనహితలో వేల మందిని కలుస్తున్నం. అవసరాన్ని బట్టి క్వాలిటీ వర్క్ చేస్తున్నం. కమ్యూనిస్టు పార్టీలు గతించిపోయాయి. ప్రపంచమంతా తెలుసు. వాటికి భవిష్యత్తు లేదు. కాంగ్రెసోళ్లు ఫ్రస్టేట్ అయి పిచ్చి పనులు చేస్తున్నరు. వాళ్లకు కూడా భవిష్యత్తు ఉంటుందన్న ఆశ లేదు.

ఇక్కడే పట్టేయాలని..

- సిరీస్‌పై భారత్ గురి
- ఫుల్ జోష్‌లో కోహ్లీసేన
- శ్రీలంకకు చావోరేవో
- నేటి నుంచి రెండో టెస్టు

నెంబర్‌వన్ ర్యాంక్‌కు న్యాయం చేస్తూ టీమిండియా తొలి టెస్టులో ఘన విజయం సాధిస్తే.. ఏడో ర్యాంకర్ శ్రీలంక ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయింది..! ఇప్పుడు రెండో మ్యాచ్‌లోనూ నెగ్గి ఒక టెస్టు మిగిలుండగానే సిరీస్‌ను పట్టేసి.. ఆతిథ్య జట్టును మరో దెబ్బకొట్టాలని కోహ్లీ సేన భావిస్తోంది..! మరి గాలెలో తుస్సుమన్న లంక కొలంబోలో అయినా.. భారత్‌కు పోటీ ఇస్తుందా.. రెండో మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌లో నిలుస్తుందా.. లేక కోహ్లీసేనకు మరోసారి దాసోహమంటుందా..?


కోహ్లీ

సోనీ సిక్స్, సోనీ టెన్-3లో ఉ.10 నుంచి

కొలంబో: మొదటి టెస్టులో శ్రీలంకను చిత్తుగా ఓడించి.. రికార్డు విజయాన్ని ఖాతాలో వేసుకున్న టీమిండియా సిరీస్‌పై కన్నేసింది. రెండో టెస్టులోనూ నెగ్గి మరో మ్యాచ్ మిగిలుండగానే సిరీస్‌ను చేజిక్కించుకోవాలని ఆశిస్తోంది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా గురువారం ఇక్కడి సింహాళీస్ స్పోర్ట్స్ క్లబ్ (ఎస్ఎస్‌సీ) మైదానంలో ఆరంభమయ్యే రెండో టెస్టులో కోహ్లీసేన విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. మరో వైపు ఆరంభ పోరులో అవమానకర ఓటమి ఎదుర్కొన్న ఆతిథ్య జట్టు చావోరేవో మ్యాచ్‌లో నెగ్గి సిరీస్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలని భావిస్తోంది. రెగ్యులర్ కెప్టెన్ దినేశ్ చాందిమల్ గాయం నుంచి కోలుకొని ఈ మ్యాచ్‌కు అందుబాటులో ఉండడం లంకకు సానుకూలాంశం.

రాహుల్ ఫిట్..: అనారోగ్యం కారణంగా గాలె టెస్టుకు రెగ్యులర్ ఓపెనర్ లోకేష్ రాహుల్ గైర్హాజరయ్యాడు. కానీ, అది జట్టుపై ఎలాంటి ప్రభావం చూపలేదు. భారత్ ఏకంగా 304 పరుగులతో విదేశీ గడ్డపై అత్యధిక పరుగుల తేడాతో విజయం సాధించింది. అయితే, రాహుల్ ఇప్పుడు పూర్తిగా కోలుకోవడంతో అభినవ్ ముకుంద్ బెంచ్‌కు పరిమితం కావాల్సి ఉంటుంది. ఈ మ్యాచ్‌లో ధవన్‌తో కలిసి రాహుల్ ఇన్నింగ్స్ ఆరంభించనున్నాడు. ఇక తొలి టెస్టులో ధవన్, పుజారా, కోహ్లీ శతకాలతో చెలరేగిపోయారు. రహానెతో పాటు హార్దిక్, అశ్విన్ కూడా బ్యాట్‌తో రాణించారు. బ్యాట్స్‌మెన్ ఇదే జోరు కొనసాగిస్తే కొలంబోలోనూ భారత్‌కు తిరుగుండకపోవచ్చు. లంకను రెండు సార్లు ఆలౌట్ చేసిన బౌలర్లు కూడా మంచి జోష్‌లో ఉన్నారు. ఎస్ఎస్‌సీ పిచ్‌పై స్పిన్ లభించే ఆస్కారం ఉండడంతో హార్దిక్ పాండ్యా స్థానంలో లెఫ్టార్మ్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను ఆడించే అవకాశం కనిపిస్తోంది.


చాందిమల్


ఇన్‌హేలర్ వాడొచ్చు

న్యుమోనియా బారినపడి తొలిటెస్ట్‌కు దూరమైన శ్రీలంక కెప్టెన్ దినేశ్ చాందిమల్ ఇన్‌హేలర్ ఉపయోగించేందుకు ఐసీసీ అనుమతించింది. భారత్‌తో రెండో టెస్ట్ సందర్భంగా శ్వాస తేలిగ్గా తీసుకొనేందుకు మ్యాచ్ మధ్యలోనూ చాందిమల్ ఇన్‌హేలర్ వాడేందుకు ఐసీసీ ఓకే చెప్పింది.

లంక పోటీ ఇచ్చేనా..: గాలెలో ఘోర ఓటమితో లంక నైతిక స్థయిర్యం దెబ్బతిన్నది. ఈ మ్యాచ్‌లోనూ ఓడితే సిరీస్ పోతుంది గనుక ఒత్తిడంతా ఆతిథ్య జట్టుపైనే ఉంటుంది. అయితే, అనారోగ్యంతో తొలి మ్యాచ్‌కు దూరమైన కెప్టెన్ దినేశ్ చాందిమల్ తిరిగిరావడం లంకకు బలం చేకూర్చేదే. అతనిపై భారీ అంచనాలున్నాయి. 2015లో గాలె టెస్టులో 169 బంతుల్లో 162 రన్స్ చేసిన చాందిమల్ ఆతిథ్య జట్టుకు అద్భుత విజయం అందించాడు. లంక అతని నుంచి మరోసారి అలాంటి ఇన్నింగ్స్‌ను ఆశిస్తోంది. గాలెలో దిల్‌రువాన్, మాథ్యూస్, తరంగ, కరుణరత్నె, డిక్‌వెలా సత్తా చాటారు. వీళ్లంతా మరోసారి రాణించాలని జట్టు కోరుకుంటోంది.

448 దిముత్ కరుణరత్నె ఈ సీజన్‌లో చేసిన పరుగులు. శ్రీలంక తరపున అత్యధికం. 447 రన్స్‌తో కుశాల్ మెండిస్ తర్వాతి స్థానంలో ఉన్నాడు

50 టెస్టుల్లో 2 వేల పరుగుల మైలురాయి దాటేందుకు అశ్విన్‌కు కావాల్సిన రన్స్



పుజారా @ 50

భారత టెస్టు స్పెషలిస్ట్ చటేశ్వర్ పుజారా 50 టెస్టుల మైలురాయికి చేరువయ్యాడు. శ్రీలంకతో రెండో టెస్టులో అతను ఈ మార్కును అధిగమించనున్నాడు. మూడో నెంబర్‌లో భారత జట్టుకు మూలస్తంభంగా మారిన పుజారా.. 2010లో ఆస్ట్రేలియాపై అరంగేట్రం చేశాడు. ఈ ఏడేళ్లలో ఎన్నో విలువైన ఇన్నింగ్స్‌లతో అలరించాడు. 49 టెస్టుల్లో 52.18 సగటుతో అతను 3966 పరుగులు చేశాడు. అందులో 12 సెంచరీ లు, 15 అర్ధ శతకాలు ఉన్నాయి. అత్యధిక స్కోరు 206. కెరీర్ ఆరంభంలో నిలకడ లోపించిన అతను.. 2015లో లంక పర్యటనలోనే జట్టులో స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. తన 50వ టెస్టులో చటేశ్వర్ సెంచరీ చేయాలని అభిమానులు ఆశిస్తున్నారు.

జట్లు (అంచనా)


శ్రీలంక: ఉపుల్ తరంగ, కరుణరత్నె, కుశాల్ మెండిస్, చాందిమల్ (కెప్టెన్), మాథ్యూస్, డిక్‌వెలా (కీపర్), తిరిమన్నె/ధనుంజయ, దిల్‌రువాన్ పెరీర, హెరాత్, పుష్పకుమార, నువాన్ ప్రదీప్.

భారత్: రాహుల్, ధవన్, పుజారా, కోహ్లీ (కెప్టెన్), రహానె, అశ్విన్, సాహా (కీపర్), జడేజా, హార్దిక్/కుల్దీప్, ఉమేష్, షమి.

పిచ్/వాతావరణం

ఎస్ఎస్‌సీ పిచ్‌పై పచ్చిక ఉంది. అయితే, గాలెతో పోల్చితే ఈ వికెట్ పొడిగా కనిపిస్తోంది. సాధారణంగా ఇక్కడ మూడో రోజు నుంచి స్పిన్ లభిస్తుంది. పేసర్లు మంచి బౌన్స్ రాబట్టొచ్చు. ఇక్కడ చివరగా జరిగిన టెస్టులో ఐదు సెంచరీలు నమోదయ్యాయి. ఇక ఈ మ్యాచ్‌కు వానగండం పొంచిఉంది. మ్యాచ్ రోజుల్లో కొద్ది పాటి వర్షం కురిసే అవకాశం ఉంది.

తెలుగు జట్టు ఢమాల్


ప్రత్యర్థులకు చిక్కిన రాహుల్

టైటాన్స్‌కు నాలుగో ఓటమి ● బెంగాల్ చేతిలో 24-30తో పరాజయం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి): అదే ఆట.. అదే ఫలితం..! ప్రొ కబడ్డీలో తెలుగు టైటాన్స్ పరాజయాల పరంపర కొనసాగుతోంది. సొంతగడ్డపై వరుసగా నాలుగో మ్యాచ్‌లోనూ ఓడిపోయింది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో టైటాన్స్ 24-30తో బెంగాల్ వారియర్స్ చేతిలో చిత్తయింది. పేలవ డిఫెన్స్‌తో పాటు ఈ సారి రైడింగ్ వైఫల్యం ఆతిథ్య జట్టును దెబ్బతీసింది. ఆల్‌రౌండర్ వికాస్ కుమార్ (9 పాయింట్లు) ఒంటరి పోరాటం చేసినా అతనికి సహకారం కరువైంది. రాహుల్ చౌదరి (5), నీలేష్ (5) పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. బెంగాల్ ఆటగాళ్లు మనీందర్ (11), కున్ లీ (8) అద్భుతంగా ఆడారు. ఆరంభంలో రాహుల్ వెంటవెంటనే మూడు పాయింట్లు తేవడంతో 5-3తో మ్యాచ్‌ను ధాటిగా ఆరంభించిన టైటాన్స్ తర్వాత చతికిలపడింది. మనీందర్ రెండు రైడ్స్‌లో 4 పాయింట్లు తీసుకెళ్లడంతో 9వ నిమిషంలోనే ఆలౌటైన తెలుగు జట్టు 8-13తో వెనుకబడింది. తర్వాత వికాస్ పోరాడుతున్నా.. డిఫెండర్లు పూర్తిగా చేతులెత్తేయడంతో ఆతిథ్య జట్టు పుంజుకోలేకపోయింది. ఫస్టాఫ్‌లో టైటాన్స్ ఒకే ఒక్క టాకిల్ పాయింట్ రాబట్టింది. రాకేశ్ (1), విశాల్ (1) విఫలమయ్యారు. మరో వైపు మంచి సమన్వయంతో ఆడిన బెంగాల్ 19-14తో ప్రథమార్ధం ముగించింది. ఇక, ద్వితీయార్ధం మొదలైన తొలి రైడ్‌లోనే కున్ లీని పట్టేసే ప్రయత్నంలో టైటాన్స్ రెండు పాయింట్లు జారవిడిచింది. ఆ వెంటనే డూ ఆర్ డై రైడ్‌లో రాహుల్ ప్రత్యర్థులకు దొరికిపోయాడు. అప్పటికి కోర్టులో ముగ్గురు ప్లేయర్లే మిగలడంతో మరోసారి ఆలౌటయ్యేలా కనిపించింది. అయితే కున్ లీని సూపర్ టాకిల్ చేసిన టైటాన్స్ 18-22తో ప్రత్యర్థికి చేరువగా వచ్చింది. నీలేష్ పోరాడు తున్నా.. సెకండాఫ్‌లో రాహుల్ దాదాపు 15 నిమిషాలు కోర్టు బయట ఉండడం జట్టును దెబ్బతీసింది. కడదాకా ఆధిక్యాన్ని కాపాడుకున్న బెంగాల్ సునాయాసంగా నెగ్గింది.

జెయింట్స్-స్టీలర్స్ మ్యాచ్ టై

గుజరాత్ జెయింట్స్-హరియాణా స్టీలర్స్ మధ్య జరిగిన మ్యాచ్ 27-27తో టైగా ముగిసింది. 27వ నిమిషంలో 13-22తో వెనుకబడ్డ స్టీలర్స్ అసాధారణ రీతిలో పుంజుకుంది. 33వ నిమిషంలో గుజరాత్‌ను ఆలౌట్ చేసిన ఆ జట్టు 27-26తో మ్యాచ్ నెగ్గేలా కనిపించింది. కానీ, తమ ఆఖరి రైడ్‌లో పాయింట్ తెచ్చిన మహేంద్ర (5) గుజరాత్‌కు ఓటమి తప్పించాడు.

మా జట్టు మ్యాచ్‌లు ఇక చూడను


రణతుంగ

కొలంబో: జాతీయ జట్టు ఆటతీరు, క్రికెట్ బోర్డు పరిపాలనా వ్యవహారాలపై శ్రీలంక మాజీ కెప్టెన్ అర్జున రణతుంగ తీవ్ర విరక్తి చెందాడు. అందుకే.. జాతీయ జట్టు ఆడే మ్యాచ్‌లను ఇకపై తిలకించకూడదని నిర్ణయించుకున్నాడు. 'శ్రీలంక క్రికెట్ పరిపాలనా వ్యవహారాలు కొనసాగుతున్న తీరు నన్ను తీవ్ర నిర్వేదానికి గురిచేసింది. అందుకని ఇకపై జాతీయ జట్టు ఆడే మ్యాచ్‌లు చూడను' అని 1996 ప్రపంచకప్ గెలిచిన లంక జట్టు సారథి రణతుంగను ఉటంకిస్తూ 'సిలోన్ టుడే' పత్రిక బుధవారం పేర్కొంది. ప్రస్తుతం భారత్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో తలపడుతున్న లంకేయులు.. అనంతరం అయిదు వన్డేలతోపాటు, ఓ టీ20 మ్యాచ్‌లో తలపడాల్సి ఉంది. ఈ సిరీస్‌ను కాకుండా ప్రస్తుతం ఇంగ్లండ్-దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న టెస్ట్ మ్యాచ్‌లను చూసేందుకే తాను ప్రాధాన్యమిస్తున్నట్టు రణతుంగ వెల్లడించాడు. లంక బోర్డు పాలకులు దేశ క్రికెట్ అభ్యున్నతికికాకుండా.. సంపాదన, విదేశీ పర్యటనలు, ఇతర సౌకర్యాలకోసం పాకులాడుతున్నారని విమర్శించాడు.

కోహ్లీ కంటే సచిన్, ద్రావిడే గొప్ప!


యూసుఫ్

కరాచీ: టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ కంటే దిగ్గజాలు సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రావిడ్ గొప్ప బ్యాట్స్‌మెన్ అని పాకిస్థాన్ మాజీ క్రికెటర్ మహమ్మద్ యూసుఫ్ అభిప్రాయపడ్డాడు. గతంతో పోల్చితే ప్రస్తుత క్రికెట్‌లో నాణ్యత కొరవడిందని చెప్పాడు. విరాట్ మంచి బ్యాట్స్‌మన్.. కానీ సచిన్, ద్రవిడ్, లక్ష్మణ్ స్థాయిలో లెక్కకట్టలేమన్నాడు. తాను ఆడినప్పుడు ఉన్న క్వాలిటీ బౌలర్లు ఇప్పుడు లేరని చెప్పాడు. 'ఆస్ట్రేలియాలో మెక్‌గ్రాత్, షేన్ వార్న్, భారత్‌లో అనిల్ కుంబ్లే, శ్రీనాథ్ అద్భుత బౌలర్ల'ని యూసుఫ్ గుర్తు చేసుకున్నాడు. ఇప్పుడు పిచ్‌లన్నీ బ్యాట్స్‌మెన్ ఫ్రెండ్లీగా తయారయ్యాయని చెప్పాడు. సచిన్, ద్రావిడ్ బలమైన జట్లు, బౌలర్లను ఎదుర్కొని క్లిష్టపరిస్థితుల్లో కూడా రాణించారని చెప్పాడు.

క్వార్టర్స్‌లో ముగ్గురు బాక్సర్లు

న్యూఢిల్లీ: ఆసియా జూనియర్ చాంపియన్‌షిప్‌లో ముగ్గురు భారత బాక్సర్లు క్వార్టర్ ఫైనల్లో ప్రవేశించారు. ఫిలిప్పీన్స్‌లో జరుగుతున్న ఈ టోర్నీ తొలి రౌండ్‌లో సిలే రాయ్ (46 కిలోలు), భవేష్ కత్తిమణి (52), అమన్ షెరావత్ (70)లు గెలిచి టాప్-8లో నిలిచారు. టగావా రుకా (జపాన్)పై రాయ్, జియాద్ అలీ (సౌదీ అరేబియా)పై భవేష్, సైఫ్ అల్కిందీ (యూఏఈ)పై అమన్ గెలిచారు. సప్నిల్ అనిల్ (50) తొలి రౌండ్‌లోనే ఓడాడు.

వరల్డ్స్ లెజెండ్ 'ఎంఎస్ 7'తో..



ఢాకా: వరల్డ్స్ లెజెండ్ 'ఎంఎస్ 7'తో.. బంగ్లాదేశ్ యువ క్రికెటర్ షబ్బీర్ రహమాన్.. . ధోనీతో తన సెల్ఫీకి ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేసిన కామెంట్ ఇది. ఈ వ్యాఖ్యకు భారత్‌లోని ధోనీ అభిమానులు ఉబ్బితబ్బిబయ్యారు. అందుకే.. ఆ పోస్ట్‌కు 78 వేల లైక్‌లు వచ్చాయి.

ప్రీ క్వార్టర్స్‌లో కశ్యప్

సిరిల్, ప్రణయ్ ముందంజ


కశ్యప్

ఆక్లాండ్: న్యూజిలాండ్ గ్రాండ్ ప్రీ గోల్డ్ టోర్నీలో భారత సీనియర్ షట్లర్ పారుపల్లి కశ్యప్ ప్రీ క్వార్టర్స్‌లో ప్రవేశించాడు. సిరిల్ వర్మ, హెచ్‌ఎస్ ప్రణయ్, సౌరభ్ వర్మ కూడా టోర్నీలో ముందంజ వేశారు. బుధవారం జరిగిన పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో 15వ సీడ్ కశ్యప్ 21-9, 21-8తో వరుస గేముల్లో ఆస్కార్ గుయో (న్యూజిలాండ్)పై విజయం సాధించాడు. 16వ సీడ్ సిరిల్ వర్మ 21-14, 21-16తో సపుత్ర విక్కీ అంగా (ఇండోనేసియా)పై గెలిచాడు. నాలుగో సీడ్ ప్రణయ్ 23-21, 21-18తో ఫిర్మన్ అబ్దుల్ ఖోలిక్ (ఇండోనేసియా)పై నెగ్గాడు. ఏడో సీడ్ సౌరభ్ 21-17, 21-15తో హెన్రికో ఖో విబోవో (ఇండోనేసియా)ను ఓడించాడు. అయితే ప్రతుల్ జోషి 13-21, 22-24తో టాప్ సీడ్ జు వీ వాంగ్ (చైనీస్ తైపీ) చేతిలో పరాజయం పాలయ్యాడు. నీరజ్ వశిష్ఠ్ 16-21, 13-21తో ఆంటోని జోయ్ (ఆస్ట్రేలియా) చేతిలో ఓటమి ఎదుర్కోగా.. సాహిల్ 9-21, 8-21తో లిన్ యు హెన్ (తైపీ) చేతిలో ఓడాడు. మహిళల డబుల్స్ ఆరంభ రౌండ్‌లో ప్రజక్తా సావంత్-సంయోగిత జోడీ 15-21, 18-21తో అయాక సకురమొటో-యుకికో తకహట (జపాన్) ద్వయం చేతిలో ఓడింది.


వీర్‌దేవ్ గులియా

రెజ్లర్ వీర్‌దేవ్‌కు కాంస్యం

న్యూఢిల్లీ: ప్రపంచ రెజ్లింగ్ జూనియర్ చాంపియన్‌షిప్‌లో భారత యువ రెజ్లర్ వీర్‌దేవ్ గులియా కాంస్య పతకంతో మెరిశాడు. ఫిన్లాండ్ ఆతిథ్యమిస్తున్న ఈ టోర్నీలో తొలి రోజైన బుధవారం జరిగిన పురుషుల 74 కిలోల ఫ్రీస్టయిల్ కాంస్య పతక ప్లేఆఫ్‌లో వీర్‌దేవ్ 8-5తో యమసకి యజురో (జపాన్)పై విజయం సాధించాడు. అంతకుముందు క్వార్టర్స్‌లో వీర్ దేవ్ ఉజ్బెకిస్థాన్ రెజ్లర్ షాపివ్ చేతిలో ఓడాడు. అయితే షాపివ్ ఫైనల్ చేరడంతో వీర్‌దేవ్‌కు రెపిఛేజ్ అవకాశం దక్కింది. మరో కాంస్య పతక పోరులో భారత రెజ్లర్ రవీందర్ 6-9తో సకాకి (జపాన్) చేతిలో ఓడాడు. దీపక్ పూనియా (84కి.) కాంస్య పతక పోరుకు అర్హత సాధించాడు.

క్వార్టర్స్‌లో జోష్న-దీపిక జోడీ

మాంచెస్టర్: డబ్ల్యూఎస్ఎఫ్ వరల్డ్ డబుల్స్ స్క్వాష్ చాంపియన్‌షిప్‌లో జోష్న చిన్నప్ప-దీపిక పల్లికల్ జోడీ క్వార్టర్స్‌లో ప్రవేశించింది. బుధవారం జరిగిన చివరి గ్రూప్-బి మ్యాచ్‌లో రెండో సీడ్ జోష్న-దీపిక జోడీ 11-8, 11-7తో టెస్నీ ఎవాన్స్-డీన్ సాఫ్రైరీ (వేల్స్) ద్వయంపై గెలిచి.. గ్రూప్ టాపర్‌గా నిలిచి నాకౌట్‌కు చేరింది.

హరికృష్ణకు మూడో స్థానం

బీల్ చెస్ ఫెస్టివల్



బీల్ (స్విట్జర్లాండ్): భారత గ్రాండ్ మాస్టర్ పెంటేల హరికృష్ణ.. బీల్ చెస్ ఫెస్టివల్‌లో మూడో స్థానంతో నిరాశపరిచాడు. ఎనిమిదో రౌండ్ వరకు టాప్‌లో నిలిచి టైటిల్‌పై ఆశలు రేపిన హరికృష్ణ.. బుధవారం జరిగిన చివరి, తొమ్మిదో రౌండ్‌లో ఫ్రాన్స్ గ్రాండ్ మాస్టర్ ఎటిన్నీ బర్కోట్ చేతిలో అనూహ్యంగా ఓడాడు. తెల్లపావులతో ఆడిన హరి 29 ఎత్తుల్లోనే ప్రత్యర్థి బర్కోట్‌కు తలవంచాడు. టోర్నీలో మొత్తం తొమ్మిది రౌండ్లలో హరికృష్ణ.. మూడు విజయాలు, ఐదు డ్రాలు, ఒక ఓటమితో 5.5 పాయింట్లు సాధించాడు. చైనా గ్రాండ్ మాస్టర్ ఇఫర్ హూయు (6.5 పాయింట్లు) అగ్రస్థానంతో టైటిల్‌ను ఎగరేసుకుపోగా.. బర్కోట్ (6)కు రెండో స్థానందక్కింది.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Pvt. Ltd., at the Aamoda press at Gollapalli road.,Dharmaram(B)Village,Dichpally Mandal, Nizamabad- 503230. Editor: K. Srinivas, Ph. Nos. 08461-245301, 245306. Fax 245307, RNI NO: AP TEL /2004/12975 .Managing Director : Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.